మన సమగ్ర ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
తెలుగు డైలీ
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY






| రాజన్న సిరిసిల్ల | శనివారం | 29.08.2026 | సంపుటి : 01 | సంచిక : 240 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | SATURDAY | 29.08.2026 | Volume : 01 | Issue :240 | Pages : 12 | Cost : 2/- |


## ముఖ్యమంత్రికి రాఖీలు కట్టిన

# మహిళా మంత్రులు

**వివాదాల తరవాత తొలిసారి సిఎం ఇంటికి కొండా సురేఖ**

**సిఎంకు ఆడబిడ్డల ఆశీర్వాదాలు ఉండాలని వ్యాఖ్య**

**సిఎంకు రాఖీలు కట్టిన బ్రహ్మకుమారీలు, మహిళా కానిస్టేబుల్స్**







**హైదరాబాద్,ఆగస్టు28 :** రక్షా బంధన్ సందర్భంగా అపూర్వ సన్నివేశం ఆవిష్కృతం అయ్యింది. మంత్రులు కొండా సురేఖ, సీతక్కలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసానికి వెళ్లి రేవంత్‌కు రాఖీ కట్టారు. సిఎం కుటుంబ సభ్యులు సమక్షంలో వీరిద్దరు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. పరకాల వివాదం తర్వాత కొండా సురేఖ.. సీఎం నివాసానికి వెళ్లడం ఇదే తొలిసారి. సీఎంతో భేటీ అనంతరం కొండా సురేఖ మీడియాతో మాట్లాడకుండానే అక్కడి నుంచి వెళ్లి పోయారు. సీఎం రేవంత్‌రెడ్డికి బంగారు రాఖీ కట్టిన తర్వాత.. ఆమె నివాసంలో కొండా సురేఖ మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డికి మూడోసారి రాఖీ కట్టా. నేను అందరికీ సోదరినే. పండుగ వాతావరణంలో ఎలాంటి రాజకీయ వ్యాఖ్యలు చేయను. ముఖ్యమంత్రికి మహిళల అండ ఎప్పుడూ ఉంటుంది. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే శక్తి ఆయనకు ఇవ్వాలని దేవుడిని కోరుకున్నా. ఆడబిడ్డల ఆశీర్వాదాలు సీఎంకు ఎప్పుడూ ఉండాలని కోరుకున్నానని తెలిపారు. ఇటీవల.. ములుగు, పరకాలలో జరిగిన కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. అయితే

మిగతా2లో...

## అర్హులందరికీ ఇళ్లు కేటాయిస్తాం

**- లక్కీడ్రా కార్యక్రమంలో మంత్రి పొంగులేటి**



**హైదరాబాద్,ఆగస్టు28 :** క్యూర్ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్లలో ప్లాట్లను లాటరీ ద్వారా లబ్దిదారులకు కేటాయిస్తున్నారు. మొదటి దఫాలో 7,350 ఇందిరమ్మ ఇళ్లను అర్హు లకు అందించనున్న ప్రభుత్వం కుత్బుల్లా పూర్, కంటోన్మెంట్, రాజేంద్రనగర్, నాంపల్లి నియోజకవర్గాల్లో లక్కీ డ్రా నిర్వహించింది. శుక్రవారం నాంపల్లి నియోజకవర్గంలోని

మిగతా2లో...

## గవర్నర్‌ను పరామర్శించిన భట్టి

**- ఆరోగ్యంపై ఆరా తీసిన సిఎస్ సంజయ్ జాజు**



**హైదరాబాద్,28 :** తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను లోక్ భవన్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పరామర్శించారు. గుండె సంబ ంధిత సమస్యతో అనారోగ్యానికి గురై ఆస్ప త్రిలో చికిత్స పొందిన

మిగతా2లో...

## 2047 నాటికి 50 శాతం

# పచ్చదనమే లక్ష్యం

**- ఏపీ గ్రీన్ కార్యనిర్వాహక కమిటీ ఛైర్మన్‌గా నాగబాబు బాధ్యతల స్వీకరణ**

- **పర్యావరణ పరిరక్షణలో ప్రజలనూ భాగస్వాములను చేస్తాం**
- **మొక్కలు నాటడమే కాదు.. వాటి మనుగడకూ ప్రత్యేక దృష్టి**
- **అన్ని శాఖలనీ సమన్వయం చేసుకొని లక్ష్యాలను సాధిస్తాం**



**మంగళగిరి,ఆగస్టు28 :** ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్ గా నాగబాబు బాధ్యతలు స్వీకరణ అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న అటవీ, వృక్ష సంపదను విస్తరించి 2047 నాటికి మొత్తం భౌగోళిక విస్తీర్ణంలో పచ్చదనాన్ని 50 శాతానికి పెంచడమే లక్ష్యంగా బాధ్యతలు నిర్వర్తిస్తానని తెలిపారు. పర్యావరణ పరిరక్షణను కేవలం ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా ప్రజలందరూ భాగస్వామ్యమయ్యే మహోద్యమంగా తీర్చిదిద్దేం దుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. "ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్ గా బాధ్యతలు స్వీకరించడం ఎంతో గౌరవంగా, బాధ్యతగా భావిస్తున్నాను. తనపై నమ్మకం

మిగతా2లో...

## పొంచి ఉన్న మరో వరద ముప్పు

**- నేపాల్‌లో 547కు చేరిన మృతులు**



2లో



## సెప్టెంబర్ 2 నుంచి బీఆర్ఎస్ పోరుబాట

**వారం రోజుల పాటు కాంగ్రెస్ మోసంపై ప్రచారం**

**పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపు**

**హైదరాబాద్,ఆగస్టు28 :** కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల అసమర్ధ పాలనపై సెప్టెంబర్ 2నుంచి వారం రోజుల పాటు బీఆర్ఎస్ చేపట్టిన పోరుబాటను విజయ వంతం చేయాలని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ నుంచి పార్టీ సీనియర్ నేతలు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యు లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. సెప్టెంబర్ 2న ఆరు గ్యారెంటీల వైఫల్యంపై నియోజకవర్గ

మిగతా2లో...

## బంగారం మైనింగ్‌లో హట్టి- సింగరేణి

# జతకట్టాలి

**● భవిష్యత్తు ప్రాజెక్టుల్లో కలిసి పనిచేయాలి ● సింగరేణి అధికారులకు భట్టి విక్రమార్క దిశా నిర్దేశం ● హట్టి, యుటీ బంగారు గనులలో భట్టి విస్తృత పర్యటన**




**హైదరాబాద్,ఆగస్టు28 :** బంగారం మైనింగ్‌లో విశేష అనుభవమున్న కర్ణాటక ప్రభుత్వ సంస్థ హట్టి గోల్డ్ మైన్స్‌తో సింగరేణి కలిసి పనిచేసేలా జాయింట్ వెంచర్ అవకాశాలను పరిశీలిం చాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. రెండు ప్రభుత్వ రంగ సంస్థల సాంకేతిక సామర్థ్యం, అనుభవాన్ని సమన్వయం చేస్తే దేశీయ బంగారం ఉత్పత్తిలో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. కర్ణాటక గోల్డ్ మైన్స్ ప్రాంతంలో రెండో రోజు పర్యటనలో భాగంగా శుక్రవారం రాయచూర్ జిల్లాలోని హట్టి, యూటి బంగారు గనులను ఉప ముఖ్యమంత్రి సందర్శించారు. బంగారు ఖనిజం తవ్వకం నుంచి శుద్ధ బంగా రం తయారీ వరకు చేపడుతున్న ప్రక్రియలను క్షుణ్ణంగా పరిశీలించారు.

మిగతా2లో...

## పెనం మీది నుంచి పొయ్యిలో

# పడ్డట్లు అయ్యింది

**కాంగ్రెస్‌ను నమ్మి ఓటేసినందుకు ప్రజల్లో బాధ**

**రేషన్ కార్డులపై మోడీ ఫోటో ఎందుకు వేయరు**

**సిఎస్ సంజయ్ జాజుతో పలు అంశాలపై చర్చించిన ఈటెల**



**హైదరాబాద్,ఆగస్టు28 :** తెలంగాణ ప్రజల పరిస్థితి పెనం మీది నుంచి పొయ్యిలో పడ్డట్లుగా తయారయ్యిందని మల్కాజ్‌గిరి బిజెపి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. కెసిఆర్‌ను కాదని ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే అంతకు మించి అన్నట్లుగా అవినీతి పాలన సాగుతోందని మండిపడ్డారు. తెలంగాణలో కేసీఆర్ పాలనలాగానే.. రేవంత్ రెడ్డి పాలన కూడా తయారయ్యింని ఈటల రాజేందర్ విమర్శించారు. రేవంత్ రెడ్డి పాలనతో పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డామని రాష్ట్ర ప్రజలు భావిస్తున్నారని

మిగతా2లో...

## పోలీసింగ్‌లో వృత్తి నైపుణ్య

# ప్రమాణాలు తప్పనిసరి

**నేరం వెనుక కారణాలు, నేరస్థుల విధానంపై ఆరా తీయాలి**

**నేర నయింత్రణలో సాంకేతకితకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలి**

**తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ ఆదేశం**




**హైదరాబాద్,28 :** నేరాల దర్యాప్తు, పోలీసింగ్‌లో వృత్తి నైపుణ్య ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సంబంధిత అధికారులను తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ ఆదేశిం చారు. నేరాల సమీక్షను కేవలం గణాం కాలకే పరిమితం చేయకుండా.. ప్రతి నేరం వెనుక కారణాలు, నేరస్థుల విధా నం, దర్యాప్తు తీరు, ఆయా కేసుల పరిష్కారాన్ని సమగ్రంగా విశ్లేషించాలని సూచించారు. అన్ని యూనిట్ల పోలీసు ఉన్నతాధికారులతో శుక్రవారం డీజీపీ కార్యాలయంలో అర్ధవార్షిక నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. అన్ని యూనిట్ల పోలీసు అధికారులకు పలు కీలక అంశాలపై డీజీపీ దిశా నిర్దేశం చేశారు. సాంకేతికతను నేర నియంత్ర ణకు సాధనంగా వినియోగించాలని డీజీపీ సూచించారు. సైబర్, ఆర్థిక నేరాలు తగ్గాయని

మిగతా2లో...

# 2047 నాటికి 50 శాతం పచ్చదనమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

ఉంచి ఈ కీలక బాధ్యతలను అప్పగించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు. ఏపీ గ్రీన్ సొసైటీ నిర్దేశించుకున్న లక్ష్యాలను సమర్థవంతంగా సాధించేందుకు పూర్తి చిత్తశుద్ధితో కృషి చేస్తాను. రాష్ట్రంలో పచ్చదనం పెంపు, అటవీ విస్తీర్ణం అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ లక్ష్యాల సాధనకు ఏపీ గ్రీన్ ద్వారా కృషి చేస్తాను. పచ్చదనాన్ని 50 శాతానికి పెంచడమే లక్ష్యం ప్రస్తుతం రాష్ట్రంలో అటవీ విస్తీర్ణం 22.96 శాతంగా ఉంది. రాబోయే 2047 నాటికి రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణంలో అటవీ, వృక్ష సంపదను కలిపి పచ్చదనాన్ని 50 శాతానికి పెంచడమే మా ప్రధాన లక్ష్యం. ఇది కేవలం గణాంకాల కోసం పెట్టుకున్న లక్ష్యం కాదు. భావి తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన పర్యావరణం, మెరుగైన జీవన ప్రమాణాలు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. వాతావరణ మార్పులు ప్రపంచానికి సవాలుగా మారుతున్న ఈ సమయంలో పర్యావరణ పరిరక్షణ అనేది మనందరి బాధ్యత. అందుకే ఏపీ-గ్రీన్ కార్యక్రమాన్ని కేవలం అడవులకే పరిమితం చేయకుండా, రాష్ట్రంలోని ప్రతి అనుకూలమైన ప్రాంతంలో పచ్చదనాన్ని పెంచేలా కార్యాచరణ చేపడుతున్నాము. వ్యవసాయ భూములు, గ్రామాలు, పట్టణ ప్రాంతాలు, ప్రధాన రహదారుల ఇరువైపులా, కాలువ గట్లు, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల ప్రాంగణాలు, పరిశ్రమల పరిసరాలు, అనుకూలమైన బంజరు భూములు ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ పచ్చదనాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తాం. పెద్ద ఎత్తున మొక్కల పెంపకం, తోటల అభివృద్ధిని ప్రోత్సహిస్తాం. ఈ బృహత్తర లక్ష్యం విజయం కావాలంటే ఒక్క శాఖతో సాధ్యమయ్యేది కాదు. వ్యవసాయం, ఉద్యానవనం, పంచాయతీరాజ్, విద్య, పరిశ్రమలు, రెవెన్యూ, జలవనరులు, రవాణా, అటవీ శాఖలతోపాటు అన్ని సంబంధిత ప్రభుత్వ విభాగాలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతాం. ఏపీ గ్రీన్ కార్యక్రమాన్ని కేవలం ప్రభుత్వ కార్యక్రమంగా మాత్రమే ఉండకూడదు. రైతులు, స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సామాజిక బాధ్యత సంస్థలు, విద్యార్థులు, యువత, పారిశ్రామికవేత్తలు, ప్రతి పౌరుడిని ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలనుకుంటున్నాం. ఏపీ-గ్రీన్‌ను ఒక ప్రభుత్వ పథకంగా కాకుండా, ప్రజలందరూ భాగస్వామ్యమయ్యే గొప్ప ప్రజా ఉద్యమంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. మొక్కలు నాటడం మాత్రమే మా లక్ష్యం కాదు. నాటిన మొక్కలను బతికించడం, వాటిని సంరక్షించడం, అవి ఆరోగ్యంగా ఎదిగేలా చూడటమే అసలైన బాధ్యత. నాటిన ప్రతి మొక్క మనుగడపై ప్రత్యేక దృష్టి సారిస్తాం. వాటి సంరక్షణ, నిర్వహణ కోసం ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేస్తాం" అన్నారు.

# బంగారం మైనింగ్‌లో హట్టి- సింగరేణి జతకట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

హట్టి గోల్డ్ మైన్స్‌కు బంగారం అన్వేషణ, తవ్వకం, ప్రాసెసింగ్, శుద్ధిలో అపార అనుభవం ఉందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. బొగ్గు, ఇతర ఖనిజాల అన్వేషణ, తవ్వకాల్లో సింగరేణికి ఉన్న సాంకేతిక నైపుణ్యాన్ని హట్టి అనుభవంతో జోడించాలని సూచించారు. బంగారం అన్వేషణ, తవ్వకం, వెలికితీత, శుద్ధి, ఆధునిక సాంకేతికత వినియోగం, నిపుణుల సేవలు, మానవ వనరుల శిక్షణ తదితర అంశాల్లో రెండు సంస్థలు సంయుక్తంగా పనిచేసేందుకు కార్యాచరణ రూపొందించాలని సింగరేణి అధికారులను ఆదేశించారు. దేశ ఆర్థిక భద్రతలో బంగారం కీలక పాత్ర పోషిస్తుందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. దేశంలో అందుబాటులో ఉన్న బంగారు ఖనిజ వనరులను శాస్త్రీయంగా అన్వేషించి వెలికితీయడంలో సింగరేణి వంటి ప్రభుత్వ రంగ సంస్థలు ముందుండాలన్నారు. బంగారం దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి దేశీయ ఉత్పత్తిని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. హట్టి-సింగరేణి భాగస్వామ్య ంతో బంగారం ఉత్పత్తి పెంపు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, స్థానిక ఉపాధి కల్పనతోపాటు దేశ ఆర్థికాభివృద్ధికి మేలు జరుగుతుందని తెలిపారు. హట్టి గోల్డ్ మైన్స్‌లోని ప్రొడక్షన్ యూనిట్, ఖనిజ శుద్ధి కేంద్రం, ఎలక్ట్రో విన్నింగ్ కేంద్రాలను ఉప ముఖ్యమంత్రి పరిశీలించారు. గని నుంచి వెలికితీసిన ఖనిజాన్ని వివిధ దశల్లో ప్రాసెస్ చేసి శుద్ధ బంగారంగా మార్చే విధానాన్ని అధికారులు వివరించారు. హట్టి ప్రాజెక్టు ద్వారా రోజుకు సగటున రెండు నుంచి నాలుగు కిలోల బంగారం ఉత్పత్తి అవుతోందని అధికారులు తెలిపారు. యూటి ఓపెన్ కాస్ట్ గోల్డ్ మైన్' వ్యూ పాయింట్ వద్ద నిలబడి బంగారం ముడి మట్టిని వెలికి తీసిన ప్రక్రియను, సేకరించిన ప్రదేశాలను ఆయన ప్రత్యక్షంగా తిలకించారు. ఈ సందర్భంగా ఓపెన్ కాస్ట్ గనిలో ఎంత లోతు నుంచి బంగారం తయారీకి కావలసిన ముడి సరుకును తీశారనే వివరాలను అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బంగారం ఖనిజ గనికి సంబంధించిన సమగ్ర మ్యాప్‌లను లోతుగా పరిశీలించారు. బంగారు ఖనిజ అన్వేషణకు ఏ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తారని అధికారులను అడిగారు. అక్కడి అధికారులు డిప్యూటీ సీఎంతో మొక్కను నాటించారు. అనంతరం యుటీ భూగర్భ గనిలో జరుగుతున్న బంగారు ఖనిజ తవ్వకాలను పరిశీలిం చారు.

భూగర్భ గనిలో ఖనిజం తవ్వకం, రవాణా, యంత్రాల వినియోగం, కార్మికుల భద్రత తదితర అంశాలను ఉప ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి, ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, జనరల్ మేనేజర్ పంకజ్ కులశ్రేష్ఠ, రాయచూరు జిల్లా పరిషత్ సభ్యులు అమ్జద్, హట్టి గోల్డ్ మైన్స్ ఉన్నతాధికారులు అరుణవ ఘోష్, సఫీయుల్లా ఖాన్, విధాత్రి ఉపుంద, యెమ్నూరప్ప గౌడ, రిటైర్డ్ కల్నల్ దస్తగిరిసాహెబ్

# పెనం మీది నుంచి పొయ్యిలో పడ్డట్లు అయ్యింది

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. శుక్రవారం తెలంగాణ సెక్రటేరియట్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుతో ఎంపీ ఈటల రాజేందర్ భేటీ అయ్యారు. అనంతరం సెక్రటేరియట్ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ.. కేంద్రం ఐదు కిలోల సన్న బియ్యం ప్రజలకు ఇస్తున్నా.. ప్రధాని మోదీ పోటో వేయడం లేదని మండిపడ్డారు. ఎవరి జాగీరని మీ ఫొటోలు వేసుకుంటున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంలోని నేతలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బియ్యం ఇచ్చేది కేంద్రమైతే మీ బొమ్మలెందుకని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ.. యూఎస్, యూరప్ వెళ్లి.. భారత్‌లో మత కల్లోలాలు జరుగుతున్నాయని అంటారని విమర్శించారు. లుంబిని పార్క్, గోకుల్ చాట్ వద్ద ఎవరి హయాంలో బాంబులు పేలాయని కాంగ్రెస్ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. సీఎం రేవంత్.. దేశ రాజధాని ఢిల్లీకి వచ్చి మీ ఆశీర్వాదంతోపాటు మీ మద్దతు కావాలంటారని వ్యంగ్యంగా అంటారని తెలిపారు. ఇక్కడికి వచ్చి అదే సీఎం రేవంత్.. ప్రధాని మోదీపై విమర్శలు గుప్పిస్తారని పేర్కొన్నారు. మోదీ దేశానికి ప్రధాని కాబట్టే రాష్ట్రానికి ఇన్ని రహదారులు, రైల్వే అభివృద్ధికి నిధులు వచ్చాయని ఎంపీ ఈటల వివరించారు. రాష్ట్రాల అభివృద్ధిలోనే దేశాల అభివృద్ధి ఉందని మోదీ అంటారని గుర్తు చేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేంద్ర ప్రభుత్వం మాకెంటి ఇచ్చేదని అన్నారన్నారు. అలాగే ప్రధాని మోదీ ఏ ముఖం పెట్టుకుని వస్తున్నారని కేసీఆర్ ప్రశ్నించిన విషయాన్ని గుర్తు చేశారు. అసలు దేశ ప్రధాని మోదీని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కేర్ చేయలేదన్నారు. అలా చేయడం రాష్ట్రాలకు మంచిది కాదని.. అరిష్టమని ఆయన తెలిపారు. తెలంగాణలో ఇందిరమ్మ కమిటీలు వేసి పార్టీ నాయకులకు కేటాయించుకుంటున్నారని మల్కాజ్‌గిరి ఎంపీ విమర్శించారు. మీ తాత జాగీరు కాదు అలా చేయడానికి అంటూ కాంగ్రెస్ నేతలపై నిప్పులు చెరిగారు. ఇందిరమ్మ ఇళ్లపై కేంద్రానికి ఎలాంటి వివక్షత లేదన్నారు. మూడు సంవత్సరాలలో రాష్ట్ర ప్రభుత్వం అడిగిన దాని కంటే రూ.100 కోట్లు అధికంగా కేంద్రం ఇచ్చిందన్నారు. మెట్రో ఫేజ్ -1, ఫేజ్ -2 కు కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. హైదరాబాద్ చుట్ట పక్కల గ్రామాలను కూడా కలిపారని చెప్పారు. కానీ వాటిని పట్టించుకోవట్లేదని విమర్శించారని ఓవర్ బ్రిడ్జ్ (ఆర్ఓబీ), రైలు అండర్ బ్రిడ్జ్ (ఆర్‌యూబీ) సదుపాయం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వీటి నిర్మాణం చేయాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్‌ను కలిసి విజ్ఞప్తి చేశామన్నారు. కేంద్రం సహకరిస్తుందని.. కానీ రూపాయి ఇవ్వక పోయినా రాష్ట్ర ప్రభుత్వం సహకారం కావాలని కేంద్ర మంత్రి వివరించారని ఎంపీ ఈటల ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ అంశంపై తెలంగాణ సీఎస్‌ను కలిసి మాట్లాడానని రేవంత్ తెలిపారు. హైదరాబాద్‌లో అర్బన్, రూరల్ హౌసింగ్ స్కీం పనులు వేగంగా చేయాలని సీఎస్‌ను కోరినట్లు ఎంపీ ఈటల వివరించారు. రైల్వే పెద్ద టెండర్లలో పాల్గొని నగదు తీసుకుంటున్నారని.. కానీ చిన్న చిన్న టెండరల్లో పాల్గొనట్లేదంటూ ఆయన అసహనం వ్యక్తం చేశారు. దీని వల్ల అభివృద్ధి కావడం లేదన్నారు. మేడ్చల్, మల్కాజ్‌గిరి రైల్వే స్టేషన్లకు అమృత్ పథకంలో భాగంగా రూ.22 కోట్లు కేంద్రం ఇస్తుందని అన్నారు. అన్ని రైల్వేస్టేషన్లు ఫేస్ లిఫ్టింగ్ చేయడానికి కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని చెప్పారు. మేడ్చల్, సికింద్రాబాద్ పరిధిలో గేట్ల వద్ద ఆర్‌వోబీ, ఆర్‌యూబీ నిర్మాణం జరుగుతోందని అన్నారు.

# పోలీసింగ్‌లో వృత్తి నైపుణ్య ప్రమాణాలు తప్పనిసరి

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. మాదకద్రవ్యాలు, వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక దృష్టిసారించామని వెల్లడించారు. ఆయా యూనిట్ల వారీగా నెలవారీ సమీక్షలు తప్పనిసరని స్పష్టం చేశారు. బేసిక్ పోలీసింగ్ విధానాన్ని అమలు చేయాలని సూచించారు. వృత్తిపరమైన ప్రమాణాలు పాటించాలని మార్గనిర్దేశర చేశారు. ఇటీవల సీసీటీఎన్ఎస్‌పై ప్రత్యేకంగా దృష్టి సారించడంతో గతంలో 70 నుంచి 80 శాతంగా ఉన్న.. సీసీటీఎన్ ఎస్ డేటా అప్‌డేట్.. అధికారులు, సిబ్బంది సమష్టి కృషితో 96 శాతానికి చేరడం అభినందనీ యమని డీజీపీ పేర్కొన్నారు. ప్రతి నెల నిర్వహించే క్రైమ్ రివ్యూ సమావేశాలకు మరింత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పోలీసులు పాటించాల్సిన ప్రాథమిక విధానాలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. ప్రొఫెషనల్ స్టాండర్డ్స్‌ను పాటించడాన్ని అధికారులు పోటీగా తీసుకోవాలని సూచించారు. అన్ని జోన్ల డీఐజీలు, మల్టీజోన్ ఐజీలు ఇకపై ఇన్‌స్పెక్షన్ నోట్స్‌ను పరిశీలి ంచాలని డీజీపీ సీవీ ఆనంద్ ఆదేశించారు. ఆయా జిల్లాల పర్యటనలు, పోలీస్‌స్టేషన్ల తనిఖీల సమయంలో గుర్తించే అంశాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని నిర్దేశిరచారు. నేరాల ధోరణిని ముందుగానే గుర్తించి, అవసరమైన చోట ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. డీజీపీ సీవీ ఆనంద్ అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశానికి డీజీ (లా అండ్ ఆర్డర్) మహేశ్ భగవత్, సీఐడీ డైరెక్టర్ శిఖా గోయెల్, ఉమెన్ సేఫ్టీ, సీఐడీ డైరెక్టర్ చారు సిన్హా, ఈగల్ డైరెక్టర్ సందీప్ శాండిల్యా హాజరయ్యారు. అలాగే, రాష్ట్రంలోని అన్ని పోలీసు కమిషనర్లు, జిల్లా ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులు, పోలీసు సిబ్బంది ఈ సమావేశంలో పాల్గొన్నారు. అన్ని జోన్ల డీఐజీలు, మల్టీజోన్ ఐజీలు ఇకపై ఇన్‌స్పెక్షన్ నోట్స్‌ను పరిశీలించాలని ఆదేశించారు. రాష్ట్రంలో 7.15శాతం నేరాలు పెరిగాయని డీజీపీ వెల్లడించారు. మాదకద్రవ్యాల కేసుల్లో 46.10శాతం వృద్ధి సాధించిందని అన్నారు. సైబర్, ఆర్థిక నేరాల్లో తగ్గాయని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో మొత్తం నేరాల సంఖ్య మూడేళ్లలో 7.15 శాతం పెరిగాయని వివరించారు. 2023-24లో 2,65,377 కేసులు నమోదుకాగా.. 2025-26లో 2,84,363కు చేరాయని చెప్పారు. లక్ష జనాభాకు నేరాల రేటు 481.58 నుంచి 491.59కి పెరిగిందని తెలిపారు. మాదకద్రవ్యాల కేసులు 2023-24లో 2,026 ఉండగా.. 2025-26లో 2,960కు చేరాయని ప్రస్తావించారు. మూడేళ్లలో 46.10 శాతం పెరిగాయని వెల్లడించారు. వ్యవస్థీకృత నేరాలు 25 నుంచి 451కు పెరిగి 1,704 శాతం వృద్ధిని నమోదు చేశాయని అన్నారు. ట్రాఫిక్ నేరాలు 29,130 నుంచి 31,891కు పెరిగి 9.48 శాతం వృద్ధి చెందాయన్నారు.

# ముఖ్యమంత్రికి రాఖీలు కట్టిన మహిళా మంత్రులు

(మొదటి పేజీ తరువాయి)

ఈ కార్యక్రమాల్లో వరంగల్ జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తోన్న కొండా సురేఖ పాల్గొనలేదు. ముఖ్యమంత్రి పర్యటనలో స్థానిక మంత్రి పాల్గొనకపోవడం చర్చనీయాంశమైంది. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని మంత్రి కొండా సురేఖ తీవ్ర స్థాయిలో వ్యతిరేకిస్తున్నారు. తమ వర్గీయులను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపణలు చేశారు. మరోవైపు పరకాల బహిరంగ సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి వచ్చే ఎన్నికల్లో రేవూరి ప్రకాశ్‌రెడ్డిని భారీ ఆధిక్యతతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వచ్చే ఎన్నికల్లో రేవూరే అభ్యర్థి అన్న సంకేతం ఇచ్చినట్లయ్యింది. ఇది జరిగిన మరుసటి రోజే కొండా సురేఖ కుమార్తె పరకాల నియోజకవర్గంలోని గీసుకొండలో సభ ఏర్పాటు చేసి ముఖ్యమంత్రిపైన, స్థానిక ఎమ్మెల్యేపైన తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేయడంతో పాటు వచ్చే ఎన్నికల్లో ఇక్కడి నుంచి పోటీచేస్తానని చెప్పారు. సుస్మిత చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ అధిష్ఠానం కూడా సీరియస్‌గా తీసుకొన్నట్లు సమాచారం. నేరుగా ముఖ్యమంత్రి పై చేసిన విమర్శలు, ఆరోపణలు కాంగ్రెస్‌లో తీవ్ర స్థాయిలో చర్చనీయాంశంగా మారాయి. ఈ వ్యవహారంలో పీసీసీ క్రమశిక్షణా కమిటీ మంత్రి కొండా సురేఖకు నోటీసు ఇవ్వగా, కుమార్తె చేసిన ఆరోపణలకు తానెలా బాధ్యురాలిని అవుతానని సమాధానం ఇచ్చారు. క్రమశిక్షణా రాహిత్యంగా భావించి నోటీసులివ్వడంతోనే పరిమితం కాకుండా చర్యలకు కూడా ఉపక్రమించే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో సీఎం నివాసానికి కొండా సురేఖ వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. ఇదిలావుంటే బ్రహ్మకుమారీలు, హోంగార్డులు, మహిళా కానిస్టేబుళ్లు కూడా సిఎం రేవంత్ రెడ్డికి రాఖీలు కట్టారు. వారి పట్ల సిఎం రేవంత్ వాత్సల్యం ప్రకటించారు.

# గవర్నర్‌ను పరామర్శించిన భట్టి

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం డిశ్చార్జ్ అయ్యి లోక్ భవన్‌కు చేరుకున్న గవర్నర్ ని శుక్రవారం సాయంత్రం ఉప ముఖ్యమంత్రి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గవర్నర్ ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకుని, త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని డిప్యూటీ సీఎం ఆకాంక్షించారు. అలాగే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు కూడా గవర్నర్‌ను వేరుగా పరామర్శించారు. ఆయన ఆరోగ్యంపై ఆరా తీసారు.

# అర్హులందరికీ ఇళ్లు కేటాయిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

లక్కీడ్రాలో పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి.. అర్హులైన పేదలందరికీ నిష్పక్షపాతంగా ఇళు ఇస్తున్నామని తెలిపారు. పేదల ఆత్మగౌరవానికి చిహ్నంగా రూ. వందల కోట్లు ధర పలికే భూముల్లోనూ ఇళ్లు నిర్మించి ఇస్తామన్నారు. మొదటివిడతలో కులం, మతం, పార్టీ చూడకుండా అర్హులందరికీ ఇళ్లు ఇచ్చామని, మరో 10 రోజుల్లో రెండో విడత జాబితా విడుదల చేస్తామన్నారు. 16 నియోజకవర్గాల్లో స్థలాలు సేకరించి టెండర్లు పూర్తిచేశామన్నారు. రెండు, మూడు రోజుల్లో టవర్ల నిర్మాణం ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు. ఇళ్ల రిజిస్ట్రేషన్‌కు ఎలాంటి ఛార్జీలు వసూలు చేయట్లేదన్నారు. పదేళ్ల తర్వాత ఇంటిని అమ్ముకునే హక్కు లబ్దిదారులకు ఉందన్నారు. రిజిస్ట్రేషన్ పూర్తయిన తర్వాత ఇంటిని తాకట్టు పెట్టుకునేందుకు అనుమతి ఇవ్వనున్నట్లు తెలిపారు.

# పొంచి ఉన్న మరో వరద ముప్పు

**ఖాట్మండు, ఆగస్టు28 :** నేపాల్‌లో పెను విషాదాన్ని మిగిల్చిన వరదలలో మరణించిన వారి సంఖ్య శుక్రవారం 547కు చేరింది. సహాయ కార్యక్రమాలు కొనసాగు తుండడంతో శిథిలాల నుంచి మరిన్ని మృతదేహాలు బయటపడుతున్నాయి. భొటెకోషి నది ప్రాంతంలో నీటి మట్టం పెరుగుతుండడంతో మరోసారి వరద ముప్పు పొంచి ఉన్నదన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. రెండు రోజుల క్రితం ఆకస్మికంగా ముంచుకొచ్చిన వరదలతో తీవ్ర నష్టం వాటిల్లిన ప్రదేశంలో నీటి మట్టాలు పెరుగుతున్నాయని, దీంతో ఆ ప్రాంతంలో మళ్లీ వరదలు సంభవించే అవకాశం ఉన్నదని నేషనల్ డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ అండ్ మేనేజ్‌మెంట్ అథారిటీ (ఎన్‌డీఆరఆరఎంఏ) తెలిపింది. బుధవారం వరదలు సంభవించిన ప్రాంతంలోనే బురదతో కూడిన నీటి మట్టం పెరిగిందని, కాబట్టి ఆ ప్రదేశాన్ని మరోసారి వరద నీరు ముంచెత్తవచ్చునని హెచ్చరించింది. **భారత పర్యాటకులను కలిసిన రాయబారి** వరదల కారణంగా హిమాలయ ప్రాంతాల నుంచి ఖాళీ చేయించిన భార తీయ పర్యాటకులను నేపాల్‌లోని భారత రాయబారి శ్రీవాత్సవ శుక్రవారం కలుసు కున్నారు. ఇండిగో విమానంలో ఖాట్మండు నుంచి భారత్‌కు బయలుదేరిన పర్యాటకులకు ఆయన త్రిభువన్ అంతర్జా తీయ విమానాశ్రయంలో వీడ్కోలు పలి కారు. ఇదిలావుండగా టిబెట్‌లోని చైనా - నేపాల్ సరిహద్దులో సంభవించిన వరదల్లో ఐదుగురు చనిపోయారని, 260 మంది విదేశీయులు సహా 558 మంది జాడ తెలియడం లేదని చైనా తెలిపింది. కాగా విపత్తు సహాయ నిధికి నెల జీతం విరాళంగా అందించాలని నేపాల్ ప్రధాని బాలేంద్ర షా, ఆయన క్యాబినెట్ సహచరులు నిర్ణయించారు. శుక్రవారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారని ఖాట్మండు పోస్ట్ పత్రిక తెలియజేసింది. ఆకస్మిక వరదలలో నష్టపోయిన వ్యక్తులు, వ్యాపారుల కోసం సహాయ, ఆర్థిక, పునరావాస ప్యాకేజీని రూపొందించాలని ఆర్థిక మంత్రిత్వ శాఖను క్యాబినెట్ ఆదేశించింది.

# సెప్టెంబర్ 2 నుంచి బీఆర్ఎస్ పోరుబాట

(మొదటి పేజీ తరువాయి)



కేంద్రాల్లో ధర్నాలు, 3న వ్యవసాయ విధ్వంసంపై అన్ని నియోజకవర్గాల్లో రైతు సదస్సులు, నిరసనలు, 4న మహిళలకు ఇచ్చిన హామీల అమలు వైఫల్యంపై ఆందోళనా కార్యక్రమాలు, 5న ఫీజు రీయింబర్స్‌మెంట్, జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్‌పై పోరాటం, 6న హైదరాబాద్‌లో నగర సమస్యలపై ఆటోలతో భారీ ర్యాలీ, 7న, ప్రజావాణి కేంద్రాల్లో కాంగ్రెస్ హామీల వైఫల్యంపై వినతిపత్రాలు 8న వారం రోజుల పోరాట కార్యక్రమాలపై అన్ని జిల్లా కేంద్రాల్లో ప్రెస్‌మీట్లు, అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించాలని పార్టీ శ్రేణులను కోరారు. అలాగే సెప్టెంబర్ 10న ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల నిరసనలకు బీఆర్ఎస్ పార్టీ తరపున సంఘీభావం తెలియజేయాలన్నారు. మొత్తం కార్యక్రమాలను పార్టీ కేంద్ర కార్యాలయం ఎప్పటికప్పుడు సమన్వయం చేస్తుందని కేటీఆర్ తెలిపారు. ప్రతి కార్యక్రమంపై నివేదికలు తీసుకోవడంతోపాటు పార్టీ కేడర్‌ను అప్రమత్తం చేసి నాయకులకు అవసరమైన మార్గదర్శకాలు అందజేస్తామని చెప్పారు. పార్టీ నిర్దేశించిన కార్యాచరణను ప్రతి ఒక్కరూ తమ తమ కార్యక్షేత్రాల్లో విజయవంతం చేసి, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలని విజ్ఞప్తి చేశారు.

# ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు రక్షాభంధన్ శుభాకాంక్షలు

● ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 28 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** అన్నా చెల్లెళ్ల ఆత్మీయతకు, అక్కా తమ్ముళ్ల ప్రేమానురాగాలకు ప్రతీకగా నిలిచే పవిత్రమైన రక్షాబంధన్ రాఖీ పౌర్ణమి పర్వదినం సందర్భంగా ప్రజలందరికీ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.రక్షాబంధన్ పండుగ కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేసే పవిత్రమైన రోజని, సోదర సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనురాగం, నమ్మకానికి రాఖీ ప్రతీకగా నిలుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ప్రతి సోదరి ముఖంలో చిరునవ్వు వెల్లివిరియాలని, ప్రతి సోదరుడి జీవితం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, విజయాలతో నిండాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో, ఆనందంగా రక్షాబంధన్ పర్వదినాన్ని జరుపుకోవాలని బండారి లక్ష్మారెడ్డి కోరారు.

# అన్నాచెల్లెళ్ల ఆత్మీయ బంధానికి రక్షాబంధన్ సాక్ష్యం

- మహిళల గౌరవం, భద్రతే సమాజ ప్రగతికి పునాది: నీలం మధు
- నీలం మధుకు రాఖీలు కట్టి అభిమానాన్ని చాటిన మహిళలు



**మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 28 (చిట్కూల్ )సంగారెడ్డి** అన్నాచెల్లెళ్ల ప్రేమ, ఆప్యాయత, నమ్మకం, బాధ్యతలకు రక్షాబంధన్ పండుగ ప్రతీకగా నిలుస్తుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు.శుక్రవారం రాఖీ పండుగ సందర్భంగా పలువురు మహిళలు నీలం మధు నివాసానికి చేరుకుని ఆయనకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నీలం మధు మహిళలకు మిఠాయిలు అందించి ఆప్యాయంగా పలకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రక్షాబంధన్ భారతీయ సంస్కృతిలో ఎంతో పవిత్రమైన పండుగ అని అన్నారు. ఇది కేవలం రాఖీ కట్టే సంప్రదాయం మాత్రమే కాదని, పరస్పర విశ్వాసం, ఆత్మీయత, రక్షణకు ఇచ్చే మాటకు ప్రతీక అని పేర్కొన్నారు. మహిళలు గౌరవంగా, భద్రంగా జీవించే వాతావరణాన్ని కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.మహిళల అభ్యున్నతి, సాధికారతకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని నీలం మధు స్పష్టం చేశారు. సోదరభావం, సామాజిక ఐక్యతను పెంపొందించే రక్షాబంధన్ వంటి పండుగలు ప్రజల మధ్య ఆత్మీయతను మరింత పెంచుతాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

# చింతగారికుంట రహదారిపై మొరం పోయించి సమస్యకు తాత్కాలిక పరిష్కారం

● రైతుల ఇబ్బందులపై వెంటనే స్పందించిన సర్పంచ్ ఒగ్గు సాయి కిరణ్ యాదవ్





**మన సమగ్ర ప్రజావాణి ఆగష్టు 28 (నేరేడుగుంట ) సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** నేరేడుగుంట మక్తగూడెం గ్రామ పరిధిలోని చింతగారికుంట రహదారిపై వర్షాల కారణంగా బురద పేరుకుపోయి, రైతులు, గ్రామస్థులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్యపై సర్పంచ్ ఒగ్గు సాయి కిరణ్ యాదవ్ వెంటనే స్పందించారు.గ్రామస్థులు సమస్యను సర్పంచ్ దృష్టికి తీసుకురావడంతో రహదారిపై అవసరమైన మేరకు మొరం పోయించి, తాత్కాలికంగా రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు. దీంతో వ్యవసాయ పనులకు వెళ్లే రైతులకు కొంతమేర ఉపశమనం లభించింది.ఈ సందర్భంగా సర్పంచ్ ఒగ్గు సాయి కిరణ్ యాదవ్ మాట్లాడుతూ.. రైతులు, గ్రామస్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా సమస్యను ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరించామని తెలిపారు. గ్రామ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు.

# 15వ వార్డు ఆడపడుచులకు రాఖీ పౌర్ణమి కానుకలు

● ఆడపడుచులకు మిఠాయి బాక్సులు పంపిణీ చేసిన ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు)







**మన సమగ్ర ప్రజావాణి ఆగష్టు 28(జోగిపేట ) సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** అందోల్--జోగిపేట మున్సిపల్ పరిధిలోని 15వ వార్డులో రాఖీ పౌర్ణమి పండుగ సందర్భంగా ఆడపడుచులకు మిఠాయి బాక్సులు పంపిణీ చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు) ఆధ్వర్యంలో మైనారిటీ నాయకుడు చోటు ఖాన్, వీరేశం,అడ్డు తదితరులు ఆడపడుచులకు మిఠాయి బాక్సులు అందజేశారు.ఈ సందర్భంగా ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు) మాట్లాడుతూ.. రాఖీ పౌర్ణమి అన్నాచెల్లెళ్ల అనుబంధానికి, ఆత్మీయతకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. 15వ వార్డులోని ఆడపడుచులు తనకు రక్త సంబంధికులు కాకపోయినా తోబుట్టువులతో సమానమని, వారి ఆప్యాయత, అభిమానాలకు ఎల్లప్పుడూ విలువ ఇస్తానని తెలిపారు.రాఖీ పౌర్ణమి సందర్భంగా అందోల్--జోగిపేట మున్సిపల్ పరిధిలోని ఆడపడుచులందరికీ, వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ఆగస్టు 30 న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సతీమణి కీ శే పల్లె ఉమా 8 వర్ధంతి

- భారీ ఎత్తున వర్ధంతి వేడుకలు
- హాజరుకానున్న మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు
- వర్ధంతి వేడుకలకు హాజరుకావాలని నియోజవర్గ ప్రజలకు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేక ఆహ్వానం





**అనంతపురం బ్యూరో ఆగస్టు 28 ప్రజా వాణి** పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల,బాలాజీ విద్యాసంస్థల వ్యవస్థాపకురాలు అమృతమూర్తి కీ శే పల్లె ఉమా 8 వ వర్ధంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించనున్నట్లు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన మీడియా ద్వారా వెల్లడించారు. రాప్తాడు మండలం ప్రసన్నాయన పంచాయతీలోని పల్లె వ్యవసాయ క్షేత్రంలో ఉన్న పల్లె ఉమా ఘాట్ వద్ద ఆగస్టు 30 ఆదివారం ఉదయం 10 గంటలకు పల్లె కుటుంబ సభ్యులు పల్లె ఉమా కి ముందుగా ఘన నివాళులు అర్పించనున్నారు. ఈ వర్ధంతి వేడుకలకు పుట్టపర్తి నియోజవర్గంలోని కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు, కూటమి పార్టీలకు సంబంధించిన టీడీపీ ,బిజెపి ,జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులతోపాటు ముఖ్యంగా నియోజవర్గ ప్రజలు అనంతపురం జిల్లాలోని కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పల్లె అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నియోజవర్గ ప్రజలను కోరారు. ఇదే ఆహ్వానంగా భావించి పల్లె ఉమా వర్ధంతి వేడుకలకు ప్రజలు ,పల్లె అభిమానులు నియోజవర్గ ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు హాజరుకావాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేకంగా ఆహ్వానం పలికారు.

# మణుగూరు స్టోర్ గ్రౌండ్‌లో ఘర్షణ.. యువకుడి మృతి...

- ప్రశాంతంగా ఉండే మణుగూరులో కలకలం..
- యువకుడి మృతితో పట్టణ ప్రజల్లో ఆందోళన..





**మణుగూరు/మన ప్రజావాణి (28 ఆగస్టు 26):** ప్రశాంత వాతావరణానికి పేరున్న మణుగూరు పట్టణంలో గురువారం చోటుచేసుకున్న ఘర్షణ తీవ్ర కలకలం రేపింది. మణుగూరు స్టోర్ గ్రౌండ్ వద్ద రెండు వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో సింహాద్రి శివ (28) మృతి చెందినట్లు సమాచారం. ఈ ఘటనతో మణుగూరు పట్టణ ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు.

వర్కర్‌కు జరిగిన వివాదమే ఘర్షణకు కారణమా?

అందిన ప్రాథమిక సమాచారం ప్రకారం బాంబే కాలనీకి చెందిన సింహాద్రి శివ వద్ద పనిచేసే ఓ వర్కర్‌కు కొందరితో వివాదం ఏర్పడినట్లు తెలుస్తోంది. ఈ వివాదం నేపథ్యంలో శివను మణుగూరు స్టోర్ గ్రౌండ్‌కు పిలిపించినట్లు సమాచారం. అక్కడ రెండు వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో శివపై పలువురు దాడి చేసినట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా శివ చాతిపై పిడిగుద్దులు గుద్దడంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. అయితే ఘటనకు సంబంధించిన పూర్తి కారణాలు, అసలు ఏం జరిగింది అనే విషయాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.

ఎంకే గ్యాంగ్"పై కుటుంబ సభ్యుల ఆరోపణలు

ఈ ఘటనలో "ఎంకే గ్యాంగ్"గా పేర్కొంటున్న వ్యక్తులే శివపై దాడి చేశారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. అయితే ఈ ఆరోపణలను పోలీసులు అధికారికంగా ధృవీకరించాల్సి ఉంది. ఘటనలో ఎవరు పాల్గొన్నారు? ఘర్షణకు అసలు కారణం ఏమిటి? శివను అక్కడికి ఎందుకు పిలిపించారు? అనే అంశాలపై పోలీసులు దర్యాప్తు చేపట్టాల్సి ఉంది.

గ్యాంగుల పేర్లు వినిపించడంపై మణుగూరు ప్రజల్లో ఆందోళన..

ఇప్పటివరకు ప్రశాంతంగా ఉండే మణుగూరు పట్టణంలో గ్యాంగులు, గ్యాంగ్‌స్టర్ల పేర్లు వినిపించే స్థాయిలో ఘర్షణ జరగడం పట్ల ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒక చిన్న వివాదం చివరకు ఒక యువకుడి ప్రాణం పోయే పరిస్థితికి దారితీయడం పట్టణ ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. మణుగూరులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. యువత గ్యాంగులుగా ఏర్పడి వివాదాలకు పాల్పడకుండా కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, పట్టణంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై నిఘా పెంచాలని స్థానికులు కోరుతున్నారు.

శివ మృతితో కుటుంబంలో విషాదం

28 ఏళ్ల వయసులోనే శివ మృతి చెందడంతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.ఈ ఘటనకు బాధ్యులు ఎవరైనా సరే పూర్తి స్థాయిలో దర్యాప్తు చేసి, నిజానిజాలను వెలుగులోకి తీసుకురావాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. మరో వైపు ఘటనపై పోలీసులు పూర్తి వివరాలను సేకరిస్తున్నట్లు సమాచారం. పోస్టుమార్టం నివేదిక, పోలీసుల దర్యాప్తు, ప్రత్యక్ష సాక్షుల వివరాలు వెలుగులోకి వచ్చిన తర్వాత ఘటనకు సంబంధించిన పూర్తి వాస్తవాలు మరింత స్పష్టమయ్యే అవకాశం ఉంది.

# ఐదు రోజుల పని దినాలు అమలు చేయాలి






**ప్రజావాణి ఆగస్టు :28 కామారెడ్డి జిల్లా ప్రతినిధి** ప్రభుత్వ రంగ బ్యాంకు ఉద్యోగులు, అధికారుల భారీ ప్రదర్శన 2015లో జరిగిన బ్యాంకు ఉద్యోగుల వేతన సవరణలో భాగంగా కేంద్ర ప్రభుత్వం అంగీకరించిన ఐదు రోజుల పని దినాల విధానాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ రంగ బ్యాంకుల ఉద్యోగులు, అధికారులు శుక్రవారం కామారెడ్డి పట్టణంలోని సిరిసిల్ల రోడ్డులో ప్రదర్శన నిర్వహించారు.దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ బ్యాంకుల ఉద్యోగులు, అధికారులు చేపట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా కామారెడ్డిలోనూ బ్యాంకు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఐదు రోజుల పని దినాల అమలుపై 2015లో ఇచ్చిన హామీని కేంద్ర ప్రభుత్వం దశాబ్దం గడిచినా అమలు చేయకపోవడం పట్ల ఉద్యోగ సంఘాల నాయకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

సెప్టెంబర్ 11న దేశవ్యాప్త సమ్మెకు నోటీసు

తమ ప్రధాన డిమాండ్లను పరిష్కరించకపోతే సెప్టెంబర్ 11న దేశవ్యాప్తంగా సమ్మె నిర్వహించనున్నట్లు బ్యాంకు ఉద్యోగ సంఘాలు ఇప్పటికే సమ్మె నోటీసు ఇచ్చాయని నాయకులు తెలిపారు. ఐదు రోజుల పని దినాల విధానాన్ని తక్షణమే అమలు చేసి, ఉద్యోగులకు ఇచ్చిన హామీని కేంద్ర ప్రభుత్వం నిలబెట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు.

వివక్షకు దారితీస్తున్న PLIని రద్దు చేయాలి

బ్యాంకుల్లో అమలు చేస్తున్న PLI (Performance Linked Incentive--పనితీరు ఆధారిత ప్రోత్సాహకం) విధానాన్ని రద్దు చేయాలని ఉద్యోగ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. వ్యక్తిగత పనితీరు ఆధారంగా ప్రోత్సాహకాలు ఇవ్వడం వల్ల ఉద్యోగులు, అధికారుల మధ్య తీవ్ర వివక్షకు దారితీసే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు.ఒక స్థాయి ఉద్యోగులకు 365 రోజుల బోనస్ ప్రకటించి, కింది స్థాయి ఉద్యోగులకు కేవలం 15 రోజుల బోనస్ ఇవ్వడం తీవ్ర వివక్షకు నిదర్శనమని నాయకులు ఆక్షేపించారు. ఉద్యోగులందరికీ సమాన న్యాయం జరిగే విధంగా బోనస్ విధానాన్ని రూపొందించాలని వారు కోరారు.

2015లో ఇచ్చిన హామీని అమలు చేయాలి.. ఐదు రోజుల పని దినాలను తక్షణమే ప్రవేశపెట్టాలి.. వివక్షతో కూడిన PLI విధానాన్ని రద్దు చేయాలి అంటూ ఉద్యోగులు, అధికారులు నినాదాలు చేశారు.

# అగస్టు 31 న జరిగే మాలల ఛలో సెక్రటేరియట్ ను విజయవంతం చేయండి

- జాతీయ మాల మహానాడు
- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుట్టి సత్యనారాయణ
- ఛలో సెక్రటేరియట్ కరపత్రాల ఆవిష్కరణ



**మద్దూరు ఆగస్టు28, ప్రజా వాణి,** మాలలకు విద్య, ఉద్యోగ అవకాశాల్లో జరుగుతున్న అన్యాయాన్ని నివారించేందుకు రోస్టర్ విధానాన్ని సవరించాలని జాతీయ మాల మహానాడు డిమాండ్ చేసింది. ఈ నెల 31న చలో సెక్రటేరియట్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుట్టి సత్యనారాయణ తెలిపారు. మద్దూరు మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ముందు కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమ సమావేశంలో "చలో సెక్రటేరియట్" కు సంబంధించిన వాల్ పోస్టర్ ను ఆయన పలువురు నాయకులతో కలిసి విడుదల చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూమాలలకు కేటాయించిన 5 శాతం రిజర్వేషన్ పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని వారు ఆరోపించారు. ప్రభుత్వం జారీ చేసిన జీఓ 99లో మాలలకు రోస్టర్ పాయింట్ల కేటాయింపుపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ,20 పాయింట్లలోపు రెండు పాయింట్లు మాలలకు కేటాయించాలని డిమాండ్ చేశారు.మాల విద్యార్థులు, ఉద్యోగులు,మేధావులు పెద్ద సంఖ్యలో చలో సెక్రటేరియట్ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో డివిజన్ అధ్యక్షులు చింతల విజయ్, మద్దూరు మండల అధ్యక్షుడు బొప్పె నాగయ్య,తాటి యాదగిరి,కొమురవెల్లి కనకయ్య,సనాది నర్సింలు, నీరటి మహేందర్,నీరటి బాలయ్య, బంటు చంద్రియ, చేశీచల యాదగిరి,సాలాది దినేష్,నీరటి కిషోర్ నీల అశోక్,కొమురవెల్లి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# ఆకుల మహేందర్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న

● ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 28 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** బీఆర్ఎస్ పార్టీ ఉప్పల్ డివిజన్ నాయకులు ఆకుల మహేందర్ గారి పుట్టినరోజు సందర్భంగా నాచారం లోని సాధనలో నిర్వహించిన కేక్ కటింగ్ పండ్ల పంపిణీ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆకుల మహేందర్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, ప్రజాసేవలో మరింత ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు.అనంతరం కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలతో కలిసి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు. సాధనలో ఉన్నవారికి పండ్లు పంపిణీ చేసి, వారితో ఆత్మీయంగా ముచ్చటించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని ఆకుల మహేందర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# బాలికల విద్యే దేశ సాధికారతకు పునాది

- బాలికను చదివిద్దాం--దేశాన్ని సాధికారత వైపు నడిపిద్దాం.
- సందేశంతో రాఖీలు కట్టిన బాలసదనం బాలికలు.
- బాలికలను ఆశీర్వదించి మిఠాయిలు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.





**ములుగు జిల్లా ప్రతినిధి(ప్రజావాణి):-**రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలసదనం బాలికలు శుక్రవారం ములుగు నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావును కలిసి రాఖీలు కట్టారు. "బాలికను చదివిద్దాం--దేశాన్ని సాధికారత వైపు నడిపిద్దాం" అనే సందేశంతో ప్రత్యేకంగా రూపొందించిన రాఖీలను కలెక్టర్‌కు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ బాలికలను ఆప్యాయంగా పలకరించి ఆశీర్వదించడంతోపాటు మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాలికలతో మాట్లాడుతూ క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని జీవితంలో మంచి స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.బాలికల సంరక్షణ, విద్య, ఆరోగ్యం, భద్రత, నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వారికి మెరుగైన సేవలు అందించాలని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. బాలికల అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలను జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ అందిస్తుందని భరోసా కల్పించారు.జిల్లా సంక్షేమ అధికారి ఇ.పి. ప్రేమలత మాట్లాడుతూ రక్షాబంధన్ ప్రేమానుబంధంతోపాటు పరస్పర బాధ్యత, రక్షణకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. ఒక బాలికను చదివించడం ద్వారా ఆమె భవిష్యత్తుతోపాటు కుటుంబం, సమాజం, దేశ పురోగతికి బాటలు వేయవచ్చని పేర్కొన్నారు. బాలికలకు సురక్షితమైన వాతావరణం, సమాన అవకాశాలు కల్పించి వారి ప్రతిభను ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు.ఈ కార్యక్రమంలో బాలల సహాయవాణి జిల్లా సమన్వయకర్త నరేష్, బాలసదనం సిబ్బంది అరుణ, రాణి, సఖి కేంద్రం సిబ్బంది లావణ్య, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాఖీ పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న విప్ దంపతులు...

- బీర్ల ఐలయ్య బీర్ల అనితలు రాఖీ కట్టిన మహిళలు బందువులు.





**ఆగస్టు 28 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** రాఖీ పౌర్ణమి పండుగను పురస్కరించుకుని ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య , బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత శుక్రవారం రోజు రాఖీ పండుగ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన ఆడపడుచులు,మహిళలు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యకి రాఖీలు కట్టి రాఖీ (పౌర్ణమి) పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆప్యాయత , అను రాగాలకు ప్రతీకగా నిలిచే రాఖీ పండుగ సందర్భంగా ఆడపడుచులు చూపిన ప్రేమాభిమానాలకు బీర్ల అయిలయ్య వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత అన్నదమ్ములకు స్వయంగా రాఖీలు కట్టి రాఖీ పౌర్ణమిశుభాకాంక్షలు తెలిపారు. సోదర , సోదరీ మణుల మధ్య ప్రేమాను రాగాలు , ఆత్మీయత , అనుబంధాలు మరింత బలపడాలని ఆకాంక్షించారు. రాఖీ పండుగ ప్రతి కుటుంబం లో సంతోషాలను నింపాలని , అన్నా చెల్లెళ్లు , అక్కాతమ్ముళ్ల మధ్య ఆప్యాయతలు ఎల్లప్పుడూ ఇలాగే కొన సాగాలని ఆకాంక్షించారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వృక్ష బంధన్

- చెట్టుకు కట్టిన రాఖీ మన బాధ్యతకు గుర్తు.
- ప్రకృతి మన భవిష్యత్తుకు గుర్తు.
- క్లబ్ అధ్యక్షురాలు డా. శరణ్య యాదవ్.





**రామగిరి, మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 28**రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో వృక్ష బంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు డా.శరణ్య యాదవ్ చెట్లకు రాఖీలు కట్టి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డా.శరణ్య యాదవ్ మాట్లాడుతూ... రాఖీ అంటే కేవలం అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ,ఆత్మీయతకు గుర్తు మాత్రమే కాదని,మనకు ప్రాణవాయువు ను అందిస్తూ జీవనానికి ఆధారంగా నిలుస్తున్న ప్రకృతిని రక్షించాలనే బాధ్యతకు కూడా ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. చెట్లు మన జీవితానికి ఎంతో అవసరమైన ప్రాణ వాయువును అందించడంతో పాటు పర్యావరణ సమతుల్యతను కాపాడుతున్నాయని తెలిపారు.ప్రతి ఒక్కరూ మొక్కలను నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా చెట్లకు రాఖీలు కట్టి,చెట్లు మనకు ప్రాణవాయువును అందిస్తున్నందుకు వాటిని కాపాడుతూ ప్రకృతి పరిరక్షణకు కట్టుబడి ఉంటామని పర్యావరణ ప్రతిజ్ఞ చేశారు. చెట్లను కాపాడటం అంటే మన భవిష్యత్తును కాపాడటమేనని,పచ్చని వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలను నాటి సంరక్షించాలని లయన్స్ క్లబ్ సభ్యులు కోరారు.

# రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు..



**కూకట్పల్లి (ప్రజావాణి ) ఆగస్టు 28 ప్రతినిధి మునిపల్లి నరేష్ యాదవ్.**చిన్నారి పంతులు కదుతున్న రాఖి పండుగ సందర్భంలో, కుటుంబ సభ్యులందరికీ రాఖీ పౌర్ణమి (రక్షాబంధన్) హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల పవిత్రమైన అనుబంధానికి, ప్రేమాభిమానాలకు ప్రతీకగా ఉన్న ఈ పండుగ వారి జీవితాల్లో సంతోషం, ఆయురారోగ్యాలను నింపాలని ఆకాంక్షించారు

# అనాధ బాలలకు రాఖీలు కట్టిన సింగర్ హేమలత






**ప్రజావాణి,ఇనుగుర్తి:**తోడు నీడ లేక అనాధాశ్రమంలో పెరుగుతున్న బాల బాలికలపై మమకారంతో మండల కేంద్రం ఇనుగుర్తి పట్టణానికి చెందిన ప్రముఖ సింగర్ ఆడెపు హేమలత రాఖీలు కట్టి సోదర భావాన్ని చాటిచెప్పింది. రాఖీ పౌర్ణమి పురస్కరించుకుని శుక్రవారం హైదరాబాద్ మియాపూర్ లోని ఓం సాయి పేద బాలికల,వృద్ధాశ్రమాన్ని ఆమె సందర్శించింది. బాలబాలికలకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు.మిఠాయిలు అందజేశారు. ఈ సందర్భంగా వారికి రాఖీ పౌర్ణమి ప్రాముఖ్యతను తెలిపారు.దీంతో వారు ఆత్మీయతను చాటుతూ ఆనందం వ్యక్తం చేసినట్లు హేమలత తెలిపారు.ఆశ్రమంలో చికిత్స పొందుతున్న వృద్ధుని వద్దకు వెళ్లి రాఖీ కట్టడంతో ఆయన సంతోషానికి అవధులు లేవని ఆమె తెలిపింది. ఈ సందర్భంగా వృద్ధుడు చల్లగా ఉండాలని ఆశీర్వదించినట్లు చెప్పారు.ఆశ్రమంలో ఒక్కొక్కరితో మాట్లాడడంతో వారి నేపథ్యం కన్నీళ్లు తెప్పించాయని పేర్కొంది. రాఖీ పౌర్ణమి రోజున వారిని కలిసి ఆత్మీయ అనురాగాలు పంచుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు ఆమె తెలిపారు. కాగా హేమలత పుట్టిల్లు ఇనుగుర్తి కాగా హైదరాబాదులో తన భర్త మంద దామోదర్ విద్యుత్ శాఖ అధికారిగా విధులు నిర్వర్తిస్తుండటంతో అక్కడే వారి కుటుంబం ఉంటోంది. నవ హృదయ రాగం సంస్థ ద్వారా పలువురు గాయనీలతో కలిసి పలు ప్రదర్శనలు ఇస్తూ ప్రముఖ సింగర్ గా ఎదిగారు.

# విద్యార్థినులతో రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఆగస్టు 28** రాఖీ పౌర్ణమి సందర్భంగా శుక్రవారం దామరచర్లమండల కేంద్రం లోని ట్రైబల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించిన రక్షాబంధన్ వేడుకలలో మిర్యాలగూడశాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డివిద్యార్థి నులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా గురుకుల విద్యార్థినులు ఎమ్మెల్యే బీఎల్ఆర్ కు రాఖీలు కట్టి తమ ఆప్యాయతను చాటుకున్నారు. ఎమ్మెల్యే విద్యార్థినుల చేత రాఖీలు కట్టించుకునిఆశీర్వదించారు. విద్యార్థినుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని, ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.అనంతరం రక్షాబంధన్ సందర్భంగా ఎమ్మెల్యే బత్తులలక్ష్మారెడ్డి,మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుర్ర నాగునాయక్,మాజీ సర్పంచ్ బంటు కిరణ్, లు కలిసి విద్యార్థినులకు కానుకగా పాఠశాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పన కోసం రూ.1.50 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.విద్యార్థుల విద్యాభివృద్ధితో పాటు గురుకుల పాఠశాల లో మెరుగైన మౌలిక వసతు లుకల్పించేందుకు తనవంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు. రక్షాబంధన్ స్ఫూర్తితో ప్రేమ, బాధ్యత, పరస్పర గౌరవం వంటివిలువలనుపెంచుతూ అందరంకలిసిపనిచేయాలని అన్నారు. రక్షాబంధన్ పర్వదినాన్నివిద్యార్థినులతో కలిసిజరుపుకోవడం ఆనందంగా ఉందనిఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లోగురుకులపాఠశాలఅధ్యాపకులు సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్త లుతదితరులుపాల్గొన్నారు.

# "రాఖీ పండుగ"ప్రతి కుటుంబంలో ప్రేమానురాగాలు పెంపొందించాలి

- కుటుంబంతో కలిసి ఘనంగా పండుగ వేడుకలు
- జాలపల్లి గ్రామ సర్పంచ్ కమలాకర్ యాదవ్





**మద్దూరు ఆగస్టు28, ప్రజా వాణి,** కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ జాల పల్లి గ్రామ సర్పంచ్ చేట్కూరి కమలాకర్ యాదవ్తన కుటుంబ సభ్యులతో కలిసి రాఖీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మరియు కుటుంబ సభ్యులతో కలిసి రాఖీ పండుగ వేడుకల్లో పాల్గొన్నారు..ఈ సందర్భంగా సోదరి, సోదరులకు రాఖీ కట్టి,రాఖీ పండుగ ప్రాముఖ్యతను తెలిపారు.కుటుంబ సభ్యులంతా కలిసి రాఖీ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.ఈ సందర్భంగా జాలపల్లి సర్పంచ్ చేట్కూరి కమలాకర్ యాదవ్మాట్లాడుతూ.. మన జీవితంలో సోదర సోదరీమణుల బంధానికి ఎంతో ప్రాధాన్యత ఉందని,ఆ ఆత్మీయ బంధాన్ని రాఖీ పండుగ మరింత గుర్తు చేస్తుందని అన్నారు.రాఖీ పండుగ ప్రతి కుటుంబంలో ప్రేమానురాగాలు, ఆత్మీయతను మరింత పెంపొందించాలని కోరుకున్నారు.సోదర సోదరీ మణుల మధ్య అనుబంధం ఎల్లప్పుడూ ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు.ప్రతి ఒక్కరి జీవితాల్లో సంతోషం, శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆయన కోరుకున్నారు.అదే విధంగా మండలంలోని లద్నూరు గ్రామంలో రాఖీ పండుగను మండల బి అర్ ఎస్ యూత్ నాయకులు పాకాల కిరణ్ కుమార్ కూతురు చిన్నారి క్రితిర రాణికి తన తో బుట్టువులు రాఖీ కట్టి సోదర భావం కనబరచారు.

# పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత: సూర్యాపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవేటి రామారావు



**కోదాడ, ఆగస్టు 28:/ ప్రజావాణి** మొక్కలను నాటడమే కాకుండా, వాటిని మన తోబుట్టువులలా భావించి సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సూర్యాపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవేటి రామారావు పిలుపునిచ్చారు.కోదాడ పట్టణంలో స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ మరియు విజయీభవ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో పర్యావరణ హితంగా 'వృక్షాబంధన్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చెట్లకు రాఖీలు కట్టి, వాటి రక్షణకై ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వంగవీటి రామారావు మాట్లాడుతూ.. సమాజ శ్రేయస్సు కోసం స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ అందిస్తున్న సేవలు ఎంతో అభినందనీయమన్నారు. ప్రకృతిని కాపాడుకుంటేనే మానవ మనుగడ సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ తమ వంతుగా మొక్కలను రక్షించాలని కోరారు.ఆర్యవైశ్య సంఘం కోదాడ అధ్యక్షుడు పైడిమర్రి నారాయణరావు మరియు వెంపటి వెంకటరమణ మాట్లాడుతూ.. పండుగల వేళ ఇలాంటి వినూత్న పర్యావరణ కార్యక్రమాలను చేపట్టడం సమాజానికి మంచి సందేశాన్ని ఇస్తుందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కో-ఆర్డినేటర్లు దేవరశెట్టి శంకర్, చిదేళ్ళ హనుమంతరావు, స్వర్ణభారతి స్వయంసేవక్ (రాూ) సభ్యులు కాలంగి వెంకటేశ్వర్లు, రామకృష్ణ, స్వామి శ్రీనివాసరావు పాల్గొన్నారు. అలాగే యూత్ వింగ్ సభ్యులు వెంపటి ప్రసాద్, మహిళా విభాగం సభ్యులు అనంతలక్ష్మి, వెంపటి సునీత మరియు ప్రధాన కార్యదర్శి శ్రీమతి చారుగుండ్ల ప్రవీణ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతం చేసినందుకు స్వర్ణభారతి స్వయం సేవక్ సభ్యులు హాజరైన పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# రక్షాబంధన్ పండగ పేరుతో SRTC దోపిడి

- అధిక చార్జీల వసూలు - ప్రయాణికుల ఆగ్రహం



**చిలిపిచెడ్.ఆగస్టు 28 మన ప్రజావాణి** రక్షాబంధన్ పండగ సందర్భంగా ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని TGSRTC (టీఎస్ ఆర్టీసీ) ప్రత్యేక బస్సులు నడుపుతున్న విషయం తెలిసిందే. ఈ నెల 27వ తేదీ నుంచి 31వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా 5000 ప్రత్యేక సర్వీసులు నడుపుతున్నట్లు యాజమాన్యం ప్రకటించింది.అయితే మెదక్ జిల్లా నర్సాపూర్ డిపోకు చెందిన బస్సు, స్పెషల్ బస్ బోర్డుతో నర్సాపూర్ టు జోగిపేట మార్గంలో నడుపుతున్నారు. ఈ బస్సులో ప్రయాణించే సామాన్య ప్రయాణికుల నుండి అధిక చార్జీలు వసూలు చేస్తున్నారు.సాధారణ రోజుల్లో సిరిపురం నుండి ఫైజాబాద్ వరకు సాధారణ బస్సులో రూ.10 టికెట్ ఉండగా, ప్రస్తుతం నడుపుతున్న స్పెషల్ బస్సులో అదే దూరానికి రూ.30 వసూలు చేస్తున్నారు. అంటే మూడు రెట్లు అదనపు చార్జీ.మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఉచిత ప్రయాణం అందుబాటులో ఉన్నప్పటికీ, పురుష ప్రయాణికులు, విద్యార్థులు, కూలీలు ఈ పెంపుతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పండగ పూట ఆర్టీసీ ప్రయాణికులను దోచుకోవడం అలవాటుగా మారిందని ప్రయాణికులు మండిపడుతున్నారు.ప్రభుత్వ ఉత్తర్వు ప్రకారం స్పెషల్ బస్సుల్లో 1.5 రెట్లు మాత్రమే పెంచాలని నిబంధన ఉంటే, క్షేత్ర స్థాయిలో 3 రెట్లు వసూలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు.

# రక్షాబంధన్ (రాఖీ పౌర్ణమి) పండుగలో అక్క తమ్ముడికి రాఖీ కట్టడం ...



**కూకట్పల్లి గ్రామం: (ప్రజావాణి) ఆగస్టు 28 ప్రతినిధి మునిపల్లి నరేష్ యాదవ్.** రక్షణకు ప్రతీక: 'రక్షాబంధన్' అంటే రక్షణను చేకూర్చే బంధం. తమ్ముడి మణికట్టుపై అక్క కట్టే రాఖీ.. అతనికి అన్ని దిష్టిల నుండి, కష్టాల నుండి రక్షణ కవచంలా పనిచేస్తుందని నమ్ముతారు. బాధ్యతను గుర్తుచేయడం: రాఖీ కట్టించుకున్న తమ్ముడు.. తన అక్కకు జీవితాంతం తోడుగా ఉంటానని, ఆమెకు ఎలాంటి కష్టం వచ్చినా రక్షిస్తానని మనస్ఫూర్తిగా ప్రతిజ్ఞ చేస్తాడు. నిస్వార్థమైన ప్రేమ: లోకంలో ఎలాంటి స్వార్థం లేని పవిత్రమైన బంధం తోబుట్టువుల బంధం. రాఖీ పండుగ ఈ అనురాగాన్ని, ఆప్యాయతను మరింత పటిష్టం చేస్తుంది. సోదరుడి శ్రేయస్సు: రాఖీ కట్టే సమయంలో అక్క తన తమ్ముడు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని మనసారా దేవుడిని ప్రార్థిస్తుంది. తమ్ముడు తన శక్తి కొద్దీ అక్కకు కానుకలు సమర్పించి ఆమె ఆశీస్సులు తీసుకుంటాడు. సాంప్రదాయ పద్ధతిపూజ: ముందుగా దేవుడి గదిలో పూజ చేసి, రాఖీలను దేవుడి పాదాల చెంత ఉంచుతారు. తిలకం: తమ్ముడిని తూర్పు ముఖంగా కూర్చోబెట్టి, నుదుటిపై కుంకుమ తిలకం దిద్దుతారు. హారతి: తమ్ముడికి దిష్టి తగలకుండా అక్షింతలు వేసి, కర్పూర హారతి ఇస్తారు. రాఖీ కట్టడం: కుడిచేతి మణికట్టుకు మంత్రాలు లేదా శుభకాంక్షలు చెప్తూ రాఖీ కడతారు. తీపి తినిపించడం: రాఖీ కట్టిన తర్వాత తమ్ముడికి నోరు తీపి చేస్తారు.

# ఏఓ 'అవినీతి వ్యవసాయం'పై వెల్లువెత్తుతున్న ఆరోపణలు: 'నామ్‌కే వాస్తే' తనిఖీలతో కాలక్షేపం!




**వెంకటాపురం (నూగూరు), ఆగష్టు 28 (ప్రజావాణి):** మండల వ్యవసాయ అధికారి (ఏఓ) విధుల్లో చూపుతున్న తీవ్ర నిర్లక్ష్యం, అక్రమాలపై స్థానిక ప్రజలు, రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని ఫెర్టిలైజర్, పెస్టిసైడ్ షాపుల్లో అసలు ఎంత యూరియా, కాంప్లెక్స్ ఎరువుల నిల్వలు (స్టాక్) ఉన్నాయో సరిచూడకుండా కేవలం 'నామ్‌కే వాస్తే' తనిఖీలతో కాలక్షేపం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. పాయింట్ ఆఫ్ సేల్ (పీఓఎస్) మిషన్లలోని లెక్కలను, గోడౌన్లలోని బస్తాలను సరిచూడకపోవడం వెనుక పెద్ద ఎత్తున మామూళ్ల పర్వం నడుస్తోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. షాపుల లైసెన్సుల మంజూరు, రెన్యువల్ల పేరుతో భారీగా వసూళ్లకు పాల్పడుతున్నారని, నాసిరకం బయో మందులు, గడ్డి మందుల అక్రమ విక్రయాలపై ఆర్టీఐ ద్వారా వివరణ కోరినా ఏఓ సమాధానం ఇవ్వకుండా దాటవేస్తున్నారని బాధితులు మండిపడుతున్నారు. రైతుల సంక్షేమాన్ని పక్కనపెట్టి అడ్డదారుల్లో సొమ్ము చేసుకుంటున్న సదరు అధికారిపై జిల్లా కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారి (డిఏవో) తక్షణమే స్పందించి శాఖాపరమైన విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని మండల రైతాంగం డిమాండ్ చేస్తోంది.

# రొంపి కుంట కళాకారునికి పురస్కారం.



**కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 28.** కమాన్పూర్ మండలం రొంపిగుంట గ్రామానికి చెందిన పులిపాక బానయ్య కు పురస్కారం అందజేసి ఘనంగా సన్మానించారు. ప్రపంచ జానపద దినోత్సవ వేడుకలు తెలంగాణ ప్రభుత్వం భాష సంస్కృతిక శాఖ వారి ఆధ్వర్యంలో పులిపాక బానయ్య అను నన్ను తెలంగాణ ఉద్యమ జానపద కళాకారుల సంఘం పెద్దపెల్లి జిల్లా వారి ఆధ్వర్యంలో శుక్రవారం పెద్దపెల్లి జిల్లా నందన గార్డెన్లో సన్మానించడం జరిగింది. తెలంగాణ సాధన కోసం అనేక స్టేజీలపై ఆడి పాడిన కళాకారులను గుర్తించి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు అన్వోస్ వెంకన్న, నకిరేకంటి కిరణ్ కుమార్, దరువు అంజన్న, ఎండి రజాక్, కలవేని రాణి, పుష్పలత గాజుల రమేష్, చిలుక సమ్మన్న, తదితరులు పాల్గొనడం జరిగింది.

# సిఎం రేవంత్ రెడ్డికి రాఖీ కట్టిన కొత్త స్రవంతి కిషోర్ గౌడ్

- ముఖ్యమంత్రి ఆశీస్సులు పొందిన బోడుప్పల్ మాజీ డిప్యూటీ మేయర్





**మేడిపల్లి ఆగస్టు 28( మన ప్రజావాణి)** రాఖీ పౌర్ణమి సందర్భంగా బోడుప్పల్ మాజీ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాఖి కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీర్వాదాలు తీసుకున్నారు. మహిళల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, కళ్యాణ లక్ష్మి, వంటి అనేక సంక్షేమ పథకాలతో పాటు బీసీ మహిళల కోసం ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. భవిష్యత్తులో మహిళలకు అధిక ప్రాధాన్యతనిస్తూ మరిన్ని నూతన సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి మహిళలను అన్ని రంగాలలో ప్రోత్సహిస్తారని కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ అన్నారు.

# అన్నాచెల్లెళ్లు, మధ్య ఉన్న పవిత్రమైన రక్షాబంధన్...



**కూకట్పల్లి గ్రామం (ప్రజావాణి) ఆగస్టు 28 ప్రతినిధి మునిపల్లి నరేష్ యాదవ్.** ప్రేమానురాగాలకు, రక్షణ బంధానికి ప్రతీకగా శ్రావణ పౌర్ణమి రోజున రాఖీ పండుగ (రక్షాబంధన్) జరుపుకుంటారు. రక్షణ బంధం: 'రాఖీ' అనగా రక్షణ బంధం అని అర్థం. సోదరుడికి ఎలాంటి ఆపదలు రాకుండా, అతను జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలని కోరుకుంటూ సోదరి రాఖీ కడుతుంది. జీవితాంతం అండగా: సోదరికి ఎల్లప్పుడూ తాను రక్షణగా ఉంటానని, తోడుగా నిలుస్తానని సోదరుడు భరోసా ఇస్తాడు. ప్రేమకు కానుకలు: తోబుట్టువులంతా ఒకచోట చేరి ఆప్యాయతలు పంచుకుంటూ, సోదరులు తమ చెల్లెళ్లకు ప్రేమతో కానుకలు అందజేస్తారు. పౌరాణిక నేపథ్యంఇంద్రుని విజయం: పూర్వం దేవదానవ యుద్ధంలో ఇంద్రుడు శక్తులు కోల్పోగా, ఇంద్రాణి శ్రావణ పౌర్ణమి నాడు రక్ష కట్టడంతో ఇంద్రుడు విజయం సాధించాడని పురాణాలు చెబుతున్నాయి. ద్రౌపది – శ్రీకృష్ణుడు: మహాభారతంలో శ్రీకృష్ణుడి వేలికి గాయమైనప్పుడు ద్రౌపది తన చీర కొంగును చింపి కట్టగా, కృష్ణుడు ఆమెను కాపాడుతానని హామీ ఇచ్చాడు. లక్ష్మీదేవి – బలి చక్రవర్తి: శ్రీమహావిష్ణువును వెనక్కి తీసుకురావడానికి లక్ష్మీదేవి బలి చక్రవర్తికి రక్షాబంధనం కట్టిందని ప్రాశస్త్యం ఉంది.

# సేవాస్ఫూర్తితో ఘనంగా కోనేరు శశాంక్ జన్మదిన వేడుకలు.

- 30 మంది నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత.
- ఆడపడుచులకు జన్మదినం సందర్భంగా చీరల పంపిణీ.
- రాఖీలు కట్టి కోనేరు శశాం క్ కు శుభాకాంక్షలు తెలిపిన ఆడపడుచులు.
- కేజీబీవీ పాఠశాలలో కోనేరు శశాంక్ జన్మదిన వేడుకలు.







**కోటగిరి/ప్రజావాణి:**–ఎన్నారై బాన్సువాడ నియోజకవర్గ బీజేపీ నాయకులు కోనేరు శశాంక్ జన్మదిన వేడుకలు శుక్రవారం కోటగిరి మండల కేంద్రంలోని కోనేరు ట్రస్ట్ భవనంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో కోనేరు శశాంక్ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు వేడుకగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని 30 కుటుంబాలకు ఆయన ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా ఆడపడుచులకు చీరలను పంపిణీ చేశారు. రాఖీ పండుగను పురస్కరించుకుని పలువురు ఆడపడుచులు కోనేరు శశాంక్‌కు రాఖీలు కట్టి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కోనేరు ట్రస్ట్ ఆవరణంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా కోటగిరి కేజీబీవీ పాఠశాలలో ఆయన విద్యార్థులతో రాఖీలు కట్టించుకుని, వారికి స్వీట్లు పంపిణీ చేస్తూ జన్మదిన వేడుకలను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ. భవిష్యత్తులో కోనేరు శశాంక్ మరిన్ని సేవా కార్యక్రమాలు చేసి ప్రజలకు మరింత చేరువకావాలని ఆకాంక్షించారు. ఆయనకు భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలు కలిగించాలని మనస్ఫూర్తిగా కోరుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కోనేరు శశాంక్ మాట్లాడుతూ. తన జన్మదినాన్ని పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల మధ్య, సేవా కార్యక్ర మాలతో జన్మదినాన్ని జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. పేద కుటుంబాలకు అండగా నిలవడం, విద్యా ర్థులను ప్రోత్సహించడం, మహిళలను గౌరవించడం వంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబం సర్పంచ్ కుర్లెపు గంగాధర్, ఉప సర్పంచ్ రేపల్లె సాయిప్రసాద్, జిల్లా కౌన్సిల్ మెంబర్ సున్నం సాయిలు, జిల్లా కిసాన్ మోర్చా సెక్రటరీ సాయిరెడ్డి, చందూర్ మాజీ ఎంపీటీసీ నర్సింహులు, బాన్సువాడ రూరల్ అధ్యక్షులు శ్రీను, కోటగిరి మండల బిజెపి పార్టీ అధ్యక్షులు ఏముల నవీన్, రుద్రూర్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు హరికృష్ణ, సీనియర్ నాయకులు పుల్లెల మోహన్ రావు, మహిళా మోర్చా నాయకురాలు శ్యామల కులకర్ణి, మామిడి శ్రీనివాస్, మామిడి రవి, మామిడి సాయిలు, ఓమన్న పటేల్, ప్రకాష్ పటేల్, దావులయ్య, నాగేల్లి శ్రీనివాస్, వడ్ల శ్యామ్, పబ్బా శేఖర్, విలాస్, జగదీష్, శ్యామ్, శివశంకర్, సీతారాం నాయక్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విధానాలపై మరో పోరాటానికి సిద్ధం కావాలి

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి
- ఎంసీపీఐ నాయకులు వస్కుల మట్టయ్య



**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఆగస్టు 28** మిర్యాలగూడ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సమస్యలపై చూపుతున్న నిర్లక్ష్య వైఖరిని, రైతులకు వ్యతిరేకంగా అనుసరిస్తున్న విధానాలపై మరో పోరాటానికి సిద్ధం కావాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో 2000 సంవత్సరంలో హైదరాబాద్ లోని బషీర్‌బాగ్ వద్ద నాటి ప్రభుత్వం తీసుకున్న విద్యుత్ సంస్కరణలను వ్యతిరేకిస్తూ జరిగిన పోరాటంలో అమరులైన విష్ణువర్ధన్ రెడ్డి, రామకృష్ణ, బాలస్వామిలచిత్రపటాలకు పూలమాలలు వేసి వామ పక్షాలఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ, నాటి టీడీపీ ప్రభుత్వం కొత్తగా విద్యుత్ సంస్కరణల పేరుతో విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించే ప్రయత్నం చేసిందని, దాన్ని వ్యతిరేకిస్తూ ఆనాడు హీరోచిత పోరాటం జరిగిందని గుర్తు చేశారు. ఆ పోరాటంలో ముగ్గురు అమరులయ్యారని తెలిపారు. ఆనాడు విద్యుత్ సంస్కరణల పేరుతో వ్యవసాయానికి మీటర్లు పెట్టాలన్న నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించామని, నేడు కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ రంగంలో అనేక మార్పులు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నాయనిఅన్నారు. నేటి కేంద్ర ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని పూర్తిగా తమ గుప్పిట్లో పెట్టుకొని ఏకపక్షంగా, నిరంకుశంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ప్రజలకు ఇవ్వాల్సిన రాయితీలను ఎత్తివేస్తూ, విద్యుత్ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు, విదేశీ, స్వదేశీ కంపెనీలకు అప్పగించే ప్రయత్నం చేస్తోందని, దీన్ని ప్రజలంతా ఐక్యంగా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. రైతులకు ఉచిత విద్యుత్, ప్రజలకు తక్కువ ధరకే విద్యుత్ అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు మల్లేష్, వెంకటేశ్వర్లు, రవి నాయక్, మంగారెడ్డి, పరశురాములు, రామ్మూర్తి, కోడిరెక్క మల్లయ్య, రెడ్డి, దేశిరాం, రామారావు, ల్యాబ్ సంఘం నాయకులు శ్రీను, బుడిగ సైదులు, సీపీఐజిల్లానాయకులు బంటు వెంకటేశ్వర్లు, ఎంసీపీఐ నాయకులు వస్కుల మట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సంస్కరణల పేరిట దోపిడీకి కేంద్రం కుట్ర

- విద్యుత్ అమరుల పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలి
- సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు
- ఘనంగా విద్యుత్ పోరాట అమరుల సంస్మరణ దినం



**ప్రజావాణి, ఆగస్టు 28, హన్మకొండహనుమకొండ :** విద్యుత్ సంస్కరణల పేరిట కార్పొరేట్ వర్గాలకు దోచిపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నిందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం విద్యుత్ పోరాట అమరవీరుల సంస్మరణ దినం కార్యక్రమాన్ని హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ పోరాట అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 2023లో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం విద్యుత్ సంస్కరణల పేరిట కొత్త చట్టం తీసుకువచ్చిందని, రైతుల మోటార్లకు మీటర్లు బిగించి రైతులను దోపిడీ చేయాలని సూస్తున్నదని అన్నారు. విద్యుత్ ను ప్రైవేటు పరం చేసి రైతాంగంతో పాటు అన్ని వర్గాల ప్రజలపై పెనుభారం మోపేలా చూస్తున్నారని అన్నారు. విద్యుత్ ను కూడా ఆదానీ, అంబానీలకు కట్టబెట్టేందుకే రాష్ట్ర జాబితాలో ఉన్న విద్యుత్ పై కేంద్రం పెత్తనం చెలాయిస్తున్నదని అన్నారు. 2000 సంవత్సరంలో జరిగిన విద్యుత్ పోరాట అమరుల స్ఫూర్తితో కేంద్ర విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. నాటి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను, పోలీసు నిర్బంధాన్ని ధిక్కరించి ప్రజల హక్కుల కోసం అమరులైన యోధుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై పోరాటమే అమరులకు అర్పించే నిజమైన నివాళి అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతితో పాటు జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, జిల్లా నాయకులు ఎన్. అశోక్ స్టాలిన్, ఏదునూరి వెంకట్రాజం, కొట్టెపాక రవి, మునిగాల బిక్షపతి, వేల్పుల సారంగపాణి, కండె నర్సయ్య, ఆలకుంట యాకయ్య, చిలుకల బాబు, వెంకటేష్, ఉస్మాన్ పాషా తదితరులు పాల్గొన్నారు. రాజ్ పాల్గొన్నారు

నార్త్ కళ్యాణపురి లోని రాజన్న నాయక్ వారి నివాసం యందు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సుమారు 300 బంజారాలు వారి కుటుంబాలతో కలిసి భాజ భజంత్రీల తో బంజారాల ఆట పాట లతో నార్త్ కళ్యాణ్ నుండి బాలాజీ ఎంక్లేవ్ మీదుగా బ్యాంక్ కాలనీ పార్క్ వరకు ఊరేగింపు గా బయలు దేరి బ్యాంక్ కాలనీ పార్కులో నిమజ్జన కార్యక్రమంతో కార్యక్రమాన్ని ముగించారు. కార్యక్రమంలో గోర్ బంజారాలు శ్రీరామ్, నాగేందర్, బద్రు, మోతిలాల్, బద్రు నాయక్, రఘు, విజయ్, రాజు నాయక్, నెహ్రూ నాయక్, సుమారు 300 కుటుంబాలు పాల్గొన్నారు.

# అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్

- కోనరావుపేట మండల వ్యాప్తంగా ఘనంగా రక్షాబంధన్ వేడుకలు





**కోనరావుపేట, ఆగస్టు 28 ప్రజావాణి** కోనరావుపేట మండల వ్యాప్తంగా రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ప్రజా ప్రముఖులు, యువజన నాయకులు, మహిళలు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొని రక్షాబంధన్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, ప్రజా ప్రముఖులు సోదరీమణులతో రాఖీలు కట్టించుకుని రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ఉన్న ప్రేమ, ఆప్యాయత, అనురాగం, పరస్పర నమ్మకం, బాధ్యతకు రక్షాబంధన్ ప్రతీకగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు. రాఖీ కేవలం దారం కాదు.. ప్రేమకు ప్రతీక, అన్నాచెల్లెళ్ల అనుబంధానికి బలమైన బంధం అని పేర్కొంటూ మహిళల గౌరవం, భద్రతకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని పిలుపునిచ్చారు. రక్షాబంధన్ సందర్భంగా మండలంలోని అన్ని వర్గాల ప్రజలు రాజకీయ భేదాలకు అతీతంగా ఒకే కుటుంబ సభ్యుల్లా కలిసి పండుగను జరుపుకోవడంతో మండల కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది. సోదర––సోదరీమణుల మధ్య ప్రేమానుబంధాలు మరింత బలపడాలని, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని పలువురు ఆకాంక్షించారు.

## రక్తసంబంధాలకే పరిమితం కాకుండా, ఒక తరం నుండి మరో తరానికి ప్రేమను అందించే ఒక అద్భుతమైన బంధం తాత మరియు మనవరాలి అనుబంధం. ఈ నేపథ్యంలో తాతయ్యకు చిన్నారి కట్టే రాఖీకి ఎంతో విశిష్టత ఉంది.




**కుప్ప నగర్ : (ప్రజావాణి) ఆగస్టు 28 ప్రతినిధి మునిపల్లి నరేష్ యాదవ్.** 1. అనురాగం మరియు కృతజ్ఞతరక్షణకు కృతజ్ఞత: సాధారణంగా రాఖీని రక్షణ కోసం కడతారు. చిన్నారికి జీవితంపై అవగాహన కల్పిస్తూ, కథలు చెప్తూ నీడలా నిలిచే తాతయ్యకు కృతజ్ఞతగా ఈ రాఖీ మారుతుంది. నిరపేక్ష ప్రేమ: తాతయ్యల ప్రేమలో ఎలాంటి షరతులు ఉండవు. ఆ నిశ్కల్మషమైన ప్రేమకు చిన్నారి ఇచ్చే గౌరవం ఈ రాఖీ. 2. రెండు తరాల వారధిసంస్కృతి మార్పిడి: పండుగలు, సాంప్రదాయాల విలువలను పెద్దల నుండి పిల్లలు ఎలా స్వీకరిస్తున్నారో చెప్పడానికి ఈ రాఖీ ఒక ప్రతీక. జ్ఞాపకాల నిధి: వయసు మళ్లిన తాతయ్యకు, జీవితం ఇప్పుడే మొదలవుతున్న చిన్నారికి మధ్య ఇది ఒక మధురమైన జ్ఞాపకంగా మిగిలిపోతుంది. 3. భావోద్వేగ రక్షణతాతయ్యకు మానసిక బలం: వృద్ధాప్యంలో ఉన్న తాతయ్యకు ఈ చిన్నారి రాఖీ ఎనలేని సంతోషాన్ని, "నాకోసం ఒకరు ఉన్నారు" అనే మానసిక శక్తిని ఇస్తుంది. ఆశీర్వాదం: రాఖీ కట్టిన చిన్నారి తలపై తాతయ్య పెట్టే చెయ్యి, ఇచ్చే దీవెన ఆ చిన్నారి భవిష్యత్తుకు శ్రీరామరక్షగా నిలుస్తుంది.

# ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్న తాసిల్దార్ కార్యాలయ కొంతమంది అధికారులు

- కాసుల వేటలో పడి ఇష్టానుసారంగా సర్టిఫికెట్లు జారీ చేస్తున్న అధికారులు
- తాసిల్దార్ ను సైతం తప్పుదోవ వ ట్టిస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న
- జిపిఓ శ్రీనివాస్ ఆర్ఐ రంజిత్ రెడ్డి జీపీఓ మేరీ









**జమ్మికుంట ఆగస్టు 25 (ప్రజావాణి)**ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తూ కిందిస్థాయి సిబ్బందిని ఇబ్బందులు పెడుతున్న అధికారులుఈ ముగ్గురి పై ఉన్నత శ్రేణి అధికారులు తాసిల్దార్ ఆర్డీవో కలెక్టర్ సమగ్ర విచారణ జరిపి సస్పెండ్ చేయాలని మండల ప్రజలుకోరుతున్నారుఇల్లందకుంట తాసిల్దార్ కార్యాలయంలో అసలు కథ ఏంటికరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న కొంతమంది సిబ్బంది వారి ఇష్టానుసారంగా ధనార్జన ధ్యేయంగా పనిచేస్తూ సర్టిఫికెట్లు జారీ చేస్తున్నారు కాసులు ఇస్తే గాని పని కాదన్నట్టు వ్యవహరిస్తున్నారు ప్రభుత్వం ఎన్ని నియమ నిబంధన లు పెట్టిన గాని నిబంధనలను పక్కకు పెట్టి నిబంధనలకు వ్యతిరేకంగా అధికారులు పనిచేయడం ఏంటి ఇల్లందకుంట మండలం కనగర్తి గ్రామానికి చెందిన చేలిక సింధుజ తండ్రి చేలిక శ్రీనివాస్ గతంలో ( బిసి--డి ఆరే) కులం సర్టిఫికేట్11--02--2021 లో తాసిల్దార్ కార్యాలయం నుండి కులం సర్టిఫికేటు జారీ చేయబడింది కానీ మళ్ళీ 27--08--2026 రోజున చేలికా సింధుజకు (తెనుగోలు19) అనే సర్టిఫికెట్ను జారి చేశారు అధికారులు. అసలు కథ ఏంటంటే చేలికా సింధుజ ముదిరాజు కులానికి చెందిన బచ్చుల రాజ్ కుమార్ ని కులంతార వివాహం చేసుకొంది అయినా కానీ కులం సర్టిఫికెట్ మారకూడదు చేలికా సింధుజ తండ్రి శ్రీనివాస్ ఉన్న కాడ భర్త పేరు ను పెట్టి సర్టిఫికెట్ జారీ చేయాలి కానీ అక్కడ పనిచేస్తున్న జిపిఓశ్రీనివాస్ ఆర్ ఐ రంజిత్ రెడ్డి కంప్యూటర్ ఆపరేటర్ మేరీ ధనర్జనేదేయంగా పనిచేస్తూ వచ్చిన కాడికి దండుకుంటూ ఇష్టానుసారంగా తాసిల్దార్ ను పక్కదోవ పట్టిస్తూ కులాన్ని మార్చి సర్టిఫికెట్ జారీ చేశారు .ఇది ఇలా ఉంటే ఇల్లందకుంట గ్రామానికి చెందిన ఆరెల్లి శాలిని తండ్రి విజయేందర్19--08--2026 రోజున ఇన్కమ్ సర్టిఫికెట్లో ఆ కుటుంబానికి సంవత్సరా ఆదాయం 12 రూపాయలు ఇన్కమ్ ఉన్నట్టు నిర్ధారించి సర్టిఫికెట్ జారీ చేశారు. అసలు అప్లికేంట్ ఆన్లైన్లో దరఖాస్తు చేసుకుని దరఖాస్తు ఫారాలు అధికారులకు ఇచ్చిన వెంబటే విచారణ చేయకుండా సంవత్సర ఆదాయం 12 రూపాయ ఉన్నట్టు నిర్ధారించి సర్టిఫికెట్ జారీ చేశారు. జిపిఓశ్రీనివాస్ ఆర్ ఐ రంజిత్ రెడ్డి జిపిఓ మేరీ ఇష్టానుసారంగా పైసలు దండుకుంటూ తాసిల్దార్ను తప్పుదోవ పట్టిస్తూ సర్టిఫికెట్లు జారీ చేస్తున్నారు. ప్రభుత్వం ఎన్నో నియమ నిబంధనలను పెట్టిన గాని వాటిని తుంగలో తొక్కి నిబంధనలకు విరుద్ధంగా సర్టిఫికెట్లు జారీ చేస్తున్నారు గతంలో కూడా ఆదాయం సర్టిఫికెట్ ,ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కు 11 వేల రూపాయలు లంచం అడిగినట్లు కనగర్తి గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఆరోపించినట్లు విశ్వాసనీయ సమాచారం ప్రభుత్వం వేలకు వేల జీతాలు చెల్లిస్తూ ప్రజలకు సేవ చేయమంటే కానీ అధికారులు మాత్రం జీతంతో పాటు లంచాలకు దిగజారి ఉన్నత అధికారులను తప్పుదోవ పట్టిస్తూ సర్టిఫికెట్లు జారీ చేస్తున్నారు ఇది ఇలానే కొనసాగితే సర్టిఫికెట్లు తీసుకున్నవారు ముందు ముందు చాలా ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది నేటితోనైనా అధికారులు సక్రమంగా పనిచేస్తారో లేరో ఈ ముగ్గురిపై మండల తాసిల్దార్ ఆర్డీవో జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ జరిపి వారిని సస్పెండ్ చేయాలని ఇల్లందకుంట మండల ప్రజలు కోరుతున్నారు

# తోడబుట్టిన తోడు అనుబంధమైన రోజు నేడు




**కూకట్పల్లి (ప్రజావాణి) ఆగస్టు 28 ప్రతినిధి మునిపల్లి నరేష్ యాదవ్.**అన్నాచెల్లెళ్లు లేదా అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారు. అన్నకుగాని తమ్మునికిగాని ప్రేమ సూచకంగా సోదరి కట్టే రాఖీ అని పిలిచే ఒక పట్టీని కట్టడం ఈ పండుగ ప్రాధాన్య విశేషం. రాఖీ అనగా రక్షణ బంధం. ఇది అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ముళ్ళు బంధానికి బలంగా పునాది వేసేది ఈ రాఖి పండుగ.

# శ్రీ వీరాంజనేయస్వామి విగ్రహప్రతిష్ఠ మహోత్సవం

- హాజరైన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు :



**ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆగస్టు 28 (ప్రజావాణి న్యూస్) :** నియోజకవర్గం లోని మంచాల మండలం ఎల్లమ్మతాండ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ మాందాపురం వీరాంజనేయస్వామి గణపతి మరియు నాగదేవత విగ్రహప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమానికి ఎల్లమ్మతండా గ్రామానికి విచ్చేసిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమా ర్ రెడ్డి ని గ్రామసర్పంచ్ జవహర్ లాల్ మరియు మాజీ డైరెక్టర్ అనసూయ గ్రామశాఖ అధ్యక్షులు సపవట్ రవి సాపావట్ చిన్న వాంజ లు ఘనస్వాగతం పలికి శాలువాతో సన్మానం చేశారు. అనంతరం వీరాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేశారు రాఖీపౌర్ణమి సందర్భంగా బిఅర్ఎస్ పార్టీ రాష్ట్రనాయకుడు మంచి రెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డికి మహిళలు రాఖీలు కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఅర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు చీరాల రమేష్, ప్రధాన కార్యదర్శి కట్రోత్ బహదూర్ నాయక్, మాజీ ఎంపీపీ నర్మదా లచ్చిరాం నాయక్, మాజీ వైస్ ఎంపీపీ నర్సింగ్ వెంకటేష్ గౌడ్, నారి యాదయ్య, జంగారెడ్డి, నర్సింగ్ అనిత, వనపర్తి బద్రీనాథ్, సర్పంచ్ లు మంచాల రవి రఘు, రాంచందర్ నేనావత్ శాంతా రాజు నాయక్, రాణి, శ్రీనునాయక్, జర్కోని రాజు, ప్రకాష్ రెడ్డి చిందం జంగయ్య, బొట్టు ప్రవీణ్, మహేందర్ యాదవ్, పున్నము రాము, చందు, సతీష్, చింతగింది వీరేష్, మరియు గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు

# భద్రాచలం ఐటీడీఏలోని ట్రైబల్ మ్యూజియం భళా..

- హరిలాల్ సింగ్ రిటైర్డ్ ఎస్ఎ స్సీఎల్ సూపర్వైజర్ చత్తీస్గడ్ రాష్ట్రం
- ట్రైబల్ మ్యూజియంను సందర్శించిన ఏలూరు జిల్లా పెళ్లి బృందం..





**భద్రాచలం/మన ప్రజావాణి (28 ఆగస్టు 26):** ఐటీడీఏ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మ్యూజియం పాత తరం గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు, వస్తువులు చూపరులకు కనువిందు కలిగేలా ఉన్నాయని చత్తీస్గడ్ రాష్ట్రం ఎస్ ఎస్సీ ఎల్ సర్వే డిపార్ట్మెంట్ రిటైర్డ్ సూపర్వైజర్ హరిలాల్ సింగ్, ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలంనకు చెందిన పెళ్లి బృందం సభ్యులు తెలిపారు. శుక్రవారం రోజు ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను వారు సందర్శించి మ్యూజియంలోని ప్రతి కళాఖండాలను తిలకించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి సన్నిధిలో వివాహం జరిపించి స్వామి వారి దర్శనం చేసుకోగానే గిరిజనుల సంస్కృతికి సంబంధించిన మ్యూజియం ఉందని తెలిసి ట్రైబల్ మ్యూజియం సందర్శనకు రావడం జరిగిందని అన్నారు. మ్యూజియం సందర్శించడానికి వచ్చే యాత్రికులకు మ్యూజియం ఎంట్రెన్స్ లోనే వివిధ కళాఖండాలతో రూపొందించిన అలంకరణాలు ప్రతిబింబించేలా ఉన్నాయని, మ్యూజియం ఆవరణలో నిర్మించిన పాతకాలపు ఇండ్లు గిరిజన తెగల వారిగా వారి సంస్కృతికి తగ్గట్టు డిజైన్ చాలా బాగుందని అన్నారు. చిన్నారులకు ఆటవిడుపుగా క్రీడాస్థలం, యువకుల కోసం బాక్స్ క్రికెట్ ఏర్పాటు చేయడం చాలా బాగుందని అన్నారు. మ్యూజియమును పర్యాటకులు అధిక సంఖ్యలో వచ్చి సందర్శించే విధంగా ఇంకా కొత్త రకం డిజైన్లు రూపొందించాలని, సందర్శనకు వచ్చే పర్యాటకుల ద్వారా ఫీడ్బ్యాక్ తీసుకొని వారికి తగ్గట్టు అభివృద్ధిని బట్టి మ్యూజియంలో కళాఖండాలు పొందుపరచాలని అన్నారు. మ్యూజియం ఏర్పాటు చేసిన విధానం చక్కటి నిర్వహణ సిబ్బంది అందించిన సమాచారం ఉద్యమంలోని కళాఖండాలు మాకు చాలా ఆకట్టుకున్నాయని, ట్రైబల్ కల్చర్కు సంబంధించిన మ్యూజియం ఏర్పాటు చేసిన ఐటీడీఏ అధికారులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మ్యూజియం ఇంచార్జ్ ప్రభాకర్ రావు,మాధవి, సలీం తదితరులు పాల్గొన్నారు.

# నార్త్ కళ్యాణపురిలో అంగరంగ వైభవంగా గోర్ బంజారాల తీజ్ పండుగ




**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 28 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** గోర్ బంజారాల లంబాడీలు తీజ్ పండుగను నార్త్ కళ్యాణ్ కాలనీలో ఎంతో అంగరంగ వైభవంగా జరిగాయి.తీజ్ పండుగను గూగులోత్ రాజన్న నాయక్ బానోత్ వెంకన్న నాయక్ ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టే తీజ్ పండుగను అంగరంగ వైభవంగా ఏర్పాటు చేశారు, కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిహెచ్ఎంసి స్థానిక మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు నార్త్ కళ్యాణపురి లోని రాజన్న నాయక్ వారి నివాసం యందు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సుమారు 300 బంజారాలు వారి కుటుంబాలతో కలిసి భాజ భజంత్రీల తో బంజారాల ఆట పాట లతో నార్త్ కళ్యాణ్ నుండి బాలాజీ ఎంక్లేవ్ మీదుగా బ్యాంక్ కాలనీ పార్క్ వరకు ఊరేగింపు గా బయలు దేరి బ్యాంక్ కాలనీ పార్కులో నిమజ్జన కార్యక్రమంతో కార్యక్రమాన్ని ముగించారు. కార్యక్రమంలో గోర్ బంజారాలు శ్రీరామ్, నాగేందర్, బద్రు, మోతిలాల్, బద్రు నాయక్, రఘు, విజయ్, రాజు నాయక్, నెహ్రూ నాయక్, సుమారు 300 కుటుంబాలు పాల్గొన్నారు.

# శ్రీ విఖనస మహర్షి జయంతి వేడుకలు ఘనంగా

- ఎర్రగట్టుగుట్ట శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు
- వైఖానస ఆగమ సంప్రదాయ పరిరక్షణకు కృషి చేయాలి: డా. దీవి అజిత్ కుమార్




**హసన్పర్తి। మన ప్రజావాణి న్యూస్** హసన్పర్తి మండల కేంద్రంలోని ఎర్రగట్టుగుట్ట స్వయంభూ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీ వైఖానస సేవా సమితి ఆధ్వర్యంలో శ్రావణ పౌర్ణమి సందర్భంగా శ్రీ విఖనస మహర్షి జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ విఖనస మహర్షికి భక్తిపూర్వకంగా నివాళులర్పించారు. అనంతరం శ్రీ వైఖానస సేవా సమితి కోశాధికారి డాక్టర్ దీవి అజిత్ కుమార్ మాట్లాడుతూ.. శ్రావణ పౌర్ణమి రోజున శ్రీ విఖనస మహర్షి జయంతిని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు.శ్రీ విఖనస మహర్షి వైఖానస ఆగమ సంప్రదాయానికి మూలపురుషుడిగా, శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆరాధనా విధానానికి విశిష్ట సేవలు అందించిన మహర్షిగా భక్తులచే పూజించబడుతున్నారని తెలిపారు. ఆలయ ఆరాధనా విధానాలు, వైఖానస ఆగమ సంప్రదాయం, సనాతన ధర్మ పరిరక్షణలో ఆయన పాత్ర ఎంతో గొప్పదని పేర్కొన్నారు.ప్రస్తుత తరానికి మన ఆధ్యాత్మిక విలువలు, సంస్కృతి, సంప్రదాయాల ప్రాముఖ్యతను తెలియజేస్తూ.. వాటిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని డాక్టర్ అజిత్ కుమార్ అన్నారు.

ఈ కార్యక్రమంలో శ్రీ వైఖానస సేవా సమితి అధ్యక్షుడు వేదాంతం పార్థసారధి ఆచార్యులు, పరాశరం ఆదిత్య రాఘవాచార్యులు, వేదాంతం సంపతాచార్యులు, వేదాంతం కృష్ణమాచార్యులు, దీవి జోగాచార్యులు, వేదాంతం మురళి, దీవి రాంబాబు, దీవి తాండవ, పరాశరం విష్ణు తదితరులు పాల్గొన్నారు

## అన్నయ్య లక్ష్మణ్ విగ్రహానికి రాఖీ కట్టిన చెల్లెళ్లు



**ప్రజావాణి ఇనుగుర్తి:** మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం చిన్ననాగారం గ్రామానికి చెందిన స్వర్గీయ ఎంపీటీసీ గుగులోతు లక్ష్మణ్ విగ్రహానికి ఆయన చెల్లెళు రాఖీ పౌర్ణమి పురస్కరించుకుని శుక్రవారం రాఖీలు కట్టి అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచారు. నాలుగు సంవత్సరాల క్రితం చిన్న నాగారం గ్రామానికి చెందిన ఎంపీటీసీ గుగులోతు లక్ష్మణ్ అనారోగ్యంతో కన్నుమూశాడు.దీంతో చెల్లెలు తన సోదరుని ప్రేమానురాగాలను గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం రాఖీ పౌర్ణమి రోజు గ్రామంలోని లక్ష్మణ్ నీలమ్మ దంపతుల వ్యవసాయ క్షేత్రం వద్ద ఉన్న దివంగత లక్ష్మణ్ విగ్రహానికి ఆయన చెల్లెళ్లు బానోతు లింగమ్మ,వాంకుడోత్ రాధ లు అన్నయ్య విగ్రహం చేతికి రక్షాబంధనం చేస్తున్నారు.అన్నయ్యతో గడిపిన రోజులను గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ అన్నయ్య ఏ లోకంలో ఉన్నప్పటికీ మా మధ్య ఉన్న ఆత్మీయ అనురాగాలు ఎన్నటికీ మరుపు రానివన్నారు. విధి వక్రీకరించి మా సోదరుడు మమ్మల్ని వీడి తిరిగిరాని లోకాలకు వెళ్ళినంత మాత్రాన మా సోదర సోదరీ అనుబంధం చెరిగిపోనిదని కంటతడి పెట్టారు. వారితో పాటు మరో సోదరుడు గుగులోతు రవిఉన్నారు.

# రామంతాపూర్ పద్మశాలి సంఘం గాయత్రి హోమం లో పాల్గొన్న

- ఉప్పల్ ఎం ఎల్ ఏ బండారి లక్ష్మా రెడ్డి





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 28 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** రామంతాపూర్ పద్మశాలి సంఘం వారు ఏర్పాటు చేసిన గాయత్రి హోమమ్ ప్రత్యేక పూజలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రామంతాపూర్ డివిజన్ ఇందిరానగర్ పద్మశాలి సంఘం వారు ఏర్పాటు చేసిన గాయత్రి హోమమ్ ప్రత్యేక పూజలోపాల్గొని తదనంతరం రాఖీ పౌర్ణమి వేడుకల్లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు రామంతాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వరరావు రాఖి కట్టి రాఖి పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు అలాగే రామంతాపూర్ డివిజన్ల మహిళా కార్యకర్తలతో రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు అనంతరం డివిజన్లకు చెందిన మహిళా పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యే కి రాఖీలు కట్టి తమ ఆత్మీయతను చాటుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, రాఖీ పౌర్ణమి అన్నాచెల్లెళ్ల అనుబంధానికి, ప్రేమకు, ఆత్మీయతకు ప్రతీక అని అన్నారు. మహిళా కార్యకర్తలతో కలిసి రాఖీ పౌర్ణమి వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేసారు ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు కొప్పు నర్సింగ్ రావు ,సురం శంకర్ ,చాంద్ పాషా ,అలె రమేష్ ,మనీష్ ,సాలార్ ,గోల్డ్ శివ, బాలకృష్ణ ,మున్నా ,ప్రేమ్ మరియు మహిళా సోదరీమణులు సంధ్య ,కుర్నా లక్ష్మి ,తుముల లక్ష్మి ,రేణుక ,R లక్ష్మి ,విజయలక్ష్మి ,మంజుల ,భాగ్య ,తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి ఆటియా పాటియా పోటీలకు చిలుకూరు విద్యార్థులు

● నిర్మల్‌లో ఈ నెల 29, 30 తేదీల్లో పోటీలు



**చిలుకూరు ఆగస్టు28(ప్రజావాణి) ::** నిర్మల్‌లో ఈ నెల 29, 30 తేదీలలో నిర్వహించనున్న జూనియర్స్ ఆటియా పాటియా రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల చిలుకూరు--సూర్యాపేట విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు ఎంపికయ్యారు.సూర్యాపేట జిల్లా తరఫున రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటున్న విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయాలు సాధించాలని పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ మధు, ఇన్‌చార్జి ఏటీపీ జానీమియా ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను అభినందించి, శుభాకాంక్షలు తెలియజేస్తూ పోటీలకు పంపించారు.విద్యార్థులు క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొని సూర్యాపేట జిల్లాకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని పీఈటీలు రాజ్‌కుమార్, మట్టయ్యతో పాటు ఇతర ఉపాధ్యాయులు మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

# అన్నా చెల్లెళ్ల ఆత్మీయ అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ



**చిలుకూరు, ఆగస్టు 28: (ప్రజావాణి):** అన్నాచెల్లెళ్ల ఆత్మీయ అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా మహిళలు తమ సోదరులకు రాఖీలు కట్టి, వారి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. సోదరులు తమ సోదరీమణులకు కానుకలు అందించి ఆప్యాయతను చాటుకున్నారు.రాఖీ పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఒకచోట చేరి ఆనందంగా వేడుకలు జరుపుకున్నారు. సోదర--సోదరీమణుల మధ్య ప్రేమ, అనుబంధం, ఆత్మీయతను మరింత బలపరిచే పండుగ రాఖీ అని పలువురు పేర్కొన్నారు. వేడుకల్లో పాల్గొన్న వారు ఒకరికొకరు రాఖీ శుభాకాంక్షలు తెలిపారు.

# రాఖీ పండుగను రక్షాబంధన్ అని కూడా పిలుస్తారు.





అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనురాగంరక్షణకు ప్రతీకగా ఈ పండుగను జరుపుకుంటారు.ఈ రోజున సోదరీమణులు తమ సోదరుల చేతికి రాఖీ కట్టి, వారు ఎల్లప్పుడూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటారు. సోదరులు తమ సోదరీమణులకు అండగా ఉంటామని, వారి రక్షణకు ఎల్లప్పుడూ తోడుగా నిలుస్తామని హామీ ఇస్తారు.రాఖీ కేవలం ఒక దారం కాదు.. సోదరసోదరీమణుల మధ్య ఉన్న అనుబంధం, నమ్మకం, ప్రేమకు ప్రతీక. కాలం మారుతున్నా కుటుంబ బంధాల విలువను గుర్తు చేసే పండుగగా రక్షాబంధన్‌కు ప్రత్యేక స్థానం ఉంది."రాఖీ దారం చిన్నదైనా.. సోదరసోదరీమణుల బంధం మాత్రం జీవితాంతం గొప్పది."

# అన్నాచెల్లెళ్లు అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమ ఆప్యాయత అనురాగం అనురాగమే రక్షాబంధన్ వేడుకలు

● రిపోర్టర్ తిప్పారపు రవి





**జమ్మికుంట ఆగస్టు 28 (ప్రజావాణి)**కరీంనగర్ జిల్లా హుజరాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి ఎస్ ఆర్ 6 న్యూస్ రిపోర్టర్ తిప్పారపు రవి తెలంగాణ రక్షాబంధన్ సందర్భంగాఅన్నాచెల్లెళ్లు అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమ ఆప్యాయత అనురాగం పరస్పర నమ్మకానికి ప్రతీకగా నిలిచే పవిత్రమైన పండుగ రక్షాబంధన్‌ఈ శుభదినాన ప్రతి సోదరుడు తన సోదరికి అండగా రక్షణగా నిలవాలని ప్రతి కుటుంబంలో ప్రేమానురాగాలు సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ రక్షాబంధన్.శుభాకాంక్షలుతెలియజేస్తున్నానుమన సమాజంలో మహిళల గౌరవం భద్రత సాధికారత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరుకుంటూఅందరికీ హృదయపూర్వక రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపినారు

# నైనాల అంగన్వాడి సెంటర్-1 ఈడబ్ల్యూఎస్ కు కేటాయించడం దారుణం

● సిపిఎం బాబు గౌడ్



**ప్రజావాణి,నెల్లికుదురు:** మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం నైనాల గ్రామంలోని అంగన్వాడి-1 సెంటర్ ను ఈ డబ్ల్యూ ఎస్ కేటగిరీకి కేటాయించడం దారుణమని సిపిఎం సీనియర్ నాయకులు పెరుమర్ల బాబు గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.యధావిధిగా బీసీలకు కేటాయించాలని శుక్రవారం ఒక ప్రకటనలో ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గతంలో అంగన్వాడీ కేంద్రం-1 బీసీలకే ఉండగా సంబంధిత సెంటర్ టీచర్ రిటైర్డ్ కావడంతో గత కొన్ని సంవత్సరాలుగా ఖాళీగా ఉందన్నారు. కొత్తగా నియామకాలు చేపట్టిన ప్రభుత్వం ఈ కేంద్రాన్ని ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణాలు ఈ డబ్ల్యూ ఎస్(ఎకనామికల్లి వీకర్ సెక్షన్) కు కేటాయించడం దారుణం అన్నారు. గ్రామంలోని ఎంతోమంది బిసి మహిళా నిరుద్యోగులు సంబంధిత అంగన్వాడీ సెంటర్ కు టీచర్ నియామకం పై ఎన్నో ఆశలు పెట్టుకున్నార న్నారు.ప్రస్తుతం ప్రభుత్వ అధికారులు గ్రామంలో ఒకరిద్దరు ఉన్న ఈ డబ్ల్యూ ఎస్ వారికి కేటాయించడం అనాలోచిత నిర్ణయమని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఈడబ్ల్యూఎస్ తొలగించి సంబంధిత అంగన్వాడి కేంద్రాన్ని బీసీ సామాజిక వర్గానికి కేటాయించాలని లేనిపక్షంలో బీసీ మహిళా నిరుద్యోగులతో కలిసి ఐక్య కార్యాచరణ రూపొందించి ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

# చేర్యాల నుంచి ఉప్పల్ రింగ్‌రోడ్‌కు కొత్త బస్సు సౌకర్యం

● మద్దూరు,దూలిమిట్ట మండలాల ప్రజల హర్షం
● ప్రజల సౌకర్యం కోసం ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి కీలక కృషి

**మద్దూరు ఆగస్టు28, ప్రజా వాణి** చేర్యాల,మద్దూరు, దూళిమిట్ట మండలాల ప్రాంత ప్రజలు,ప్రయాణికుల రవాణా అవసరాలను దృష్టిలో పెట్టుకొని జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆర్టీసీ అధికారులతో చర్చించి శుక్రవారం నుంచి చేర్యాల నుండి ఉప్పల్ రింగ్ రోడ్ వరకు బస్సు సౌకర్యాన్ని కల్పించారు. ఈ కొత్త సర్వీసు వల్ల చేర్యాల, పరిసర ప్రాంతాల ప్రజలకు ముఖ్యంగా ఘట్కేసర్ లోని నీలిమ హాస్పిటల్ లో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అందిస్తున్న ఉచిత వైద్యం కోసం ప్రజలు పడుతున్న ఇబ్బందులు తీరనున్నాయి. అలాగే హైదరాబాద్‌లోని ఉప్పల్ వైపు ప్రయాణం సులభతరం కానుంది. రోజువారీ పనులు,ఉద్యోగాలు, వ్యాపారాల కోసం నగరానికి వెళ్లే వారికి గణనీయమైన ఉపశమనం లభించనుంది.



చేర్యాల్ టు ఉప్పల్ బస్సు సౌకర్యం కల్పించడం కోసం నిరంతరం కృషి చేసిన జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డికి ఈ ప్రాంత ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తున్న ఆయనకు ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఈ సదుపాయం వల్ల వేలాది మంది ప్రయాణికులకు సౌకర్యం కలగనుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



# మదర్ థెరిస్సా పొదుపు సమితి లావాదేవీలపై శ్రీ సమగ్ర విచారణ జరపాలి

● నామని హరీష్: గంగాపురి

**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 28, ప్రజావాణి:** మంథని లో గల ' మదర్ థెరిస్సా మహిళ పొదుపు సమితి' (రిజిస్టర్ నంబర్ ఎం సి/ బి సి ఓ/ కే ఎన్ ఆర్ (2002/1346)ఆర్థిక అవకతవకలు/ పారదర్శకత లోపం పై చట్ట పరమైన విచారణ జరపాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ ను ఆర్టిఐ ద్వారా కోరినట్లు నామని హరీష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పొదుపు సంఘములో జరుగుతున్న పలు అంశాలపై విచారణ జరపాలని ఆర్టిఐ దరఖాస్తులో కోరారు. మదర్ థెరిస్సా సంస్థకు సంబంధించిన అనుమతులు, పరిమితులు, పొదుపు సంస్థ ప్రారంభ తేది నుండి ఇప్పటి వరకు ఉన్నటువంటి సభ్యుల సంఖ్య



తెలియజేయాలన్నారు. పొదుపు సమితి లావాదేవీలు, రుణాలు ఇవ్వడం, వడ్డీ వసూళ్లపై అనుమానాలు ఉన్నాయని అన్నారు. క్రిస్టియన్ మిషనరీ కి సంబంధించిన లోడి సంస్థ తో ఎలాంటి సంబంధం లేని మదర్ థెరిస్సా పొదుపు సమితి లావాదేవీలు ఆడిట్ జరుగుతున్నాయా? లేదా? అంశాలపై సమగ్ర విచారణ జరిపి బహిరంగపరచాలన్నారు.

సొసైటీ నిబంధనలకు లోబడి లావాదేవీ లు నిర్వహిస్తున్నాం: తమది రిజిస్టర్డ్ సొసైటీ అని సొసైటీ నిబంధనలకు లోబడి లావాదేవీలు నిర్వహిస్తున్నామని మదర్ థెరిస్సా పొదుపు సమితి మేనేజర్ మేకల మల్లేశం తెలిపారు. తమ పొదుపు సంస్థ పై ఎవరికైనా, ఏమైనా అభ్యంతరాలు ఉంటే అన్ని వివరాలు వెల్లడిస్తామన్నారు.

మేకల మల్లేశం, మేనేజర్.

# సీఎంఆర్ బియ్యం బకాయిలపై కఠిన చర్యలు

■ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
■ పవన సుత రైస్ మిల్ రూ.12.28 కోట్ల డిఫాల్ట్
■ ఖరీఫ్, రబీ 2021-22కు సంబంధించి 2,821.915 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యం బకాయి
■ డిఫాల్ట్ మిల్లర్‌తో పాటు ట్రక్ చిట్టీల్లో సంతకాలు చేసిన మరో వ్యక్తిపై కేసు నమోదు

**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు-28 ప్రజావాణి:** మంథని మండలంలోని పవన సుత రైస్ మిల్ సీఎంఆర్ బియ్యం డిఫాల్ట్‌కు సంబంధించి ప్రభుత్వ ఆదేశాల మేరకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.మంథనిలోని రావికంటి పవన్ కుమార్ యాజమాన్యంలోని పవన సుత రైస్ మిల్‌కు ఖరీఫ్, రబీ 2021-22 సీజన్లలో మొత్తం 5,798.080 మెట్రిక్ టన్నుల ధాన్యం అప్పగించగా, దానికి సమానంగా 3,891.295 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యం ప్రభుత్వానికి అందించాల్సి ఉందని తెలిపారు.



అయితే మిల్లర్ ఇప్పటివరకు 1,069.380 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యాన్ని మాత్రమే ఎఫ్‌సీఐ/టీజీఎస్‌సీఎస్‌సీఎల్‌కు అందించారని పేర్కొన్నారు.దీంతో 2,821.915 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యం బకాయి ఉన్నట్లు తెలిపారు. ఇది 4,211.813 మెట్రిక్ టన్నుల సమాన ధాన్యానికి సమానమని, దీని విలువ రూ.9,82,51,492గా ఉందని పేర్కొన్నారు. 25 శాతం పెనాల్టీ రూ.2,45,62,873 కలిపి మొత్తం డిఫాల్ట్ మొత్తం రూ.12,28,14,365గా నిర్ధారించినట్లు తెలిపారు.రబీ 2021-22కు సంబంధించి పవన సుత రైస్ మిల్లుకు అప్పగించిన ధాన్యాన్ని మంథనిలోని శ్రీలక్ష్మి ఎంఆర్ఎం సూరయ్య పల్లి మిల్లుకు తరలించినట్లు తెలిపారు.ఈ వ్యవహారానికి సంబంధించి పీపీసీల ద్వారా సమర్పించిన ట్రక్ చిట్టీలు, జాయింట్ సంతకాలను అధికారులు పరిశీలించగా, శ్రీలక్ష్మి ఎంఆర్ఎం, సూరయ్యపల్లికి చెందిన భాగస్వామి వొల్లాల నవీన్ కుమార్ సంతకాలు ఉన్నట్లు గుర్తించినట్లు పేర్కొన్నారు.ప్రభుత్వానికి అప్పగించిన ధాన్యం స్వీకరణ, అంగీకారానికి సంబంధించిన ట్రక్ చిట్టీల్లో నవీన్ కుమార్ సంతకాలు ఉన్న నేపథ్యంలో ఆయన పాత్రపై కూడా కేసు నమోదు చేసినట్లు తెలిపారు.పవన సుత రైస్ మిల్ యాజమాని రావికంటి పవన్ కుమార్, శ్రీలక్ష్మి ఎంఆర్ఎం భాగస్వామి వొల్లాల నవీన్ కుమార్‌లపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.ప్రభుత్వ ధాన్యం, సీఎంఆర్ బియ్యం విషయంలో డిఫాల్ట్‌కు పాల్పడిన మిల్లర్లపై ప్రభుత్వ ఆదేశాల మేరకు కేసులు, రికవరీ తదితర చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో స్పష్టం చేశారు.

# సోదర, సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయతలకు రాఖీ పండుగ ప్రతీక ...!

● జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** సోదర, సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనురాగం, పరస్పర నమ్మకానికి రాఖీ పండుగ ప్రతీకగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.రాఖీ పౌర్ణమి సందర్భంగా శుక్రవారం ఖమ్మం కలెక్టరేట్‌లో బ్రహ్మకుమారీలు జిల్లా కలెక్టర్ కు రాఖీ కట్టి, మిఠాయి అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వారికి శుభాకాంక్షలు తెలిపారు.రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ పండుగ కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేయడంతో పాటు, సమాజంలో పరస్పర గౌరవం, సోదరభావం, ఆప్యాయతలను పెంపొందించేందుకు స్ఫూర్తినిస్తుందని అన్నారు.



సోదరీమణుల రక్షణ, గౌరవం, సాధికారత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. మహిళలకు సురక్షితమైన, గౌరవప్రదమైన వాతావరణాన్ని కల్పించడం కుటుంబం, సమాజం మొత్తానికి బాధ్యత అని పేర్కొన్నారు. మహిళల పట్ల గౌరవభావంతో వ్యవహరిస్తూ, వారి హక్కులు, భద్రత, అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని సూచించారు.

రాఖీ పండుగ కేవలం సోదర, సోదరీమణుల అనుబంధానికి మాత్రమే పరిమితం కాకుండా, సమాజంలో ప్రేమ, సోదరభావం, పరస్పర సహకారం, మానవతా విలువలను మరింత బలోపేతం చేసేలా ప్రతి ఒక్కరిలో స్ఫూర్తిని నింపాలని కలెక్టర్ ఆకాంక్షించారు.రాఖీ పౌర్ణమి సందర్భంగా జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సోదరభావంతో, ఆనందంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీలు రాజయోగిని, బికె. అరుణ, బికె.గీత తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో ఆత్మీయంగా రాఖీ వేడుకలు

● జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో మహిళా కానిస్టేబుళ్లు తోటి సిబ్బందికి రాఖీలు కట్టి రక్షాబంధన్ వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు
● ఎస్సై సంజీవ్ కానిస్టేబుల్ జలంధర్ క్రాంతి రాజు మహేందర్ అరుణ్ సోనీ సౌమ్య

**జమ్మికుంట ఆగస్టు 28 (ప్రజావాణి)** రక్షాబంధన్ పండుగ సందర్భంగా జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో అన్నాచెల్లెళ్ల అనుబంధం ఆత్మీయతను చాటిచెప్పే కార్యక్రమం జరిగింది. విధుల్లో ఉన్న మహిళా కానిస్టేబుళ్లు తమ డ్యూటీని నిర్వర్తిస్తూనే రాఖీ పండుగను ప్రత్యేకంగా జరుపుకున్నారు తోటి పురుష కానిస్టేబుళ్లకు మహిళా పోలీసులు రాఖీలు కట్టి అన్నాచెల్లెళ్ల బంధం ఎంతో పవిత్రమైనదని తెలిపారురాఖీ కట్టిన అనంతరం పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు విధి నిర్వహణలో భాగంగా ఎప్పుడూ ప్రజల రక్షణ కోసం పనిచేసే పోలీసు సిబ్బంది పండుగ రోజున కూడా తమ బాధ్యతలను కొనసాగిస్తూ రక్షాబంధన్ వేడుకలు నిర్వహించడం అందరినీ ఆకట్టుకుంది అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమనమ్మకం ఆప్యాయతకు ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పండుగను పోలీస్ స్టేషన్‌లో జరుపుకోవడం ద్వారా మహిళా పోలీసులు సోదరభావాన్ని చాటిచెప్పారువిధి నిర్వహణతో పాటు సంప్రదాయాలను గౌరవిస్తూ రాఖీ పండుగను జరుపుకున్న జమ్మికుంట మహిళా పోలీసులపై పలువురు అభినందనలు వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఎస్సై సంజీవ్ కానిస్టేబుల్ జలంధర్ క్రాంతి రాజు మహేందర్ అరుణ్ సోనీ సౌమ్య పాల్గొన్నారు



# రక్షణ కరువైన గట్ల మల్యాల పీహెచ్‌సీ

- పగిలిన కిటికీలు.. కోతుల స్వైరవిహారం
- రోగులు, గర్భిణులు, బాలింతల్లో ఆందోళన
- పట్టించుకోని అధికారులు

**ప్రజావాణి,నంగునూరు, ఆగస్టు 28:**సిద్దిపేట జిల్లా నంగునూరు మండల పరిధిలోని గట్ల మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతోంది. నిత్యం ప్రజలకు వైద్య సేవలు అందించాల్సిన ఈ ఆరోగ్య కేంద్రంలో కనీస రక్షణ చర్యలు లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆసుపత్రి కిటికీల అద్దాలు పగిలిపోవడం, వాటిని ఇప్పటివరకు మరమ్మతులు చేయకపోవడంతో పీహెచ్‌సీ ప్రాంగణం కోతుల స్వైర విహారానికి కేంద్రంగా మారింది. కిటికీలకు రక్షణ లేకపోవడంతో కోతులు గుంపులుగా ఆసుపత్రి భవనంలోకి ప్రవేశిస్తున్నాయని రోగులు, వారి సహాయకులు చెబుతున్నారు. వార్డులు, ఆసుపత్రి పరిసరాల్లో కోతులు సంచరిస్తుండటంతో చికిత్స కోసం వచ్చిన రోగులు భయాందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారులు కోతుల బెడదతో ఆందోళన చెందాల్సిన పరిస్థితి ఏర్పడిందని స్థానికులు పేర్కొంటున్నారు. ఆసుపత్రిలోని



వస్తువులు, మందులు, రికార్డులు తదితర సామగ్రికి కోతుల వల్ల నష్టం కలుగుతోందని వారు ఆరోపిస్తున్నారు. వైద్యం కోసం ఆసుపత్రికి వచ్చే ప్రజలకు సురక్షితమైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నప్పటికీ, సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కోతుల బెడదతో పాటు పీహెచ్‌సీలో పారిశుధ్య నిర్వహణపైనా ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా నిరంతర చర్యలు చేపట్టాల్సి ఉన్నప్పటికీ, పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయని స్థానికులు అంటున్నారు. వైద్యం అందించే కేంద్రంలోనే పరిశుభ్రత లోపించడం వల్ల రోగుల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని వారు ఆందోళన చెందుతున్నారు.ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు అందించే గట్ల మల్యాల పీహెచ్‌సీలో నెలకొన్న సమస్యలను ఉన్నతాధికారులు తక్షణమే పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు. పగిలిపోయిన కిటికీలను వెంటనే పునరుద్ధరించడంతో పాటు, వాటికి పటిష్టమైన రక్షణ వలలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. కోతులు ఆసుపత్రిలోకి ప్రవేశించకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.ఆసుపత్రి పరిసరాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపరచి, రోగులు, గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు భయ రహితమైన,పరిశుభ్రమైన వైద్య వాతావరణాన్ని కల్పించాలని కోరుతున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన ఆరోగ్య కేంద్రంలోనే భద్రత, పారిశుధ్యం లోపించడం ఆందోళన కలిగించే అంశమని, ఇకనైనా అధికారులు స్పందించి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని గట్ల మల్యాల ప్రజలు కోరుతున్నారు.

# నియోజకవర్గ పెదన్నగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

- రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపిన దళితుల ఐక్యవేదిక వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడ్ల కవిత



**కూకట్ పల్లి : (ప్రజావాణి) ఆగస్టు 28 ప్రతినిధి మునిపల్లి నరేష్ యాదవ్.**అన్నా చెల్లెళ్ల ఆత్మీయతకు, అక్కా తమ్ముళ్ళ ప్రేమానురాగాలకు ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పర్వదినని పురస్కరించుకొని దళితుల ఐక్యవేదిక వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడ్ల కవిత స్థానిక శాసనసభ్యులు మాధవరం కృష్ణారావుని వారి క్యాంపు కార్యాలయంలో కలిసి రాఖీ కట్టి ఆశీస్సులు తీసుకోని అన్నయ్య నువ్వు నాకే కాదు మన నియోజకవర్గ ఆడపడుచులందరికీ అండగా, రక్షణగా నిలుస్తూన్నారని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ మీ ఆశీస్సులు నన్ను ముందుకు నడిపిస్తున్నాయని నియోజకవర్గ మరియు రాష్ట్ర ప్రజలందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

# మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ (డబ్ల్యూ జె) గౌరవ అధ్యక్షునిగా కొండేలా మారుతి



**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 28, ప్రజావాణి:** మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ డబ్ల్యుజే గౌరవ అధ్యక్షునిగా కొండేలా మారుతి నియమితులయ్యారు. ఆయన నియామకాన్ని ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు మోతుకూరి శ్రీనివాస్, గడిపల్లి అజయ్ శుక్రవారం ప్రకటించారు. పత్రిక రంగంలో అపార అనుభవం కలిగి, సామాజిక సేవా రంగంలో విశేష అనుభవం కలిగి సేవలు అందిస్తున్న కొండేల మారుతి నియామకం పట్ల మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ (డబ్ల్యూ జె )సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. కొండేల మారుతి అనుభవాలు ఆలోచనలు తమకు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

# అకాడమిక్ క్యాలెండర్‌లో నర్మెట విద్యార్థుల ఫోటో

- సిద్దిపేట జిల్లా విద్యా ప్రగతికి దక్కిన అరుదైన గుర్తింపు

**ప్రజావాణి,నంగునూరు, ఆగస్టు 28:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం--విద్యాశాఖ ప్రచురించిన అకాడమిక్ క్యాలెండర్‌లో సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట ప్రాథమిక పాఠశాలకు సంబంధించిన విద్యార్థుల ఫోటో చోటు చేసుకుంది. నర్మెట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఆవరణలో గత మార్చి నెలలో రాష్ట్ర అభివృద్ధిని తెలిపే మేళా నిర్వహించారు. ఈ మేళాలో విద్యాశాఖ ప్రగతిని తెలిపే స్టాల్ ను జిల్లా విద్యా శాఖ ఏర్పాటు చేసింది. ఈ స్టాల్ ను నర్మెట ప్రాథమిక పాఠశాల విద్యార్థులు నిర్వహించారు. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వచ్చిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అభివృధి కార్యక్రమాల మేళాను సందర్శించారు. విద్యాశాఖ స్టాల్ వద్ద నర్మెట పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా వారితో ఆత్మీయంగా ఫోటో దిగారు. ఈ ఫోటోను రాష్ట్ర విద్యా శాఖ రూపొందించిన అకాడమిక్ క్యాలెండర్‌లో మార్చి నెల పేజీలో ప్రచురించుడం విశేషం. దీంతో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర స్థాయి విద్యా క్యాలెండర్‌లో తమ పాఠశాల విద్యార్థులతో ముఖ్యమంత్రి మాట్లాడిన దృశ్యం ప్రచురితం కావడం పాఠశాలకు, గ్రామానికి గర్వకారణమని ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుడు ఎనగందుల




మనీష్ కుమార్ పేర్కొన్నారు.సాధారణంగా రాష్ట్ర స్థాయి ప్రచురణల్లో ఒక చిన్న గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు సంబంధించిన ఫోటో చోటు చేసుకోవడం అరుదైన విషయమని ప్రధానోపాధ్యాయుడు ఎనగందుల మనీష్ కుమార్ అన్నారు. తమ పాఠశాలకు ఈ అవకాశం లభించడం ఆనందంగా ఉందని విద్యార్థులు తెలిపారు. ముఖ్యమంత్రి విద్యార్థులు, తల్లిదండ్రులతో మమేకమైన ఆ క్షణాన్ని విద్యాశాఖ అకాడమిక్ క్యాలెండర్‌లో పొందుపరచడం ద్వారా నర్మెట పాఠశాల ప్రత్యేకత రాష్ట్ర స్థాయిలో ప్రతిబింబించిందని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న విద్యా వాతావరణం, పాఠశాల--తల్లిదండ్రుల అనుబంధం, విద్యార్థుల భాగస్వామ్యం వంటి అంశాలకు ఈ ఫోటో ప్రతీకగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. తమ పాఠశాల ఫోటో రాష్ట్ర విద్యాశాఖ అకాడమిక్ క్యాలెండర్‌లో ప్రచురితమైందన్న విషయం విద్యార్థుల్లోనూ ఉత్సాహాన్ని నింపిందని మనీష్ కుమార్ తెలిపారు. “మన పాఠశాల ఫోటో రాష్ట్రస్థాయి క్యాలెండర్‌లో రావడం ప్రతి విద్యార్థి, ఉపాధ్యాయుడు, తల్లిదండ్రికి గర్వకారణం. ముఖ్యమంత్రి విద్యార్థులతో ముచ్చటించిన ఆ మధుర జ్ఞాపకం ఇప్పుడు అకాడమిక్ క్యాలెండర్ ద్వారా శాశ్వత గుర్తింపుగా నిలిచింది” అని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.నర్మెట వంటి గ్రామీణ ప్రాంతంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఫోటో రాష్ట్ర విద్యాశాఖ అకాడమిక్ క్యాలెండర్‌లో చోటు దక్కడం సిద్దిపేట జిల్లా విద్యారంగానికి, నంగునూరు మండలానికి, నర్మెటకి గర్వకారణమని పలువురు పేర్కొన్నారు. ఈ గుర్తింపు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరింత ఉత్సాహంతో పనిచేసేందుకు ప్రేరణ ఇస్తుందన్న ఆశాభావం వ్యక్తమవుతోంది.

# ప్రయాణికులతో కిక్కిరిసిన మంథని బస్టాండ్





**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 28, ప్రజావాణి:**అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పండగ సందర్భంగా మంథని బస్టాండ్ ప్రయాణికులతో కిక్కిరిసిపోయింది. భూపాలపల్లి, కాటారం, మహదేవ్ పూర్, ముత్తారం, పెద్దపల్లి, కరీంనగర్, గోదావరిఖని, మంచిర్యాల తదితర ప్రాంతాలకు వెళ్లేందుకు మహిళా ప్రయాణికులు పెద్దఎత్తున తరలివచ్చారు. దీంతో బస్ స్టేషన్ ప్రాంతమంతా రద్దీగా, పండగ వాతావరణంతో సందడిగా మారింది.

# సోదర భావానికి ప్రతీకగా రక్షాబంధన్

- కత్తుల రాంరెడ్డి, తపస్ మండల అధ్యక్షుడు
- నంగునూరు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో తపస్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు

**నంగునూరు, ఆగస్టు 28:** భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, నైతిక విలువలను భావితరాలకు అందించడంతో పాటు విద్యార్థుల్లో పరస్పర ప్రేమ, ఆప్యాయత, సోదర భావాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) నంగునూరు మండల అధ్యక్షుడు కత్తుల రాంరెడ్డి అన్నారు. రక్షా బంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం నంగునూరు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో తపస్ మండల శాఖ ఆధ్వర్యంలో రక్షా బంధన్ వేడుకలను ఉత్సాహ భరిత వాతావరణంలో నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు కార్యక్రమాల్లో భాగస్వాములై పండుగను ఘనంగా జరుపుకున్నారు.వేడుకల్లో భాగంగా విద్యార్థినులు తమ తోటి విద్యార్థులకు, పాఠశాల ఉపాధ్యాయులకు సంప్రదాయబద్ధంగా తిలకం దిద్ది రాఖీలు కట్టారు. అనంతరం మిఠాయిలు తినిపించి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. దీనికి ప్రతిగా విద్యార్థులు తమ అక్కాచెల్లెళ్లను ప్రేమగా, బాధ్యతగా చూసుకుంటామని ప్రమాణం చేశారు. వారి భద్రతకు అండగా నిలుస్తామని వాగ్దానం చేశారు. వారి ఉన్నత భవిష్యత్తుకు తమవంతు సహకారం అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు. విద్యార్థులు ఒకరికొకరు బహుమతులు అందజేసుకుని తమ స్నేహానుబంధాన్ని చాటుకున్నారు. పాఠశాల ప్రాంగణాల్లో రాఖీల సందడి, విద్యార్థుల చిరునవ్వులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహం పండుగ వాతావరణాన్ని మరింత ఆహ్లాదకరంగా మార్చాయి. రక్షా బంధన్‌ను కేవలం అన్నాచెల్లెళ్ల బంధానికి మాత్రమే పరిమితం చేయకుండా, పరస్పర గౌరవం, ఆప్యాయత, బాధ్యతకు ప్రతీక అని ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు.

ఈ సందర్భంగా తపస్ నంగునూరు మండల అధ్యక్షుడు కత్తుల రాంరెడ్డి మాట్లాడుతూ, ఆధునిక జీవన విధానంలో మానవ సంబంధాలు,నైతిక విలువలు క్రమంగా బలహీన పడుతున్నాయని




అవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో విద్యార్థి దశ నుంచే ప్రేమ, ఆప్యాయత, పరస్పర గౌరవం, బాధ్యత వంటి విలువలను పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు.

రక్షాబంధన్ వంటి భారతీయ పండుగలు కుటుంబ బంధాల విలువను, పరస్పర బాధ్యతను విద్యార్థులకు అర్థమయ్యేలా చెప్పేందుకు మంచి అవకాశాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. పండుగల వెనుక ఉన్న సామాజిక, సాంస్కృతిక సందేశాలను విద్యార్థులకు తెలియజేయడం ద్వారా వారిలో విలువలతో కూడిన వ్యక్తిత్వ వికాసానికి బాటలు వేయవచ్చని అన్నారు. “ప్రభుత్వ పాఠశాలలు కేవలం పుస్తక జ్ఞానాన్ని అందించే కేంద్రాలు మాత్రమే కావు. విద్యార్థుల్లో సంస్కృతి, సంప్రదాయం, నైతిక విలువలు, సామాజిక బాధ్యత, మానవతా దృక్పథాన్ని పెంపొందించే వేదికలు కూడా. విద్యార్థులందరూ ఒకే కుటుంబ సభ్యుల్లా పరస్పరం ప్రేమతో, ఎలాంటి వివక్షకు తావు లేకుండా సోదరభావంతో మెలగాలి” అని ఆకాంక్షించారు. విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు సామాజిక బాధ్యత, మానవీయ విలువలను నేర్పడం ఉపాధ్యాయుల ప్రధాన కర్తవ్యాలలో ఒకటని తపస్ నంగునూరు మండల ప్రధాన కార్యదర్శి బొజ్జ చంద్రకాంత్ అన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలంటే చిన్ననాటి నుంచే ప్రేమ, సహనం, పరస్పర గౌరవం, బాధ్యత వంటి విలువలను అలవర్చుకోవాలని సూచించారు. తపస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటి సాంస్కృతిక, విలువల ఆధారిత కార్యక్రమాలు నిర్వహించడం ఆనందదాయకమని అన్నారు. విద్యార్థులను సమాజ నిర్మాణంలో సానుకూల పాత్ర పోషించే పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలని పేర్కొన్నారు. రక్షా బంధన్ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తులు, రంగు రంగుల రాఖీలతో పాఠశాలలకు రావడంతో పండుగ సందడి నెలకొంది. రాఖీ కట్టడం, మిఠాయిలు పంచుకోవడం, పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకోవడంతో విద్యార్థుల్లో ఆనందం వెల్లివిరిసింది. ఈ కార్యక్రమం ద్వారా అన్నాచెల్లెళ్ల అనుబంధంతో పాటు విద్యార్థులు, ఉపాధ్యాయుల మధ్య ఆత్మీయత, పాఠశాలలో సమానత్వ భావన, పరస్పర గౌరవం మరింత బలపడేలా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గొట్టిపర్తి రామస్వామి గౌడ్, దాసరి సుధాకర్, నాగార్జున రెడ్డి, టి.కనకయ్య, మాదాసి రమేశ్, ప్రభాకర రావు, నర్మెట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ, తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నాయకులు బీర కాయల తిరుపతి, అనుముల వీరేశం, గడీల శ్రీకాంత్, వెంకటేశం, యాదవ రెడ్డి, గోవర్ధన్, రాములు, శ్రీనివాస్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, వీరారెడ్డి, లక్ష్మీ నరసయ్య, భాస్కర్ రెడ్డి, అనిల్, పరశురాములు, బాలకిషన్, సతీష్, మురళీధర్ రెడ్డి, బాలమల్లు, మహదేవ్, మన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.అలాగే వివిధ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయ బృందాలు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**బంధాలకు భరోసా.. సమాజానికి సందేశం**

రాఖీ అనేది కేవలం చేతికి కట్టే దారం కాదు---ప్రేమ, నమ్మకం, పరస్పర గౌరవం, బాధ్యతకు ప్రతీక. కుటుంబ బంధాలను బలోపేతం చేయడంతో పాటు సమాజంలో ప్రతి ఒక్కరూ ఒకరినొకరు గౌరవించుకోవాలనే సందేశాన్ని రక్షాబంధన్ అందిస్తుంది.నంగనూరు మండల ప్రభుత్వ పాఠశాలల్లో తపస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు విద్యార్థుల్లో పండుగ ఆనందాన్ని నింపడంతో పాటు భారతీయ సంస్కృతి, మానవీయ విలువలు, సోదరభావం పట్ల అవగాహన పెంపొందించే కార్యక్రమంగా నిలిచాయి. “చదువుతో విజ్ఞానం.. సంస్కృతితో విలువలు.. సోదరభావంతో సమాజ వికాసం” అనే సందేశాన్ని ఈ వేడుకలు చాటిచెప్పాయి.

# అమ్మవారి దయతోనే ఈ స్థాయికి వచ్చా

- బోయకొండ గంగమ్మను దర్శించుకున్న మాజీ చైర్మన్ ఎస్‌కే రమణారెడ్డి





**మన ప్రజావాణి చౌడేపల్లి: ఆగష్టు 28**ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మ అమ్మవారిని ఆలయ మాజీ చైర్మన్ ఎస్కే రమణారెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి రమణారెడ్డికి దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం ఆలయ సిబ్బంది తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎస్కే రమణారెడ్డి మాట్లాడుతూ.. చిన్న బిల్డర్‌గా తన ప్రయాణాన్ని ప్రారంభించానని, అమ్మవారి ఆశీస్సులతో నేడు పెద్ద బిల్డర్‌గా ఎదిగానని తెలిపారు. బోయకొండ గంగమ్మ ఎంతో శక్తివంతమైన దేవత అని, అమ్మవారిని నమ్మి కోరిన కోర్కెలు తప్పక నెరవేరుతాయని పేర్కొన్నారు. భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లిగా, కొంగుబంగారంగా బోయకొండ గంగమ్మ విరాజిల్లుతున్నారని అన్నారు.

# వేణుగోపాలస్వామి సేవకు దాత చేయూత





**మన ప్రజావాణి చౌడేపల్లి, ఆగస్టు 28:** చౌడేపల్లి పట్టణంలోని రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయానికి శుక్రవారం దాత శబరినాథ్ గుప్తా అభిషేక పీఠాన్ని బహుకరించారు. స్వామివారి నిత్య తిరుమంజన కార్యక్రమాలకు ఉపయోగపడే విధంగా ప్రత్యేకంగా తయారు చేయించిన అభిషేక పీఠాన్ని ఆలయానికి అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు వశిష్టాచార్యుల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అభిషేక పీఠాన్ని ఆలయంలో ఏర్పాటు చేసి స్వామివారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఆలయానికి అవసరమైన వస్తువును భక్తిశ్రద్ధలతో సమకూర్చి అందజేసిన దాత శబరినాథ్ గుప్తాను ఆలయ నిర్వాహకులు, గ్రామ పెద్దలు అభినందించారు.

అనంతరం ఆలయ నిర్వాహకులు, గ్రామ పెద్దలు పిల్లారి జీవన్ ప్రకాష్, రాజన్న తదితరులు దాతను ఘనంగా సత్కరించారు. స్వామివారి తీర్థప్రసాదాలను అందజేసి ప్రత్యేక దర్శన భాగ్యం కల్పించారు. ఆలయానికి భక్తులు, దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన కంటారెడ్డి తిరుపతిరెడ్డి

**చిన్నశంకరంపేట, ఆగస్టు28, మన ప్రజావాణి:** మండల పరిధిలోని మందాపూర్ తాండ లో బిఆర్ఎస్ కార్యకర్త మూడవత్ పెంట్య తల్లి మోటికి మరణించిన విషయం స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మెదక్ నియోజకవర్గ ఇన్చార్జ్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి తిరుపతి రెడ్డి బాధిత కుటుంబానికి మూడవత్ పెంట్య 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సేవన్ నాయక్ ,ఉప అధ్యక్షులు మోహన్ నాయక్, గుగులోత్ సుధాకర్, గుగులోత్ మోహన్, లకావత్ రవి, లకావత్ శ్రీను, కేతావత్ శ్రీను, లకావత్ రవి, లకావత్ హరి, లకావత్ రాజు, మూడవత్ శ్రీకాంత్, దావరత్ రాంచందర్, తదితరులు పాల్గొన్నారు



Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# పారిశుద్ధ్య కార్మికుడు టాస్క్ అసిస్టెంట్ లైన్మెన్ గుండెపోటుతో మృతి



**చిన్నశంకరంపేట,ఆగస్టు28,మన ప్రజావాణి:** మండలంలోని జంగరాయి గ్రామానికి చెందిన పారిశుధ్య కార్మికుడు టాస్క్ అసిస్టెంట్ లైన్మెన్ పోతరాజు పోచయ్య గుండెపోటుతో మృతి శుక్రవారం మృతిచెందారు. గతంలో మండల కేంద్రంలో ట్రాన్స్ కో అసిస్టెంట్ లైన్మెన్ గా పనిచేసిన ఆయన ప్రస్తుతం జంగరాయి గ్రామపంచాయతీ కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్నారు. రాత్రి భోజనం చేసి నిద్రించిన పోచయ్య నిద్రలోనే గుండెపోటుకు గురై మృతి చెందారు. రాఖీ పండుగ వేళ ఆయన మృతితో గ్రామంలో విషాదం నెలకొంది. బిజెపి కార్యకర్తగా ఉండి బిజెపి పార్టీని బలోపేతం చేశారని మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పోగుల రాజు ఆర్థిక సహాయం అందజేసి సంతాపం తెలిపారు.అలాగే ట్రాన్స్కో విద్యుత్ అధికారులు సంతాపం ప్రకటించారు.

# రాఖీ పౌర్ణమి వేడుకల్లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 28 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** నాచారం డివిజన్ మాజీ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ నివాసంలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు జరిగాయి.రాఖీ పౌర్ణమి సందర్భంగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి నాచారం డివిజన్ మాజీ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ నివాసంలో నాచారం హెచ్ఎంటి నగర్ డివిజన్ల మహిళా కార్యకర్తలతో రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ముందుగా మాజీ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి రాఖీ కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నాచారం, హెచ్ఎంటి నగర్ డివిజన్లకు చెందిన మహిళా పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యే కి రాఖీలు కట్టి తమ ఆత్మీయతను చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, రాఖీ పౌర్ణమి అన్నాచెల్లెళ్ల అనుబంధానికి, ప్రేమకు, ఆత్మీయతకు ప్రతీక అని అన్నారు. మహిళా కార్యకర్తలతో కలిసి రాఖీ పౌర్ణమి వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.

# అన్నచెల్లెళ్ల , అక్కతమ్ముళ్ల ఆత్మీయతకు ప్రతీక రక్షాబంధన్ - వడ్డేపల్లి రాజేశ్వరరావు.



**కూకట్పల్లి గ్రామం : (ప్రజావాణి) ఆగస్టు 28 ప్రతినిధి మునిపల్లి నరేష్ యాదవ్.** రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని కూకట్పల్లి నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులు, నియోజకవర్గంలోని అక్కా చెల్లెళ్లందరూ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ వడ్డేపల్లి రాజేశ్వరరావు నివాసానికి చేరుకుని ఆయనకు రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు సోదరీమణులందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసి, అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పండుగ ప్రతి కుటుంబంలో ప్రేమ, ఆప్యాయత, సంతోషాలను నింపాలని ఆకాంక్షించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, అక్కాచెల్లెళ్ల ఆశీర్వాదాలు, ఆప్యాయతలు తనకు ఎల్లప్పుడూ కొండంత బలాన్ని ఇస్తాయని, నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడంలో వారి సహకారం, ప్రోత్సాహం మరింత ఉత్సాహాన్ని అందిస్తాయని అన్నారు.రక్షాబంధన్ సందర్భంగా సోదరీమణులందరికీ అండగా ఉంటూ, వారి సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానని అన్నాచెల్లెళ్ల , అక్కతమ్ముళ్ల అనుబంధం చిరకాలం వర్ధిల్లాలి...ప్రతి ఇంటా ఆనందం, సుఖశాంతులు వెల్లివిరియాలని. వడ్డేపల్లి రాజేశ్వరరావు తెలిపారు.

# అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ....

- మాజీ మేయర్ నివాసంలో ఘనంగా రాకీ పౌర్ణమి..



**మేడిపల్లి ఆగష్టు 28( మన ప్రజావాణి)** వెల కట్టలేని బంధాలను,వదులుకోలేని అనుబంధాలను,గుర్తు చేసే మధుర బంధమే రక్షాబంధనం...బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ నివాసంలో రాఖీ పౌర్ణమి వేడుకలు శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించుచున్నారు. నగర మాజీ మేయర్ తోటకూర ఆజయ్ యాదవ్ సోదరి డాక్టర్ సరితా యాదవ్ సోదరులకు రాఖీ కట్టి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ మాట్లాడుతూ అక్క తమ్ముళ్ళ అనుబంధానికి రాఖీ పండుగ నిదర్శనమని అన్నారు.అన్నగా,తమ్ముడిగా అక్కచెల్లెళ్ళకు కొండంత భరోసానిచ్చే విధంగా రాఖీ పౌర్ణమి నిలుస్తుందని అన్నారు. అన్నా చెల్లెళ్ల ప్రేమకు ప్రతీకగా నిలిచే రాఖీ ఎంతో అవసరం సమాజంలో మానవతా విలువలు మంట గలుస్తున్న నేటి రోజుల్లో రాఖీ పౌర్ణమి వంటి పండుగలు జరుపుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.సోదర సోదరీమణుల మధ్య ఉండే అనుబంధానికి, ప్రేమానురాగాలకు అద్దం పట్టే పండుగ రాఖీ పండుగ కావడంతో మానవ సంబంధాల మెరుగుదలకు విచక్షణకు ఈ పండుగ దోహదం చేస్తుంది.రాఖీ పండుగను రక్తం పంచుకుని పుట్టిన సోదర సోదరీమణుల మధ్య జరుపుకోవాలని లేదు ఏ బంధుత్వం ఉన్నా లేకపోయినా సోదరుడు, సోదరి అన్న భావన ఉన్న ప్రతి ఒక్కరూ రక్షా బంధనాన్ని కట్టి వారి క్షేమాన్ని కోరుకోవచ్చు. ఆత్మీయుల మధ్య అనుబంధాలకు, ఐకమత్యానికి,పరస్పర సహకారానికి చిహ్నంగా రక్షాబంధనం నిలుస్తుందని తెలిపారు.ఈ వేడుకలలో మాజీ మేయర్ దంపతులతో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# రాఖీ పండుగ సందర్భంగా బాలసదనం పిల్లలకు ఆత్మీయ ఆతిథ్యం

- మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి

**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా 28 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** రక్షాబంధన్ పర్వదినం సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ ప్రాంగణంలో ప్రభుత్వ బాలసదనం బాలబాలికలు జిల్లా కలెక్టర్ మనుచౌదరి కి రాఖీలు కట్టి రక్షాబంధన్ వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మనుచౌదరి బాలసదనం పిల్లల కోసం ప్రత్యేకంగా భోజనం ఏర్పాటు చేసి, వారికి స్వీట్లు మరియు కొత్త దుస్తులను అందజేశారు. పిల్లలతో కలిసి భోజనం చేస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పిల్లలతో ఆప్యాయంగా ముచ్చటించి, వారి అవసరాలను తెలుసుకున్నారు.పిల్లల చదువు, ఆరోగ్యం సంక్షేమానికి అవసరమైన అన్ని సదుపాయాలను కల్పించేందుకు జిల్లా యంత్రాంగం అండగా ఉంటుందని కలెక్టర్ తెలిపారు. పిల్లల విద్యాభ్యాసంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా,



అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి శారద , బాలక్ష భవన్ కోఆర్డినేటర్ తిరుమలాదేవి జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి ఇంతియాజ్ రహీం తదితర అధికారులు పాల్గొన్నారు.



రక్షాబంధన్ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు బాలసదనం పిల్లలు రాఖీలు కట్టడం, పిల్లలతో కలిసి భోజనం చేసి వారికి స్వీట్లు, కొత్త దుస్తులు అందించడం ద్వారా అధికారులు పిల్లలకు ఆప్యాయత, భరోసాను కల్పించారు. ఈ కార్యక్రమం బాలసదనం పిల్లల్లో ఆనందాన్ని నింపింది.

# విద్యుత్ అమరవీరుల స్పూర్తితో నూతన విద్యుత్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా పోరాడుదాం

- బషీర్ బాగ్ విద్యుత్ అమరవీరుల పోరాట ఫలితమే నేడు ఉచిత విద్యుత్.
- సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్

బషీర్ బాగ్ విద్యుత్ పోరాట అమరవీరుల స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన విద్యుత్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ పిలుపునిచ్చారు.శుక్రవారం విద్యుత్ అమరవీరుల స్మారక దినం సందర్భంగా వికారాబాద్ రెస్టు హౌస్ వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నివాళి అర్పించినము.2000 సంవత్సరంలో బషీర్ బాగ్ విద్యుత్ ఉద్యమంలో అమరులైన బాలస్వామి, విష్ణువర్ధన్ రెడ్డి,రామకృష్ణ లను స్మరించుకుంటూ వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జరిగిన జరిగిన కార్యక్రమంలో ఆర్ మహిపాల్ మాట్లాడుతూ 2000 సంవత్సరం ఆగస్టు 28వ తేదీన హైదరాబాద్ నగరంలో బషీర్ బాగ్ చౌరస్తా వద్ద విద్యుత్ పోరాటంలో అమరులైన రామకృష్ణ, బాలస్వామి,విష్ణువర్ధన్ రెడ్డి పోరాటం వృధా కాదని,వారి పోరాట స్ఫూర్తితో సాగించిన మహోజ్వల ఉద్యమంలో 2000 సంవత్సరం లో విద్యుత్ చార్జీలు తగ్గించి ప్రజలపై భారాలు మోపకుండా ప్రభుత్వం వెనకడుగు వేసిందని, నాటి పోరాట ఫలితంగానే విద్యుత్ చార్జీలు పెంచాలంటే ప్రభుత్వాలు భయపడ్డాయని ఆయన



అన్నారు.విద్యుత్ ప్రైవేటీకరణ, విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా 2000 సంవత్సరంలో వామపక్షాల ఆధ్వర్యంలో జరిగిన పోరాటం సందర్భంగా ఆగస్టు 28వ తేదీన హైదరాబాదు లోని బషీర్ బాగ్ వద్ద ఆనాటి అధికార టిడిపి ప్రభుత్వం కాల్పులు జరిపి ముగ్గురిని బలి తీసుకున్నదని ఆ పోరాటం వల్ల నేడు రైతులకు ఉచిత కరెంటు,200 యూనిట్ల వరకు ఉచిత గృహ విద్యుత్తు అమలవుతున్నాయని అన్నారు .ప్రస్తుతం కేంద్ర బీజేపీ ప్రభుత్వం 2021 నూతన విద్యుత్ సవరణ బిల్లు తెచ్చి మళ్ళీ ప్రజలపై బారాలు మోపి కార్పొరేట్ సంస్థలకు దోచి పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.నూతన విద్యుత్ సవరణ చట్టం వల్ల రైతుల మోటార్లకు స్మార్ట్ మీటర్లు పెట్టి ఉచిత కరెంటుకు రైతులను దూరం చేసేందుకు సిద్ధపడుతున్నారని అన్నారు.2000 సంవత్సరంలో అధికారంలో ఉన్న టిడిపి ప్రభుత్వం దుర్మార్గంగా కర్కశంగా వ్యవహరించి శాంతియుతంగా పోరాటం నిర్వహిస్తున్న ఉద్యమకారులపై కర్కశంగా వ్యవహరించి ప్రజల రక్తాన్ని కళ్ళ చూశారని,ప్రస్తుతం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంతో మిలఖత్ అయ్యి కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు,విద్యుత్ సంస్కరణలకు ఊతమిస్తున్నారని విమర్శించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు డిస్కం తీసుకొచ్చి తెలంగాణ రాష్ట్రంలో రైతులపై భారాల మోపేందుకు సిద్ధపడుతోందని,కేంద్ర ప్రభుత్వం తెచ్చిన విద్యుత్ సవరణ చట్టాన్ని రాష్ట్రంలో అమలు జరిపేందుకు సిద్ధపడుతున్నారని అన్నారు.విద్యుత్తు పోరాటంలో అమరులైన వీరుల స్ఫూర్తితో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయచూస్తున్న విద్యుత్తు సంస్కరణలను,విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణను తిప్పికొట్టేందుకు ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ ప్రజా సంఘాల జిల్లా నాయకులు శ్రీనివాస్ శ్రీనివాస్ నాయక్ చందు,కిషన్ మల్లేష్ రమేష్ యాదయ్య శ్రీను నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# బషీర్బాగ్ అమరుల స్ఫూర్తితో విద్యుత్ ప్రైవేటీకరణను అడ్డుకోవాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎరవెల్లి ముత్యంరావు

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఆగస్టు 28:** విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టేందుకు బషీర్బాగ్ అమరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను చేపట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎరవెల్లి ముత్యంరావు పిలుపునిచ్చారు.బషీర్బాగ్ అమరుల వర్ధంతి సందర్భంగా శుక్రవారం పెద్దపల్లి పట్టణంలోని శాంతినగర్ సీపీఎం కార్యాలయంలో 2000 సంవత్సరంలో విద్యుత్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో అమరులైన విష్ణువర్ధన్‌రెడ్డి, బాలస్వామి, రామకృష్ణ చిత్రపటాలకు పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ.. 2000 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం ప్రపంచబ్యాంకు విధానాల్లో భాగంగా విద్యుత్ సంస్కరణల పేరుతో విద్యుత్ రంగాన్ని



ప్రైవేటీకరించేందుకు ప్రయత్నించిందన్నారు. దీనికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ప్రజా ఉద్యమం జరిగిందని తెలిపారు. ఆ ఉద్యమంలో భాగంగా ఆగస్టు 28న నిర్వహించిన 'చలో అసెంబ్లీ' కార్యక్రమం సందర్భంగా బషీర్బాగ్‌లో చంద్రబాబు ప్రభుత్వం జరిపిన కాల్పుల్లో విష్ణువర్ధన్‌రెడ్డి, బాలస్వామి, రామకృష్ణలు ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు. ఆ ఉద్యమం ఫలితంగా అప్పటి ప్రభుత్వం విద్యుత్ ప్రైవేటీకరణ నిర్ణయం నుంచి వెనక్కి తగ్గిందన్నారు.

ప్రస్తుతం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విద్యుత్ సవరణ చట్టం–2025 పేరుతో విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించే చర్యలకు పాల్పడుతోందని ముత్యంరావు ఆరోపించారు. ఈ విధానాల వల్ల రైతులు, గృహ వినియోగదారులు, బడుగు, బలహీన వర్గాలకు అందుతున్న విద్యుత్ సబ్సిడీలకు ముప్పు ఏర్పడుతుందని అన్నారు. రాష్ట్రంలో ఈ విధానాలను అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ముందుకు సాగుతోందని విమర్శించారు.

విద్యుత్ రంగాన్ని ప్రభుత్వ రంగంలోనే కొనసాగించడంతో పాటు ప్రస్తుతం అమలులో ఉన్న విద్యుత్ సబ్సిడీలను కాపాడుకునేందుకు ప్రజలు ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. బషీర్బాగ్ అమరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని విద్యుత్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరిగే ప్రజా ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కల్లేపల్లి అశోక్‌జీ, జ్యోతి, సిపెల్లి రవీందర్, రాకేష్, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికుల ఇబ్బందులు తొలగించేలా పనులు వేగవంతం చేయాలి:

- కలెక్టర్ కోయ శ్రీహర్ష

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఆగస్టు 28** గౌరెడ్డిపేట, కన్నాల, కుందన్‌పల్లి లెవల్ క్రాసింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలిపెద్దపల్లి, ఆగస్టు 28: జిల్లాలో ప్రయాణికులు, వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించేలా రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్‌ఓబీ), లెవల్ క్రాసింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఐడీఓసీలో కన్నాల ఆర్‌ఓబీ పనులపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీరాములుతో కలిసి జిల్లాలోని వివిధ లెవల్ క్రాసింగ్‌ల వద్ద కొనసాగుతున్న పనుల పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గౌరెడ్డిపేట, కన్నాల, కుందన్‌పల్లి ప్రాంతాల్లో



చేపడుతున్న లెవల్ క్రాసింగ్ సంబంధిత రహదారి, ఆర్‌ఓబీ పనులను వేగవంతం చేసి నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని సూచించారు. పనులు పూర్తయితే ఆయా ప్రాంతాల్లో ప్రయాణికులు, వాహనదారులకు ఎదురవుతున్న ఇబ్బందులు తొలగడంతో పాటు ట్రాఫిక్ సమస్యలు కూడా తగ్గుతాయని తెలిపారు.పనుల పురోగతిలో ఎదురవుతున్న సమస్యలను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పరిష్కరించాలని ఆదేశించారు. భూసేకరణ, సర్వే, రహదారి నిర్మాణం తదితర అంశాల్లో ఎలాంటి జాప్యం లేకుండా పరస్పర సమన్వయంతో పనిచేసి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనుల నాణ్యతను పాటిస్తూ నిర్ణీత గడువులోగా ప్రాజెక్టులను పూర్తి చేసేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు.సమావేశంలో పెద్దపల్లి ఏడీ సర్వేయర్ సోమేశ్వర్, ఆర్డీఓ గంగయ్య, ఆర్అండ్‌బీ ఈఈ భావ్‌సింగ్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నూతనంగా చేపట్టిన ఉద్యోగుల ఆరోగ్య పథకం ప్రారంభానికి సన్నాహాలు

- సంబంధిత ఆసుపత్రుల్లో జిల్లా వైద్యాధికారి డా. కె. ఆనంద్ తనిఖీలు

**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 28 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** మెడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో నూతనంగా చేపట్టిన ఉద్యోగుల ఆరోగ్య పథకం ప్రారంభానికి సంబంధించి ఆసపత్రుల్లో చేపడుతున్న ఏర్పాట్లను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. కె. ఆనంద్ పరిశీలించారు. ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సేవలు సులభంగా అందేలా అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా డా. కె. ఆనంద్ కూకట్‌పల్లిలోని రెమెడీ ఆసుపత్రి, బీబీఆర్ ఆసుపత్రి, మెడిసిటీ ఆసుపత్రిలను సందర్శించారు. ఆయా ఆసుపత్రుల్లో ఉద్యోగుల ఆరోగ్య పథకం కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లు, సమాచార--విద్య--ప్రచార సామగ్రిని పరిశీలించారు. పథకానికి సంబంధించిన సమాచారం లబ్ధిదారులకు స్పష్టంగా అర్థమయ్యేలా ఏర్పాటు చేసిన విధానాన్ని సమీక్షించారు. ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులకు పథకం ద్వారా అందుబాటులో ఉండే వైద్య సేవలు, చికిత్సా సౌకర్యాలు, నగదు రహిత వైద్య సేవలపై పూర్తి అవగాహన కల్పించాలని డా.




కె. ఆనంద్ సూచించారు. ఆసుపత్రుల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ల వద్ద లబ్ధిదారులకు అవసరమైన సమాచారం, మార్గదర్శకత్వం అందించేలా సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. పథకం ప్రారంభం అనంతరం లబ్ధిదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ఏర్పాట్లను పటిష్టంగా




పూర్తి చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఆసుపత్రి ప్రాంగణాల్లో పథకానికి సంబంధించిన సమాచారాన్ని ప్రముఖంగా ప్రదర్శించడంతో పాటు, అవసరమైన సూచనలు స్పష్టంగా కనిపించేలా ఏర్పాటు చేయాలని సూచించారు నూతన ఉద్యోగుల ఆరోగ్య పథకం ద్వారా ఉద్యోగులు, పెన్షనర్లు వారి కుటుంబ సభ్యులకు నాణ్యమైన వైద్య సేవలు మరింత సులభంగా అందుబాటులోకి రావాలన్నదే ప్రధాన లక్ష్యమని డా. కె. ఆనంద్ పేర్కొన్నారు. పథకం అమలులో ఆసుపత్రుల యాజమాన్యాలు, వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ లబ్ధిదారులకు మెరుగైన సేవలు అందించాలని ఆయన సూచించారు.

# వైభవంగా రాఖీ పౌర్ణమివేడుకలు

- తెలంగాణ యూత్ ఫోర్స్ అధ్యక్షుడు అర్జున్ నివాసంలో వేడుక





**జమ్మికుంట ఆగస్టు 28 (ప్రజావాణి)**కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పట్టణంలోని తెలంగాణ యూత్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.వి. అర్జున్ నివాసంలో రాఖీ పౌర్ణమి (రక్షాబంధన్) వేడుకలు శుక్రవారం అత్యంత వైభవంగా సోదరభావంతో జరిగాయి? ఈ సందర్భంగా ఆయన సోదరీమణులు తెలంగాణ యూత్ ఫోర్స్ మహిళా నాయకురాళ్ళు అశ్విని అర్జున్‌కు అనురాగంతో రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారుసమాజ సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుండే అర్జున్ సోదరీమణులందరికీ నిరంతరం అండగా ఉంటానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారుపండుగ వాతావరణం వేడుకలతో అర్జున్ నివాసం పండుగ కాంతులతోకోలాహలంగా మారిందితోబుట్టువుల ఆశీస్సులు అర్జున్ ఆయురారోగ్యాలు ఉన్నత భవిష్యత్తును కాంక్షిస్తూ సోదరీమణులుఆశీర్వదించారునాయకులఅభినందనలుతెలంగాణ యూత్ ఫోర్స్ సభ్యులు స్థానిక యువకులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు అక్కాచెల్లెళ్ల అనురాగానికి సోదరత్వానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని ఎల్.వి. అర్జున్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# ఉప్పల్ మాజీ ఎం ఎల్ ఏ ఎన్ వి ఎస్ ప్రభాకర్ కి రాఖీ కట్టిన ఆడపడుచులు




**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 28 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** శుక్రవారం నాడు రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రజానాయకుడు, ఉప్పల్ మాజీ శాసనసభ్యులు NVSS ప్రభాకర్ అన్నగారి నివాసంలో ఆత్మీయ రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి చెందిన బీజేపీ మహిళా నాయకురాళ్లు ప్రభాకర్ అన్నకి రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలులి తెలిపారు. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగ సందర్భంగా అన్నకి రాఖీలు కట్టి తమ ఆత్మీయతను చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్ అన్నగారు మాట్లాడుతూ,రాఖీ పౌర్ణమి పర్వదినం అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ, ఆత్మీయత, నమ్మకానికి ప్రతీక అని అన్నారు. నియోజకవర్గ మహిళలు తనపై చూపిస్తున్న ప్రేమ, ఆప్యాయతలకు కృతజ్ఞతలు తెలిపారు. మహిళల భద్రత, సంక్షేమం, సాధికారత కోసం ఎల్లప్పుడూ అండగా ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా నాయకురాలు అంబటి భాగ్యలక్ష్మి, తాళ్ల మంగ గౌడ్, బోగాల అరుణ, స్వర్ణ షిండే, శ్రీరామ్ జ్యోతి, సిర్ల అనిత, వంగపల్లి మంజుల వాణి, వల్లపు లావణ్య, మాడవేణి మమత, విజేత సౌధాయ్ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ అధ్యక్షుడు సభ్యత్వం తొలగింపుకు రంగం సిద్ధం...?

- మొన్న చింతకాని స్టేషన్లో ఫిర్యాదు...?
- నేడు 21వ సారి వినతి పత్రం అందించిన మత్స్యకారులు
- ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొద్ది రోజుల్లో సభ్యత్వం తొలగిస్తాం
- చేప పిల్లల కాంట్రాక్టు పనులపై బిజీగా ఉన్నాం
- త్వరలో సంఘం కు న్యాయం చేస్తాం
- జిల్లా మత్స్య శాఖ సహాయ సంచాలకులు మల్లేశం వివరణ
- మన ప్రజావాణి కథనాలకు కదులుతున్న దరఖాస్తుల తుట్టే...?
- జిల్లా మత్స్య శాఖలో ప్రక్షాళనకు వేళాయనే


**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ఖమ్మం జిల్లా చింతకాని మండలం పందిళ్ళపల్లి మత్స్య సొసైటీలో జరిగిన అవినీతి అవకతవకలపై గత రెండు సంవత్సరాల నుండి పందిళ్ళపల్లి బొప్పారం గాంధీనగర్ కాలనీ గ్రామాలకు చెందిన మత్స్యకారులు జిల్లా రాష్ట్రస్థాయిలో సుమారు 21 వినతి పత్రాలు అందించినట్లు తెలిసింది. రాష్ట్రస్థాయి అధికారుల ఆదేశాల మేరకు గత ఆరు నెలల క్రితం అధ్యక్షుడిగా కొనసాగుతున్న ఓ వ్యక్తిని పదవి నుండి తొలగించి రికవరీ అంశాన్ని పెద్దగా పట్టించుకోకపోవడంతో మత్స్యకారులు మూడుసార్లు సర్వసభ్య సమావేశం నిర్వహించి మాజీ అధ్యక్షుడు సంఘంలో కొనసాగటానికి వీలు లేకుండా సభ్యత్వం రద్దు చేయాలని తీర్మానాలు ఆమోదించి అట్టి తీర్మానాలను నాటి నేటి మత్స్య శాఖ అధికారులకు పాలకవర్గం అధ్యక్ష కార్యదర్శులు అందించిన నేపథ్యంలో మన ప్రజావాణి గత కొంతకాలంగా మత్స్యకారుల సమస్యలపై సమగ్రంగా వార్త కథనాలు వెలువడటంతో జిల్లా స్థాయి అధికారులు రాష్ట్రస్థాయి అధికారుల ఆదేశాలను పాటించే విధంగా నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. పందిళ్ళపల్లి మత్స్య సొసైటీలో జరిగిన అవినీతి



16 | ప్రజావాణి | శుక్రవారం, ఆగస్టు 21, 2026 | జన

కీలక" మలుపులు" తిరుగుతున్న చేపల సొసైటీ వ్యవహారం...;

అక్రమాల పై ఓ రాష్ట్రస్థాయి అధికారి ప్రత్యేకంగా స్పందించి దిద్దుబాటు చర్యలకు దిగినట్లు విశ్వసనీయ సమాచారం మేరకు తెలిసింది. ఆ మేరకు జిల్లా మత్స్య శాఖ అధికారులకు ఆదేశాలు అందినట్లు సమాచారం. దీంతో జిల్లా మత్స్య శాఖ సహాయ సంచాలకులు మల్లేశం మన ప్రజావాణి ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ప్రతినిధితో మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో మత్స్య సొసైటీలను బలోపేతం చేసి ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని ప్రధానంగా చింతకాని మండలం పందిళ్ళపల్లి సొసైటీలో పలు ఫిర్యాదులు అందినట్లు నాటి నివేదికలను తీర్మానాలను పరిశీలించి కొద్ది రోజుల్లో మాజీ అధ్యక్షుని తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వ్యవహరించి రాష్ట్రస్థాయి నుండి వెలువడిన ఆదేశాల ప్రకారం వ్యవహరిస్తామని సంఘానికి న్యాయం చేస్తామని అన్నారు. కాగా ఖమ్మం జిల్లాలో గత కొన్ని సంవత్సరాలుగా మత్స్యకార సంఘాల మధ్య విభేదాలు పంచాయతీలతో సంఘాలు కొన్ని బలహీనమైనట్లు నేటికీ కొన్ని సంఘాలకు పాలకవర్గం గడువు తీరినప్పటికీ ఎన్నికలు నిర్వహించకపోవడం పట్ల పలువురు జిల్లా మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా పందిళ్లపల్లి మత్స్య సొసైటీలో రాష్ట్రస్థాయి నుండి అందిన ఆదేశాల మేరకు ఏట్టకేలకు మన



ప్రజావాణి సమగ్ర కథనాల పరంపర తో మత్స్యకారుల చిరకాల సమస్య తీరనున్నట్లు పలువురు మత్స్యకారులు సంతోషం వ్యక్తం చేశారు. కాగా శుక్రవారం మాజీ అధ్యక్షుడిపై చర్యలు తీసుకో ని రికవరీ మత్స్య శాఖ పరిధిలో వసూలు చేయాలని సింగారపు వీరభద్రం సింగారపు వీరమల్లు తూటిపల్లి వీరభద్రం లింగం నాగేశ్వరరావు లు ఓ వినతి పత్రాన్ని మత్స్యశాఖ అధికారులకు అందించారు. కాగా రికవరీ అంశంపై ఇటీవల మత్స్యకారుల అభ్యర్థన మేరకు జిల్లా సహాయ సంచాలకుల ఆదేశాల మేరకు మత్స్య సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు పాలకవర్గం ఆధ్వర్యంలో సుమారు 40 మంది సభ్యులు నుండి నగదు వసూలు చేసినట్లు ఓ వినతి పత్రాన్ని సిద్ధం చేసినట్లు తెలిసింది.

ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ప్రభుత్వం స్పందించి జిల్లా లోని మత్స్యకారుల జీవనోపాధికి నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలని పలువురు జిల్లా మత్స్యకారులు కోరుతున్నారు.

# రాఖీ పౌర్ణమి సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహకు రాఖీలు కట్టిన మంత్రి సీతక్కమహిళా నాయకురాళ్లు







**మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 28సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకు మంత్రి సీతక్కతో పాటు కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాళ్లు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ సీతక్కతో పాటు కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాళ్లను ఆశీర్వదించారు. వారు ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని, ప్రజలకు నిరంతరం సేవలందిస్తూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. రాఖీ పౌర్ణమి సోదరసోదరీమణుల మధ్య ఆత్మీయత, అనురాగం, అనుబంధానికి ప్రతీక అని మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు. ఈ పవిత్రమైన సోదరబంధం ఎల్లప్పుడూ ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు.

# కులమతాలకు అతీతంగా రక్షాబంధన్ వేడుకలు

- అన్నాచెల్లెళ్ల ఆప్యాయతకు ప్రతీకగా సిద్దిపేట జిల్లాలో ఘనంగా రక్షాబంధన్ సంబరాలు.

**సిద్దిపేట్ ఆగస్టు 20 నుండి (ప్రజావాణి)**అన్నాచెల్లెళ్ల అనుబంధానికి, అక్కాతమ్ముళ్ల ఆప్యాయతకు ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ వేడుకలను సిద్దిపేట జిల్లాలో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. కులమతాలు, ప్రాంతాలు, వర్గాలకు అతీతంగా ప్రజలు ఒకరిపై ఒకరు ప్రేమాభిమానాలను చాటుకుంటూ రక్షాబంధన్ పండుగను ఆనందోత్సాహాలతో నిర్వహించారు. ఈ సందర్భంగా సోదరీమణులు తమ సోదరుల చేతులకు రాఖీలు కట్టి, వారి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలను ఆకాంక్షించారు. సోదరులు సైతం తమ సోదరీమణులకు కానుకలు అందించి, ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. దీంతో ఇళ్లలో, కార్యాలయాల్లో, వివిధ సంస్థల్లో పండుగ సందడి నెలకొంది.

**ప్రజాప్రతినిధులు, అధికారుల ఆధ్వర్యంలో వేడుకలు....**

సిద్దిపేట జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, ప్రజలు రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొన్నారు. పలుచోట్ల మహిళలు ప్రజాప్రతినిధులు, అధికారులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాప్రతినిధులు సోదరీమణులకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, మహిళల భద్రత, గౌరవం, సాధికారతకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు.

**బంధాలను బలోపేతం చేసే పండుగ....**

రక్షాబంధన్ కేవలం రాఖీ కట్టే పండుగ మాత్రమే కాకుండా కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేసే పర్వదినంగా ప్రజలు భావిస్తున్నారు. బిజీ జీవితంలో దూరమైన కుటుంబ సభ్యులు సైతం ఈ పండుగ సందర్భంగా ఒక్కచోట చేరి తమ







అనుబంధాలను గుర్తు చేసుకున్నారు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు ఉత్సాహంగా పాల్గొనడంతో పండుగ వాతావరణం మరింత సందడిగా మారింది.

ప్రేమ, నమ్మకం, ఆప్యాయత, పరస్పర గౌరవానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ సమాజంలో సోదరభావాన్ని పెంపొందిస్తుందని పలువురు పేర్కొన్నారు. కులమత భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ కలిసిమెలిసి పండుగను జరుపుకోవడం ద్వారా సమాజంలో ఐక్యత, సోదరభావం మరింత బలపడుతుందని అన్నారు.

జిల్లావ్యాప్తంగా పలు ప్రాంతాల్లో నిర్వహించిన రక్షాబంధన్ వేడుకలు ఉత్సాహభరితంగా సాగాయి. రాఖీలతో అలంకరించిన మార్కెట్లు, మిఠాయిల దుకాణాలు, పండుగ సందడితో సిద్దిపేట జిల్లాలో రక్షాబంధన్ ప్రత్యేక శోభను సంతరించుకుంది.

# చెట్టుకు రాఖీ కట్టి ప్రేమను చాటుకున్న వృక్ష ప్రేమికుడు

- మంథనిలో అవతరించిన మరో వనజీవి గట్టు కృష్ణమూర్తి





**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 28, ప్రజావాణి:** రాఖీ పండుగ సందర్భంగా ఓ వృక్ష ప్రేమికుడు చెట్టుకు రాఖీ కట్టి తనకున్న ప్రకృతి ప్రేమను చాటుకున్నారు. సోదర బంధానికి ప్రతీకగా జరుపుకునే రాఖీ పండుగను పర్యావరణ పరిరక్షణకు ముడిపెడుతూ మంథనికి చెందిన గట్టు కృష్ణమూర్తి వినూత్నంగా వేడుక నిర్వహించారు. చెట్లను కేవలం మొక్కలుగా కాకుండా కుటుంబ సభ్యులుగా భావించే కృష్ణమూర్తి, తాను పెంచుతున్న మొక్కలను అపురూపంగా సంరక్షిస్తున్నారు. వాటికి క్రమం తప్పకుండా నీరు పోస్తూ, వాటి ఎదుగుదలను దగ్గరుండి పర్యవేక్షిస్తూ పచ్చదనం పెంపొందించేందుకు తనవంతు కృషి చేస్తున్నారు. రాఖీ పండుగ సందర్భంగా చెట్టుకు రాఖీ కట్టి, చెట్లను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అనే సందేశాన్ని అందించారు. ప్రకృతి మనకు జీవనాధారమని, చెట్లను సంరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించవచ్చని ఆయన పేర్కొన్నారు. కృష్ణమూర్తి చూపిస్తున్న ప్రకృతి ప్రేమ, మొక్కల సంరక్షణ పట్ల ఆయనకున్న అంకితభావాన్ని స్థానికులు అభినందిస్తున్నారు. పండుగలను కేవలం ఆచారాలకే పరిమితం చేయకుండా సామాజిక, పర్యావరణ బాధ్యతతో నిర్వహించడం ఆదర్శనీయమని పలువురు పేర్కొన్నారు.

## అన్నా చెల్లెళ్ల ఆత్మీయ అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ



**రాయపోల్ఆగస్టు 28: (ప్రజావాణి)** అన్నాచెల్లెళ్ల ఆత్మీయ అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చెల్లెళ్లు అన్నలకు రాఖీలు కట్టి, వారి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. సోదరులు తమ సోదరీమణులకు కానుకలు అందించి ఆప్యాయతను చాటుకున్నారు. రాఖీ పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఒకచోట చేరి ఆనందంగా వేడుకలు జరుపుకున్నారు. సోదర--సోదరీమణుల మధ్య ప్రేమ, అనుబంధం, ఆత్మీయతను మరింత బలపరిచే పండుగ రాఖీ అని పలువురు పేర్కొన్నారు. వేడుకల్లో పాల్గొన్న వారు ఒకరికొకరు రాఖీ శుభాకాంక్షలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన పార్టీ నాయకులను పరామర్శించిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పెద్దవంగర ఆగస్టు 28 ప్రజావాణి** తొర్రూరు పట్టణంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నాయకులను పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి పరామర్శించారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా పెద్దవంగర మండలం ఉప్పరిగూడెం గ్రామ సర్పంచ్ దుంపల శ్రీదేవి భర్త, కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్యామ్ ని ఆసుపత్రిలో కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే తొర్రూరు మండలం వెలికట్టే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీనివాస్, తొర్రూరు మండలం ఫతేపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు ప్రవీణ్ గౌడ్ కుమారుడిని కూడా పరామర్శించి ధైర్యం చెప్పారు. బాధితుల కుటుంబ సభ్యులతో మాట్లాడిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఎలాంటి ఆందోళన చెందవద్దని, అవసరమైన వైద్య సహాయం అందేలా తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. బాధితులు త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి సాధారణ జీవితంలోకి రావాలని ఆకాంక్షిస్తూ వారికి ధైర్యం, ఓదార్పు అందించారు.

## ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు





**భిక్కనూర్ ఆగస్టు 28 (ప్రజావాణి):** మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో రాఖీ పౌర్ణమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కాచెల్లెళ్లు తమ అన్నదమ్ముల కు రాఖీలు కట్టి, వారి సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలను ఆకాంక్షించారు. అన్నదమ్ములు సైతం తమ సోదరీమణులకు బహుమతులు అందించి, జీవితాంతం అండగా ఉంటామని తెలిపారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది. ఉదయం నుంచే మహిళలు, చిన్నారులు రాఖీలు, పూజా సామగ్రి కొనుగోలు చేసేందుకు మార్కెట్లకు తరలివచ్చారు. కుటుంబ సభ్యులంతా ఒకచోట చేరి పండుగను ఆనందంగా జరుపుకున్నారు. సోదరసోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనుబంధానికి ప్రతీకగా రాఖీ పౌర్ణమి నిలుస్తుందని పలువురు పేర్కొన్నారు. సోదరుల రక్షణ కోసం సోదరీమణులు రాఖీ కట్టడం, వారి పట్ల అన్నదమ్ములు బాధ్యతగా ఉండటం ఈ పండుగ ప్రత్యేకత అని తెలియజేశారు.

## కమలాపూర్ ఆనందోత్సవాల మధ్య మార్కండేయ శోభయాత్ర



**ప్రజావాణి ఆగస్టు 28** కమలాపూర్ మండల్ రాఖి జింజిరాల పౌర్ణమిని పురస్కరించుకొని కమలాపూర్ మండలంలో పద్మశాలి సంఘం పద్మశాలి పరపతి సంఘం చేనేత సహకార సంఘం మార్కండేయ పద్మశాలి యూత్ ఆధ్వర్యంలో మార్కండేయ రథోత్సవం నిర్వహించారు చేనేత సంఘం అధ్యక్షుడు బైరి జనార్ధన్ ట్రాక్టర్ పై మగ్గం నేస్తుండగా యువకులు ముత్యాలు చేస్తూ జై మార్కండేయ జై పద్మశాలి అని నినాదాలు చేస్తూ వీధి వీధి గుండా బైకు ర్యాలీ మార్కండేయ శోభయాత్ర ఆనందోత్సవాల మధ్య ఘనంగా నిర్వహించడం జరిగింది

## మంతూర్‌లో ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠా మహోత్సవం..

- ప్రత్యేక పూజలు నిర్వహించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి..





**రాయపోల్ , ఆగస్టు 28 ( ప్రజావాణి)** సిద్దిపేట జిల్లారాయపోల్ మండల పరిధిలోనిమంతూర్ గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి హాజరై బొడ్రాయికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు దుబ్బాక నియోజకవర్గ ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, దుర్గాప్రసాద్ ముదిరాజ్ తప్పేట సుధాకర్ పాల రాములుగౌడ్ ఏఎంసి డైరెక్టర్ తిమ్మక్కపల్లి మల్లేశం,పట్నం యాదగిరి ,తిమ్మక్ పల్లి సర్పంచ్ అశోక్ రెడ్డి, రెడ్డబోయిన గోపాల్ రాములు గౌడ్ జాఫర్ వెంకట్ యాదవ్ రాచకొండ యాదగిరి డాక్టర్ చందు మాజీ సర్పంచ్ మల్లేశం జనార్దన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నంబర్ ప్లేట్ లేని చైర్ పర్సన్ కారు నిబంధనలు ఏమంటున్నాయి

**ప్రజావాణి ఆగస్టు 28** హుజురాబాద్ హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ వినియోగిస్తున్నట్లు కనిపిస్తున్న టయోటా ఇన్నోవా క్రిష్ట వాహనంపై రిజిస్ట్రేషన్ నెంబర్ ప్లేటు కనిపించకపోవడం చర్చనీయాంశంగా మారింది వాహనం వెనుక భాగంలో రిజిస్ట్రేషన్ నెంబర్ కు బదులుగా హుజురాబాద్ చైర్ పర్సన్ మున్సిపాలిటీ అనే బోర్డు ఏర్పాటు చేసినట్లు ఫోటోలో కనిపిస్తుంది సాధారణంగా కొత్త వాహనానికి శాశ్వత రిజిస్ట్రేషన్ పూర్తి కాకపోయినా రవాణా శాఖ ప్రకారం డీలర్ ద్వారా తాత్కాలిక రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఉంటుంది తాత్కాలిక రిజిస్ట్రేషన్ సాధారణంగా 30 రోజుల వరకు చెల్లుబాటు అవుతుందని రవాణా శాఖ పేర్కొంది అలాగే మోటర్ వెహికల్ చట్టంలోని నిబంధనల ప్రకారం వాహనానికి రిజిస్ట్రేషన్ మార్క్ కేటాయించి దానిని వాహనంపై ప్రదర్శించాల్సి ఉంటుంది కొత్త వాహనానికి సంబంధించి కూడా రిజిస్ట్రేషన్ మార్కు ప్రదర్శన పై చట్టంలో నిబంధనలు ఉన్నాయి మరి ఈ వాహనానికి శాశ్వత రిజిస్ట్రేషన్ నంబర్ ఉందా లేక తాత్కాలిక రిజిస్ట్రేషన్ నంబర్ ఉందా అన్నది



ఇప్పుడు ప్రశ్నగా మారింది ఫోటోలో మాత్రం వెనుక భాగంలో ఇలాంటి టి ఆర్ నెంబర్ లేదా సాధారణ రిజిస్ట్రేషన్ నెంబర్ కనిపించకపోవడం గమనార్హం

ఇదిలా ఉండగా తెలంగాణ రవాణా శాఖ రికార్డులో హుజురాబాద్ కు TG 102 రిజిస్ట్రేషన్ కోడ్ ఉంది
అయితే వాహనం ఏదైతే ఉండే అవకాశం ఉన్నందున ఫోటో ఆధారంగా మాత్రమే వాహనానికి రిజిస్ట్రేషన్ లేదని నిర్ధారించడం సాధ్యం కాదు వాహనం కొనుగోలు తేదీ తాత్కాలిక రిజిస్ట్రేషన్ ధ్రువపత్రం శాశ్వత రిజిస్ట్రేషన్ వివరాలు వంటి వాటిని సంబంధిత అధికారులు స్పష్టం చేయాల్సి ఉంటుంది

**అధికారుల స్పందన ఏమిటి**

మున్సిపల్ చైర్ పర్సన్ వినియోగిస్తున్న వాహనానికి రిజిస్ట్రేషన్ నెంబర్ ప్లేటు ఎందుకు కనిపించడం లేదు వాహనం కొత్తదైతే టి ఆర్ నెంబరు ఎందుకు ప్రదర్శించలేదు సంబంధిత మున్సిపల్ అధికారులు రవాణా శాఖ అధికారులు స్పష్టత చేయాల్సిన అవసరం ఉంది చైర్ పర్సన్ అనే హోదాను సూచించే బోర్డు ఉన్నప్పటికీ వాహనానికి నంబర్ ప్లేట్ ఎక్కడ అనే ప్రశ్నకు అధికారులు సమాధానం చెప్పాల్సి ఉంది

# డబుల్ బెడ్రూమ్ ఇండ్ల పనుల్లో స్పీడు పెంచాలి

- ఏమైనా చిన్న చిన్న లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలి.
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.

**హుజూర్నగర్ ఆగస్టు 28 (ప్రజావాణి)**సూర్యాపేట జిల్లా హుజుర్ నగర్ డబుల్ బెడ్రూమ్ ఇండ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచి త్వరగా పూర్తి చేయాలి, ఏమైనా చిన్న చిన్న లోపాలు ఉన్నా వెంటనే రెక్టిఫై చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. ఇండ్ల సముదాయాల్లో మిగిలిపోయిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. హుజుర్ నగర్ రామస్వామి గుట్ట వద్ద నిర్మిస్తున్న మోడల్ కాలనీ ఇండ్లను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు హౌసింగ్ యూనిట్లలోని ప్రతీ బ్లాక్‌ను కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఇండ్లలో ఉన్న చిన్న చిన్న లోపాలను గుర్తించి, ఆ లోపాలను వెంటనే సరిదిద్దాలని సంబంధిత కాంట్రాక్టర్లు, అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఇండ్లతో పాటు డ్రైనేజీ, తాగునీరు, రోడ్లు వంటి మౌలిక వసతుల కల్పన పనులను వేగవంతం చేయాలని



సూచించారు. ఇండ్ల సముదాయం ప్రాంగణంలో మంజూరైన తెలంగాణ పబ్లిక్ స్కూల్ భవన పునాది పనులు, డైనింగ్ హాల్ నిర్మాణాలు ప్రస్తుతం వేగంగా జరుగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. వీటితో పాటు అంగన్‌వాడీ కేంద్రాలు, కమ్యూనిటీ హాళ్లు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, స్ట్రామ్ వాటర్ డ్రెయిన్ల నిర్మాణ పనులకు ప్రాధాన్యతనిచ్చి పూర్తి చేయిస్తున్నట్లు వివరించారు. వివిధ శాఖల మధ్య సమన్వయ లోపం లేకుండా చూసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, తహసిల్దార్ కవిత మున్సిపల్ అధికారులు, గుద్దేదారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# అనుబంధాలకు ప్రతీకగా రక్షాబంధన్ వేడుకలు

- సోదర, సోదరీమణుల మధ్య వెల్లివిరిసిన ప్రేమానురాగాలు

**మన ప్రజావాణి మంచిర్యాల జిల్లా ప్రతినిధి:- ఆగస్టు 28** అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల పవిత్ర అనుబంధానికి ప్రతీకగా నిర్వహించే రక్షాబంధన్ వేడుకలను పట్టణం, మండల ప్రజలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. సోదరీమణులు తమ సోదరుల చేతికి రాఖీలు కట్టి, వారి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలను ఆకాంక్షించారు. సోదరులు తమ సోదరీమణులకు అండగా ఉంటామని భరోసా ఇస్తూ కానుకలు అందజేశారు. దీంతో కుటుంబాల్లో పండుగ వాతావరణం నెలకొంది. శ్రావణ పౌర్ణమి సందర్భంగా నిర్వహించే రక్షాబంధన్ కు ప్రత్యేక ప్రాధాన్యత కలదు. సోదరి తన సోదరుడి చేతికి రాఖీ కట్టి, జీవితాంతం అండగా, రక్షణగా ఉండాలని కోరుకోవడం ఈ పండుగ ప్రత్యేకత. చిన్నారులు, యువతులు, మహిళలు ఉత్సాహంగా వేడుకల్లో



పాల్గొన్నారు. దూర ప్రాంతాల్లో ఉన్న సోదరీమణులు సైతం సోదరుల ఇళ్లకు చేరుకుని రాఖీలు కట్టి, పండుగను ఆనందంగా జరుపుకున్నారు. రాఖీ పండుగ నేపథ్యంలో పట్టణంలోని ప్రధాన కూడళ్లు, మార్కెట్ ప్రాంతాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విక్రయ కేంద్రాలు కొనుగోలుదారులతో సందడిగా మారాయి. గత మూడు రోజులుగా ఏర్పాటు చేసిన తాత్కాలిక స్టాళ్లలో వివిధ రంగులు, ఆకృతులు, నమూనాలతో కూడిన రాఖీలను విక్రయిస్తున్నారు. చిన్నారులను ఆకట్టుకునే కార్టూన్ రాఖీలతో పాటు ముత్యాలు, పూసలు, అలంకరణలతో కూడిన రాఖీలు అందుబాటులో ఉంచారు. వివిధ ధరల్లో రాఖీలు లభించడంతో సోదరీమణులు తమ సోదరుల అభిరుచులకు అనుగుణంగా వాటిని కొనుగోలు చేశారు. రాఖీలతో పాటు మిఠాయిలు, పండ్లు, పూజా సామగ్రి, వస్త్రాల కొనుగోళ్లు సైతం పెరిగాయి. శ్రావణ శుక్రవారం, రాఖీ పండుగతో పాటు పాఠశాలలు, కళాశాలలకు వరుస సెలవులు రావడంతో మార్కెట్లు, ప్రధాన కూడళ్లు ప్రజలతో కిక్కిరిసిపోయాయి. దీంతో పండుగ శోభ సంతరించుకుంది.

# అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ

- ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ

**మన ప్రజావాణి మందమర్రి:- ఆగస్టు 28:** అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ అని సింగరేణి ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ తెలిపారు. శుక్రవారం రాఖీ పౌర్ణమి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని ఏరియా జిఎం కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం కార్యాలయంలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులందరూ జిఎం రాధాకృష్ణకు రాఖీలు కట్టి, పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిఎం రాధాకృష్ణ మాట్లాడుతూ, ముందుగా ఏరియాలో పనిచేస్తున్న మహిళ ఉద్యోగులందరికీ రాఖీ పౌర్ణమి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళా ఉద్యోగులతో రాఖీ పండుగ జరుపుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. మహిళలు తనపై



చూపిన అభిమానానికి కృతజ్ఞతలు తెలియజేశారు. సోదర భావంతో ఏరియాలోని గనులు, విభాగాలలో పనిచేస్తున్న మహిళ



ఉద్యోగుల సంక్షేమానికి, భద్రతకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ వేడుకతో కార్యాలయంలో సోదర భావం, ఆత్మీయత వెల్లివిరిసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎం కార్యాలయ మహిళ ఉద్యోగులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ నేత గొల్లూరి అంజయ్య కి రాఖీ కట్టిన మహిళలు

**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 28 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి గొల్లూరి అంజయ్య కి ఘనంగా రాఖీ కట్టిన దీ=హా పార్టీ మహిళా నేతలు ఉప్పల్ నియోజకవర్గం, మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్-4 GHMC మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య నివాసంలో రాఖీ పౌర్ణమి వేడుకలను అత్యంత వైభవంగా సంబరంగా నిర్వహించారు ఈ సందర్భంగా మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్-4 చెందిన బి ఆర్ ఎస్ పార్టీ మహిళా నాయకురాళ్ళు, సోదరీమణులు పెద్ద సంఖ్యలో హాజరై గొల్లూరి అంజయ్య కి రాఖీలు కట్టి, మిఠాయిలు తినిపించి తమ పవిత్రమైన అనురాగాన్ని చాటుకున్నారు. అంజయ్య నిరంతరం తమకు అండగా ఉంటారని, డివిజన్ అభివృద్ధికి మరియు మహిళల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్నారని కొనియాడారు. వారి ఆయురారోగ్యాలతో, విజయాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు మహిళా నేతల ఆత్మీయతకు స్టాండింగ్ కౌన్సిల్ మాజీ సభ్యులు గొల్లూరి అంజయ్య హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రతీ మహిళా సోదరికి తాను ఎల్లవేళలా అండగా ఉంటానని, వారి శ్రేయస్సే ధ్యేయంగా పనిచేస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు







శనివారం,
ఆగస్టు 29, 2026
మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ
12

# ఆర్టీఐ దరఖాస్తుదారుడికి షాక్..

- సమాచారం కోసం రూ.21,214 డిమాండ్!
- 8 నెలల లెక్కలకు 1 0,607 పేజీలంటూ పంచాయతీ కార్యదర్శి జవాబు
- సమాచారం ఇవ్వ కుండా దరఖాస్తుదారుడిని తిప్పలు పెట్టే ప్రయత్నం?
- కలెక్టర్‌కు ఫిర్యాదు చేసి .. చట్టపరంగా పోరాడతా: బొందుగుల భాస్కర్




**భిక్కనూర్, ఆగస్టు 28 (ప్రజావాణి):**
భిక్కనూర్ గ్రామపంచాయతీలో 15వ ఆర్థిక సంఘం నిధులు ఏ విధంగా ఖర్చు చేశారు? వాటికి సంబంధించిన తీర్మానాలు ఏమిటి? ఎలాంటి పనులకు ఎంత మొత్తం వెచ్చించారు? చెల్లింపులకు సంబంధించిన చెక్కులు, బిల్లులు, వోచర్లు తదితర పూర్తి వివరాలను సమాచార హక్కు చట్టం కింద ఇవ్వాలని కోరుతూ గ్రామానికి చెందిన బొందుగుల భాస్కర్ దరఖాస్తు చేసుకున్నారు. అయితే ఈ దరఖాస్తుకు పంచాయతీ కార్యదర్శి ఇచ్చిన సమాధానం ఇప్పుడు తీవ్ర చర్చకు దారితీసింది.
సమాచారం ఎన్ని పేజీల్లో ఉందో, ఏయే రికార్డులకు ఎన్ని ప్రతులు అవసరమో, ఏ సమాచారం కోసం ఎంత రుసుము చెల్లించాలో స్పష్టంగా వివరించకుండా రూ.21,214 చెల్లించాలని కోరడం పట్ల భాస్కర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

**రూ.21 వేలంటే.. ఏ లెక్క?**

ఆర్టీఐ దరఖాస్తుదారుడికి అవసరమైన సమాచారాన్ని స్పష్టంగా గుర్తించి సంబంధిత రికార్డుల వివరాలు, పేజీల సంఖ్య, వర్తించే రుసుము వంటి అంశాలను పారదర్శకంగా తెలియజేయాల్సి ఉండగా, అసలు ఏ సమాచారం కోసం ఎంత మొత్తం, ఎన్ని పేజీలు, ఏ రికార్డులకు ఎంత రుసుము అనే వివరాలు స్పష్టంగా చెప్పకుండా ఒకేసారి రూ.21,214 చెల్లించాలని కోరడం పలు ప్రశ్నలకు తావిస్తోంది.
8 నెలల కాలానికి సంబంధించిన సమాచారం కోసం రూ.21,214 అంటే సుమారు 10,607 పేజీల సమాచారం అవుతుందని భాస్కర్ పేర్కొన్నారు. కేవలం ఎనిమిది నెలల్లో ఇంత భారీ స్థాయిలో రికార్డులు ఉన్నాయంటూ రుసుము డిమాండ్ చేయడం తనకు విస్మయం కలిగించిందన్నారు.

**8 నెలల్లో 10 వేల పేజీల చెక్కుల లెక్కలా?**

"ఎనిమిది నెలల కాలంలో ఎన్ని చెక్కులు జారీ చేశారు? వాటికి సంబంధించిన వివరాలే పదివేల పేజీల వరకు ఉంటాయా? అసలు ఏ సమాచారం ఎన్ని పేజీల్లో ఉందో చెప్పకుండా ఇంత పెద్ద మొత్తాన్ని ఎలా నిర్ణయించారు?" అంటూ భాస్కర్ ప్రశ్నించారు.
సమాచారం ఇవ్వాలనే ఉద్దేశం ఉంటే రికార్డుల వారీగా వివరాలు, పేజీల సంఖ్య, రుసుము లెక్కింపు విధానం స్పష్టంగా తెలియజేయాల్సి ఉంటుందని ఆయన అన్నారు. కానీ అసలు వివరాలు చెప్పకుండా భారీ మొత్తాన్ని చెల్లించాలని కోరడం ద్వారా దరఖాస్తుదారుడిని గందరగోళానికి గురిచేసే ప్రయత్నం జరుగుతోందనే అనుమానం కలుగుతోందని ఆరోపించారు.

**నిధుల ఖర్చులపై ప్రశ్నిస్తే.. రుసుము అడ్డంకా?**

15వ ఆర్థిక సంఘం నిధులు ప్రజాధనం. ఆ నిధులు ఎక్కడ ఖర్చయ్యాయి? ఏ పనులు చేశారు? ఎవరి ఆమోదంతో చేశారు? ఎవరికి చెల్లింపులు చేశారు? వంటి వివరాలు ప్రజలకు తెలియాల్సినవే. ఇలాంటి అంశాలపై సమాచారం కోరినప్పుడు రికార్డుల పేరుతో భారీ రుసుము ముందుకు రావడం పంచాయతీ పాలనలో పారదర్శకతపై అనుమానాలకు తావిస్తోంది.
సమాచారం ఇవ్వడం అధికారుల బాధ్యత కాగా సమాచారం కోరిన వ్యక్తికి స్పష్టమైన లెక్కలు చూపకుండా పెద్ద మొత్తాన్ని డిమాండ్ చేయడం ద్వారా సమాచార హక్కును ఆచరణలో ఎంతవరకు గౌరవిస్తున్నారనే ప్రశ్న తలెత్తుతోంది.

**కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తా.. అవసరమైతే న్యాయపోరాటం**

ఈ వ్యవహారంపై తాను మొదటి అప్పీల్ దాఖలు చేసి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు భాస్కర్ తెలిపారు. సమాచారం ఇవ్వడానికి ఇష్టం లేకనే ఇంత పెద్ద మొత్తంలో రుసుము అడుగుతున్నారనే అనుమానం వ్యక్తం చేశారు.
"ప్రజాధనానికి సంబంధించిన లెక్కలు అడిగితే సమాచారం ఇవ్వకుండా ఇలాంటి సమాధానాలు ఇవ్వడం బాధాకరం. ఏయే రికార్డులు ఉన్నాయి, వాటిలో ఎన్ని పేజీలు ఉన్నాయి, రుసుము ఎలా లెక్కించారు అనే విషయాలను స్పష్టంగా చెప్పాలి. లేకపోతే ఈ అంశంపై చట్టపరంగా పోరాడుతా" అని భాస్కర్ స్పష్టం చేశారు.ఇప్పుడు అసలు ప్రశ్న ఒక్కటే 8 నెలల పంచాయతీ లెక్కలకు నిజంగానే 10,607 పేజీల సమాచారం ఉందా? లేక సమాచారాన్ని కోరిన దరఖాస్తుదారుడికి సమాచారం అందకుండా చేయడానికే భారీ రుసుము డిమాండ్ చేశారా? దీనిపై ఉన్నతాధికారులు సమగ్రంగా విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తేవాల్సిన అవసరం ఉంది.

# సమ్మె నోటీసు తో దిగివచ్చిన సింగరేణి యాజమాన్యం

- పలు కీలక డిమాండ్ లపై అంగీకారం





**మన ప్రజావాణి మందమర్రి:- ఆగస్టు 28**సింగరేణి కార్మికుల హక్కుల కోసం గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఇచ్చిన సమ్మె నోటీసు ప్రభావంతో దిగివచ్చిన సింగరేణి యాజమాన్యం 32 డిమాండ్లలో 23 కీలక డిమాండ్లకు అంగీకరించిందని, ఇది చరిత్ర తిరగరాసిన విజయమని యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు భీమనాధుని సుదర్శన్ లు తెలిపారు. శుక్రవారం ఏరియాలోని కేకే 5 గని, ఏరియా వర్క్ షాప్ లో యూనియన్ ఆధ్వర్యంలో ద్వార సమావేశాలు నిర్వహించారు. అదే విధంగా ఏరియాలోని కాసీపేట 1 గనిలో యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ద్వార సమావేశానికి బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ, సింగరేణి కార్మికుల హక్కుల సంక్షేమం, ఉద్యోగ భద్రత కోసం ఏఐటీయూసీ చేస్తున్న నిరంతర పోరాటంలో మరో కీలక విజయం సాధించిందని తెలిపారు. కార్మిక సమస్యల పరిష్కారం కొరకు జూన్ 8న యూనియన్ ఇచ్చిన సమ్మె నోటీసు పై యజమాన్యంతో పలుమార్లు ఆర్ఎల్సి సమక్షంలో చర్చలు నిర్వహించగా, ఆగస్టు 27న హైదరాబాద్ లో జరిగిన కీలక చర్చల్లో సింగరేణి యాజమాన్యం ప్రధాన డిమాండ్లపై సానుకూలంగా స్పందించి, పలు కీలక ఒప్పందాలకు అంగీకరించిందని తెలిపారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లపై ఏఐటీయూసీ కొనసాగించిన ఒత్తిడి, పోరాటం ఫలితంగానే యజమాన్యం దిగివచ్చి, కార్మికులకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుందన్నారు. ఈ చర్చల్లో కుదిరిన కీలక ఒప్పందాలలో ముఖ్యంగా కోలిండియా మాదిరి పెర్క్స్ పై ఐటి ని యాజమాన్యమే భరించేందుకు అంగీకరించిందని తెలిపారు. సర్వీసులో సహజ మరణం పొందిన కార్మికుడి కుటుంబానికి 20 లక్షల రూపాయలు చెల్లించే చారిత్రాత్మక ఒప్పందం కుదిరిందన్నారు. కార్మికుల మెడికల్ సమస్యలు త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రతి నెల మెడికల్ బోర్డు నిర్వహించేందుకు యాజమాన్యం అంగీకరించిందన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో సింగరేణికి వచ్చిన వాస్తవ లాభాలను దసరా లోపు ప్రకటించేందుకు అవసరమైన ప్రభుత్వ అనుమతులు తీసుకొనే చర్యలు చేపడుతామని యాజమాన్యం తెలిపిందన్నారు. బదిలీలలో 3 ఏళ్ల నిబంధనను తొలగించి, ఖాళీల ఆధారంగా ఒక సంవత్సరం నిబంధనతో బదిలీలు చేపట్టేందుకు యాజమాన్యం అంగీకరించిందని తెలిపారు. సీనియర్ మైనింగ్ స్టాఫ్ లుగా పనిచేస్తున్న అర్హులైన ఉద్యోగులకు సకాలంలో ఓవర్ మెన్ పదోన్నతులు కల్పించేందుకు యాజమాన్యం అంగీకరించిందన్నారు. మారుపేర్ల సమస్యపై ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాలను పాటిస్తూ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని,ఈ కమిటీలో యూనియన్ ప్రతినిధులకు సైతం భాగస్వామ్యం కల్పించనున్నట్లు యాజమాన్యం తెలిపిందన్నారు. సింగరేణి కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు హైదరాబాద్ లో సింగరేణి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు చేసే అంశంపై యాజమాన్యం అంగీకారం తెలిపిందన్నారు. దాదాపు 22 సంవత్సరాలుగా మార్పులేని మెడికల్ అటెండెన్స్ నిబంధనలను సవరించేందుకు యాజమాన్యం అంగీకరించిందని తెలిపారు. సర్వీస్ నుంచి దిగిపోయిన కార్మికులకు ఓపి సేవలతో పాటు వారం రోజులు చికిత్స అందించే విధంగా చర్యలు తీసుకోవడానికి యాజమాన్యం అంగీకరించిందన్నారు. సింగరేణి పరిధిలోని విద్యాసంస్థల్లో పూర్తిస్థాయిలో సిబిఎస్ఈ సిలబస్ అమలు చేసే అంశంపై యాజమాన్యం సానుకూల స్పందించిందన్నారు. గనులలో కార్మికుల భద్రతకు సంబంధించి అవసరమైన సేఫ్టీ మెటీరియల్ ను సకాలంలో అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటామని యాజమాన్యం తెలిపిందన్నారు. మందమర్రి, క్యాతనపల్లి మున్సిపాలిటీల పరిధిలో పనిచేస్తున్న కార్మికులకు 9 శాతం హెచ్ఆర్ఏ చెల్లించేందుకు యాజమాన్యం అంగీకరించిందన్నారు. డిసిప్లినరి యాక్షన్ కింద సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉన్న డిస్మిస్ కేసులను పరిష్కరించేందుకు ఈ సమావేశంలో యాజమాన్యం తన అంగీకారాన్ని తెలిపిందన్నారు. మెకానికల్, ఎలక్ట్రికల్, అండర్ గ్రౌండ్, మైనింగ్ స్టాఫ్ లో జనరల్ అసిస్టెంట్ గా ఉన్న ఉద్యోగుల సమస్యలను పరిశీలించి, అర్హతలకు అనుగుణంగా సర్ఫేస్ లో సూటబుల్ జాబు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని యాజమాన్యం తెలిపిందన్నారు. సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరికీ ఈఎస్ఐ వైద్య సదుపాయం అందేలా చర్యలు తీసుకుంటామని యాజమాన్యం అంగీకరించిందన్నారు. పెండింగ్లో ఉన్న డిపెండెంట్ ఉద్యోగాల కేసులను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. సింగరేణిలో పనిచేసిన ఉద్యోగులు సాంకేతిక విద్యను కొనసాగించేందుకు సాయంత్రం కళాశాలలో చదువుకోవడానికి అవసరమైన ఎన్ఓసి లు జారీ చేసేందుకు యాజమాన్యం అంగీకరించిందని తెలిపారు. సింగరేణిలో ఖాళీగా ఉన్న క్లరికల్, ఎలక్ట్రిషియన్, ఫిట్టర్, పారామెడికల్, ఎస్ అండ్ పిసి సెక్యూరిటీ గార్డులు, ఎలక్ట్రికల్, మెకానికల్ సూపర్వైజర్లు, తదితర పోస్టుల భర్తీకి చర్యలు తీసుకునేందుకు యజమాన్యం తన సమ్మతిని తెలియజేసిందన్నారు. ఈపీ ఫిట్టర్లు, క్లాంప్ ఫిట్టర్లు, సర్వేయర్లు తదితర కేడర్ స్కీమ్ లకు సంబంధించిన సమస్యలు పరిశీలించి, పరిష్కరిస్తామని యాజమాన్యం హామీ ఇచ్చిందన్నారు. మెడికల్ ఫిట్ అయినప్పటికీ పెండింగ్లో ఉన్న 149 డిపెండెంట్ లకు నెల రోజుల్లోపు ఆఫీస్ ఆర్డర్ లు జారీ చేసేందుకు యాజమాన్యం అంగీకరించిందన్నారు. కార్మికులకు సొంతింటి పథకం కింద 250 గజాల స్థలం కల్పించే అంశంపై ప్రభుత్వంతో చర్చించి, నిర్ణయం తీసుకుంటామని యాజమాన్యం తెలిపిందన్నారు. కార్మికుల హక్కుల కోసం ఏఐటీయూసీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని, కార్మికుల సమస్యల పరిష్కారమే లక్ష్యం, హక్కుల సాధనే ధ్యేయంగా ఏఐటియుసి పనిచేస్తుందన్నారు. కొన్ని కార్మిక సంఘాలు పనికట్టుకుని యూనియన్ సమ్మె నోటిస్ పై చర్చలతో కాలయాపన చేస్తున్నారని ఆరోపించినప్పటికీ, నిన్న జరిగిన సమావేశంలో 32 డిమాండ్లకు గాను 23 డిమాండ్లను ఆర్ఎల్సి సమక్షంలో యాజమాన్యాన్ని ఒప్పించి, పరిష్కరించడం జరిగిందని తెలిపారు. పెర్క్స్ పై ఐటి తిరిగి చెల్లింపు సమస్యపై గత ప్రభుత్వ హయాంలో సర్కారు సంఘాలు విఫలమైనప్పటికీ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జట్టిలమైన ఈ సమస్యను పరిష్కరించడంలో ఏఐటీయూసీ పోరాటం ద్వారా కార్మికుల ఐక్యతతో సాధించుకోవడం జరిగిందన్నారు. సర్కారు సంఘాల కుటిల బుద్ధితో ఇంతకాలం కాలయాపన జరిగిందని, కార్మికుల పోరాటాలతో యాజమాన్యాలు, ప్రభుత్వాలు తలవంచక తప్పదని తెలిపారు. అనంతరం యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు టపాకాయలు కాల్చి, సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు పిట్ కార్యదర్శులు గాండ్ల సంపత్, సిహెచ్చి శర్మ, వడ్లమల్ల రాజేందర్, నాయకులు పెద్దపెల్లి బానయ్య, ఎగ్గేటి రాజేశ్వరరావు, రంజిత్ కుమార్ ముల్కలపల్లి వెంకటేశ్వర్లు, సాధనవేన ప్రభాకర్, అశోక్ ఆడెపు, రవీందర్,హేమంత్ కుమార్, విక్రమ్ సింగ్, ప్రేమ్‌లాల్, వెంకటేష్, అనిల్, సతీష్, పార్వతి సురేష్ ,అటికేటి సందీప్ కుమార్, గణేష్ శంకర్ భాస్కర్, పిట్, సేఫ్టీ కమిటీ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# ముదిగొండలో ఘనంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి 19వ ఆవిర్భావ దినోత్సవం



**ముదిగొండ ఆగస్టు 28 ప్రజావాణి ప్రతినిధి :**ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్‌లో వికలాంగుల హక్కుల పోరాట సమితి (విహెచ్‌పిఎస్) 19వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. వికలాంగుల సంక్షేమం, హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తామని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ ఇంచార్జి ఎల్. భద్రం మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నారపంగు జానీ మాదిగ, ఎంఎస్పీ మాజీ మండల అధ్యక్షుడు పడిశాల నాగేశ్వరరావు మాదిగ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పిఎస్ ముదిగొండ మండల అధ్యక్షుడు గుంజులూరు రాంబాబు మాదిగ, ఉపాధ్యక్షుడు షేక్ సైదా పాషా, ఎంఎస్పీ వెంకటాపురం గ్రామ అధ్యక్షుడు సురేష్ మాదిగ, మేడిపల్లి విహెచ్‌పిఎస్ గ్రామ అధ్యక్షురాలు సరూప రాణి, మండల నాయకులు కోటయ్య మాదిగ, నాగేశ్వరరావు మాదిగ, జాఫర్, మానస, లక్ష్మయ్యలతో పాటు విహెచ్‌పిఎస్ వెంకటాపురం గ్రామ కమిటీ సభ్యులు, మండలంలోని వివిధ గ్రామాల ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాఖి కి చిక్కిరిసినా హనుమకొండ బస్టాండ్



**ప్రజావాణి ఆగస్టు 28** రాఖీ పండుగ సందర్భంగా స్వస్థలాలకు వెళ్లే ప్రయాణికులతో హనుమకొండ బస్టాండ్ ప్రాంగణం చిక్కిరిసిపోయింది ఉదయం నుంచి సాయంత్రం వరకు భారీగా ప్రయాణికులు తరలిరావడంతో బస్టాండ్ ప్రాంగణం రద్దీగా నెలకొంది ముఖ్యంగా మహిళలు చిన్నారులు బస్సుల కోసం బస్టాండ్ లో ఎదురుచూస్తూ పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకొని ముందస్తుగా తరలి వెళ్లే ఏర్పాటు చేయడం ఆర్టిసి అధికారులు విఫలమయ్యారని విమర్శలు వినిపించాయి దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది

# ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన మంత్రి పొన్నం ప్రభాకర్





**ప్రజావాణి ఆగస్టు 28 :**రాఖీ పండుగ పూట ఆర్టీసీ బస్ లో ప్రయాణించిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రయాణికులతో కలిసి కామన్ మెన్ గా ఆర్టీసీ బస్సులో ప్రయాణం మహిళలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి ఆర్టీసీ బస్సులోనే మంత్రికి రాఖీలు కట్టిన మహిళా ప్రయాణికులు బస్సులోనే పండుగ వాతావరణం రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపినారు

# ఆలయ చైర్మన్‌ను పరామర్శించిన సీనియర్ జర్నలిస్ట్



**కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 28**
రామగిరి మండలం సుందిళ్ల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ కోరుకొప్పుల సత్యనారాయణ గౌడ్‌ను సీనియర్ జర్నలిస్ట్ జబ్బార్ ఖాన్ శుక్రవారం పరామర్శించారు. గుండె సంబంధిత అనారోగ్యంతో కరీంనగర్‌లోని మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సత్యనారాయణ గౌడ్‌ను కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని జబ్బార్ ఖాన్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు లక్ష్మణ్,మణికంఠ తదితరులు ఉన్నారు.

# కాసిపేట గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఏర్పాటు



**దండేపల్లి, ఆగస్టు 28 (సక్రమ ప్రజా పాలన):**ఎమ్మార్పీఎస్ దండేపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో గౌరవనీయులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కాసిపేట గ్రామంలో శుక్రవారం నూతన గ్రామ కమిటీని ఏర్పాటు చేశారు. మండల బాధ్యులు తగరపు సత్యం మాదిగ, మల్లెల శ్రీనివాస్ మాదిగ, నాతరి రమేష్ మాదిగ, ఆవుల శ్రీనివాస్ మాదిగలు కాసిపేట గ్రామానికి వెళ్లి నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీ గౌరవ అధ్యక్షుడిగా ఆవుల శంకరయ్య మాదిగ, అధ్యక్షుడిగా ఆవుల సురేష్ మాదిగ, ఉపాధ్యక్షుడిగా శాతరాజు వెంకటేష్ మాదిగ, ప్రచార కార్యదర్శిగా ఆవుల సందీప్ను ఎన్నుకున్నారు. నూతన కమిటీ కార్యవర్గ సభ్యులతో పాటు గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీల నిర్మాణం చేపడుతున్నట్లు మండల బాధ్యులు తెలిపారు. ఇతర గ్రామాల మాదిగ నాయకులు కమిటీల ఏర్పాటు కోసం సంప్రదిస్తే, తమ బృందం ఆయా గ్రామాలకు వచ్చి కమిటీలను ఏర్పాటు చేస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాదిగ జాతి నాయకులకు ఉద్యమ వందనాలు తెలిపారు. జై మాదిగ.. జై మందకృష్ణ మాదిగ.. అంటూ నినాదాలు చేశారు.

# కంఠాత్మకూరులో ఘనంగా అంబేద్కర్ విగ్రహానికి మహిళల రాఖీలు

- ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు





**నడి కూడా ప్రజావాణి ప్రతినిధి ఆగస్టు 28**
కంఠాత్మకూరురాఖీ పౌర్ణమి సందర్భంగా కంఠాత్మకూరు లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి మహిళలు రాఖీలు కట్టి ఘనంగా వేడుకలు నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మహిళల హక్కుల కోసం చేసిన కృషిని ఈ సందర్భంగా మహిళలు స్మరించుకున్నారు. మహిళలకు ఓటు హక్కు, విద్యా హక్కు, ఉద్యోగ హక్కు, మహిళా కార్మిక హక్కు, రాజకీయ హక్కు, ఆస్తి హక్కు, వివాహం--విడాకుల హక్కు, సమానత్వ హక్కులు కల్పించడంలో అంబేద్కర్ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.మహిళలను వివక్ష, అసమానతల నుంచి విముక్తి చేసి సమాన హక్కులు కల్పించేందుకు అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదన్నారు. ఆయన కల్పించిన హక్కుల ఫలితంగానే నేడు మహిళలు విద్య, ఉద్యోగం, రాజకీయాలు, సామాజిక రంగాలతో పాటు అన్ని రంగాల్లో ముందుకు సాగుతున్నారని తెలిపారు."కోట్లాది మంది మహిళలకు అంబేద్కర్‌ను మించిన అన్నయ్య ఎవరు?" అంటూ ఆయనపై తమ అభిమానాన్ని చాటుకున్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి రాఖీలు కట్టడం ద్వారా మహిళల పట్ల ఆయన చూపిన సమానత్వ స్ఫూర్తిని గుర్తుచేసుకున్నామని తెలిపారు.అనంతరం మహిళలు ఒకరికొకరు రాఖీలు కట్టుకుని, స్వీట్లు పంచుకుని రాఖీ పౌర్ణమి వేడుకలను ఆనందోత్సాహాలతో నిర్వహించారు.

# అనుబంధాలకు ఆప్యాయతలకు ప్రతికంగా రక్షాబంధన్ వేడుకలు

● సోదర సోదరీమణులకు మధ్య వెల్లి విరిసిన ప్రేమానురాగాలు రక్షాబంధన్



**ప్రజావాణి ఆగస్టు 28** కమలాపూర్ మండలం అన్నా చెల్లెలు అక్క తమ్ముళ్లు పవిత్ర అనుబంధానికి ప్రతికగా నిర్వహించే రక్షాబంధన్ వేడుకలను మండల ప్రజలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు సోదరీమణులు తమ సోదరుల చేతికి రాఖీలు కట్టి వారి ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో ఆశీర్వదిస్తూ సోదరులు తమ సోదరీమణులకు అండగా ఉంటామని భరోసా ఇస్తూ కానుకలు అందజేశారు దీంతో కుటుంబాల్లో పండుగ వాతావరణం నెలకొంది శ్రావణ పౌర్ణమి సందర్భంగా నిర్వహించే రక్షాబంధన్ కు ప్రత్యేక ప్రాధాన్యత కలదు సోదరి తన సోదరుడికి చేతికి రాఖీ కట్టి జీవితాంతం అండగా రక్షణగా ఉండాలని కోరుకోవడం ఈ పండుగ ప్రత్యేకత రాఖీలతో పాటు స్వీట్స్ తినిపించుకుంటూ ఆనందంగా జరుపుకున్నారు

# కౌకొండ గ్రామంలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు




**నడికుడ ప్రజావాణి అధికార ప్రతి నిధి ఆగస్టు 28** కౌకొండ: అన్నాచెల్లెళ్ల ఆత్మీయ అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పండుగను నడికూడ మండలంలోని కౌకొండ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, చిన్నారులు తమ సోదరులకు రాఖీలు కట్టి ప్రేమాభిమానాలను చాటుకున్నారు.రాఖీ కట్టడం ద్వారా అన్నాచెల్లెళ్ల మధ్య ఉన్న అనురాగం, ఆప్యాయత, పరస్పర నమ్మకం మరింత బలపడుతుందని పలువురు పేర్కొన్నారు. చిన్ననాటి నుంచి కలిసి పెరిగిన తోబుట్టువుల మధ్య ఎన్ని చిన్నచిన్న మనస్పర్థలు వచ్చినా, రాఖీ పండుగ ఆ బంధాన్ని మరింత దగ్గర చేసే పవిత్రమైన రోజుగా నిలుస్తుందని తెలిపారు.తెలంగాణ వ్యాప్తంగా కూడా రక్షాబంధన్ వేడుకలు కుటుంబ సభ్యుల మధ్య ఆనందోత్సాహాలతో కొనసాగాయి. సోదరీమణులు తమ సోదరుల సుఖసంతోషాలను ఆకాంక్షిస్తూ రాఖీలు కట్టగా, సోదరులు వారి రక్షణకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఇళ్లలో పండుగ వాతావరణం నెలకొంది. రాఖీ కేవలం ఓ దారం కాదు.. జీవితాంతం తోడుగా నిలిచే అన్నాచెల్లెళ్ల ప్రేమకు ప్రతీక అని కౌకొండ గ్రామస్తులు పేర్కొన్నారు.

# బోడుప్పల్ పద్మశాలి సంఘము ఆధ్వర్యంలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు.....





**మేడిపల్లి ఆగస్టు 28( మన ప్రజావాణి)** బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో రక్షాబంధనం వేడుకలు ఘనంగా నిర్వహించారు.శ్రీశ్రీశ్రీ హనుమాన్ దేవాలయంలో పద్మశాలి కుల బంధువులు అందరూ కలిసి మహా శివుడికి అభిషేకం, పూజలు నిర్వహించి,కుల బంధువులందరికీ రాఖీ, జంధ్యము తీర్థ ప్రసాదాలు అందజేశారు. సంఘం వ్యవస్థాపకుడు సాయిని అమృతం మాట్లాడుతూ బోడుప్పల్ లో సుమారు ఇరవై సంవత్సరాలు సంఘము స్థాపించి నేటి వరకు అనేక విధాలుగా సభ్యుల సమీకరణ చేస్తూ నేడు రెండు వందల మంది సభ్యత్వంతో ముందుకు సాగే విదంగా కృషి చేస్తూ నాకు తోడుగా ఉంటూ వస్తున్న సంఘ సభ్యులందరికి కృతజ్ఞతలు తెలిపారు.సంఘం అధ్యక్షుడు వర్కల వెంకటస్వామి మాట్లాడుతూ పద్మశాలలీలు ఐక్యతతో నడిస్తే అన్ని రంగాల్లో రాణిస్తారన్నారు.ప్రతీ ఒక్కరు సేవాభావం పెంపోందించుకుని, పేదరికంలో ఉన్న తోటి పద్మశాలీ కుటుంబాలకు చేయూత అందించాలన్నారు.కుల బాంధవులు సహకరం అందిస్తే సంఘం అభివృద్ధి చేసేందుకు సహాయ శక్తుల కృషి చేస్తానని అన్నారు. పుట్ట పాండు రంగయ్య అఖిల భారత పద్మ శాలి అన్న సత్రాల కమిటీ మెంబర్ మాట్లాడుతూ బోడుప్పల్ లో ఇంత చక్కగా జంధ్యాల పూర్ణిమ పండుగ శివ అభిషేకం. పూజ కార్యక్రమం నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని కుల బంధువులు అందరూ ఐక్యతతో ఉంటే ఏదైనా సాధించవచ్చు అని అన్నారు.ఎన్నో సత్రాలు కట్టి నిత్యం అన్నదానం చేస్తున్నాం.కుల బంధువులు ప్రతీ ఒక్కరు సంఘం సంగటితం అనే నినాదం తీసుకొని ముందుకు సాగాలని పిలుపు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సంఘము ముఖ్య సలహా దారులు డా లక్ష్మీవీరమల్లు,సంక్షేమ సంఘము అధ్యక్షుడు దోర్నాల విజయ్ కుమార్,కార్యదర్శి వడ్డే పల్లి నర్సింగ్ రావు,ఉపాధ్యక్షుడు కోమాకుల సమ్మయ్య,కార్యదర్శి డా రామచందర్,యువజన విభాగం అధ్యక్షుడు సాయిని నవీన్,ఆడెపు ప్రకాష్,సత్యనారాయణ,విష్ణు,ఉపేందర్,పరమేష్, రవి స్నేహ ప్రభ,ప్రభాకర్, సామల అంజయ్య,కుల బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# విదేశాల్లో ఉన్నత విద్యకు బీసీ, ఈబీసీ విద్యార్థులకు సువర్ణావకాశం

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 28 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** మహాత్మా జ్యోతిబా ఫూలే ఓవర్సీస్ విద్యానిధి పథకానికి సెప్టెంబర్ 1 నుంచి దరఖాస్తులు మహాత్మా జ్యోతిబా ఫూలే బీసీ ఓవర్సీస్ విద్యానిధి పథకం ద్వారా విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించాలనుకునే బీసీ, ఈబీసీ విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం మరోసారి అవకాశం కల్పిస్తోంది.2026 ఆగస్టు/సెప్టెంబర్ ఫాల్ సెషన్ కోసం దరఖాస్తుల స్వీకరణ సెప్టెంబర్ 1, 2026 నుంచి సెప్టెంబర్ 30, 2026 వరకు కొనసాగనుంది. ఈ విడతలో మొత్తం 350 మంది విద్యార్థులను ఎంపిక చేయనుండగా, అందులో 250 మంది బీసీ విద్యార్థులు, 100 మంది ఈబీసీ విద్యార్థులు ఉంటారు. విదేశాల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్/పీహెచ్‌డీ వంటి ఉన్నత విద్యా కోర్సులు అభ్యసిస్తున్న లేదా అభ్యసించాలనుకుంటున్న అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని బీసీ సంక్షేమ శాఖ సూచించింది.

అర్హతలు

కుటుంబ వార్షిక ఆదాయం అన్ని వనరుల నుంచి రూ.5 లక్షల లోపు ఉండాలి.

దరఖాస్తు చేసే నాటికి వయస్సు 35 సంవత్సరాలకు మించకూడదు.

గ్రాడ్యుయేషన్‌లో కనీసం 60 శాతం మార్కులు సాధించి ఉండాలి.

GRE-260 లేదా GMAT-500 స్కోర్ కలిగి ఉండాలి.

TOEFL-60 మార్కులు లేదా IELTS-6.0 లేదా PTE-50 మార్కులు స్కోర్ ఏదైనా కలిగి ఉండాలి.

అర్హత కలిగిన విద్యార్థులు నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం కోరింది.

మరిన్ని వివరాలు, దరఖాస్తు ప్రక్రియ కోసం తెలంగాణ ఈ-పాస్ వెబ్‌సైట్ ను సందర్శించాలని సూచించింది.

వెబ్‌సైట్: telanganaepass.cgg.gov.in

# ధర్మారం సీసీ రోడ్ల పనులు పూర్తికాకముందే బిల్లులు మంజూరు చేశారా?

● ధర్మారం సీసీ రోడ్ల పనులు పూర్తికాకముందే బిల్లులు మంజూరు చేశారా?

● నిధుల వినియోగం, పనుల నాణ్యతపై కలెక్టర్, క్వాలిటీ కంట్రోల్, ఏసీబీ విచారణకు డిమాండ్

**ప్రజావాణి -- ఖానాపూర్ నియోజకవర్గం** జన్నారం మండలం, మంచిర్యాల జిల్లా:జన్నారం మండలం ధర్మారం గ్రామపంచాయతీ పరిధిలో నిర్మించిన నూతన సీసీ రోడ్ల పనులు పూర్తికాకముందే బిల్లులు మంజూరు చేశారా? నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ నిధుల చెల్లింపులు జరిగాయా? అనే అంశాలపై సమగ్ర విచారణ జరపాలని గ్రామస్థులు కోరుతున్నారు.

సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించలేదనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. రోడ్డు నిర్మాణానికి ముందు చేపట్టాల్సిన బేస్, సైడ్ మట్టి తదితర పనులు నిబంధనల ప్రకారం పూర్తయ్యాయా లేదా అనే అంశాలను క్వాలిటీ కంట్రోల్ అధికారులు సాంకేతికంగా పరిశీలించాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు ఈ అంశంపై గతంలో ప్రజావాణి ప్రతినిధి ద్వారా పత్రికా ప్రకటన విడుదల చేసి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, ఇప్పటివరకు ధర్మారం గ్రామపంచాయతీ పరిధిలోని పనులపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించలేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

అధికారులు ఇప్పటికే ఫిర్యాదు లేదా ప్రకటనను స్వీకరించి ఉంటే, దానిపై తీసుకున్న చర్యలు, నిర్వహించిన తనిఖీలు, సంబంధిత రికార్డుల పరిశీలన వివరాలను ప్రజలకు వెల్లడించాలని కోరుతున్నారు.

బిల్లుల మంజూరుపై సమగ్ర విచారణ జరపాలి

సీసీ రోడ్ల పనులు పూర్తికాకముందే బిల్లులు మంజూరు చేసినట్లు విచారణలో తేలితే, బాధ్యులైన అధికారులు, కాంట్రాక్టర్లు లేదా ఇతర సంబంధిత వ్యక్తులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ఇప్పటికీ చెల్లించాల్సిన బిల్లులు ఏమైనా ఉంటే, పనుల నాణ్యతపై సాంకేతిక పరిశీలన పూర్తయ్యే వరకు వాటిని నిబంధనల మేరకు నిలిపివేయాలని కోరుతున్నారు.

ఇప్పటికే బిల్లులు చెల్లించి ఉంటే కింది రికార్డులను అధికారులు




పరిశీలించాలని డిమాండ్ చేస్తున్నారు:

- వర్క్ ఆర్డర్లు
- కొలత పుస్తకాలు (MB)
- అంచనా వ్యయాలు
- బిల్లులు, వౌచర్లు
- చెల్లింపు వివరాలు
- పనుల పూర్తి ధృవపత్రాలు
- నాణ్యతా పరీక్షలకు సంబంధించిన రికార్డులు
- సంబంధిత తీర్మానాలు మరియు అధికారిక అనుమతులు

గ్రామపంచాయతీ నిధుల వినియోగంపైనా ప్రత్యేక ఆడిట్ చేయాలి

ధర్మారం గ్రామపంచాయతీ పరిధిలో ప్రభుత్వ నిధులు నిబంధనలకు అనుగుణంగా వినియోగించారా? పనులు పూర్తికాకముందే బిల్లులు డ్రా చేశారా? నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పనులు నిర్వహించారా? అనే అంశాలపై ప్రత్యేక ఆడిట్ నిర్వహించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

అదేవిధంగా ధర్మారం గ్రామంలోని ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వ కార్యాలయాలు, సీసీ రోడ్లు మరియు ఇతర ప్రభుత్వ అభివృద్ధి పనుల నాణ్యతను సంబంధిత సాంకేతిక అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించి నివేదిక ఇవ్వాలని కోరుతున్నారు.

పంచాయతీ సిబ్బంది సమయపాలనపైనా తనిఖీలు చేయాలి

ధర్మారం గ్రామపంచాయతీ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది నిర్ణీత సమయపాలన పాటించడం లేదని, కార్యాలయ నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఈ ఆరోపణలపై ఉన్నతాధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి కార్యాలయ హాజరు రికార్డులు, విధుల నిర్వహణ, ప్రజలకు అందుతున్న సేవలను పరిశీలించాలని కోరుతున్నారు.

అలాగే గ్రామపంచాయతీ విద్యుత్ వినియోగం, వివిధ ఖర్చులు, విద్యుత్ బిల్లులు మరియు ఇతర నిధుల వినియోగంపై కూడా పూర్తి స్థాయి తనిఖీ నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు.

కలెక్టర్, పంచాయతీరాజ్ ఉన్నతాధికారులు స్పందించాలి

ధర్మారం గ్రామపంచాయతీ పరిధిలోని సీసీ రోడ్లు, ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వ కార్యాలయాలు మరియు ఇతర అభివృద్ధి పనులపై మంచిర్యాల జిల్లా కలెక్టర్, పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులు తక్షణమే సాంకేతిక, ఆర్థిక విచారణకు ఆదేశించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

విచారణలో నిధుల దుర్వినియోగం, నిబంధనల ఉల్లంఘన లేదా అవినీతికి సంబంధించిన ఆధారాలు లభిస్తే, బాధ్యులపై శాఖాపరమైన చర్యలతో పాటు వర్తించే చట్టాల ప్రకారం తదుపరి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఆరోపణలు నిజమైతే ఏసీబీ విచారణ జరపాలి

ప్రభుత్వ నిధుల దుర్వినియోగం లేదా అవినీతికి సంబంధించిన ప్రాథమిక ఆధారాలు విచారణలో బయటపడితే, సంబంధిత చట్టపరమైన విధానాల ప్రకారం అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) ద్వారా కూడా విచారణ చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

అధికారిక రికార్డులు, బిల్లులు, వర్క్ ఆర్డర్లు, కొలత పుస్తకాలు, చెల్లింపు వివరాలు మరియు ఇతర సంబంధిత ఆధారాలను నిబంధనల ప్రకారం పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు.

ప్రభుత్వ నిధులు ప్రజల అభివృద్ధి కోసం వినియోగించాల్సి ఉండగా, పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా పారదర్శకంగా పనులు నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ధర్మారం గ్రామపంచాయతీ పరిధిలోని అభివృద్ధి పనులపై వచ్చిన ఆరోపణలను కేవలం కాగితాలకే పరిమితం చేయకుండా, క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి వాస్తవాలను ప్రజల ముందుంచాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# బోడుప్పల్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నూలు పూర్ణిమ రాఖీ పండుగ

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 28 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** బోడుప్పల్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జంధ్యాల పౌర్ణమి నూలు పౌర్ణమి వేడుకలు

భక్తిశ్రద్ధలతో శివాభిషేకం, జంధ్యాల పూజలు

సంఘ బలోపేతానికి సాయిని అమృతం పిలుపు

యువత సామాజిక, రాజకీయ రంగాల్లో రాణించాలి సాయిని నవీన్ కుమార్బోడుప్పల్ రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని బోడుప్పల్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జంధ్యాల పౌర్ణమి నూలు పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బోడుప్పల్ హనుమాన్ దేవాలయం ప్రాంగణంలో పద్మశాలి కులబాంధవులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాశివుడికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జంధ్యాల పూజా కార్యక్రమం, ప్రసాద పంపిణీ చేపట్టారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి సంఘం అధ్యక్షులు వర్కల వెంకటస్వామి అధ్యక్షత వహించారు.సాయిని అమృతం రెండు దశాబ్దాలుగా సంఘ నిర్మాణానికి విశేష కృష సంఘ వ్యవస్థాపకులు, కేంద్ర మాజీ టెలికాం బోర్డు సభ్యులు సాయిని అమృతం మాట్లాడుతూ సుమారు రెండు దశాబ్దాల క్రితం బోడుప్పల్ పద్మశాలి సంఘాన్ని స్థాపించి, నేటి వరకు సంఘాన్ని బలోపేతం చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు సంఘం ప్రారంభ దశలో సభ్యులను సమీకరించడం నుంచి నేటి వరకు సంఘాన్ని ఒక కుటుంబంలా ముందుకు తీసుకువెళ్లడంలో అనేక మంది కమిటీ సభ్యులు, కులబాంధవులు తనకు అండగా నిలిచారని ఆయన గుర్తుచేశారు. ప్రస్తుతం సుమారు 200 మంది సభ్యులతో సంఘం ముందుకు సాగుతున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు.సంఘ అభివృద్ధి ఒక్కరి వల్ల సాధ్యం కాదని, ప్రతి సభ్యుడి భాగస్వామ్యం, సహకారం, ఐకమత్యంతోనే సంఘం మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటుందని అన్నారు. ఇప్పటివరకు సంఘం కోసం పనిచేసిన కమిటీ సభ్యులు, సభ్యులు, కులబాంధవులందరికీ సాయిని అమృతం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్తులో కూడా సంఘాన్ని మరింత బలోపేతం చేసి, సభ్యుల సంక్షేమం కోసం విస్తృత కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. పద్మశాలి సమాజం ఐకమత్యంతో ముందుకు సాగితే సామాజికంగా మరింత బలమైన శక్తిగా ఎదగగలదని ఆయన పేర్కొన్నారు.వర్కల వెంకటస్వామి ఐకమత్యమే సంఘ అభివృద్ధికి బలం సంఘం అధ్యక్షులు వర్కల వెంకటస్వామి మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి ప్రతి సభ్యుడు కలిసికట్టుగా పనిచేయాలని కోరారు.మీరు అందరూ కలిసి వస్తే నా శక్తి మేరకు సంఘాన్ని మరింత అభివృద్ధి చేస్తాను" అని ఆయన అన్నారు. ప్రతి పండుగ, ప్రతి సంఘ కార్యక్రమానికి సభ్యులు అధిక సంఖ్యలో హాజరై సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు. డా. లక్ష్మీవీరమల్లు ఎలుగం -- ప్రతి సభ్యుడు కార్యక్రమాల్లో పాల్గొనాలిసంఘ ముఖ్య సలహాదారు డా. లక్ష్మీవీరమల్లు ఎలుగం మాట్లాడుతూ బోడుప్పల్‌లో ఇంత చక్కగా జంధ్యాల పౌర్ణమి, శివాభిషేకం, పూజా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా



ఉందన్నారు.అయితే సంఘంలో సుమారు 200 మంది సభ్యులు ఉన్నప్పటికీ కార్యక్రమాలకు వంద మంది కూడా హాజరు కావడం లేదని అన్నారు. ప్రతి సభ్యుడు ఇతర సభ్యులను కూడా కార్యక్రమాలకు తీసుకువచ్చే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.దోర్నాల విజయ్ కుమార్ -- సభ్యుల సంక్షేమానికి ప్రాధాన్యత సంక్షేమ సంఘం అధ్యక్షులు దోర్నాల విజయ్ కుమార్ మాట్లాడుతూ సంఘ అభివృద్ధితో పాటు సభ్యులకు ఆర్థికంగా ఉపయోగపడే విధంగా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.నూతనంగా డైరీ రూపొందిస్తున్న సందర్భంగా ప్రతి సభ్యుడు తమ ఫొటో, వివరాలను అందించి సహకరించాలని కోరారు వడ్డేపల్లి నర్సింగారావు ఆర్థిక సహకారానికి కృషి

సంక్షేమ సంఘం కార్యదర్శి వడ్డేపల్లి నర్సింగారావు మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి తన శక్తి మేరకు కృషి చేస్తున్నానని తెలిపారు. సభ్యులకు అవసరమైన సమయంలో ఆర్థిక సహకారం అందించే విధంగా సంక్షేమ సంఘం పనిచేస్తోందని చెప్పారు.

కోమాకుల సమ్మయ్య తక్కువ వడ్డీతో రుణ సదుపాయం

సంఘం ఉపాధ్యక్షులు కోమాకుల సమ్మయ్య మాట్లాడుతూ సంక్షేమ సంఘం ద్వారా సభ్యులకు తక్కువ వడ్డీతో రుణాలు అందిస్తూ అత్యవసర సమయాల్లో వారికి అండగా నిలుస్తున్నామని తెలిపారు. మరింత మంది సభ్యులు సంక్షేమ సంఘంలో చేరి ఈ అవకాశాలను వినియోగించుకోవాలని కోరారు.

డా. రామచంద్రం సంఘ కార్యక్రమాలు ప్రతి ఒక్కరి బాధ్యత

సంఘ వ్యవస్థాపక కార్యదర్శి డా. రామచంద్రం మాట్లాడుతూ సంఘ కార్యక్రమాల్లో సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని వాటిని విజయవంతం చేయాలని కోరారు.సంఘ కార్యక్రమాల వివరాలను ప్రతి ఒక్కరూ తెలుసుకుని ముందుకు రావాలని, ఎవరో పిలుస్తారని ఎదురుచూడకుండా సంఘ అభివృద్ధి ప్రతి సభ్యుడి బాధ్యతగా భావించాలని సూచించారు.సాయిని నవీన్ కుమార్ యువతే భవిష్యత్ నాయకత్వానికి పునాది

సంఘ యువజన విభాగం అధ్యక్షులు సాయిని నవీన్ కుమార్ మాట్లాడుతూ జంధ్యాల పౌర్ణమి కార్యక్రమంలో పాల్గొన్న కులబాంధవులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

యువత సంఘ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని సంస్థకు కొత్త శక్తిని అందించాలని పిలుపునిచ్చారు. పద్మశాలి యువత విద్య, ఉద్యోగాలు, వ్యాపార రంగాలతో పాటు సామాజిక, రాజకీయ రంగాల్లో కూడా ముందుకు రావాల్సిన అవసరం ఉందని అన్నారు.యువత కేవలం సంఘ కార్యక్రమాలకే పరిమితం కాకుండా సమాజ సమస్యలపై అవగాహన పెంచుకుని ప్రజా జీవితంలో చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. రాబోయే రోజుల్లో పద్మశాలి యువత రాజకీయంగా ఎదిగి నాయకత్వ బాధ్యతలు చేపట్టేలా పెద్దలు ప్రోత్సహించాలని కోరారు.యువత సంఘానికి బలం మాత్రమే కాదు, భవిష్యత్ నాయకత్వానికి పునాది అని సాయిని నవీన్ కుమార్ పేర్కొన్నారు.డా. పుట్ట పాండురంగయ్య ఐకమత్యంతో ఏదైనా సాధించవచ్చుముఖ్య అతిథిగా హాజరైన డా. పుట్ట పాండురంగయ్య అఖిల భారత పద్మశాలి అన్నసత్రాల కమిటీ సభ్యులు, మాట్లాడుతూ బోడుప్పల్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జంధ్యాల పౌర్ణమి సందర్భంగా శివాభిషేకం, పూజా కార్యక్రమాలు చక్కగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.కులబాంధవులందరూ ఐకమత్యంతో ఉంటే ఏదైనా సాధించవచ్చని అన్నారు. పద్మశాలి సమాజం సంఘటితంగా ఉండటం వల్ల ఎన్నో అన్నసత్రాలను నిర్మించి నిత్య అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.సంఘటితం ఐకమత్యం అనే నినాదంతో ప్రతి కులబాంధవుడు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు

ఆడెపు ప్రకాష్ సంఘటితంగా ముందుకు సాగాలి

మరో ముఖ్య అతిథి ఆడెపు ప్రకాష్, అయోధ్య పద్మశాలి సత్రం కార్యదర్శి, మాట్లాడుతూ బోడుప్పల్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జంధ్యాల పౌర్ణమి పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో జరిగాయని అన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి సభ్యుడికి శుభం కలగాలని ఆకాంక్షించారు. సభ్యులందరూ ఇదే స్ఫూర్తితో సంఘటితంగా ముందుకు వచ్చి సంఘ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

సామల అంజయ్య వందన సమర్పణ

చివరగా సామల అంజయ్య మాట్లాడుతూ జంధ్యాల పౌర్ణమి కార్యక్రమానికి హాజరైన కులబాంధవులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ వందన సమర్పణ చేశారు.

ముఖ్య సలహాదారులు, సభ్యుల పాల్గొనడం

ఈ కార్యక్రమంలో సంఘ ముఖ్య సలహాదారులు సాయిని మల్లేశం, స్నేహ ప్రభ ,బొల్లు శ్రీనివాస్, ముత్యాల సత్యనారాయణ, యాగ్ని విష్ణు, గిరి, ఉపేందర్, పరమేష్, రవి, ప్రభాకర్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సంఘ అభివృద్ధి, సభ్యుల సంక్షేమం, ఐకమత్యం కోసం తమ వంతు సహకారం అందిస్తూ భవిష్యత్తులో కూడా సంఘ కార్యక్రమాలను మరింత విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలని వారు ఆకాంక్షించారు.జంధ్యాల పౌర్ణమి నూలు పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన ఈ వేడుకలు భక్తి, సంప్రదాయం, ఐకమత్యం, సంఘ బలోపేతం యువతలో నాయకత్వ స్ఫూర్తిని చాటుతూ ఘనంగా ముగిశాయి.

# నంబాల గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఏర్పాటు



**దండేపల్లి, ఆగస్టు 28 (సక్రమ ప్రజా పాలన):**ఎమ్మార్పీఎస్ దండేపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో గౌరవ శ్రీ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నంబాల గ్రామంలో శుక్రవారం గ్రామ కమిటీని ఏర్పాటు చేశారు. మండల బాధ్యులు తగరపు సత్యం మాదిగ, మల్లెల శ్రీనివాస్ మాదిగ, నాతరి రమేష్ మాదిగ, ఆవుల శ్రీనివాస్ మాదిగలు నంబాల గ్రామానికి వెళ్లి నూతన కమిటీని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గ్రామ కమిటీ గౌరవ అధ్యక్షుడిగా నాతరి లచ్చయ్య మాదిగ, అధ్యక్షుడిగా సుద్దాల సతీష్ మాదిగ, ఉపాధ్యక్షుడిగా శృంగారపు మల్లేష్ మాదిగ, ప్రచార కార్యదర్శిగా లింగంపల్లి శేఖర్లను ఎన్నుకున్నారు. కమిటీ కార్యవర్గ సభ్యులతో పాటు గ్రామస్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు.మండలంలోని ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీల నిర్మాణం చేపడుతున్నట్లు మండల బాధ్యులు తెలిపారు. ఇతర గ్రామాల మాదిగ నాయకులు కమిటీ ఏర్పాటు కోసం సంప్రదిస్తే తమ బృందం గ్రామాలకు వచ్చి కమిటీలను ఏర్పాటు చేస్తుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మాదిగ జాతి నాయకులకు ఉద్యమ వందనాలు తెలిపారు. జై మాదిగ.. జై మందకృష్ణ మాదిగ.. అంటూ నినాదాలు చేశారు.

# ఆత్మకూరులో ఘనంగా వీఎచ్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

- వికలాంగుల పింఛన్‌ను రూ.6 వేలకు పెంచాలి: నద్దునూరి రఘు మాదిగ





**ఆత్మకూర్ ప్రజావాణి ప్రతినిధి ఆగస్టు 28 ఆత్మకూరు, ఆగస్టు 28:**ఆత్మకూరు మండల కేంద్రంలో వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి (వీఎచ్పీఎస్) ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమానికి ఆత్మకూరు మండల ఇన్‌చార్జి నద్దునూరి రఘు మాదిగ, సహ ఇన్‌చార్జి హర్షం సుధాకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కోడెపాక రాజు మాదిగ, ఎంఎస్పీ మండల అధ్యక్షుడు మంద రవి మాదిగ, వీఎచ్పీఎస్ మండల కన్వీనర్ హర్షం చిరంజీవి ఆధ్వర్యం వహించారు.
ఈ సందర్భంగా నదునూరి రఘు మాదిగ, మంద రవి మాదిగ మాట్లాడుతూ.. వికలాంగుల సంక్షేమం, హక్కుల సాధన కోసం వీఎచ్పీఎస్ నిరంతరం పోరాటం చేస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు వికలాంగుల పింఛన్‌ను రూ.4 వేల నుంచి రూ.6 వేలకు పెంచుతామని ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు అమలు చేయకపోవడం బాధాకరమన్నారు.ఇచ్చిన హామీని నిలబెట్టుకుని వికలాంగుల పింఛన్‌ను తక్షణమే రూ.6 వేలకు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వికలాంగుల సమస్యలను పరిష్కరించే విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో హక్కుల సాధన కోసం ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు తనుగుల జంపయ్య మాదిగ, మండల నాయకులు కోయిల కొర్నేలు మాదిగ, దారుగురి రాజేందర్ మాదిగ, వీఎచ్పీఎస్ నాయకులు శనకొండ రమేష్, వనపర్తి రాజుతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిద్ధవటంలో నూతన ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవం

- దేవస్థాన దత్తత దేవాలయమైన సిద్ధవట ఆలయంలో నూతన ధ్వజప్రతిష్ఠా మహోత్సవం
- నేటి నుంచి నుంచి 31 వరకు మూడు రోజులపాటు జరగనున్న కార్యక్రమాలులి
- ఈ నెల 31వ తేదీ ఉదయం గం. 10.51 నిలకు నూతన ధ్వజస్తంభ ప్రతిష్ఠ



**నంద్యాల జిల్లా శ్రీశైలం ఆగస్టు 28 ( ప్రజావాణి న్యూస్ )**శ్రీశైల దేవస్థాన దత్తత దేవాలయమైన సిద్ధవటక్షేత్రంలోని శ్రీకామాక్షీసమేత సిద్ధవటేశ్వరస్వామి వారి ఆలయంలో మూడు రోజులపాటు అనగా ఈ నెల 29వ తేదీ నుంచి 31వ తేదీ వరకు నూతన ధ్వజస్తంభ ప్రతిష్ఠా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ పోతుగుంట రమేష్‌నాయుడు మరియు కార్యనిర్వహణాధికారి శ్రీ యం.శ్రీనివాసరావు తెలియజేశారు.
ఈ నెల 31వ తేదీన గం. 10.51 ని.లకు నూతన ధ్వజస్తంభ ప్రతిష్ఠా కార్యక్రమం ఉంటుందన్నారుకాగా శ్రీశైలమహాక్షేత్రానికి దక్షిణద్వారంగా ప్రసిద్ధికెక్కిన కడపజిల్లాలోని జ్యోతిస్సిద్ధవట ఆలయాలలోని నిత్యకైంకర్యాలను దేవస్థానమే నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ జ్యోతిస్సిద్ధవటక్షేత్రాలు పురాణపరంగా మరియు చారిత్రకంగా ఎంతో ప్రాశస్త్యాన్ని కలిగివున్నాయన్నారు. ఈ జ్యోతిస్సిద్ధవట ఆలయాలను దశలవారిగా అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు. ఇంకా వారు మాట్లాడుతూ సిద్ధవట ఆలయంలో నూతన ధ్వజస్తంభ ప్రతిష్ఠా మహోత్సవం మూడు రోజులపాటు అనగా ఆగస్టు 29 నుంచి 31 వరకు నిర్వహించడం జరుగుతోందన్నారు.కాగా 29వ తేదీ ఉదయం గం. 8.00లకు గణపతిపూజతో కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఆ రోజు ఉదయం గణపతిపూజ తరువాత ఋత్విగ్వరణం, పుణ్యాహవాచనం, యాగశాల ప్రవేశం, మండపారాధనలు ఉంటాయన్నారు. అదేరోజు సాయంత్రం గం. 4.30ల నుంచి అగ్నిప్రతిష్ఠాపన, అంకురారోపణ, ధ్వజాంగహోమాలు, నీరాజన మంత్రపుష్పాలు జరిపించబడుతాయన్నారు.అదేవిధంగా రెండవరోజైన 30వ తేది ఉదయం గం.8.00ల నుంచి వేదపారాయణలు, నవగ్రహజపాలు, శివపంచాక్షరీజపం, ధ్వజమంత్ర పునశ్చరణ తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఆ రోజు సాయంత్రం గం. 4.30ల నుంచి ప్రతిష్ఠా సంబంధిహోమాలు, వేదపారాయణలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. చివరిరోజైన 31వ తేదీన ఉదయం గం. 8.00ల నుంచి పారాయణలు, జపాలు నిర్వహించబడుతాయన్నారు. ఆ తరువాత గం. 10.51 ని.లకు నూతన ధ్వజస్తంభం ప్రతిష్ఠించబడుతుందన్నానరు. అనంతరం పూర్ణాహుతి, అవభృథం కార్యక్రమాలు జరిపించ బడుతాయన్నారు. మహదాశీర్వచన కార్యక్రమముతో ఈ ధ్వజప్రతిష్ఠామహోత్సవం ముగించ బడుతుందన్నారు. ఈ కార్యక్రమాలలో మొత్తం 10 మంది ఋత్వికులు పాల్గొంటున్నారన్నారు. అదేవిధంగా కార్యక్రమ నిర్వహణకై పలువురు దేవస్థానం అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించడం కూడా జరిగిందన్నారు. యావన్మంది భక్తాదులు, స్థానికులు ఈ నూతన ధ్వజప్రతిష్ఠా కార్యక్రమాలకు విచ్చేసి శ్రీ కామాక్షీ సమేత సిద్ధవటేశ్వరస్వామివారి కృపాకటాక్షాలను పొందవలసినదిగా ధర్మకర్తల మండలి అధ్యక్షులు మరియు కార్యనిర్వహణాధికారి తెలియజేశారు.

# రక్షాబంధన్ వేడుకల్లో అన్నాచెల్లెళ్ల ఆత్మీయ అనుబంధం

- అన్న పల్లె వియాన్‌కు రాఖీ కట్టిన చెల్లెలు వన్షూ
- అనంతపురంలోని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నివాసంలో రాఖీ సంబరాలు





**అనంతపురం బ్యూరో ఆగస్టు 28 ప్రజా వాణి** రక్షాబంధన్ పండుగ సందర్భంగా అన్నాచెల్లెళ్ల ఆత్మీయ అనుబంధానికి ప్రతీకగా రాఖీ వేడుకలు ఘనంగా జరిగాయి. అనంతపురంలోని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నివాసంలో కుటుంబ సభ్యుల మధ్య రక్షాబంధన్ వేడుకలను ఆనందోత్సాహాలతో నిర్వహించారు.
పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి కుమారుడు పల్లె వియాన్‌కు ఆయన చెల్లెలు వన్షూ రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా అన్నాచెల్లెళ్ల మధ్య ఉన్న ప్రేమ, ఆప్యాయత, అనురాగం, పరస్పర రక్షణకు రక్షాబంధన్ పండుగ ప్రతీకగా నిలుస్తుందని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. చెల్లెలు వన్షూ ప్రేమగా అన్న వియాన్‌కు రాఖీ కట్టిన దృశ్యం కుటుంబ సభ్యుల్లో ఆనందాన్ని నింపింది.రక్షాబంధన్ సందర్భంగా అన్నాచెల్లెళ్ల అనుబంధం మరింత బలపడాలని, ప్రతి కుటుంబంలో సంతోషం, ప్రేమ, ఆప్యాయతలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

# నల్లబెల్లి ఎంపీడీఓగా పింగిలి రమణారెడ్డి.. బాధ్యతలు స్వీకరణ



**నల్లబెల్లి ఆగస్టు 28 ప్రజావాణి:** నల్లబెల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ)గా పింగిలి రమణారెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ (ఏఎస్ఓ)గా సేవలందించిన ఆయన, ఇటీవల పదోన్నతిపై ఇక్కడకు బదిలీపై వచ్చారు. సచివాలయ స్థాయి పరిపాలనా అనుభవంతో మండలంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తానని, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యమిస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. నూతన ఎంపీడీఓకు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# జహీరాబాద్ పట్టణంలోని కుప్ప నగర్ కాలనీలో 16వ రోజు భజన కార్యక్రమం అత్యంత ఆధ్యాత్మిక వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో కొనసాగుతోంది.



**కుప్ప నగర్ :(ప్రజావాణి) ఆగస్టు 28 ప్రతినిధి మునిపల్లి నరేష్ యాదవ్.**భక్తి శ్రద్ధలు: కుప్ప నగర్ గ్రామ ప్రజలు, చుట్టుపక్కల ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొంటూ ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, కీర్తనలు నిర్వహిస్తున్నారు. కళాకారుల ప్రదర్శనలు: స్థానిక భజన బృందాలతో పాటు ఇతర ప్రాంతాల నుండి వచ్చిన కళాకారులు భక్తి గీతాలు, చెక్క భజనలు, కోలాట ప్రదర్శనలతో భక్తులను అలరిస్తున్నారు.ఆధ్యాత్మిక వాతావరణం: ఈ నిరంతర భజన కార్యక్రమాలతో కుప్ప నగర్ మరియు జహీరాబాద్ పరిసర ప్రాంతాలలో భక్తిభావం వెల్లివిరుస్తోంది.

# అలర్జీలను తగ్గించే కొత్త ఔషధం.. యూఎస్ఎఫ్‌డీఏ అనుమతి..



అలర్జీ కారణంగా ముక్కు దిబ్బడ, తుమ్ములు, ముక్కు కారడం వంటి సమస్యలతో బాధపడేవారికి ఉపయోగపడే జనరిక్ నాసల్ స్ప్రేకు అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (యూఎస్ఎఫ్‌డీఏ) అనుమతి లభించింది. ఫ్లూటికాసోన్ ప్రొపియోనేట్ నాసల్ స్ప్రే 0.05 మిల్లీగ్రాములు/స్ప్రే మోతాదుకు ఈ ఆమోదం లభించినట్లు గ్లెన్‌మార్క్ ఫార్మాస్యూటికల్స్ వెల్లడించింది. రినైటిస్ చికిత్స కోసం ఉపయోగించే ఈ జనరిక్ నాసల్ స్ప్రేకు అమెరికా ఆరోగ్య నియంత్రణ సంస్థ నుంచి అనుమతి లభించడం ద్వారా గ్లెన్‌మార్క్ అమెరికా మార్కెట్లో తన శ్వాసకోశ చికిత్సల విభాగాన్ని మరింత విస్తరించే అవకాశం ఏర్పడింది. కంపెనీ నియంత్రణ సంస్థకు సమర్పించిన సమాచారంలో ఈ విషయాన్ని వెల్లడించింది. గ్లెన్‌మార్క్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈ ఫ్లూటికాసోన్ ప్రొపియోనేట్ నాసల్ స్ప్రే అమెరికాలో ఇప్పటికే అందుబాటులో ఉన్న ఫ్లోనేజ్ నాసల్ స్ప్రేకు బయో ఈక్వివలెంట్, థెరప్యూటికల్లీ ఈక్వివలెంట్‌గా ఉంటుంది. ఫ్లోనేజ్ నాసల్ స్ప్రేను హేలియన్ యూఎస్ హోల్డింగ్స్ ఎల్ఎల్‌సీ మార్కెట్ చేస్తోంది. కొత్త జనరిక్ ఉత్పత్తిని అమెరికాలో గ్లెన్‌మార్క్ ఫార్మాస్యూటికల్స్ ఇంక్., యూఎస్ఏ ద్వారా పంపిణీ చేయనున్నట్లు కంపెనీ వెల్లడించింది. ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయి.. అలర్జిక్ రినైటిస్‌లో ముక్కు లోపలి భాగంలో వాపు, ముక్కు కారడం, తుమ్ములు, ముక్కు దిబ్బడ, దురద వంటి లక్షణాలు కనిపిస్తాయి. పుప్పొడి, దుమ్ము, కొన్ని అలర్జెన్లకు శరీరం అతిగా స్పందించడం వల్ల ఈ సమస్య ఏర్పడుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో ముక్కు ద్వారా ఉపయోగించే కొన్ని కార్టికోస్టెరాయిడ్ స్ప్రేలు లక్షణాలను నియంత్రించడంలో సహాయపడతాయి. అమెరికా మార్కెట్లో శ్వాసకోశ చికిత్సలకు సంబంధించిన ఉత్పత్తుల విభాగాన్ని విస్తరించడంలో ఈ ఆమోదం మరో ముందడుగు అని కంపెనీ నార్త్ అమెరికా విభాగం ప్రతినిధి తెలిపారు. ఈ రంగంలో కంపెనీ ఇప్పటికే ఏర్పాటు చేసుకున్న పునాదిని మరింత బలోపేతం చేసేందుకు ఈ ఉత్పత్తి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ ఏడాది జూన్‌తో ముగిసిన 12 నెలల కాలానికి సంబంధించిన ఐక్యూవీఐఏ విక్రయాల డేటాను ఉటంకిస్తూ కంపెనీ మరో వివరాన్ని వెల్లడించింది. అమెరికా మార్కెట్లో ఫ్లోనేజ్ నాసల్ స్ప్రే విక్రయాలు సుమారు 295.2 మిలియన్ అమెరికన్ డాలర్లుగా ఉన్నాయని తెలిపింది.జనరిక్ అయితే..జనరిక్ ఔషధాలకు సాధారణంగా ఇప్పటికే ఉన్న బ్రాండ్ ఔషధాలకు సమానమైన క్రియాశీల పదార్థం, బలం, ఉపయోగం వంటి లక్షణాలు ఉంటాయి. అయితే ఒక జనరిక్ ఉత్పత్తికి నియంత్రణ సంస్థ అనుమతి లభించినంత మాత్రాన అది ప్రతి రోగికి స్వయంగా సరిపోతుందని అర్థం కాదు. ముఖ్యంగా నాసల్ స్ప్రేలను ఉపయోగించే ముందు సంబంధిత వైద్య సలహా, ఉత్పత్తి సూచనలను పరిగణనలోకి తీసుకోవడం అవసరం. యూఎస్ఎఫ్‌డీఏ ఆమోదంతో ఫ్లూటికాసోన్ ప్రొపియోనేట్ నాసల్ స్ప్రేను అమెరికా మార్కెట్లో జనరిక్ ఉత్పత్తిగా అందించే అవకాశం గ్లెన్‌మార్క్‌కు లభించింది. అలర్జిక్ రినైటిస్ వంటి సమస్యలకు ఉపయోగించే శ్వాసకోశ చికిత్సల విభాగంలో కంపెనీ ఉనికిని పెంచుకోవడంలో ఈ ఆమోదం కీలకంగా మారే అవకాశం ఉంది.

# సోదర సోదరీమణుల ఆత్మీయబంధాన్ని చాటే పండుగ రక్షా బంధన్..!2026

- మాసుల శ్రీనివాస్ చేగుంట మాజీ ఎంపీపీ



**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** సోదర, సోదరీమణుల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ,రాఖీ పౌర్ణమి పండుగను పుర్కరించుకుని శ్రావణ శుక్రవారం నాడు చేగుంట మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్-పుష్పలత గారి నివాసంలో కన్నుల పండుగగా నిండు మనసుతో వారి చెల్లెల్లు రాణి, సుజాత,లక్ష్మి,శిరీష లు అన్న మాసుల శ్రీనివాస్ కు రాఖీలు కట్టి ఒకరికొకరు మిఠాయిలు తినిపించి ఆశీర్వదించారు.

# మార్కెట్ యార్డ్ లో ఘనంగా రాఖీ పండగ వేడుకలు

- అధికారులకు రాఖీలు కట్టిన చైర్ పర్సన్ బల్లా పల్లవి





**అనంతపురం బ్యూరో ఆగస్టు 28 ప్రజా వాణి**
రక్షాబంధన్ సందర్భంగా మార్కెట్‌యార్డ్ అధికారులు, సిబ్బందికి మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బల్లా పల్లవి రాఖీలు కట్టి, ఆత్మీయంగా రక్షాబంధన్ వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్ పర్సన్ బల్లా పల్లవి మాట్లాడుతూ రక్షాబంధన్ అన్నా చెల్లెళ్ల మధ్య ఉన్న ఆత్మీయ అనుబంధానికి, ప్రేమానురాగాలకు ప్రతీక అని అన్నారు. మహిళల భద్రత, గౌరవం, ఆత్మ గౌరవం, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మహిళ సాధికారతకు పెద్దపీట వేస్తూ అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని మహిళలు ఆర్థికంగా సామాజికంగా మరింత బలోపేతం కావాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు. మహిళల కోసం కూటమి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారు అన్నారు.

# ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కి రాఖీలు కట్టిన బ్రహ్మకుమారీలు, మహిళలు



**అనంత పురం బ్యూరో ఆగస్టు 28 ప్రజా వాణి** అనంతపురం కలెక్టరేట్‌లో నిర్వహించిన సీఎం వీసీ కార్యక్రమానికి హాజరైన అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ని ఓం శాంతి ట్రస్ట్ బ్రహ్మకుమారీలు, మహిళలు , దివ్యాంగులు ఆత్మీయంగా కలిశారు. రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని మహిళలు ఎంపీ కి రాఖీలు కట్టి, మిఠాయి తినిపించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. రాఖీ పౌర్ణమి అక్కాచెల్లెళ్లకు, అన్నదమ్ముల మధ్య ప్రేమానురాగాలు, ఆత్మీయతను మరింత బలపరిచే పవిత్రమైన పండుగ అని అన్నారు. సోదర సోదరీమణుల అనుబంధానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగకు ఎంతో ప్రత్యేకత ఉందని తెలిపారు.రాఖీ పౌర్ణమి సందర్భంగా జిల్లాలోని ప్రతి అక్కాచెల్లెమ్మకు, అన్నదమ్ములకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, అందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

# అన్న -- చెల్లెల అనుబంధం.. రక్షాబంధం...



**కొత్తగూడెం/మన ప్రజావాణి (28 ఆగస్టు 26):** అన్న చెల్లికి అనుబంధానికి చెరగని ప్రతి రూపం రక్షాబంధన్ శుక్రవారం రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ నాయకులు, కొత్తగూడెం నియోజకవర్గం సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రాజేష్ కుమార్, హతీరామ్ లకు చెల్లి రత్న రాఖీ కట్టి అన్న చెల్లి ఔతన్యాన్ని చాటి శుభాకాంక్షలు తెలిపారుద

## అన్నాచెల్లెళ్లు, మధ్య ప్రేమానురాగాలకు, పవిత్రమైన రక్షణ బంధానికి ప్రతీకగా ప్రతి ఏటా శ్రావణ పౌర్ణమి రోజున రాఖీ పండుగ (రక్షాబంధన్) జరుపుకుంటారు.





**కూకట్పల్లి గ్రామం (ప్రజావాణి) ఆగస్టు 28 ప్రతినిధి మునిపల్లి నరేష్ యాదవ్.**రక్షణ బంధం: 'రాఖీ' అనగా రక్షణ బంధం. సోదరుడికి ఎలాంటి ఆపదలు రాకుండా, అతను ఆయురారోగ్యాలతో ఉన్నత స్థానానికి చేరుకోవాలని కోరుకుంటూ సోదరి రాఖీ కడుతుంది.జీవితకాల భరోసా: చెల్లెలికి ఎల్లప్పుడూ తాను అండగా ఉంటానని సోదరుడు భరోసా ఇచ్చి, ప్రేమతో కానుకలు అందిస్తాడు. బంధాల బలపరుచుట: ఏడాదికోసారి తోబుట్టువులంతా ఒకచోట చేరి తమ మధ్య ఉన్న రక్తసంబంధాన్ని మరింత పటిష్టం చేసుకునే సుందరమైన వేడుక ఇది.ఇంద్రాణి రక్షణ కవచం: పూర్వం దేవతలకు, రాక్షసులకు యుద్ధం జరిగినప్పుడు ఇంద్రుడిని గెలిపించడానికి ఆయన భార్య ఇంద్రాణి శ్రావణ పౌర్ణమి నాడు రక్ష కట్టింది. ఆ తర్వాత ఇంద్రుడు విజయం సాధించాడు.ద్రౌపది - శ్రీకృష్ణుడు: మహాభారతంలో శిశుపాలుడిని వధించే సమయంలో శ్రీకృష్ణుడి వేలికి గాయం కాగా, ద్రౌపది తన చీర కొంగును చింపి కట్టింది. అప్పుడు శ్రీకృష్ణుడు ఆమెను జీవితాంతం కాపాడుతానని మాట ఇచ్చాడు.మహావిష్ణువు - బలి చక్రవర్తి: లక్ష్మీదేవి పాతాళంలో ఉన్న బలి చక్రవర్తికి రక్షాబంధనం కట్టి తన భర్తను వైకుంఠానికి తీసుకువచ్చిందని పురాణాలు చెబుతున్నాయి.

# ఈ చిన్నారిది లక్కీ హ్యాండ్ - డ్రా తీస్తే తమ కుటుంబానికే వచ్చిన ఇందిరమ్మ ఇంటి టోకెన్



హైదరాబాద్ :హైదరాబాద్ పరిధిలో తెలంగాణ ప్రభుత్వం నిర్మించనున్న ఇందిరమ్మ టవర్స్‌లో ఫ్లాట్ల కేటాయింపునకు నేడు లక్కీడ్రా ప్రక్రియ ప్రారంభమైంది. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మైలార్‌దేవుపల్లి లక్ష్మీగూడలో ఆసక్తికరమైన సన్నివేశం ఎదురైంది. లక్కీ డ్రా టోకెన్‌ను ఓ బాలుడితో తీయించగా ఆ చిన్నోడి కుటుంబాన్నే ఇల్లు వరించడం అందరినీ ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురిచేసింది. దానికి సంబంధించిన వీడియోను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎక్స్ వేదికగా పోస్టు చేశారు.చాలా అరుదు ఇలాంటి సన్నివేశాలు : పేదల సొంతింటి కల తీర్చాలనే ఈ ప్రభుత్వ సంకల్పానికి, దేవుడి ఆశీస్సులు తోడైనట్టు చిన్నోడు తీసిన లక్కీ డ్రాలో వారి కుటుంబానికే (జరపుల లక్ష్మీ) టోకెన్ రావడం తమ అందరినీ ఆనందానికి, ఆశ్చర్యానికి గురిచేసిందని మంత్రి చేసిన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఇలాంటి సందర్భాలు చాలా అరుదు, చిన్న పిల్లలు దేవుళ్లతో సమానమని ఆయన గుర్తుచేశారు. చిన్నారులు స్వచ్ఛమైన మనసు కలిగినవారని ఆ దేవుడి ఆశీర్వాదం, ప్రభుత్వ సహకారంతో వారి కల నేరవేరుతున్నం దున ఆ కుటుంబం సొంతింటిలో జీవితాంతం చల్లగా బతకాలని, ఆ ఆడబిడ్డను ఆశీర్వదిం చానని మంత్రి వీడియోను షేర్ చేశారు.నాలుగు రోజుల పాటు లక్కీ డ్రా : మరోవైపు, నేటి నుంచి ఈ నెల 31వ తేదీ వరకు హైదరాబాద్ లోని 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సుమారు సుమారు 8 వేల ఫ్లాట్లకు లక్కీడ్రా నిర్వహిస్తున్న ట్లు మంత్రి తెలిపారు. రోజుకు నాలుగు నియోజ కవర్గాల చొప్పున ఈ లక్కీ డ్రా ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు. ప్రతి నియోజక వర్గంలో 480 ఫ్లాట్లకు 600 మంది లబ్ధిదారు లను లక్కీడ్రా ద్వారా ఎంపిక చేస్తామని, అనంతరం అధికారులు క్షేత్రస్థాయిలో తుది పరిశీలన చేసి వీరిలో ఎవరైనా అనర్హులుగా తేలితే మిగిలిన 120 మందిలోని అర్హులకు అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. క్యూర్ పరిధిలో తొలి విడతలో భాగంగా లక్ష ఇళ్ల నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వం కృతనిశ్చయంతో ముందుకు సాగుతోందని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. మరో నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల్లో స్థలాల గుర్తింపు ప్రక్రియ పూర్తయిందని, ఆయా నియోజకవర్గాల్లో ఇందిరమ్మ ఇళ్ల కోసం సెప్టెంబర్ 3వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని వెల్లడించారు.

# సీఎం రేవంత్ రెడ్డికి రాఖీ కట్టిన మహిళా కమిషన్ సభ్యురాలు శశికళ యాదవ రెడ్డి





రామచంద్రాపురం, ఆగస్టు28 (ప్రజావాణి): రాఖీ పౌర్ణమి పర్వదినం సందర్భంగా మహిళా కమిషన్ సభ్యురాలు శశికళ యాదవ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి రాఖీ కట్టారు. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ వేడుకను పురస్కరించుకుని సీఎంకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శశికళ యాదవ రెడ్డికి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. రాఖీ పండుగ అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనుబంధాలకు ప్రతీక అని శశికళ యాదవ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని కలిసి రాఖీ కట్టడం ఆనందంగా ఉందని ఆమె తెలిపారు.

## ప్రజల నుంచి వాట్సాప్ ద్వారా దరఖాస్తులు వచ్చినా పరిష్కరించాలి: అధికారులకు మంత్రి జూపల్లి ఆదేశం



హైదరాబాద్ :ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ నెలల తరబడి తిరిగే పరిస్థితి ఉండకూడదని.. వాట్సాప్ లేదా ఈమెయిల్ ద్వారా దరఖాస్తు పంపినా అధికారులు తక్షణమే స్పందించాలని తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. పానగల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన ప్రజా సమస్యల సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత రెండున్నర ఏళ్లుగా ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులు, వాటి పరిష్కారంపై అధికారులతో సుదీర్ఘంగా సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రజలు తమ రోజువారీ పనుల్లో బిజీగా ఉంటారని, అందుకే పేరు, చిరునామా, ఫోన్ నంబర్‌తో కూడిన రాతపూర్వక ఫిర్యాదును వాట్సాప్ లేదా ఈమె యిల్ ద్వారా సంబంధిత అధికారులకు పంపవచ్చని వెల్లడించారు. అధికారులు ఆ దరఖా స్తులను ప్రింట్ తీసుకుని వెంటనే పరిశీలించాలని ఆదేశించారు. ప్రజలు ఇచ్చే దరఖాస్తులకు గరిష్ఠంగా వారం రోజుల్లో పరిష్కారం చూపాలని, ముఖ్యంగా విద్యార్థులకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను రెండు మూడ్రోజుల్లోనే జారీ చేయాలని స్పష్టమైన గడువు విధించారు.అధికారులు తమ పాత పనితీరును మార్చుకోవాలని, ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని జూపల్లి సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

# హైదరాబాద్‌లో దొరికిన నకిలీ వైద్యులు

హైదరాబాద్ : వైద్య చికిత్స పేరుతో ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే నకిలీ వైద్యుల పట్ల అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ ప్రజలను హెచ్చరించారు. వైద్యం కోసం ఆసుపత్రులకు వెళ్లేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఆసుపత్రి లేదా క్లినిక్‌కు వెళ్లినప్పుడు రిసెప్షన్ వద్ద జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ జారీ చేసిన అధికారిక రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ ప్రదర్శించారో లేదో తనిఖీ చేయాలని ఆయన పేర్కొన్నారు. వైద్యుల పేర్లు వారి విద్యార్హతలు, తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ కేటాయించిన రిజిస్ట్రేషన్ నంబర్ తప్పనిసరిగా బోర్డుపై లేదా కనిపించేలా ప్రదర్శించాలని ఆయన నొక్కి చెప్పారు.ఒకవేళ వైద్యుని అర్హతల పట్ల ఏవైనా సందేహాలు ఉంటే, వెంటనే వెబ్‌సైట్‌ను సందర్శించి, అందులోని సెర్చ్ టూల్‌లో వైద్యుని పేరు లేదా రిజిస్ట్రేషన్ నంబర్‌ను నమోదు చేసి వివరాలను సరిచూసుకోవాలని ఆయన సూచించారు. ఒకవేళ వెబ్‌సైట్‌లో వివరాలు కనిపించకపోతే ఆ వ్యక్తిని నకిలీ వైద్యునిగా గుర్తించాలని ఆయన తెలిపారు. ప్రజారోగ్యాన్ని కాపాడటంలో హైదరాబాద్ పోలీసుల నిబద్ధత ను పునరుద్ఘాటిస్తూ, " కార్యక్రమం ద్వారా కల్తీ ఆహారంపై ఇప్పటికే కఠిన చర్యలు తీసుకుంటున్నామని ఆయన గుర్తుచేశారు. నకిలీ వైద్యులపై నిఘా పెంచామని, ఇటీవల అటువంటి 12 మందిని గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకున్నామని ఆయన చెప్పారు.ఎక్కడైనా నకిలీ వైద్యులు ఉన్నట్లు సమాచారం తెలిస్తే, దయచేసి 112 నంబర్‌కు లేదా సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని సీపీ సజ్జనార్ తెలిపారు. అమాయకుల ప్రాణాలను కాపాడటంలో సహకరించాలని పేర్కొన్నారు. నకిలీ వైద్యులపై పోలీసుల నిఘా కొనసాగుతూనే ఉంటుందని చెప్పారు.దొరికిన నకిలీ వైద్యులు : హైదరాబాద్?లో కొందరు క్లినిక్ నిర్వాహకులు వైద్యులుగా మొదలై, 'నకిలీ వైద్యులు'గా మారిపోయారు. ఈ నకిలీ వైద్యుల కార్యకలాపాలపై పక్కా సమాచారం అందడంతో హైదరాబాద్ నగర పోలీస్ టాస్క్ ఫోర్స్ రంగంలోకి దిగింది. వారు జూబ్లీ హిల్స్, సికింద్రాబాద్ ప్రాంతాల్లో ఒకేసారి ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ ప్రత్యేక ఆపరేషన్ లో పోలీసులు 11 మంది నకిలీ వైద్యులను, ఒక మెడికల్ షాపు యజమానిని అరెస్టు చేశారు. మధురానగర్, జూబ్లీ హిల్స్, హిమాయత్‌నగర్, బోరబండ, రామ్‌గోపాల్‌పే ట్, డోమల్ గూడ, చిల్కలగూడ, ఓయూ క్యాంపస్ పోలీస్ స్టేషన్ల పరిధిలో మొత్తం 11 కేసులు నమోదు చేయడంతో, ఈ మోసగాళ్లు నడుపుతున్న దందా బట్టబయలైంది.నకిలీ వైద్యులతో గాలిలో



కలుస్తున్న ప్రాణాలు : నకిలీ వైద్యుల వల్ల ప్రజల జేబులు ఖాళీ అవుతున్నాయి. అంతేకాదు ప్రాణాలు గాలిలో కూడా కలిసి పోతున్నాయి. సరైన రోగ నిర్ధరణ చేయకుండా ఇష్టానుసారంగా మందులు, ఇంజెక్షన్లు ఇస్తుండటంతో వందలాది మంది రోగులు తీవ్రమైన ఆరోగ్య సమస్యల బారిన పడి ఆసుపత్రుల పాలవుతు న్నారు. ఇటీవల కార్వాన్, ఖమ్మం, రాజేంద్రన గర్, ఆదిలాబాద్, నల్గొండ, జనగామ లాంటి ప్రాంతాల్లో ఇలాంటి ఫేక్ డాక్టర్ల తప్పుడు చికిత్సల వల్ల ఎంతో మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. తాజాగా క్లినిక్‌లలో పోలీసులు సోదాలు నిర్వహించారు. భారీ సంఖ్యలో నకిలీ సర్టిఫికెట్లు, ప్రిస్క్రిప్షన్ ప్యాడ్‌లు, స్టెతస్కోప్‌లు, బీపీ మీటర్లు, గ్లూకోజ్ బాటిళ్లు, ఇంజెక్షన్లు, ఇతర వైద్య పరికరాలను స్వాధీనం చేసుకున్నారు.

# రాఖీ పండుగకు టీజీఎస్ఆర్టీసీ ఛార్జీల బాదుడు



హైదరాబాద్ :రాఖీ పండుగ సందర్భంగా టీజీఎస్ఆర్టీసీ ఛార్జీల పెంపు ప్రత్యేక బస్సుల్లో సాధారణ ఛార్జీపై 50 శాతం అదనం రాష్ట్రవ్యాప్తంగా 5,000 ప్రత్యేక బస్సు సర్వీసులు 1981 నాటి జీవో ప్రకారమే పెంపు అని అధికారుల వెల్లడి సాధారణ సర్వీసుల్లో ఛార్జీలు యథాతథం రాఖీ పౌర్ణమి వేళ ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినప్పటికీ, టికెట్ ధరలను భారీగా పెంచడంపై సర్వత్రా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. పండుగ పూట తమ స్వగ్రామాలకు వెళ్లే సామాన్య ప్రయాణికులకు ఈ అదనపు ఛార్జీల బాదుడు భారంగా మారింది.రాఖీ పండుగను పురస్కరించుకుని ఆగస్టు 27 నుంచి 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 5,000 ప్రత్యేక బస్సులను నడపాలని టీజీఎస్ఆర్టీసీ నిర్ణయిం చింది. అయితే, ఈ బస్సుల్లో సాధారణ ఛార్జీల కంటే 50 శాతం అదనంగా వసూలు చేస్తున్నారు. ఉదాహరణకు, మహాత్మా గాంధీ బస్ స్టేషన్ (ఎంజీబీఎస్) నుంచి జడ్చర్లకు సాధారణ ఛార్జీ రూ. 150 ఉండగా, ప్రత్యేక బస్సుల్లో దానిని రూ. 190కి పెంచారు. అదేవి ధంగా, కరీంనగర్‌కు వెళ్లే సూపర్ డీలక్స్ బస్సు లో సాధారణ టికెట్ ధర రూ. 300 ఉండగా, ప్రస్తుతం రూ. 400 వసూలు చేస్తున్నారు. ఛార్జీల పెంపుపై ముందస్తు సమాచారం లేకపోవడంతో బస్సు ఎక్కిన తర్వాత తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ధరల పెంపుపై ముందే ప్రకటన విడుదల చేస్తే యపడుతున్నా రు. ఈ అంశంపై టీజీఎస్ఆర్టీసీ పీఆర్‌వో ప్రస న్న స్పందిస్తూ వివరణ ఇచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హయాంలో 1981లో వెలువడిన ప్రభు త్వ ఉత్తర్వుల (జీవో) ప్రకారం, పండుగ సమ యాల్లో నడిపే ప్రత్యేక బస్సుల్లో సాధారణ ధర కంటే 1.5 రెట్లు అధికంగా వసూలు చేసే వెసు లుబాటు సంస్థకు ఉందని ఆమె స్పష్టం చేశారు.

## బీసీ, ఈబీసీ విద్యార్థులకు గుడ్‌న్యూస్.. విదేశీ చదువులకు తెలంగాణ సర్కార్ సాయం!



హైదరాబాద్ :విదేశాల్లో ఉన్నత విద్య చదవాలనుకునే బీసీ, ఈబీసీ విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 'మహాత్మా జ్యోతిబా పూలే ఓవర్సీస్ విద్యానిధి' పథకం కింద దరఖాస్తులు ఆహ్వానించింది. ఈ విడతలో 350 మంది విద్యార్థులను ఎంపిక చేయనుంది.ఎ ఒుత్తం 350 మందిలో 250 మంది బీసీ విద్యార్థులు ఉంటారు. మరో 100 మంది ఈబీసీ విద్యార్థులను ఎంపిక చేస్తారు. సెప్టెంబర్ 1 నుంచి 30 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. అర్హులైన విద్యార్థులు నిర్ణీత గడువులోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.ఈ పథకానికి ఖాస్తు చేసుకునే విద్యార్థులు గ్రాడ్యుయేషన్‌లో కనీసం 60 శాతం మార్కులు సాధించి ఉండాలి. విదేశీ విశ్వవిద్యాలయాల్లో నాణ్యమైన ఉన్నత విద్య అభ్యసించాలనుకునే పేద, మధ్యతరగతి బీసీ, ఈబీసీ విద్యార్థులకు ఈ పథకం ద్వారా ప్రభుత్వం ఆర్థిక సాయం అందించనుంది.విదేశాల్లో చదువుకోవాలనే విద్యార్థుల కలలను సాకారం చేసేందుకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారులు సూచించారు. అర్హత ఉన్న విద్యార్థులు గడువు ముగిసేలోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు

## అమెరికాలో తెలంగాణ యువతి హత్య: యూపీలో నిందితుడి అరెస్ట్



హైదరాబాద్ :అమెరికాలో హైదరాబాద్ యువతి నిఖిత గొడిశాల (27) హత్య కేసులో కీలక పురోగతి లభించింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు అర్జున్ శర్మను తెలంగాణ పోలీసులు ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రాలో అరెస్ట్ చేశారు. నిందితుడిని అమెరికాకు అప్పగించే ప్రక్రియను అధికారులు ఇప్పటికే ప్రారంభించారు.హైదరాబాద్‌లోని లాలాగూడ, విజయపురి కాలనీకి చెందిన నిఖిత, నాలుగేళ్ల క్రితం ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లారు. ఈ ఏడాది జనవరి 2న ఆమె మాజీ రూమ్‌మేట్, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అర్జున్ శర్మ, నిఖిత కనిపించడం లేదంటూ అక్కడి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆ వెంటనే అతను భారత్‌కు తిరిగి వచ్చాడు.అర్జున్ ఫిర్యాదు చేసిన మరుసటి రోజే (జనవరి 3న) అతని అపార్ట్‌మెంట్‌లో నిఖిత మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. ఆమె శరీరంపై కత్తిపోట్లు ఉండటమే కాకుండా, మృతదేహం అప్పటికే కుళ్లిపోయిన స్థితిలో ఉంది. గతేడాది డిసెంబర్ 31వ తేదీనే ఆమె హత్యకు గురై ఉండవచ్చని దర్యాప్తు అధికారులు అనుమానిస్తున్నారు.నిఖిత తండ్రి ఆనంద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన హైదరాబాద్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. తన కుమార్తె వద్ద అర్జున్ అప్పు తీసుకున్నాడని, ఆ డబ్బును తిరిగి అడిగినందుకే ఆమెను హత్య చేశాడని ఆయన ఆరోపించారు. ఈ క్రమంలోనే సాంకేతిక ఆధారాల సాయంతో అర్జున్ ఆచూకీని ఆగ్రాలో గుర్తించిన తెలంగాణ పోలీసులు, అతడిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం నిందితుడిని ఢిల్లీలోని పాటియాలా హౌస్ కోర్టులో హాజరుపరిచారు. అమెరికా అధికారుల అభ్యర్థన మేరకు నిందితుడిని దేశానికి అప్పగించే ప్రక్రియ కొనసాగుతోంది.

# 'మీ పేర్లు మేం చదవలేం' : చాయ్ తాగి - బిస్కెట్ తిని సాదాసీదాగా వెళ్లిపోయారు 'సర్



హైదరాబాద్ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ల ముసాయిదా జాబితాపై గురువారం జరిగిన గ్రామ సభలు సాదాసీదాగా ముగిశాయి. ప్రధానంగా హైదరాబాద్ నగరంలో మొక్కుబడిగా సమావేశాలు నిర్వహించారు. ఎన్నికల సంఘం ఓటర్ల పేర్లను చదివి వినిపించాలని ఆదేశించినా కానీ ఏ ఒక్క పోలింగ్ కేంద్రంలోనూ అధికారులు ఓటరు జాబితా చదవ లేదు. అంతేకాదు కొన్ని సభల్లో ఫారాలను సైతం తీసుకుని రాలేదు. ఫొటోలు దిగి, చాయ్ తాగి, బిస్కెట్లు తిని వెళ్లిపోయారని పలు వురు ఆరోపిస్తున్నారు.20 పోలింగ్ కేంద్రాలను కలిపి ఒకేచోట : రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 36,353 పోలింగ్ కేంద్రాల పరిధిలో సభలను నిర్వహించారు. ఈ సమావేశాల్లో కొన్ని ప్రాంతాల్లో 6, 7, 8 ఫారాలను అసలు తీసుకురాలేదు. కొన్ని ప్రాంతాల్లో ఓటరు నమోదు, సవరణ పత్రాలనూ పంపిణీ చేసినప్పటికీ వాటి గురించి వివరించలేదు. నిరక్షరాస్యులు, ఓటరు జాబితాలో పేరు చూసుకోవడం తెలియని వారిని ఉద్దేశించి కేంద్ర ఎన్నికల సంఘం వార్డు సభల నిర్వహణకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చింది. అయితే సమావేశంలో పాల్గొన్న అధికారులు ఓటర్లతో మీ పేర్లు మేము చదవలేం, జాబితాలో మీ పేరును మీరే చూసుకోండని సమాధానమిచ్చారు. ఈ సమస్యకు అసలు కారణం 20 పోలింగ్? కేంద్రాలకు ఒకేచోట సమావేశం నిర్వహించటమేనని అంట ఎన్నారు.సం జాబితాలో ఓటర్ల చిక్కులు : ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పలుచోట్ల వలస కార్మికుల ఓట్లను ఏఎస్‌డీడీ జాబితా కింద తొలగించారు. వాటికి సంబంధించిన వివరాలను ఈ సమావేశంలో వెల్లడించారు. ఇక గ్రేటర్ హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఓ వార్డు సభలో సమస్యలు ఎదురయ్యాయి. సుమారు 80 మంది ఓటర్లకు అన్-మ్యాపింగ్ కింద నోటీసులు వచ్చాయి. 'మేము ఎస్ఐఆర్-2002 వివరాలనే అందులో నమోదు చేశాం. యాప్‌లో సరిగా అప్‌లోడ్ చేయకపోవడం వల్లే మాకు నోటీసులు అందాయి' అని బాధితులు మొర పెట్టుకుంటున్నారు.పాతబస్తీలో మరీ దారుణం : గ్రేటర్? హైదరాబాద్?లోని మూడు జిల్లాల్లో 10 వేల కేంద్రాలు ఉన్నాయి. కానీ 500 ప్రాంతాల్లోనే సమావేశాలు జరిగాయి. ఆ సమావేశాలు కూడా రెండు, మూడు గంటలు మాత్రమే కొనసాగాయి. ఓటర్లకు ఫారాలు సరిగ్గా పంపిణీ చేయకుండా శుక్ర, శనివారాల నుంచి నోటీసులపై విచారణ ప్రారంభిస్తుండటం అధికారుల నిర్లక్ష్య వైఖరికి అద్దం పడుతోంది. హైదరాబాద్?లోని పాత బస్తీలో మాత్రం మరీ దారుణ పరిస్థితి ఏర్పడింది. అక్కడ నోటీసుల పంపిణీ మూడంకెలకు మించలేదు. ఈఆర్వోకు చూపించాల్సిన 12 ధ్రువపత్రాలు ఇవే : ఒకవేళ మీకు సర్? నోటీసులు వచ్చినట్లయితే ధ్రువీకరణ కోసం కింది 12 పత్రాల్లో ఏదైనా ఒకదాన్ని చూపించాలి.1) 01-07-1987 ముందు ప్రభుత్వ సంస్థలు, బ్యాంకులు, తపాలా కార్యాలయా లు, ఎల్ఐసీ, స్థానిక సంస్థలు జారీ చేసిన గుర్తింపు పత్రాలు2) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పీఎస్‌యూ ఉద్యోగులు లేదా పెన్షనర్లకు జారీ చేసిన గుర్తింపు కార్డు లేదా పెన్షన్ చెల్లింపు ఉత్తర్వులు(పీపీవో)3) విదేశాంగ శాఖ జారీ చేసిన పాస్‌పోర్టు4) ప్రభుత్వం నిర్దేశించిన అధికారితో జారీ చేసిన బర్త్ సర్టిఫికెట్5) అటవీ హక్కుల ధ్రువీకరణ పత్రం6) క్యాస్ట్ సర్టిఫికెట్7) గుర్తింపు పొందిన బోర్డులు, విశ్వవిద్యాలయాలు జారీ చేసిన మెట్రిక్యులేషన్ (ఎస్?ఎస్?సీ) లేదా ఇతర విద్యార్హత పత్రాలు8) సంబంధిత అధికారి జారీ చేసిన శాశ్వత నివాస ధ్రువీకరణ 9) రాష్ట్ర ప్రభుత్వం లేదా స్థానిక సంస్థలు జారీ చేసిన కుటుంబ రిజిస్టర్ పత్రం10) ఆధార్ కార్డు (కమిషన్ నిర్దేశించిన నిబంధన లు వర్తిస్తాయి)11) ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా భూమి, ఇంటి కేటాయింపు ధ్రువీకరణ పత్రం12) జాతీయ పౌర పట్టిక (ఎన్ఆర్‌సీ) (అమలులో ఉంటే)

## పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ సమస్యలను పరిష్కరిస్తాం



**రాజమహేంద్రవరం, ఆగస్టు 28 :** పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం అభివృద్ధికి కృషి చేస్తామని బీజేపీ రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరివ్యాఖ్యానించారు. ఈ విశ్వవిద్యాలయంలోని సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని మాటిచ్చారు. ఈ విశ్వవిద్యాలయం 30 ఎకరాల విస్తీర్ణంలో ఉందని వెల్లడించారు. రాజమండ్రి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో రూ.75 లక్షల వ్యయంతో చేపట్టనున్న రోడ్ల పనులకు (శుక్రవారం) శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, వైస్ చాన్సలర్ మునిరత్నం నాయుడు పాల్గొన్నారు. ఏపీ విభజన వల్ల పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి అన్యాయం జరిగిందని తెలుగుదేశం పార్టీ రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఈ విశ్వవిద్యాలయం తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని విమర్శించారు. ఈ విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి చేయాల్సిన అంశంపై అసెంబ్లీలో ప్రస్తావించామని చెప్పారు. తమ ప్రభుత్వం విశ్వవిద్యాలయం అభివృద్ధికి రూ.20 కోట్లు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు.

# గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన నాగబాబు

**మంగళగిరి:** మంగళగిరిలోని అరణ్యభవన్ లో బాధ్యతలు స్వీకరించిన నాగబాబుకేబినెట్ హోదాతో గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్ పదవిబాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న నాగబాబు అర్ధాంగి పద్మజఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్‌గా ప్రముఖ నటుడు, జనసేన ఎమ్మెల్సీ నాగబాబు బాధ్యతలను స్వీకరించారు. మంగళగిరిలోని అరణ్యభవన్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో తన భార్య పద్మజతో కలిసి పాల్గొన్న ఆయన... వేదపండితుల మంత్రోచ్ఛారణలు, ప్రత్యేక పూజల నడుమ పదవీ బాధ్యతలు చేపట్టారు. అనంతరం వేదపండితులు ఆయనకు వేదాశీర్వచనం అందించారు.రాష్ట్ర పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఏపీ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న 'ఏపీ గ్రీన్' ప్రాజెక్టును ముందుకు నడిపేందుకు నాగబాబుకు ఈ కీలక




బాధ్యతలను అప్పగించారు. 2047 నాటికి రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణంలో అటవీ, పచ్చదనం శాతాన్ని ఏకంగా 50 శాతానికి పెంచాలనే భారీ లక్ష్యంతో ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసింది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును వేగవంతం చేసేందుకు గాను నాగబాబుకు కేబినెట్ హోదా హోదాతో కూడిన బాధ్యతలను అప్పగించింది. బాధ్యతలు స్వీకరించిన అనంతరం నాగబాబును పలువురు ఐఏఎస్ అధికారులు, అటవీ శాఖ సీనియర్ అధికారులు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు మర్యాదపూర్వకంగా కలిశారు. పీసీసీఎఫ్ చలపతిరావు, పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజలతో పాటు ఇతర ప్రభుత్వ సహోదారులు, ప్రముఖులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# ఒంగోలు తాగునీటి కష్టాలకు చెక్.. రంగరాయుడు చెరువు వద్ద కొత్త ప్రాజెక్టు

ఒంగోలు నగరానికి 24 గంటల తాగునీటి సరఫరాకు శ్రీకారంఅమృత్ 2.0 ప్రాజెక్టును ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్‌రూ.424.42 కోట్ల అంచనా వ్యయంతో పథకం అమలు51 వేలకు పైగా ఇళ్లకు కొత్తగా కనెక్షన్లు.. 605 కి.మీ. పైప్‌లైన్‌ప్రకాశం జిల్లా ఒంగోలు నగర ప్రజల దశాబ్దాల తాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం కీలక అడుగు వేసింది. నగరానికి 24 గంటల పాటు నిరంతరాయంగా తాగునీరు అందించే లక్ష్యంతో చేపట్టిన అమృత్ 2.0 ప్రాజెక్టుకు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ శ్రీకారం చుట్టారు. రంగరాయుడు చెరువు వద్ద రూ.424.42 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఈ పథకానికి ఆయన నేడు శంకుస్థాపన చేశారు.ఈ ప్రాజెక్టులో భాగంగా ఒంగోలు నగరంలోని 35 డిస్ట్రిబ్యూషన్ జోన్లను పునర్వ్యవస్థీకరిస్తారు. మొత్తం 605.30



కిలోమీటర్ల పొడవున కొత్త పైప్‌లైన్ నెట్‌వర్క్‌ను నిర్మించి, 51,340 గృహాలకు నేరుగా సర్వీస్ కనెక్షన్లు ఇవ్వనున్నారు. దీని ద్వారా నగరంలోని ప్రతి ఇంటికీ నాణ్యమైన తాగునీరు అందనుంది. పెరుగుతున్న నగర జనాభా అవసరాలకు అనుగుణంగా ఈ ఆధునిక వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, నాణ్యమైన తాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. కేవలం నిర్దేశిత సమయంల్లో కాకుండా 24 గంటలూ నీటిని అందుబాటులో ఉంచడమే ఈ ప్రాజెక్ట్ ఉద్దేశమని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్ రావు, విజయ్ కుమార్, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, టీడీపీ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏపీకి భారీ ప్రాజెక్ట్.. మూడో అతిపెద్ద డిజిటల్ ల్యాండింగ్ హబ్‌గా అవతరణ

**అమరావతి, ఆగస్టు 28:** ఆంధ్రప్రదేశ్‌కు మరో భారీ డిజిటల్ ప్రాజెక్ట్ దక్కింది. ముంబై, చెన్నై తర్వాత దేశంలో మూడో అతిపెద్ద డిజిటల్ ల్యాండింగ్ హబ్‌గా ఏపీ అవతరించనుంది. సముద్రగర్భ ఇంటర్నెట్ కేబుల్స్ నిర్మాణంలో గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి టెక్ దిగ్గజాలు భాగస్వామ్యం కానున్నాయి. విశాఖపట్నం కేంద్రంగా గూగుల్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్‌తో పాటు ×× ఫెసిలిటీ అందుబాటులోకి రానుంది. మైక్రోసాఫ్ట్, లైట్‌స్టార్మ్, సింగ్‌టెల్ భాగస్వామ్యంతో సుమారు 3,600 కిలోమీటర్ల పొడవైన ×–2ఆఫ్రికా సముద్రగర్భ కేబుల్ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. ఈ కేబుల్ ద్వారా విశాఖపట్నానికి సింగపూర్, ఆగ్నేయాసియా ప్రాంతాలతో నేరుగా కనెక్టివిటీ ఏర్పడనుంది. 2029 ఆఖరు నాటికి మైక్రోసాఫ్ట్–లైట్‌స్టార్మ్ సముద్రగర్భ ఇంటర్నెట్ కేబుల్ నెట్‌వర్క్ అందుబాటులోకి రానుంది.మచిలీపట్నం–హైదరాబాద్–ముంబై, విశాఖ–హైదరాబాద్–ముంబై మార్గాల్లో కొత్త అంతర్గత డిజిటల్ ఫైబర్ నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయనున్నారు. దీంతో విశాఖపట్నం అంతర్జాతీయ డిజిటల్ గేట్‌వేగా మారే అవకాశం ఉంది. విశాఖపట్నం కేంద్రంగా గూగుల్ 'అమెరికా–ఇండియా కనెక్ట్' సబ్‌సీ కేబుల్‌ను ఏర్పాటు చేయనుంది. విశాఖ గూగుల్ సెంటర్‌లో పవర్–హంగ్రీక్లౌడ్ సేవలకే మొగ్గు చూపనున్నట్లు తెలుస్తోంది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా విశాఖ ఫెసిలిటీలో పునరుత్పాదక విద్యుత్, ఎయిర్ కూలింగ్ టెక్నాలజీలను గూగుల్ ఉపయోగించుకునే అవకాశం ఉంది. పశ్చిమాసియాలో కొనసాగుతున్న రాజకీయ అశాంతి నేపథ్యంలో సురక్షిత డిజిటల్ కారిడార్‌గా భారత తూర్పు తీరం రూపుదిద్దుకోనుంది.


## డంపింగ్ యార్డ్ రహిత మున్సిపాలిటీలుగా ఏపీని మారుస్తాం



**అమరావతి, ఆగస్టు 28 :** డంపింగ్ యార్డ్ రహిత మున్సిపాలిటీలుగా ఏపీని మారుస్తామని మంత్రి నారాయణ) వ్యాఖ్యానించారు. లెగసీ వేస్ట్ తొలగింపు, ఫ్రెష్ వేస్ట్ ప్లాంట్‌ల ఏర్పాటు పనులపై మంత్రి నారాయణ (శుక్రవారం) సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ సునీల్ కుమార్ రెడ్డి, కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడారు.జగన్ రెడ్డి హయాంలో వదిలి వెళ్లిన 150 లక్షల టన్నుల లెగసీ వేస్ట్‌ను పూర్తిగా తొలగిస్తున్నామని మంత్రి చెప్పుకొచ్చారు. భూమిపైన ఉన్న వేస్ట్‌ను ఇప్పటికే పూర్తిగా తొలగించామని తెలిపారు. భూమి లోపల ఉన్న చెత్తను కూడా అక్టోబర్ 2వ తేదీ నాటికి పూర్తిగా తొలగించాలని అధికారులను ఆదేశించారు.కొత్తగా ఏర్పాటు చేస్తున్న 6 వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌ల ద్వారా ఏ రోజు చెత్తను అదే రోజు పూర్తిగా విద్యుత్‌గా మారుస్తామని మంత్రి వెల్లడించారు. అక్టోబర్ 2వ తేదీ నుంచి మొత్తం చెత్తను ప్లాంట్‌లకు తరలించాలని మంత్రి నారాయణ దిశానిర్దేశం చేశారు.

# వెలిగొండ నిర్వాసితులకు గుడ్‌న్యూస్.. కటాఫ్ డేట్ దాటినా యువతకు రూ.2 లక్షల సాయం

**మార్కాపురం, ఆగస్టు 28:** వెలిగొండ ప్రాజెక్టుకు సంబంధించి కూటమి ప్రజా ప్రభుత్వం చారిత్రక నిర్ణయం తీసుకుంది. కటాఫ్ డేట్ ముగిసినా అర్హులైన 18 ఏళ్లు నిండిన యువతకు ఆర్థిక సాయం అందించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారు. రూ.169 కోట్లను ఆర్థిక సాయంగా అందించనున్నారు. గెజిట్ సహా, సోషియో ఎకనామిక్ సర్వేలో నమోదు కాని, అర్హులైన వారందరికీ సాయం చేయాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. అవార్డు పాస్ కాని యువతకు కూడా ఆర్థిక సాయం అందేలా చూడాలని సూచనలు చేశారు.ఆధునిక దేవాలయాలైన ప్రాజెక్టుల వద్ద భూములు, ఆస్తులు కోల్పోయిన వారందరికీ సాయం అందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ క్రమంలో మొత్తం 1800 గ్రీవెన్సులు, పిటిషన్లను పరిశీలించి వారికి న్యాయం చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. 2019 కటాఫ్ డేట్ నుంచి 2026




వరకూ 18 ఏళ్లు నిండిన యువతకు కూడా రూ.2 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించనుంది. నిర్వాసితులకు చెల్లించిన పరిహారానికి అదనంగా రూ.169 కోట్ల సాయంగా అందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అవార్డులో లేని నిర్వాసితుల్ని గుర్తించి వారికి పూర్తి సహాయ సహకారాలు అందించాలని స్పష్టం చేశారు. ఇప్పటికే 7027 మంది నిర్వాసిత కుటుంబాలకు రూ.905 కోట్ల ఆర్అండ్ఆర్ ప్యాకేజీని సర్కార్ అందించిన విషయం తెలిసిందే. 2019 కటాఫ్ డేట్ తర్వాత 18 ఏళ్ల నిండిన వారికి ఆర్థిక సాయం అందించేలా సీఎం చంద్రబాబు మానవతా దృక్పథంతో వ్యవహరించారు. నిర్వాసితులకు నెల రోజులకు సరిపడా రేషన్ కిట్‌ను కూడా ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు.ప్రతి ఒక్కరికీ ఆర్థిక సాయం: మంత్రి నిమ్మలఏ ప్రాజెక్టులోనూ ఇవ్వనంత భరోసా వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు ఇవ్వాలని సీఎం ఆదేశించారని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. మార్కాపురం కలెక్టరేట్ వద్ద మీడియాతో మాట్లాడుతూ.. అర్హుల జాబితాలో చేర్చాలని ప్రభుత్వానికి 1800 గ్రీవెన్సులు వచ్చాయని, వాటిని పూర్తిగా తనిఖీ చేసిన తర్వాత ఆర్థిక సాయం చేస్తామని చెప్పారు. నేటి నుంచే అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆర్థికసాయం అందేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు. ఆగస్టు 31న వెలిగొండ ప్రాజెక్టుకు నీళ్లు ఇవ్వడంతో పాటు చివరి నిర్వాసితుడికి న్యాయం చేసేంత వరకూ ప్రక్రియ కొనసాగిస్తామని అన్నారు.నిర్వాసితులకు ఎక్కడా అన్యాయం జరిగిందన్న మాట లేకుండా చూస్తామని మంత్రి వెల్లడించారు. నిర్వాసిత కాలనీల్లోనూ మౌలిక సదుపాయాలను పూర్తి చేసి వారికి న్యాయం చేస్తామన్నారు. గత పాలకులు వెలిగొండ ప్రాజెక్టు పూర్తి కాకుండానే డ్రామాలు ఆడారని విమర్శించారు. సూపర్ ఎల్ నినో పరిస్థితుల్లోనూ సమర్థంగా నీటి నిర్వహణ చేపట్టి డెల్టాలో పంటలకు నీరిస్తున్నామని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

# ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్‌గా

**అమరావతి, ఆగస్టు 28 :** బాధ్యతలు స్వీకరించిన నాగబాబు రాష్ట్రంలో పచ్చదనాన్ని 50 శాతానికి పెంచడమే లక్ష్యమన్న పవన్ ఈ భారీ ప్రాజెక్టును నాగబాబు సమర్థవంతంగా ముందుకు తీసుకెళతారని వ్యాఖ్యఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్‌గా జనసేన ఎమ్మెల్సీ నాగబాబు కేబినెట్ హోదాతో బాధ్యతలు స్వీకరించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా నాగబాబుకు ఆయన సోదరుడు, రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పచ్చదనంతో కళకళలాడే ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించాలనే ఆశయంతో కూటమి ప్రభుత్వం ఈ ప్రత్యేక నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసిందని, ప్రకృతిపై ఎంతో ప్రేమ ఉన్న నాగబాబు ఈ బృహత్తర బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.2047 నాటికి రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణంలో పచ్చదనాన్ని ఏకంగా 50 శాతానికి పెంచడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, ఈ భారీ ప్రాజెక్టును నాగబాబు ముందుకు తీసుకెళతారని పవన్ పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణను కేవలం



ఒక ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా ఒక ప్రజా ఉద్యమంగా మలిచే బాధ్యతతో ఆయన పూర్తి విజయం సాధించాలని ఆకాంక్షించారు.మరోవైపు, నాగబాబుకు కేబినెట్ హోదా కల్పిస్తూ ఏపీ గ్రీన్ కమిటీ ఛైర్మన్‌గా నియమించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకి, అందుకు మద్దతు తెలిపిన కూటమి భాగస్వామ్య పక్షాల నాయకులకు పవన్ కల్యాణ్ ఎక్స్ వేదికగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.డిప్యూటీ సీఎం ఆదేశాలతో బాలాజీ యాక్సిల్ బిల్లెట్ పరిశ్రమలో కాలుష్య నియంత్రణ మండలి(పీసీబీ) అధికారులు తనిఖీలు చేపట్టారు. పరిశ్రమలో యంత్రాల ట్రయల్ రన్ సమయంలో కాలుష్య వాయువులు విడుదలవుతున్నట్లు గుర్తించారు. బాయిలర్‌లో కలప వ్యర్థాలను ఇంధనంగా వినియోగిస్తున్నట్లు పీసీబీ అధికారులు గుర్తించారు. ఎమర్జెన్సీ వెంట్ల ద్వారా == కాలనీ, కృష్ణంపాలెం వైపు కాలుష్య వాయువులు వ్యాపిస్తున్నట్లు తెలిపారు. బాయిలర్ చిమ్నీకి మల్టీ సైక్లోన్ డస్ట్ కలెక్టర్ ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. నిబంధనల ప్రకారం తగిన ఎత్తులో చిమ్నీ ఏర్పాటు చేసి శుద్ధి చేసిన ఉద్గారాలు విడుదల చేయాలని సూచించారు. కాలుష్య నియంత్రణ పరికరాలు పూర్తిగా ఏర్పాటు చేసే వరకు పరిశ్రమ చేయాలని, కాలుష్య నియంత్రణ చర్యలు పూర్తయ్యాకే కమిషనింగ్ ప్రక్రియ కొనసాగించాలని పీసీబీ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. అయితే, చిమ్నీ ఏర్పాటు కోసం పరిశ్రమ యాజమాన్యం 20 రోజుల గడువు కోరింది. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా కాలుష్య నియంత్రణ చర్యలు చేపట్టిన అనంతరం కమిషనింగ్ ప్రక్రియను ప్రారంభించేందుకు పీసీబీ అధికారులు అనుమతి ఇచ్చారు

## జర్నలిస్టు అవార్డుల పేర్లు మార్పు

**అమరావతి, ఆగస్టు:** జర్నలిస్టులకు ఇచ్చే అవార్డుల పేర్లపై అభ్యంతరాలు వ్యక్తం కావడంతో రాష్ట్ర ప్రభుత్వం వాటి పేర్లు మారుస్తూ గురువారం ఉత్తర్వులు జారీచేసింది. 'బి.నాగేశ్వరరావు ఉత్తమ జర్నలిస్టు అవార్డు'ను 'కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు ఉత్తమ జర్నలిస్టు అవార్డు'గా మార్చింది. 'ఎం.ఎ.రహీం ఉత్తమ ఫొటోగ్రాఫర్ అవార్డు'ను 'కొక్కు అహోబలరావు ఉత్తమ ఫొటో జర్నలిస్టు అవార్డు'గా సవరించింది. 'ఖాసా సుబ్బారావు, ఎం.నర్సింగరావు, షోయబుల్లా ఖాన్ ఉత్తమ గ్రామీణ జర్నలిస్టు అవార్డు'లను 'ఖాసా సుబ్బారావు, ముట్నూరి కృష్ణారావు, మద్దుకూరి చంద్రశేఖరరావు ఉత్తమ గ్రామీణ జర్నలిస్టు అవార్డు'లుగా మార్చింది. 'ఉత్తమ మహిళా జర్నలిస్టు అవార్డు'ను 'సావిత్రిబాయి పూలే ఉత్తమ మహిళా జర్నలిస్టు అవార్డు'గా మార్చింది. 'ఉత్తమ ఉర్దూ జర్నలిస్టు అవార్డు'ను 'అబ్దుల్ కలాం ఆజాద్ ఉత్తమ ఉర్దూ జర్నలిస్టు అవార్డు'గా సవరించింది.

# నేపాల్ వరదలపై 'డ్రామా' వ్యాఖ్యలు

**నేపాల్:** నేపాల్‌లో సంభవించిన భారీ వరదలపై తాను చేసిన సోషల్ మీడియా పోస్టులో 'డ్రామా' అనే పదాన్ని ఉపయోగించడంపై వచ్చిన విమర్శలకు కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ వివరణ ఇచ్చారు. ఆ పదానికి కేవలం 'నాటకం' అనే అర్థం మాత్రమే లేదని, "తీవ్రంగా ఘర్షణ పడే శక్తులతో కూడిన ఒక స్థితి, పరిస్థితి లేదా సంఘటనల పరంపర" అనే అర్థం కూడా ఉందని తెలిపారు. తాను ఆ ఉద్దేశంతోనే ఆ పదాన్ని ఉపయోగించినట్లు చెప్పారు. అయితే ఆ పదాన్ని ఇతరులు సులభంగా తప్పుగా అర్థం చేసుకునే అవకాశం ఉన్నందున దాన్ని ఎంచుకున్నందుకు చింతిస్తున్నానని స్పష్టం చేశారు. 'డ్రామా'పై ఎందుకంత వివాదం నేపాల్‌లోని ఆకస్మిక వరదలపై గురువారం 'ఎక్స్' వేదికగా శశి థరూర్ స్పందించారు. "కొండల్లో జరిగిన 'డ్రామా' వల్ల ఇంతటి భారీ నష్టం వాటిల్లిందనే విషయం తెలియకుండానే, నిన్న కాఠ్?మాండూకు బయలుదేరాను" అని ఆయన పోస్టు చేశారు. ఈ వ్యాఖ్యే సోషల్ మీడియాలో తీవ్ర చర్చకు దారితీసింది. ప్రకృతి



విపత్తును 'డ్రామా'గా అభివర్ణించడం సరికాదని పలువురు నెటిజన్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇంతటి విషాద ఘటనపై స్పందించేటప్పుడు మరింత సున్నితమైన పదాలను ఉపయోగించాల్సిందని సూచించారు. తన వ్యాఖ్యపై విమర్శలు పెరగడంతో శశి థరూర్ శుక్రవారం మరో పోస్టు ద్వారా వివరణ ఇచ్చారు. "నేపాల్ నుంచి నేను చేసిన మొదటి ట్వీట్‌లో 'డ్రామా' అనే పదాన్ని వాడటంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న వారికి ఒక విషయం చెప్పాలి. ఆ పదానికి కేవలం నాటకానికి సంబంధించిన అర్థం మాత్రమే లేదు. 'తీవ్రంగా ఘర్షణ పడే శక్తులతో కూడిన ఒక స్థితి, పరిస్థితి లేదా సంఘటనల పరంపర' అని కూడా దానికి నిర్వచనం ఉంది."– శశి థరూర్, కా ంగ్రెస్ ఎంఎపదం ఎంపికలో దోషంతాను ఆ పదాన్ని ఇదే అర్థంలో ఉపయోగించినట్లు శశి థరూర్ స్పష్టం చేశారు. అయితే, తన ఉద్దేశాన్ని వేరే విధంగా అర్థం చేసుకునే అవకాశం ఉందని అంగీకరి ంచారు. "నేను ఆ ఉద్దేశంతోనే ఆ పదాన్ని వాడాను. కానీ. కాగా నేపాల్ వరదలపై తన ఉత్తర నేపాల్‌లోని రసువా జిల్లాలో తీవ్రమైన ఆకస్మిక వరద సంభవించిందని చెప్పారు. రసువా జిల్లాలో తీవ్రమైన ఆకస్మిక వరద భోటే కోషి, త్రిశూలి నదుల వెంట భారీ విధ్వంసం చోటుచేసుకుందని తెలిపారు. గ్లోబల్ వార్మింగ్ లేదా టిబెట్‌లో సంభవించిన భూకంపం కారణ ంగా హిమానీనదంలోని భారీ భాగం విడిపోయి దిగువ లోయలో పడిపోయి ఉండొచ్చని నిపుణులు భావిస్తున్నారని పేర్కొన్నారు. కాఠ్మా ండూకు చేరుకున్న తర్వాతేతాను నేపాల్ చేరుకున్న తర్వాతే అక్కడ జరిగిన ప్రాణనష్టం తీవ్రత గురించి పూర్తిగా తెలుసుకున్నట్లు థరూర్ తెలిపారు. సుమారు "2,000 మందికిపైగా ప్రజలు గల్లంతైనట్లు" తనకు తెలిసిందన్నారు. ఉధృతంగా ప్రవహించిన వరద నీరు కనీసం 19 మోకాగా నేపాల్ వరదలపై తన అసలు పోస్టులో టూరు వాహనాలు ప్రయాణించే వంతెనలను ధ్వంసం చేసిందని చెప్పారు. నేపాల్‌కు భారత ప్రభుత్వం తక్షణ సాయం అందిస్తామని ప్రకటించడాన్ని తాను పూర్తిగా సమర్థిస్తున్నట్లు శశి థరూర్ తెలిపారు. బాధితులకు, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వరదల్లో పెద్ద సంఖ్యలో భారతీయ పర్యాటకులు కూడా చిక్కుకున్నారని, వారిలో కైలాష్– మానసరోవర్ యాత్రకు వెళ్లిన వారూ ఉన్నారని పేర్కొన్నారు. గల్లంతైన వారంతా సురక్షితంగా తిరిగి రావాలని ఆకాంక్షించారు.

# 28 ఏండ్ల నాటి కశ్మీరీ పండిట్ల ఊచకోత కేసుపై విచారణ పునఃప్రారంభం

**కశ్మీర్** లోయలో ఉగ్రవాదం తీవ్రంగా ఉన్నప్పుడు జరిగిన చారిత్రక నేరాలకు సంబంధించిన కేసులు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్నాయి. వీటిని తిరిగి విచారణ చేసేందుకు చేపట్టిన కార్యక్రమంలో భాగంగా కశ్మీరీ పండిట్ల ఊచకోత కేసుపై కూడా దృష్టిపెట్టింది స్టేట్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ . ఈ కేసుకు సంబంధించిన సాక్ష్యాలను పరిశీలించి అనుమానితులను విచారిస్తూ ఆధారాలను సేకరిస్తుంది ఎస్ఐఏ. అంతేకాదు ఇతర ప్రముఖ హత్య కేసులపై కూడా తిరిగి విచారణ చేపడుతుంది ఎస్ఐఏ. ఈ కేసుల విచారణ నిమిత్తం ఎస్ఐఏ బృందం ఇటీవల పలు ప్రాంతాల్లో దాడులు నిర్వహించి సోదాలు చేపట్టింది. 23 మంది పండిట్ల ఊచకోత1998, జనవరి 25న గందర్బల్ జిల్లాలోని వంధామా గ్రామంలో కశ్మీరీ పండిట్ కుటుంబాల ఇళ్లలోకి ఉగ్రవాదులు ఆయుధాలతో చొరబడ్డారు. తొమ్మిది మంది మహిళలు, నలుగు పిల్లలతో సహా మొత్తం 23 మందిని కాల్చి చంపారు. ఈ ఘటన రంజాన్ నెలలోని పవిత్ర రోజుల్లో ఒకటైన షబ్ ఎ ఖద్ర్ రాత్రి, గణతంత్ర దినోత్సవానికి ఒకరోజుముందు జరిగింది. ఈ కేసు సుమారు మూడు దశాబ్దాలుగా పెండింగ్‌లోనే ఉంది. అదేవిధంగా



ఉగ్రవాదులు 1989, సెప్టెంబర్‌లో అప్పటి జమ్మూ కశ్మీర్ బీజేపీ ఉపాధ్యక్షుడు అయిన కశ్మీరీ పండిట్ టీకా లాల్ టప్లూను కాల్చిచంపారు. జమ్మూ కశ్మీర్ లిబరేషన్ ఫ్రంట్ (జేఖాఫ్) ఉగ్రవాది మక్బూల్ భట్‌కు మరణశిక్ష విధించిన జస్టిస్ నీలకంఠ గంజూను 1989, నవంబర్ 4న హత్య చేశారు. వీటితో పాటు1990లో జరిగిన నర్సు సరళా భట్, రచయిత సర్వానంద్ కౌల్ ప్రేమి, అతని కుమారుడు వీరేందర్ కౌల్‌ల హత్య కేసులపై కూడా ఎస్ఐఏ దర్యాప్తు చేపట్టింది. ఈ కేసులకు సంబంధించి బతికి ఉన్న అనుమానితులు, ఉగ్రవాదులకు సహాయం చేసినవారిని గుర్తించడంలో సహాయపడే ఆధారాలను సేకరిస్తుంది.

# మణిపూర్‌లో కాల్పులు.. పారామిలిటరీ జవాన్‌కు గాయం, పలు ఇళ్లకు నిప్పు

**ఇంఫాల్:** మణిపూర్‌లో ఉద్రిక్తతలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. దుండగులు పలు ఇళ్లకు నిప్పుపెట్టారు. భద్రతా సిబ్బంది అక్కడకు చేరుకోగా కాల్పులు జరిగాయి. ఈ సంఘటనలో ఒక జవాన్ కాలుకు గాయమైంది. కాంగ్‌పోక్పి జిల్లాలోని సేనాపతి, పరిసర ప్రాంతాల్లో ఈ సంఘటనలు జరిగాయి. సోమవారం తెల్లవారుజామున 2.40 గంటల సమయంలో నాగా తెగలకు చెందినవారి ఇళ్లను దుండగులు లక్ష్యంగా చేసుకున్నారు. తఫౌ కుకి, పూబా గ్రామాల్లో నాగా నివాసితుల ఇళ్లకు నిప్పు పెట్టారు. లై గ్రామానికి చెందిన నాగా నివాసి ఇంటిని కూల్చివేశారు. 9ఎంఆర్, మారెయిమెయి పరిసరాల్లో కూడా నాగా తెగలకు చెందిన ఇళ్లపై దాడులు జరిగాయి. కాగా, ఈ సమాచారం తెలుసుకున్న ఫైర్ సిబ్బందితో పాటు పారామిలిటరీ దళాలు ఆయా ప్రాంతాలకు చేరుకున్నాయి. అయితే లియాంగ్‌మై తఫౌ వద్ద ఊహించని విధంగా కాల్పులు జరిగాయి. 36 సీఆర్‌పీఎఫ్‌కు చెందిన జవాన్ కాలికి బుల్లెట్ గాయమైంది. సేనాపతిలోని జిల్లా ఆసుపత్రికి



తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇరువైపుల నుంచి కాల్పులు జరిగినట్లు కనిపించిందని, అయితే బుల్లెట్ ఏ దిశ నుంచి వచ్చిందో తాను గుర్తించలేకపోయానని గాయపడిన ఆ జవాన్ తెలిపారు. మరోవైపు తమ ఇళ్లను లక్ష్యంగా చేసుకోవడంపై నాగా తెగల ప్రజలు ఆగ్రహం చెందారు. ఇంఫాల్ -- దిమాపూర్ హైవేను దిగ్బంధించారు. దీంతో మణిపూర్, నాగాలాండ్ మధ్య ఉన్న నేషనల్ హైవే 2 మార్గంలో రాకపోకలకు అంతరాయం కలిగింది.

# మోదీ పత్రికా స్వేచ్ఛను చూసి ఎందుకంత భయపడుతున్నారు

భారత ప్రధాని మోదీపై అమెరికా రాయబారి సెర్గియో గోర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఫ్రాన్స్‌లో జరిగిన +7 శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భేటీ తర్వాత, మీడియాను ప్రశ్నలు అడగనివ్వకూడదని భారత్ కోరిందన్న వ్యాఖ్యల నేపథ్యంలో ప్రధానిపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు గుప్పించింది. అమెరికా రాయబారి గోర్ వ్యాఖ్యలపై స్పందించిన కాంగ్రెస్, ప్రధాని మోదీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. జర్నలిస్టుల ప్రశ్నలను ఎదుర్కోవడానికి ప్రధాని మోదీ వెనుకాడుతున్నారని విమర్శించింది. దేశంలో, విదేశాల్లోనూ మోదీ పత్రికా స్వేచ్ఛను చూసి ఎందుకంత భయపడుతున్నారని కాంగ్రెస్ ప్రచార విభాగం అధినేత, ఎంపీ పవన్ ఖేఢా ప్రశ్నించారు. ఢిల్లీలో ఆదివారం జరిగిన ఒక కార్యక్రమంలో గోర్ వ్యాఖ్యల వీడియోను ఆయన ఎక్స్?లో షేరు చేశారు. ఈ క్రమంలోనే మోదీని రాజీపడిన ప్రధానిగా అభివర్ణించారు. "నరేంద్ర మోదీ చెప్పిన విషయాన్ని ట్రంప్ మర్చిపోలేదు.



ఆయన కేవలం వినలేదు అంతే. రాజీపడిన ప్రధానిని ఎవరూ సీరియస్‌గా తీసుకోరు. నరేంద్ర మోదీ హయాంలో భారత్ పరిస్థితి ఎంతలా దిగజారిందో చూడటం బాధాకరం. ఒకప్పుడు శక్తిమంతమైన దేశంగా ఉన్న భారత్‌ను, నేడు తేలికగా తీసుకుంటున్నారు. దేశంలో, విదేశాల్లోనూ మోదీ పత్రికా స్వేచ్ఛను చూసి ఎందుకంత భయపడుతున్నారు" అని గోర్ ప్రశ్నించారు. జూన్ 17న ఫ్రాన్స్‌లో ప్రధాని మోదీ, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భేటీ సందర్భంగా వారిని మీడియా ప్రతినిధులు ప్రశ్నలు అడగడానికి అనుమతించవద్దని భారత విదేశాంగ శాఖ అమెరికాను కోరిందని గోర్ ఆదివారం తెలిపారు. భేటీ తర్వాత ఇరు దేశాధినేతలు మీడియాతో మాట్లాడవచ్చని, కానీ ఎటువంటి ప్రశ్నలకూ సమాధానం ఇవ్వకూడదని భారత విదేశాంగ శాఖ అమెరికా అధికారులకు తెలిపిందని గోర్ చెప్పారు. అయితే, ట్రంప్ ఆ అభ్యర్థనను మర్చిపోయి, మోదీతో భేటీ తర్వాత దాదాపు 45 నిమిషాల పాటు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. ప్రెస్ కాన్ఫరెన్స్‌లో జర్నలిస్టుల ప్రశ్నలను ప్రధాని మోదీ దాటవేసేందుకు ప్రయత్నిస్తున్నారంటూ కాంగ్రెస్ పార్టీ విమర్శలు గుప్పించడం ఇదే మొదటిసారి కాదు. ఈ ఏడాది మే నెలలో లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ సైతం నార్వేలో జరిగిన ఒక మీడియా సమావేశంలో ఇలాంటి విమర్శలే చేశారు. ప్రధాని మోదీ ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వకుండా తప్పించుకున్నారని ఆరోపించారు. తాజాగా అమెరికా రాయబారి అధికారికంగా చేసిన వ్యాఖ్యలతో ప్రధానిపై కాంగ్రెస్ విరుచుకుపడింది. జమ్మూకశ్మీర్ భారత్‌లో అంతర్భాగమని గోర్ వ్యాఖ్యలుఇదిలా ఉండగా, ఇటీవలె ఇండియా అధికారిక వైఖరిని బలపరుస్తూ జమ్మూకశ్మీర్ భారత్‌లో అంతర్భాగమని భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్ వ్యాఖ్యానించారు. అమెరికా పౌరులు కశ్మీర్‌కు వెళ్లకుండా గతంలో ఇచ్చిన ట్రావెల్ అడ్వైజరీలను పునఃసమీక్షించే యోచనలో ఉన్నట్లు వెల్లడించారు. గతంతో పోలిస్తే జమ్మూకశ్మీర్‌లో భద్రతా పరిస్థితులను మెరుగుపడ్డాయని, ఇదొక అందమైన ప్రదేశం అంటూ కితాబిచ్చారు. శ్రీనగర్‌లో సీఎం ఒమర్ అబ్దుల్లాతో భేటీ అయిన గోర్, కశ్మీర్‌లో పర్యాటక అవకాశాలు, భద్రతపై కీలక చర్చలు జరిపారు. కశ్మీర్‌ను మరింత సురక్షితమైన ప్రాంతంగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం, స్థానిక ప్రభుత్వం ఎంతో కృషి చేశాయని సెర్గియో గోర్ ప్రశంసించారు. ట్రంప్ ప్రత్యేక రాయబారిగా కశ్మీర్‌లో పర్యటించిన గోర్‌తో భేటీపై ఒమర్ అబ్దుల్లా సాను కూలంగా స్పందించారు. వాషింగ్టన్, న్యూఢిల్లీ, శ్రీనగర్ మధ్య ద్వైపాక్షిక చర్చలు మరింత లోతుగా కొనసాగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# యోధ్య విరాళాల చోరీపై రిపోర్టింగ్ చేసిన జర్నలిస్టు అభిషేక్‌పై ఎస్సీ-ఎస్టీ కేసు..

**న్యూఢిల్లీ:** అయోధ్య రామాలయంలోని విరాళాలు చోరీ అయినట్లు జర్నలిస్టు అభిషేక్ ఉపాధ్యాయ సంచలనాత్మక రిపోర్టింగ్ చేసిన విషయం తెలిసిందే. అయితే ఆ జర్నలిస్టుపై ఇప్పుడు రోడ్ రేజ్ కేసు నమోదు అయ్యింది. దీంతో అభిషేక్ సుప్రీంకోర్టు)ను ఆశ్రయించారు. అభిషేక్‌పై నమోదు అయిన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని ఆయన తరపున కౌన్సిల్ సుప్రీం కోర్టును కోరారు. అయితే ఆ కేసును మంగళవారం విచారించనున్నట్లు అత్యున్నత న్యాయస్థానం పేర్కొన్నది. అయోధ్య రామ మందిరం విరాళాల చోరీ కేసును బహిర్గతం చేయడం వల్లే తనపై ఘజియాబాద్ పోలీసులు రోడ్ రేజ్ కేసు పెట్టినట్లు అభిషేక్ తన పిటీషన్‌లో ఆరోపించారు. ఎస్-ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద తనపై కేసు కూడా బుక్ చేశారన్నారు. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జోయ్‌మాల్యా బాగ్చీ, వీ మోహనతో కూడిన ధర్మాసనం ఈ కేసును రేపు విచారించనున్నది. జర్నలిస్టు అభిషేక్‌పై అనేక



ఎఫ్ఐఆర్‌లు నమోదు అయ్యాయని, కఠినమైన ఎస్సీ-ఎస్టీ చట్టం కింద కూడా ఓ కేసు దాఖలైందని, 20వ తేదీన పోలీసులు తన ఇంటిని రెయిడ్ చేశారని, నిన్న కూడా 5 గంటలకు పోలీసులు వచ్చారని, రిట్ పిటీషన్ దాఖలు చేస్తున్నానని, ఇవాళ లేదా రేపైనా విచారణ చేపట్టాలని జర్నలిస్టు తరపున న్యాయవాది సుప్రీంను కోరారు. అయితే ఆ పరిశీలిన పరిగణలోకి తీసుకున్న సీజేఐ.. ఈ కేసును మంగళవారం విచారించనున్నట్లు చెప్పారు. రామమందిరంలో జరిగిన అవినీతితో పాటు జర్నలిస్టు అభిషేక్ ఉపాధ్యాయ అనేక ఇన్వెస్టిగేటివ్ అంశాల్లో రిపోర్టింగ్ చేశాడు. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌కు సన్నిహితం గా ఉండే ఓ ఐఏఎస్ గురించి కూడా అతను సంచలనాత్మక కథనాన్ని అందించాడు. బదోయి వద్ద 2023లో 20 కోట్ల వ్యవసాయ భూమి కొన్ని కేసులో జర్నలిస్టు అభిషేక్ ఓ వివాదాస్పద రిపోర్టు ఇచ్చినట్లు తెలిసింది. జర్నలిస్టు అభిషేక్ తన వాహనంతో వెనుక నుంచి ఢీకొట్టినట్లు ఆగస్టు 18వ తేదీన ఓ టూవీలర్ రైడర్ ఫిర్యాదు చేశాడు. ఆ తర్వాత తనను బెదిరించి, దూషించాడు అని కూడా ఆ ఫిర్యాదులో బాధితుడు పేర్కొన్నాడు. భారతీయ న్యాయ సంహితతో పాటు ఎస్సీ-ఎస్టీ చట్టం కింద అభిషేక్‌పై కేసు బుక్ చేశారు. అయితే ఆ ఆరోపణలు అన్నీ నిరాధారమైనవని ఉపాధ్యాయ తెలిపారు. తన కుమార్తెను స్కూల్ నుంచి తీసుకువస్తున్న సమయంలో.. ఓ వ్యక్తి తన కారుకు అడ్డం వచ్చి గొడవ సృష్టించినట్లు జర్నలిస్టు తెలిపాడు. తనతో పాటు కూతురు ఉండడం వల్ల ఎటువంటి గొడవ పడలేదన్నారు. అయితే తనమీద కక్షతోనే రాష్ట్ర ప్రభుత్వం రోడ్ రేజ్ కేసు బుక్ చేసిందని ఉపాధ్యాయ ఆరోపించాడు. ఘటన చోటుచేసుకున్న ప్రదేశానికి వెళ్లి షాపుల్లో ఉన్న సీసీటీవీలను పరిశీలించాలని తోటి జర్నలిస్టులను కోరినట్లు ఉపాధ్యాయ తెలిపాడు. కానీ పోలీసుల దాని కన్నా ముందే ఆ వీడియోలను డిలీట్ చేయించినట్లు ఉపాధ్యాయ ఆరోపించారు.

# పాఠశాలల్లో ప్రాథమిక సౌకర్యాలు లేకుండా.. దేశాభివృద్ధి ఎలా సాధ్యం

**న్యూఢిల్లీ,** ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి దారుణంగా ఉందని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) కన్వీనర్ అభిజీత్ దీప్కే ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రాథమిక సౌకర్యాలు లేవన్నారు. ఈ నేపథ్యంలో దేశాభివృద్ధి ఎలా సాధ్యమవుతుంది? అని ఆయన సందేహం వ్యక్తం చేశారు. ప్రజా విద్యను ప్రాధాన్యతగా తీసుకొని పాఠశాలలను మెరుగుపరచాల్సిన అవసరం



ఉందని అభిప్రాయపడ్డారు. ఈ మేరకు సోమవారం కేంద్ర విద్యా శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి సీజేపీ కన్వీనర్ అభిజీత్ దీప్కే లేఖ రాశారు. ఈ సమస్యను పరిష్కరించే ముందు ప్రస్తుతం ఉన్న పరిస్థితులపై సమాచారం అందుబాటులో ఉంచాలని కేంద్రాన్ని ఆయన కోరారు. అందుకు సంబంధించిన వివరాలను విద్యశాఖ బహిరంగ పర్చాలని విజ్ఞప్తి చేశారు. గత ఐదేళ్లలో ఎన్ని ప్రభుత్వ పాఠశాలలు పునరుద్ధరించబడ్డాయని ఆయన ప్రశ్నించారు. ప్రస్తుతం ఎన్నింటికి మరమ్మతులు లేదా పూర్తి పునర్నిర్మాణం అవసరం ఉందో వివరించాలని ఆ లేఖలో స్పష్టం చేశారు. అలాగే ప్రస్తుతం ఎన్ని ఉపాధ్యాయ పోస్టులు మంజూరు చేశారు. వాటిలో ఎన్ని భర్తీ అయ్యాయి? ఇంకా ఎన్ని ఖాళీగా ఉన్నాయో వెల్లడించాలని కోరారు. గత ఐదేళ్లలో ప్రభుత్వ పాఠశాలలకు ఎన్ని నిధులు కేటాయించారు? అందులో ఎంత ఖర్చు చేశారు? కూడా తెలపాలని అన్నారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించేందుకు ఇంకా ఎన్ని అదనపు ప్రభుత్వ పాఠశాలలు అవసరం? అవుతాయో కూడా చెప్పాలని కేంద్ర విద్యా శాఖ మంత్రిని కోరారు. బోధనతో పాటు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు ఇంకా ఇతర ఏఏ విధులు, బాధ్యతలు అప్పగించారో కూడా చెప్పాలని కేంద్రాన్ని అభిజీత్ దీప్కే పేర్కొన్నారు.

# ఒక్క చుక్క చమురునూ రానివ్వం.. అమెరికాకు ఇరాన్ వార్నింగ్


**అమెరికా** :తమపై ఆర్థిక యుద్ధాన్ని కొనసాగిస్తే ఒక్క చుక్క చమురును కూడా సరఫరా కానివ్వమని ఇరాన్ హెచ్చరించింది. హోర్ముజ్ జలసంధి విషయంలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ ఇరాన్ అత్యున్నత జాతీయ భద్రతా మండలి కార్యదర్శి మొహ్సెన్ రెజాయీ ఈ హెచ్చరిక చేశారు. ఇరాన్‌పై అమెరికా కొత్త ఆర్థిక ఆంక్షలు విధించేందుకు సిద్ధమవుతున్న నేపథ్యంలో రెజాయీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు .అమెరికా ఆర్థిక యుద్ధం




కొనసాగితే హోర్ముజ్ జలసంధి ద్వారా మాత్రమే కాకుండా పర్షియన్ గల్ఫ్ నుంచి కూడా ఒక్క చుక్క చమురునూ ఎగుమతి చేయనీయమని రెజాయీ హెచ్చరించారు. అమెరికా ఆర్థిక చర్యలకు మద్దతు ఇచ్చే లేదా వాటిలో భాగస్వాములయ్యే దేశాలను కూడా ఇరాన్ శత్రువులుగా పరిగణిస్తుందని రెజాయీ హెచ్చరించారు. అలాంటి దేశాలపై ప్రతీకార చర్యలు తీసుకునే అవకాశం ఉందని స్పష్టం చేశారు .మరోవైపు ఇరాన్‌పై అమెరికా భారీ ఆర్థిక ఆంక్షలకు సిద్ధమవుతోంది. అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ ఈ చర్యలను 'ఎకనామిక్ డీ-డే'గా అభివర్ణించారు. ఇరాన్‌తో వాణిజ్యం కొనసాగించే దేశాలు, సంస్థలపై కూడా కొత్త ఆంక్షలు విధించే అవకాశం ఉందన్నారు. ఇరాన్ ఆర్థిక వ్యవస్థపై గరిష్ఠ ఒత్తిడి తీసుకురావడమే తమ ఉద్దేశమని వాషింగ్టన్ చెబుతోంది.

# పుదుచ్చేరికి ప్రత్యేక రాష్ట్ర హోదా కావాల్సిందే

: పుదుచ్చేరికి ప్రత్యేక రాష్ట్ర హోదా ఇవ్వాలనే డిమాండ్‌కు ముఖ్యమంత్రి ఎన్. రంగస్వామి గట్టి మద్దతునిచ్చారు. ఇందు కోసం సీఎం పదవికి రాజీనామా చేయడానికి కూడా సిద్ధమని శుక్రవారం అసెంబ్లీలో ప్రకటించారు. అధికారాలు లేకుండా పుదుచ్చేరి ఇలాగే కొనసాగలేదని తాను కేంద్ర ప్రభుత్వానికి గుర్తు చేసినట్లు తెలిపా ఓరు. పుదుచ్చేరికి ప్రత్యేక రాష్ట్ర హోదా కోసం అసెంబ్లీలో జరిగిన చర్చ సందర్భంగా ప్రతిపక్ష డీఎంకే నేత ఎ.ఎం. హెజ్ నజీమ్ మాట్లాడారు. రాష్ట్ర హోదా ఇవ్వకుండా కేంద్రం చేస్తున్న జాపానికి నిరసనగా అందరూ కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు. అధికార పక్షాని(ఏఐఎన్ఆర్‌సీ)కి చెందిన ఎమ్మెల్యే ఎ.జాన్ కుమార్ మాట్లాడుతూ, పుదుచ్చేరికి ప్రత్యేక హోదా కల్పించాలని కోరారు. అయితే విపక్ష నేత నజీమ్ చేసిన వ్యాఖ్యలపై పుదుచ్చేరి ముఖ్యమంత్రి ఎన్. రంగస్వామి తనదైన శైలిలో స్పందించారు. "రాష్ట్ర హోదా డిమాండ్?ను



బలంగా వినిపించడానికి నేను రాజీనామా చేయడానికి కూడా సిద్ధం. మనమంతా దిల్లీకి వెళ్లి కేంద్రం ముందు మన విన్నపాన్ని ఉంచుదాం" అని అన్నారు."పుదుచ్చే రి కేంద్ర పాలిత ప్రాంతంగా ఉండడం వల్ల ప్రభుత్వానికి, అసెంబ్లీకి ఎలాంటి అధికారాలు లేకుండా పోయాయి. దీని వల్ల కలుగుతున్న ఇబ్బందులు నాకు తెలుసు. నేను చాలా సార్లు ఈ విషయాన్ని కేంద్రానికి విన్నవించాను. ముఖ్యంగా ఇటీవల పుదుచ్చేరికి వచ్చిన ప్రధాని మోదీకి కూడా ఈ విషయాన్ని చెప్పాను. అధికారాలు లేకుండా ఉండడం ఆందోళనకరంగా ఉందని స్పష్టంగా చెప్పాను. పుదుచ్చేరి వేగంగా అభివృద్ధి చెందాలన్నా, పథకాలు అమలు కావాలన్నా రాష్ట్ర హోదా కచ్చితంగా అవసరం."– ఎన్. రంగస్వామి, పుదుచ్చేరి ముఖ్యమంత్రికేంద్రంపై ఒత్తిడి తీసుకురావాల్సిందే!ముఖ్యమంత్రి రంగస్వామి చేసిన ఈ ప్రకటన తర్వాత, అధికార, ప్రతిపక్షాలకు చెందిన దాదాపు అందరు సభ్యులు రాష్ట్ర హోదా కోసం తమ పదవులకు రాజీనామా చేయడానికి సిద్ధమని ప్రకటించారు. ఇదే అంశంపై ప్రొటెం స్పీకర్? ఎ.అన్బళగన్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. "రాష్ట్ర హోదా కోసం గతంలో అసెంబ్లీ చాలా సార్లు తీర్మానాలు చేసింది. వాస్తవానికి పుదుచ్చేరికి ప్రత్యేక హోదా రావడం సాధ్యం కాదు. ఎందుకంటే దానికి కావాల్సిన షరతులను ఈ కేంద్ర పాలిత ప్రాంతం నెరవేర్చలేదు. అందుకే మనం రాష్ట్ర హోదా కోసం కచ్చితంగా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలి' అని అన్నారు.

# పిల్లలు పుట్టాక "భార్యాభర్తల" మధ్య ప్రేమ తగ్గుతోందా? - ఈ టిప్స్ పాటిస్తే మంచిదంటున్న నిపుణులు!




సాధారణంగా పిల్లలు పుట్టిన తర్వాత భార్యాభర్తల మధ్య ప్రేమ తగ్గడం, దూరం పెరగడం కొంతమంది విషయంలో చూస్తుంటాం. ఎందుకంటే ఈ సమయంలో వారి ఆలోచనలు మొత్తం పిల్లల పైనే ఉంటాయి. ఈ కారణంతో కొన్నిసార్లు ఒకరినొకరు అశ్రద్ధ చేయవచ్చు. కానీ, ఈ నిర్లక్ష్యం ఇలాగే కొనసాగితే దాంపత్య బంధం దెబ్బతింటుందని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి, దంపతులు ఓ వైపు తమ చిన్నారిని ప్రేమగా చూసుకుంటూనే, మరోవైపు ఒకరితో ఒకరు ప్రేమగా మెలగడం ముఖ్యమంటున్నారు. అప్పుడే తమ అనుబంధాన్ని మరింత దృఢం చేసుకోవచ్చని పేర్కొంటున్నారు. మరి, అదెలాగో ఇప్పుడు తెలుసుకుందాం!

ముగ్గురైనప్పుడు అదనంగా మరికొన్ని కొత్త బాధ్యతలు వచ్చిపడతాయంటున్నారు నిపుణులు. వీటిని ఇద్దరూ సమానంగా పంచుకోవాలని చెబుతున్నారు. ఎలాగంటే, భార్యే ఇంటి పనులు, పాపాయి అవసరాలు చూసుకోవాలంటే అన్ని సార్లు కుదరకపోవచ్చుట. కాబట్టి, ఇంటి పనుల్లో ఒకరికొకరు సహాయం చేసుకోవడం లేదంటే ఒకరు ఇంటి పనులు చేస్తే.. మరొకరు బుజ్జాయిని ఎత్తుకోవడం, ఆడించడం వంటివి చేయాలని అంటున్నారు. ఇలా ఇద్దరూ ఒకరికొకరు సహకరించుకుంటూ ముందుకు సాగితే అటు పనులు పూర్తవడంతో పాటు, ఇటు దంపతుల మధ్య బంధమూ దృఢమవుతుందని తెలియజేస్తున్నారు. అలాగే, పాపాయికి ఏ లేకుండా జాగ్రత్తపడచ్చని సూచిస్తున్నారు.

ఆందోళన, ఒత్తిడితో సతమతమవుతున్నారా? – ఈ పని కోసం రోజూ కొన్ని నిమిషాలు కేటాయిస్తే చాలట!వీలున్నప్పుడల్లా : భార్యభర్తల మధ్య అన్యోన్యత పెరగాలంటే.. ఇద్దరూ కలిసి ప్రేమగా మాట్లాడుకోవడం కూడా ముఖ్యమంటున్నారు నిపుణులు. అయితే, పిల్లలు పుట్టిన తర్వాత ఇలాంటి సందర్భాలు చాలా అరుదుగా ఉంటాయయంటున్నారు. ఎందుకంటే, పాపాయి ఆలనాపాలనా చూసుకోవడానికే సమయం సరిపోతుందని తెలియజేస్తున్నారు. కాబట్టి, బుజ్జాయి అవసరాలు తీరిన తర్వాత అంటే తను పడుకున్నప్పుడో, ఆడుకుంటున్నప్పుడో ఇద్దరూ కలిసి కాసేపు ప్రేమగా మాట్లాడుకోవడం, భవిష్యత్ ప్రణాళికల గురించి చర్చించుకోవడం వంటివి చేయాలని పేర్కొంటున్నారు. అలాగే, అప్పుడప్పుడూ డిన్నర్?కు, ఏవైనా ప్రదేశాలు చూడడానికి బయటికి వెళుతుండాలని తెలియజేస్తున్నారు.ఇంట్లోనే సరదాగా : పిల్లలు పుట్టిన తర్వాత ఇంట్లో పాపాయితో సరదాగా గడుపుతూ కూడా దంపతులు వారి బంధాన్ని మరింత పటిష్టం చేసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో భార్యభర్తలిద్దరూ ఒకరికి ఇష్టమైన వంటకాలు మరొకరు తయారు చేసి సర్?ప్రైజ్ చేయడం, నచ్చిన సినిమాలు చూడడం, కాసేపు పాటలు వినడం వంటివి చేయాలని పేర్కొంటున్నారు. దీంతో భార్యభర్తల మధ్య బంధం బలపడడంతో పాటు ఇద్దరికీ రోజువారి ఒత్తిడి నుంచి కూడా ఉపశమనం లభిస్తుందని తెలియజేస్తున్నారు. అలాగే, పెళ్లిరోజు, పుట్టినరోజు వంటి ప్రత్యేక సందర్భాల్లో కూడా ఎప్పటిలాగే ఒకరికొకరు నచ్చిన గిఫ్ట్??  ఇచ్చిపుచ్చుకోవడం, సరదాగా కాసేపు సమయం గడపడం వంటివి చేయడం మంచిదట.ఓ గంట బయటికెళ్లండి : ఇంట్లో పసిపిల్లలు ఉన్నప్పుడు దంపతులతో పాటు అమ్మ, అత్తమామలు ఇలా ఎవరో ఒకరు ఉంటారు. వాళ్లు ఉన్నప్పుడే భాగస్వామితో సమయం గడపడానికి సరైన అవకాశమని నిపుణులు చెబుతున్నారు. ఇంట్లో పాపాయి నిద్రపోయిన తర్వాత ఇద్దరు కలిసి బయటికి వెళ్లడం వంటివి చేయాలంటున్నారు. భార్యభర్తలు కలిసి అలా ఏకాంతంగా వెళ్లడం వల్ల ఒత్తిడి తగ్గుతుందని పేర్కొంటున్నారు.

# కల్కి జయంతి ఎప్పుడు విష్ణువు పదో అవతారం! కల్కి జయంతి విశిష్టత, పూజా విధానం ఇదే!!

పురాణాల ప్రకారం శ్రీ మహా విష్ణువు కలియుగం చివర్లో ధరించిన అవతారమే కల్కి అవతారం. మన పురాణాల్లో శ్రీ మహావిష్ణువు దశావతారాల ప్రసక్తి ఉన్నప్పటికీ ఇప్పటి వరకు తొమ్మిది అవతారాలను మాత్రమే వ్యక్తం కావడం చూసాం. కలియుగాంతానికి కల్కి అవతారం రానుందని పురాణాలు చెబుతున్నాయి. అయితే కల్కి అవతారం ఇప్పటికే వచ్చిందని, ఆ అవతార ప్రయోజనం గురించి అనేక ఆధ్యాత్మిక గ్రంథాలు వివరిస్తున్నాయి. ఈ సందర్భంగా కల్కి జయంతి ఎప్పుడు? ఆ అవతార విశిష్టత ఏంటి అనే విషయాలు ఈ కథనంలో తెలుసుకుందాం.



### కల్కి జయంతి ఎప్పుడు?

తెలుగు పంచాంగం ప్రకారం శ్రావణ శుద్ధ షష్టి రోజు కల్కి భగవానుడు అవతరించినట్లుగా తెలుస్తోంది. ఈ ఏడాది ఆగస్టు 18, మంగళవారం శ్రావణ శుద్ధ షష్టి సందర్భంగా ఈ రోజునే కల్కి జయంతిగా జరుపుకోవాలని పంచాంగ కర్తలు సూచిస్తున్నారు.

### సంభవామి యుగే యుగే!

శ్రీకృష్ణుడు భగవద్గీతలో చెప్పినట్లుగా ధర్మం గాడితప్పి అధర్మం పెచ్చు మీరినప్పుడు భగవంతుడు ఒక్కో యుగంలో ఒక్కో అవతారాన్ని ధరించి గాడితప్పిన ధర్మాన్ని తిరిగి గాడిలో పెడతాడు. ఈ విధంగా భగవానుడు కల్కిగా అవతరించి ధర్మాన్ని పునఃప్రతిష్ఠ చేస్తాడు.

### కల్కి అవతార విశేషం

భాగవతంలోని పన్నెండో స్కంధంలోని రెండో అధ్యాయంలో కల్కి భగవానుడి అవతారం గురించి పూర్తి వివరణ ఉంది. ఈ అవతారం నిష్కళంక దేవుని పేరిట ప్రపంచమంతటా ప్రసిద్ధి చెందింది. శ్రీమద్ భాగవతం, కల్కి పురాణం ప్రకారం సత్య యుగంలోని సంధి కాలంలో కల్కి భగవానుడు అవతరిస్తాడు. శ్రీ మహా విష్ణుమూర్తి యొక్క ఈ అవతారం 64 కళలతో నిండి ఉంటుంది. దుష్టులను శిక్షించడానికి, హద్దు మీరిన అధర్మాన్ని తిరిగి స్థాపించడానికే కల్కి భగవానుడు అవతరిస్తాడని పురాణాలు చెబుతున్నాయి.

కలి ప్రభావంతో లోకంలో అల్లకల్లోలం కలియుగం ముగింపులో పాపం అనేది విపరీతంగా పెరిగిపోతుంది. మతం పేరుతో, కపటత్వం మాటున అనేక ఘోరాలు జరుగుతాయి. లోకాలలో ప్రతిష్టంభన నెలకొంటుంది. అప్పుడు కల్కి భగవానుడు ధర్మాన్ని పునః స్థాపితం చేస్తాడు.

### కల్కి జననం

మన దేశంలోని ఉత్తర్‌ప్రదేశ్‌లోని మొర్దాబాద్ సమీపంలోని సంభాల్ గ్రామంలో కల్కి భగవంతుడు జన్మించాడు. ఈయన సోదరులందరూ కూడా దేవతల అవతారాలుగానే ఉంటారు. వీరు ధర్మాన్ని పునఃస్థాపించడంలో కల్కికి సహాయం చేస్తారు. కల్కి తండ్రి విష్ణుయాష్ కలియుగంలో విష్ణువు యొక్క గొప్ప భక్తుడు. ఈయనకు వేదాలు, పురాణాల గురించి పూర్తి అవగాహన ఉంటుంది. కల్కి తల్లి పేరు సుమతి.

### వివాహం

కల్కి భగవంతుడికి ఇద్దరు భార్యలు ఉంటారు. తొలి భార్య లక్ష్మీ స్వరూపమైన పద్మ. రెండో భార్య వైష్ణవి ఆదిపరాశక్తి స్వరూపం. ఈ వైష్ణవి ఎవరో కాదు. శ్రీ రామావతార కాలమైన త్రేతాయుగం నుంచి భగవంతుడిని వివాహం చేసుకోవాలని తపస్సు ఆచరిస్తున్న తల్లి. కల్కి తపస్సుకు సంతోషించి కలియుగంలో ఆమెను వివాహం చేసుకుంటానని మాట ఇస్తాడు.

### కల్కి వాహనం

కల్కి భగవానుని వాహనం తెల్లని గుర్రం. ఈ గుర్రాన్ని దేవదూతగా భావిస్తారు. భగవంతుడు గుర్రపు స్వారీ చేస్తూ లోకంలోని పాపాత్ములను శిక్షించి ధర్మాన్ని పునఃస్థాపిస్తారని పురాణాల్లో ఉంది. అదే రానున్న కల్కి అవతార విశేషం.

కల్కి జయంతి ఎలా జరుపుకోవాలి?

కల్కి జయంతి రోజున కల్కి భగవానుని విష్ణుమూర్తి స్వరూపంగా భావించి పూజించాలి. ఈ పవిత్రమైన రోజున ఉపవాసం ఉండి లక్ష్మీనారాయణులను పూజించాలి. విష్ణు సహస్రనామ పారాయణ చేయాలి. భగవద్గీత పఠించాలి. అలాగే పేదలకు అన్నదానం చేయాలి. కల్కి అవతారాన్ని వివరించే భాగవతంలోని పన్నెండో స్కంధంలోని రెండో అధ్యాయాన్ని భక్తి శ్రద్ధలతో పఠించాలి. అరివీర భయంకరుడైన కల్కి అవతారాన్ని పూజించడం వల్ల శత్రువుల నుంచి విముక్తి లభిస్తుందని, కార్యజయం కలుగుతుందని విశ్వాసం. రానున్న కల్కి జయంతి రోజు మనం కూడా కల్కి భగవానుని పూజించి శత్రుభయం తొలగించుకుని విజయ సిద్ధిని పొందుదాం. శుభం భూయాత్!ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# శివుడికి విభూతి అంటే ఎందుకంత ఇష్టం దీని వెనుకున్న ఆధ్యాత్మిక రహస్యం ఏమిటో తెలుసా?

మన పురాణాల ప్రకారం విష్ణువు అలంకార ప్రియుడు. శివుడు అభిషేక ప్రియుడు. కాసిని నీళ్లతో అభిషేకించి విభూతితో అలంకరిస్తే చాలు కోరిన వరాలను ఆ భోళాశంకరుడు అనుగ్రహిస్తాడు. అసలు పరమేశ్వరునికి విభూతికి ఉన్న సంబంధం ఏమిటి? శివునికి విభూతి అంటే ప్రీతి ఎందుకు? సనాతన ధర్మంలో వివరించిన విభూతి యోగం అంటే ఏమిటి? అనే ఆసక్తికర విషయాలు ఈ కథనంలో తెలుసుకుందాం.



### దైవత్వానికి చిహ్నం

సాధారణంగా శివాలయాల్లో, శ్రీ సుబ్రహ్మణ్యస్వామి ఆలయాల్లో, వినాయకుని ఆలయాల్లో విభూతిని ఇస్తుంటారు. అలాగే శివోపాసకులైన శైవులు ఎల్లప్పుడూ విభూతి ధరించి ఉంటారు. శివుడు అభిషేక ప్రియుడు. శివునికి అన్ని ద్రవ్యాల కన్నా విభూతితో అభిషేకిస్తే పరమ ప్రీతి చెంది వరాలు కురిపిస్తాడంట. విభూతిలో నిగూఢంగా ఉన్న దైవత్వమే ఇందుకు కారణమని అంటారు.

### విభూతి యోగం

భగవద్గీతలోని 10వ అధ్యాయాన్ని 'విభూతి యోగం' అంటారు. విభూతి అనగా భగవంతుని విశిష్టమైన ఐశ్వర్యం, మహిమ, అద్భుతమైన శక్తి అని శ్రీకృష్ణ పరమాత్మ భగవద్గీతలో వివరించారు. పరమేశ్వరునికి ప్రీతికరమైన ఈ విభూతి వెనుక దాగిఉన్న తత్వం ఏమిటో చూద్దాం.

### విభూతే ఆభరణం!

పరమేశ్వరునికి ఆడంబరాలంటే నచ్చవు. ఆయన నివాసం మంచు కొండల్లోని కైలాసం. ఆయన ఎల్లప్పుడూ శ్మశానంలో సంచరిస్తాడు కాబట్టి శ్మశానవాశి అనే నామధేయం కూడా ఉంది. శివుడు భౌతికమైన వస్త్రాలు బదులు జంతు చర్మాన్ని ధరిస్తాడు. ఆభరణాలకు బదులు విభూతిని అలంకరించుకుంటాడు. ఈ విధంగా శివుడు విభూతిని ధరించడంలో ఆధ్యాత్మిక, తాత్విక పరమార్థాలు దాగి ఉన్నాయి. భగవంతుడికి ప్రాపంచిక ఆడంబరాలు, ఆభరణాలు అవసరం లేదని, ఆయన సకల భౌతిక బంధాలకు అతీతమైన వైరాగ్య స్వరూపుడని తెలియజేయడమే ఇందులోని అంతరార్థం.

### లయకారుడు శివుడు

సృష్టి స్థితి లయ అనే మూడు కార్యాలలో శివుడు లయం చేసేవాడు కాబట్టి ఆయనను లయకారుడని అంటారు. లయం అంటే మృత్యువుకు సంకేతం. ప్రళయకాలంలో సృష్టిని లయం చేసేవాడు పరమశివుడు కాబట్టి ఆయనను లయకారుడని అంటారు.

### జీవిత సత్యం విభూతి

ఎంత గొప్ప వాళ్లు అయినా మరణించాక పిడికెడు భస్మం కావాల్సిందే! భస్మం అంటే విభూతి. అందుకే విభూతి మనిషి జీవిత అంతిమ సత్యం. ఎంత సంపాదించినా ఏదో ఒకరోజు సమస్త ప్రాణులు, భౌతిక శరీరం, ప్రాపంచిక ఆస్తిపాస్తులు సకలం బూడిదవ్వాల్సిందే! అగ్ని ఎలాగైతే సమస్తాన్ని దహించి స్వచ్ఛమైన బూడిదను మిగులుస్తుందో, శివుడు కూడా తనను ఆశ్రయయించిన వారి పాపాలను దహించివేస్తాడని అంటారు.

### శ్మశానవాసి

దిగంబరుడైన పరమేశ్వరుడు శ్మశానవాసి. రుద్రభూమిలో అందరూ సమానమే! ఆ స్వామి రంగు రూపు లేని విభూతిని ధరించడం ద్వారా ఈ తత్వాన్ని అందరికీ బోధిస్తాడు.

### విభూతి ధారణ విశిష్టత

ఇంతటి విశిష్టమైన విభూతిని ధరించడానికి ఓ పద్ధతి ఉంది. సాధారణంగా విభూతిని నుదుట, చాతి దగ్గర, గొంతు భాగంలో పెట్టుకోవడం చూస్తుంటాం. ఇలా విభూతిని ధరించడం వల్ల శరీరంలో చక్రాలు, నాడులు ఉత్తేజితమవుతాయని శాస్త్రం చెబుతోంది. సశాస్త్రీయంగా విభూతిని ఎలా ధరించాలో చూద్దాం.

విభూతి ధరించే పద్ధతి

ముందుగా విభూతిని కుడి చేతి మధ్య వేలు, ఉంగరపువేలు, బొటనవేలు సాయంతో ఎడమ అరచేతిలోకి తీసుకోవాలి. కుడిచేతి మూడు వేళ్లతో తూర్పు లేదా ఉత్తరం వైపు చూస్తూ, ఎడమ నుంచి కుడికి మూడు అడ్డగీతలు అంటే త్రిపుండ్రాలు నుదుటిపై ధరించాలి. కొంచెం విభూతిని నోటిలో కూడా వేసుకోవాలి.

### భస్మాభిషేకం

ఉజ్జయిని మహాకాళేశ్వరుని ఆలయంలో ప్రతిరోజు సూర్యోదయానికి ముందు మహాకాళేశ్వరునికి భస్మాభిషేకం జరుగుతుంది. ఇందుకోసం ఆ రోజు మరణించిన వ్యక్తిని దహనం చేయగా వచ్చిన భస్మాన్ని ఉపయోగిస్తారు. చివరకు మిగిలేది పిడికెడు బూడిదే అనే తత్వం అందరికీ అర్థం కావడం కోసమే శివుడు భస్మాభిషేకం చేస్తే ప్రీతి చెందుతాడు. ఇదే విభూతిలోని రహస్యం. జీవన పరమార్థం.

**ఓం నమః శివాయ!**

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# మీ పిల్లల్ని ఈ ప్రశ్నలు అడుగుతున్నారా?



ఉదయాన్నే పిల్లల్ని స్కూలుకి సమయానికి పంపడంలో బిజీగా ఉంటారు. సాయంత్రం పనులు, వాళ్ల హోమ్?వర్క్?లతో హడావుడిగా గడిపేస్తుంటారు. ఇలా పిల్లల చుట్టూనే తిరుగుతున్నట్లు అనిపిస్తుంది. కానీ, వాళ్లతో నిజంగానే గడుపుతున్నామా అంటే చెప్పడం కష్టమే. ఆ భావన వాళ్లకి కలగొద్దంటే.. వీటి గురించి కనుక్కోమంటున్నారు నిపుణులు.

స్కూలు ఎలా జరిగింది? : చాలామంది పేరెంట్స్ అడిగే ప్రశ్నే. దానికి పిల్లల నుంచి 'బాగానే ఉంది' అన్న సమాధానం రాగానే ఊరుకుంటాం. కానీ, పిల్లల్ని బాగా అర్థం చేసుకోవాలంటే అంతటితో ఆగొద్దంటున్నారు నిపుణులు. ఇంకా ప్రశ్నలు వేయాలట. సంభాషణ కొనసాగించాలని చెబుతున్నారు. అప్పుడే పిల్లలకి పంచుకోవడం అలవాటు అవుతుందని తెలియజేస్తున్నారు. దీంతో ఏదైనా ధైర్యంగా చెప్పడానికి ముందుకొస్తారట. అంతేకాదు, పిల్లల ఆలోచనా విధానం, పరిసరాలను, పరిస్థితులను ఎలా అర్థం చవిషయాలు తెలుస్తాయంటున్నారు. వారితో సమయం గడిపేందుకు ఇదొక మంచి మార్గంగానూ ఉంటుందని సూచిస్తున్నారు.

డోపమైన్ సహజంగా పెరగాలంటే – ఇలా చేయాలంటున్న నిపుణులు!ఈ రోజు మొత్తంలో నీకేం నచ్చింది? : ఇది ఒక చిన్న ప్రశ్నే! కానీ, చిన్నారులు సానుకూలతలు చూడటం అలవాటు చేసినవారు అవుతారట. 'ఈ రోజు టీచర్ మెచ్చుకున్నారు' అనగానే 'వావ్' అని బదులివ్వాలని నిపుణులు చెబుతున్నారు. చిన్న చిన్న విజయాలను ఆస్వాదించడం నేర్పినవారు అవుతారట. ఆనందకర సంఘటనలను పంచుకునేలా ప్రోత్సహించడం ద్వారా ఆశావాద దృక్పథం అలవడుతుందని అంటున్నారు. మంచి విషయాలను గమనించడం నేర్చుకుంటారని పేర్కొంటున్నారు. ఇది పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందట.ఏదైనా బాధ కలిగిందా? : ఏ వయసుకి ఆ కష్టాలు ఉంటాయట. కాబట్టి, స్కూల్లో నచ్చని రోజులూ, సంఘటనలూ సర్వసాధారణమే. అందుకే వాటిని కనుక్కోవాలంటున్నారు నిపుణులు. ఫ్రెండ్స్?తో గొడవలు, చదువు ఒత్తిడి, పాఠం అర్థం కాకపోవడం ఇలా వాళ్లని ఇబ్బంది పెట్టేవీ చాలానే ఉన్నాయట. మీరు వీటి గురించి అడుగుతుంటే.. వాళ్ల చెప్పే క్రమంలో మానసిక భరోసా పొందుతారని చెబుతున్నారు. లోలోపలే బాధపడుతూ ఉండిపోక వాళ్ల అభద్రత భావాలను మీతో పంచుకుంటారట.

కొత్తగా ఈ రోజేం నేర్చుకున్నావ్? : పాఠం, నైపుణ్యం, క్రాఫ్ట్?, జోక్ బయటికి వచ్చేవి చాలానే ఉంటాయట. ఇలా రోజు అడుగుతుంటే.. వాళ్లలో తెలుసుకోవాలనే కోరిక, ఆత్మవిశ్వాసంతో పాటు నేర్చుకోవడంపై ఇష్టమూ పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు.సాయం చేశావా, తీసుకున్నావా? : ఈ ప్రశ్న పిల్లల్లో దయ, సహానుభూతిని పెంచుతుందని నిపుణులు చెబుతున్నారు. అవసరమైన వాళ్లకి సాయపడటంతో పాటు టీమ్? వర్క్?ను నేర్చుకుంటారట. అంతేనా, సాయం అవసరమైతే అడగాలి, సందేహించొద్దు అన్నదీ తెలుస్తుందని పేర్కొంటున్నారు.

ఇవి చూడటానికి చిన్న ప్రశ్నలా అనిపిస్తాయి. కానీ, పిల్లలకు మానసిక భరోసా, భద్రతను ఇస్తాయంటున్నారు నిపుణులు. తమకు ప్రాధాన్యం ఉందని భావిస్తారట. ఆలోచనలు, అనుభవాలు అన్నీ పంచుకుంటారని చెబుతున్నారు. సురక్షితంగా ఫీలవుతారని తెలియజేస్తున్నారు. పిల్లలకు కావాల్సింది సలహాలు కాదు.. తాము చెప్పేది వినేవాళ్లుట. అందుకే పిల్లలు చెప్పేది శ్రద్ధగా వినాలని సూచిస్తున్నారు. దీంతో పిల్లలు సంతోషంగా, ఆత్మవిశ్వాసంతో ఎదగడం గమనిస్తారట.

# డబ్ల్యూటీసీ ఫైనల్ చేరడం కష్టం: హనుమ విహారి



శ్రీలంకతో రెండో టెస్ట్ డ్రా చేసుకున్న టీమిండియా వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ చేరడం చాలా కష్టమని వెటరన్ బ్యాటర్ హనుమ విహారి అన్నాడు. శ్రీలంకతో రెండో టెస్ట్‌ను భారత్ గెలిచి ఉంటే డబ్ల్యూటీసీ అవకాశాలు ఇంకాస్త మెరుగ్గా ఉండేవని అభిప్రాయపడ్డాడు. కొలంబో వేదికగా జరిగిన రెండో టెస్ట్‌ను టీమిండియా చేజేతులా డ్రా చేసుకున్న సంగతి తెలిసిందే. సోనాల్ దినుషా అజేయ శతకంతో శ్రీలంక ఓటమిని తప్పించుకుంది. ఈ మ్యాచ్ ఫలితంపై తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన హనుమ విహారి.. శ్రీలంక పోరాట పటిమను ప్రత్యేకంగా కొనియాడాడు. ఈ సిరీస్‌ను భారత్ గెలిచినా.. శ్రీలంక మనసులను గెలిచిందని చెప్పుకొచ్చాడు. 'అద్భుతమైన పోరాటంతో శ్రీలంక మనుసులను గెలిచింది. సోనాల్ దినుషా అద్భుతంగా బ్యాటిగ్ చేశాడు. తన ఫస్ట్ క్లాస్ అనుభవం చూపించాడు. స్వీప్, రివర్స్ స్వీప్ షాట్స్‌తో భారత బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొన్నాడు. రెండు మ్యాచ్‌ల్లో మూడు సెంచరీలు చేశాడు. క్వాలిటి బౌలింగ్‌ను ఎలా ఎదుర్కోవాలో అలా ఆడాడు. శ్రీలంక దిగ్గజాలైన కుమార సంగక్కర, మహేళ జయవర్ధనే, సనత్ జయసూర్య వంటి దిగ్గజ ఆటగాళ్ల తరహాలో సోనాల్ దినుషా గొప్ప ఆటగాడిగా ఎదుగుతాడు. భారత్ విషయానికి వస్తే.. టాస్ గెలవడం కలిసొచ్చింది. దేవదత్ పడిక్కల్ అద్భుతమైన బ్యాటింగ్‌తో మూడో స్థానాన్ని భర్తీ చేశాడు. ఐపీఎల్, ఫస్ట్ క్లాస్ క్రికెట్ ఫామ్‌ను కొనసాగించాడు. కేఎల్ రాహుల్, రిషభ్ పంత్ కూడా బాగా ఆడారు. ధ్రువ్ జురెల్ కూడా అద్భుతంగా ఆడాడు. టాప్-5లో ఆడే సామర్థ్యం తనకు ఉందని నిరూపించుకున్నాడు. ముఖ్యంగా స్పిన్ బౌలింగ్‌ను బాగా ఆడాడు. శుభ్‌మన్ గిల్ కూడా హాఫ్ సెంచరీతో పర్వాలేదనిపించాడు. యశస్వి జైస్వాల్ వైఫల్యమే ఆందోళనకు గురిచేసే విషయం. అతను మినహా బ్యాటింగ్ ఆర్డర్ మొత్తం అదరగొట్టింది. గత సిరీస్‌లతో పోల్చితో స్పిన్‌ను అద్భుతంగా ఆడింది. బౌలింగ్ విషయానికి వస్తే.. సిరాజ్ కాస్త అలసిపోయినట్లు కనిపించాడు. అతనికి ఈ మ్యాచ్ నుంచి విశ్రాంతి ఇచ్చి గుర్నూర్ బ్రార్‌ను ఆడించాల్సిందేమో. కుల్దీప్ యాదవ్ ఆడించినా బాగుండేది. సారాన్ష్ జైన్ వికెట్లు తీసినా.. అతని బౌలింగ్ శైలి శ్రీలంక పిచ్‌లకు సూటవ్వదు. చాలా స్లోగా బౌలింగ్ చేస్తాడు. దాంతో శ్రీలంక బ్యాటర్లు ఈజీగా స్వీప్ షాట్స్ ఆడారు. మానవ్ సుతార్ మాత్రం అదరగొట్టాడు. జడేజాకు పర్‌ఫెక్ట్ రిప్లేస్‌మెంట్ అతను. ఎలాంటి కండిషన్స్‌లోనైనా బౌలింగ్ చేయగలడు. ప్రసిధ్ కృష్ణ కూడా అద్భుతంగా బౌలింగ్ చేశాడు. ఈ సిరీస్‌ను భారత్ 2-0తో గెలవాల్సింది. ప్రస్తుత పరిస్థితుల్లో భారత్ డబ్ల్యూటీసీ ఫైనల్ చేరడం కష్టం. 2-0తో గెలిస్తే పరిస్థితి మెరుగ్గా ఉండేది. భారత్ ఇంకా 7 మ్యాచ్‌లు ఆడాల్సి ఉండగా.. అందులో 6 గెలవాలి. న్యూజిలాండ్ గడ్డపై టీమిండియా రెండు టెస్ట్‌లు గెలవాలంటే అద్భుతం జరగాలి. ఆస్ట్రేలియాతో సొంతగడ్డపై ఐదు టెస్ట్‌ల్లో విజయం సాధించాలి. ప్రాక్టికల్‌గా ఇది అసాధ్యం.'అని హనుమ విహారి అభిప్రాయపడ్డాడు.

# గంభీర్‌పై మాజీ ఓపెనర్ సదగోపన్ రమేశ్ విమర్శలు




టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌పై మాజీ ఓపెనర్ సదగోపన్ రమేశ్ విమర్శలు గుప్పించాడు. శ్రీలంకతో రెండో టెస్ట్ డ్రా కావడంతో గౌతమ్ గంభీర్ ముఖం చాటేసాడని మండిపడ్డాడు. భారత్‌కు ప్రతికూల ఫలితాలు ఎదురైనప్పుడల్లా గౌతమ్ గంభీర్ మీడియాకు దూరంగా ఉంటాడని, యువ ఆటగాళ్లకు ఆ బాధ్యతలు అప్పగిస్తాడని ఆరోపించాడు. భారత్ విజయం సాధించినప్పుడే మీడియా సమావేశంలో పాల్గొని ప్రగల్భాలు పలుకుతాడని విమర్శించాడు. శ్రీలంకతో తొలి టెస్ట్ విజయానంతరం మీడియాతో మాట్లాడుతూ.. గంభీర్ చేసిన వ్యాఖ్యలను కూడా రమేశ్ తప్పుబట్టాడు. తొలి టెస్ట్ విజయానంతరం గంభీర్ మాట్లాడుతూ.. ప్రస్తుత భారత జట్టు సంధి దశలో ఉందని చెప్పాడు. 'ర్యాంకింగ్స్ ముఖ్యం కాదు. టెస్ట్‌ల్లో టీమిండియా ఏ మాత్రం ఇబ్బంది పడటం లేదు. ఇంగ్లండ్ పర్యటన నుంచి మేం మెరుగైన ప్రదర్శనే చేశాం. హెడ్ కోచ్‌గా నా దృష్టిలో జట్టు పురోగతికి అంతిమ కొలమానం.. ర్యాంకింగ్స్, వ్యక్తిగత ప్రదర్శనల చుట్టూ ఉండే హడావిడి కాదు. జట్టు ట్రోఫీలు గెలవగలదా లేదా అన్నదే ముఖ్యం. ట్రోఫీలు గెలవడమే కోచ్‌గా నా పని. నేను పట్టించుకునేది, నమ్మేది కూడా అదొక్కటే. ఇతరుల అభిప్రాయాలు, ఇష్టాలతో నాకు పనిలేదు.' అని గంభీర్ స్పష్టం చేశాడు. ఈ వ్యాఖ్యలను గుర్తు చేసిన రమేశ్.. ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానం సాధించకుండా డబ్ల్యూటీసీ టైటిల్ ఎలా గెలుస్తారని ప్రశ్నించాడు. 'తొలి టెస్ట్ విజయం తర్వాత గంభీర్ మీడియా సమావేశంలో పాల్గొన్నాడు. భారత్ విజయం సాధిస్తేనే అతను మీడియాతో మాట్లాడుతాడనే విషయం అందరికి తెలుసు. ఓడితే ఇతరులను పంపిస్తాడు. ర్యాంకింగ్స్ ముఖ్యం కాదని, టెస్ట్‌లో భారత్ ఇబ్బంది పడటం లేదని అంటాడు. ఇలా ఎలా చెబుతాడు. ర్యాంకింగ్స్‌లో మెరుగైన స్థానంలో ఉంటేనే వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు అర్హత సాధించగలం. అలాగే రెడ్ బాల్ క్రికెట్‌లో భారత్ తడబడుతోందని యావత్ ప్రపంచానికి తెలుసు. నిద్రపోతున్న వారిని లేపవచ్చు. కానీ నిద్ర నటిస్తున్నవారిని ఎప్పటికీ లేపలేం. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను భారత్ గెలుస్తుందని నేను అనుకోవడం లేదు. అసలు ఫైనల్ చేరుతుందనే గ్యారెంటీ కూడా నాకు లేదు.'అని సదగోపన్ రమేశ్ విమర్శించాడు. డబ్ల్యూటీసీ 2027 సైకిల్‌లో భారత్ ఇంకా 7 టెస్ట్‌లు ఆడాలి. ఇందులో భారత్ కనీసం 7 లేదా 6 మ్యాచ్‌లు గెలవాలి. ఒక్క మ్యాచ్‌లో కూడా ఓడిపోవద్దు. అప్పుడే భారత్ డబ్ల్యూటీసీ ఫైనల్ చేరగలదు. భారత్ తమ తదుపరి టెస్ట్ సిరీస్‌లను న్యూజిలాండ్, ఆస్ట్రేలియాతో ఆడనుంది. న్యూజిలాండ్ పర్యటనలో రెండు టెస్ట్‌లు, సొంతగడ్డపై ఆస్ట్రేలియాతో 5 టెస్ట్‌లు ఆడాల్సి ఉంది.

# కోహ్లీ ఆడి ఉంటే ఫలితం మరోలా ఉండేది

**మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ సూచన**

శ్రీలంకతో రెండో టెస్ట్‌లో టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఆడి ఉంటే ఫలితం మరోలా ఉండేదని మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ అన్నాడు. కోహ్లీ తన దూకుడైన స్వభావంతో ఆటగాళ్లను ఉత్తేజరిచేవాడని తెలిపాడు. కొలంబో వేదికగా గురువారం ముగిసిన రెండో టెస్ట్‌లో సోనాల్ దినుషా అజేయ శతకంతో శ్రీలంక ఓటమి నుంచి గట్టెక్కిన సంగతి తెలిసిందే. సునాయసంగా గెలవాల్సిన ఈ మ్యాచ్‌ను భారత్ చేజేతులా డ్రా చేసుకుంది. ఆఖరి రోజు ఆటలో నలుగురు బ్యాటర్లను ఔట్ చేయలేక మూల్యం చెల్లించుకుంది. ఈ మ్యాచ్ ఫలితంపై తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన కైఫ్.. కోహ్లీ ఉండి ఉంటే అతను అరుస్తూ ఆటగాళ్లను అప్రమత్తం చేసేవాడని చెప్పుకొచ్చాడు.'టెస్ట్ క్రికెట్ ఆడటం అందరికీ చాయ్ తాగినంత ఈజీ కాదు బాస్. ఇది చాలా సుదీర్ఘమైన ఆట. ఈ ఫార్మాట్‌లో నిరంతరం బౌలింగ్ చేస్తూనే ఉండాలి. ఒకవేళ ఈ మ్యాచ్ విరాట్ కోహ్లీ ఆడి ఉంటే.. అతను నిరంతరం అరుస్తూ జట్టును అప్రమత్తంగా ఉంచేవాడని నాకు అనిపించింది. కొన్ని సందర్భాల్లో మనం 'బౌలింగ్ చేస్తూ ఉంటే చాలు.. అదే జరుగుతుంది. బంతి చాలా టర్న్ అవుతోంది. దానంతట అదే వికెట్ పడుతుందిలే' అని అనుకుంటూ మ్యాచ్‌ను తేలిగ్గా తీసుకున్నామేమో అనిపించింది. భారత్ స్వయంగా సృష్టించుకున్న అవకాశాలు చాలా తక్కువ. మన ఆటగాళ్ల ఎనర్జీ లెవెల్స్ కూడా చాలా తక్కువగా కనిపించాయి. అందుకే విరాట్ కోహ్లీ ఈ మ్యాచ్ ఆడి ఉంటే ఫలితం మరోలా ఉండేదని నేను అనుకుంటున్నా. ఎందుకంటే అతను 'కమాన్ సర్ఫరాజ్, కమాన్ జైస్వాల్' అంటూ ప్రతి ఒక్కరిలో ఉత్సాహాన్ని నింపేవాడు. అలాగే సోనాల్ దినూషాను కూడా వదిలేవాడు కాదు. తన స్లెడ్జింగ్‌తో రెచ్చగొట్టేవాడు. కానీ భారత్ ఆటగాళ్లు లాహిరు కుమారతో ఘర్షణకు దిగారు.'అని కైఫ్ అసహనం వ్యక్తం చేశాడు. సోనాల్ దినూషాను డీకోడ్ చేయడంలో భారత జట్టు పూర్తిగా విఫలమైందని కైఫ్ మండిపడ్డాడు. కవర్ డ్రైవ్ ఆడటంలో అతనికి ఇబ్బంది ఉన్నా.. ఆ దిశగా టీమిండియా బౌలింగ్ వ్యూహాలు కనిపించలేదన్నాడు. 'ప్రతీ బ్యాటర్‌కు ఏదో ఒక లోపం ఉంటుంది. ఆ లోపాన్ని కనుగొనడంలో భారత్ విఫలమైంది. నేను కేవలం శుభ్‌మన్ గిల్‌ను మాత్రమే నిందించడం లేదు. సోనాల్ దినుషా బలహీనతను పసిగట్టడంలో బౌలింగ్ విభాగంతో పాటు కోచింగ్ సిబ్బంది దారుణంగా విఫలమైంది. అతనికి ఒక్క డ్రైవ్ షాట్ బాల్ కూడా వేయలేదు. తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీ తర్వాత డ్రైవ్ బాల్‌తోనే సోనాల్ దినూషాను సారాన్ష్ జైన్ ఔట్ చేశాడు. కానీ ఈ విషయాన్ని భారత బౌలర్లు మరిచిపోయారు. మహమ్మద్ సిరాజ్ ఫుల్ బాల్ వేసినా అతను తెలివిగా వదిలేసాడు. అతను షాట్లు ఆడటానికి ఏ మాత్రం ఇష్టపడలేదు. దినూషాను లైట్ తీసుకోవడంతోనే విజయం చేజారింది'అని కైఫ్ చెప్పుకొచ్చాడు.




# జపాన్ ఏర్పాట్లపై బీసీసీఐ తీవ్ర అసంతృప్తి




జపాన్ లోని ఐచి నగోయా వేదికగా సెప్టెంబర్ 19 నుంచి ప్రారంభం కానున్న ఏషియన్ గేమ్స్ క్రికెట్ ఈవెంట్ కు సంబంధించి భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) కీలక నిర్ణయం తీసుకునే దిశగా అడుగులు వేస్తోంది. అక్కడ క్రికెటర్ల కోసం చేసిన ఏర్పాట్లు, హోటల్ వసతులపై బీసీసీఐతో పాటు ఏషియన్ క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ)లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. పరిస్థితులను సమీక్షించడానికి ఒక అబ్జర్వర్‌ను జపాన్ కు పంపాలని బోర్డు భావిస్తోంది. ఒకవేళ వసతులు ఏమాత్రం సరిగ్గా లేవని తేలితే ప్రధాన జట్టుకు బదులుగా 'బి' టీమ్ ను అక్కడికి పంపే అంశాన్ని బోర్డు పరిశీలిస్తోందని తెలుస్తోంది. జపాన్ లో క్రీడాకారులకు కల్పిస్తున్న సౌకర్యాలపై బీసీసీఐ వర్గాలు అన్ హేపీగా ఉన్నాయి. "ఏసీసీ సమావేశంలో జపాన్ ఒలింపిక్స్ నిర్వాహకులకు మా అభ్యంతరాలను తెలిపాం. క్రికెటర్ల కోసం డ్రెస్సింగ్ రూమ్ లను టెంట్లలో ఏర్పాటు చేశారు. పైగా వాష్ రూమ్స్ ఆ టెంట్ల నుంచి దాదాపు 500 మీటర్ల దూరంలో ఉన్నాయి. ఆటగాళ్లకు కేటాయించిన హోటల్ గదులు కూడా చాలా చిన్నవిగా ఉన్నాయి" అని బోర్డు ప్రతినిధి తెలిపాడు. అబ్జర్వర్ ఇచ్చే గ్రౌండ్ రిపోర్ట్ ఆధారంగా తుది నిర్ణయం తీసుకోనున్నారు. మహిళల క్రికెట్ ఈవెంట్ సెప్టెంబర్ 17 నుంచి 22 వరకు, పురుషుల విభాగం మ్యాచ్ లు సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 3 వరకు నిర్వహిస్తారు. చైనాలో చివరిసారిగా జరిగిన ఏషియన్ గేమ్స్ లో గోల్డ్ మెడల్ గెలిచిన ఇండియా, ఈసారి కూడా టైటిల్ నిలబెట్టుకోవడానికి శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీలో బలమైన స్క్వాడ్ ను ప్రకటించింది. ఈ జట్టులో వైస్ కెప్టెన్ గా తిలక్ వర్మ ఉండగా, సంజూ శాంసన్, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, శివమ్ దూబే, వైభవ్ సూర్యవంశీ, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, నితీష్ కుమార్ రెడ్డి, వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్, హర్షిత్ రాణా, స్టార్ పేసర్లు జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్ ఆడతారు. మహిళల విభాగానికి కెప్టెన్ గా హర్మన్‌ప్రీత్ కౌర్, వైస్ కెప్టెన్ గా స్మృతి మంధాన వ్యవహరిస్తున్నారు.

# టీమిండియాపై మహమ్మద్ కైఫ్ ఆగ్రహం





శ్రీలంకతో రెండో టెస్ట్‌ను డ్రా చేసుకున్న టీమిండియాపై మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. భారత్ విజయానికి అడ్డుగా నిలిచిన సోనాల్ దినుషా బలహీనతను పసిగట్టడంలో జట్టు మొత్తం విఫలమైందని మండిపడ్డాడు. ఇదేం కబ్ల్ మ్యాచ్ కాదని, డేటా అనలిస్ట్, కోచ్‌లు ఏ చేస్తున్నారని ప్రశ్నించాడు. సోనాల్ దినుషాను ఔట్ చేసే విషయంలో కోచ్‌గా గంభీర్.. కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ విఫలమయ్యారని అభిప్రాయపడ్డాడు. కొలంబో వేదికగా గురువారం ముగిసిన రెండో టెస్ట్‌లో సోనాల్ దినుషా అజేయ శతకంతో శ్రీలంక ఓటమి నుంచి గట్టెక్కింది. మరోవైపు సునాయసంగా గెలవాల్సిన ఈ మ్యాచ్‌ను భారత్ చేజేతులా చేజార్చుకుంది. ఆఖరి రోజు ఆటలో నలుగురు బ్యాటర్లను ఔట్ చేయలేక మూల్యం చెల్లించుకుంది. ఈ మ్యాచ్ ఫలితంపై అధికారిక బ్రాడ్‌కాస్టర్ సోటీ టీవీ షోలో మాట్లాడిన కైఫ్.. గిల్‌సేనపై ఘాటు విమర్శలు చేశాడు. 'ప్రతీ బ్యాటర్‌కు ఏదో ఒక లోపం ఉంటుంది. ఆ లోపాన్ని కనుగొనడంలో భారత్ విఫలమైంది. నేను కేవలం శుభ్‌మన్ గిల్‌ను మాత్రమే నిందించడం లేదు. సోనాల్ దినుషా బలహీనతను పసిగట్టడంలో బౌలింగ్ విభాగంతో పాటు కోచింగ్ సిబ్బంది దారుణంగా విఫలమైంది. అతను గాలే టెస్ట్‌లోనే సెంచరీ చేశాడు. కాబట్టి అతన్ని ఔట్ చేసేందుకు పకడ్బందీ ప్రణాళికల గురించి చర్చ చేయాలి కదా? ఈ టెస్ట్‌లో వ్యూహాత్మకంగా టీమిండియా బలహీనంగా కనిపించింది. అటాకింగ్ ఫీల్డ్ సెటప్ చేయలేదు. ఫీల్డింగ్‌ను ఓపెన్‌గా పెట్టారు. ఒక్క డ్రైవ్ షాట్ బాల్ కూడా వేయలేదు. తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీ తర్వాత డ్రైవ్ బాల్‌తోనే సోనాల్ దినూషాను సారాన్ష్ జైన్ ఔట్ చేశాడు. కానీ ఈ విషయాన్ని భారత బౌలర్లు మరిచిపోయారు. మహమ్మద్ సిరాజ్ ఫుల్ బాల్ వేసినా అతను తెలివిగా వదిలేసాడు. అతను షాట్లు ఆడటానికి ఏ మాత్రం ఇష్టపడలేదు. ఇక ఇదేం క్లబ్ మ్యాచ్ కాదు. ఇంటర్నేషనల్ గేమ్. జట్టులో ఒక వీడియో అనలిస్ట్, డేటా ఎక్స్‌పర్ట్, ఆరు నుంచి ఏడుగురు కోచ్‌లు ఉన్నారు. సోనాల్ దినూషాను ఔట్ చేసే ప్రణాళికలు రచించకుండా వీరంతా ఏం చేస్తున్నారు.. భారత యువ బౌలర్లకు ఇలాంటి పిచ్‌పై ఆడిన అనుభవం లేదు. టెస్ట్‌ల్లో వారు ఐదో రోజు ఎక్కువగా బౌలింగ్ చేయలేదు. ఎందుకంటే టెస్ట్ మ్యాచ్‌లు ఇంత సుదీర్ఘంగా ఎక్కువగా జరగవు. దాంతోనే ఏం చేయాలో భారత బౌలర్లకు అర్థం కాలేదు. అంతేకాకుండా సోనాల్ దినుషాను భారత జట్టు పెద్దగా పట్టించుకోలేదనే విషయం అర్థమవుతుంది.

రెండో మ్యాచ్‌లోనూ అదే పొరపాటు చేశారు. రెండో టెస్ట్‌లో అతను ఒక్క కవర్ డ్రైవ్ బౌండరీ సాధించలేదు. పుల్, స్వీప్, రివర్స్ స్వీప్ షాట్స్ మాత్రమే ఆడాడు.

కానీ ఒక్క కవర్ డ్రైవ్ షాట్ ఆడలేదు. అతను ఆ షాట్ ఆడేలా భారత బౌలర్లు కూడా బంతులు వేయలేదు. షార్ట్ పిచ్ బాల్స్ వేసి పరుగులు సమర్పించుకున్నారు.'అని మహమ్మద్ కైఫ్ అసహనం వ్యక్తం చేశాడు.

# దూసుకుపోతున్న ఇరుముడి

## గ్రామీణ ప్రాంతాల్లో భారీగా టిక్కెట్ల అమ్మకం




మాస్ మహారాజా రవితేజ నటించిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ఇరుముడి' బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతూ మరో అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకుంది. విడుదలైనప్పటి నుంచి వరుసగా రికార్డులు సృష్టిస్తున్న ఈ చిత్రం తాజాగా ఆన్‌లైన్ టికెట్ విక్రయాల్లో సరికొత్త మైలురాయిని చేరుకుంది. ప్రముఖ టికెటింగ్ ఎ÷–లాట్‌ఫార్మ్‌లైన బుక్‌మైషో, డిస్టిక్ట్ యాప్స్ ద్వారానే 'ఇరుముడి'కి 55 లక్షలకు పైగా టికెట్లు అమ్ముడయ్యాయి. ఒక ప్రాంతీయ చిత్రానికి ఈ స్థాయిలో టికెట్ సేల్స్ నమోదు కావడం ట్రేడ్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. రవితేజ మాస్ అప్పీల్, ఎమోషనల్ డ్రామా, యాక్షన్ ఎపిసోడ్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటుండటంతో థియేటర్లలో ప్రేక్షకుల రద్దీ కొనసాగుతోంది. ఫ్యామిలీ ఆడియన్స్ నుంచి మాస్ ప్రేక్షకుల వరకు అన్ని వర్గాల నుంచి మంచి ఆదరణ లభిస్తుండటంతో సినిమా కలెక్షన్ల పరంగా కూడా దూసుకుపోతోంది. బాక్సాఫీస్ వద్ద ఇప్పటికే బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన 'ఇరుముడి' ఇప్పుడు టికెట్ విక్రయాల్లోనూ తన సత్తా చాటుతూ కొత్త రికార్డులను లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం చిత్రానికి ఉన్న జోరు చూస్తుంటే రాబోయే రోజుల్లో మరిన్ని మైలురాళ్లు అందుకోవడం ఖాయమనే అభిప్రాయం ట్రేడ్ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

# 'మహిళలను ఇలా చూపిస్తారా'..

## 'టాక్సిక్'పై అన్నామలై ఫైర్



యశ్ నటించిన 'టాక్సిక్' సినిమాలో మహిళలను అతిగా లైంగికంగా చూపించారని బీజేపీ మాజీ నేత కె. అన్నామలై తీవ్రంగా విమర్శించారు. ఇలాంటి చిత్రాలకు 'సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్' (సీబీఎఫ్‌సీ) ఎలా అనుమతి ఇచ్చిందని ప్రశ్నించారు. సినిమాల్లో చూపించే సన్నివేశాల విషయంలో సెన్సార్ నిబంధనలను మరింత కఠినతరం చేయాలని అన్నారు. మహిళలను ఒకే కోణంలో చూపించే సినిమాలు పిల్లలపై తీవ్ర ప్రభావం చూపుతాయని అన్నామలై ఆందోళన వ్యక్తం చేశారు. మహిళల భద్రతపై సమాజంలో అవగాహన కల్పిస్తున్న సమయంలో ఇలాంటి చిత్రాలకు అనుమతి ఇవ్వడం సరికాదన్నారు. మహిళలకు సంబంధించిన అంశాలపై జరుగుతున్న కృషిని ఇలాంటి సినిమాల చిత్రీకరణ దెబ్బతీస్తుందని వ్యాఖ్యానించారు. 'టాక్సిక్' విడుదలైన తొలి రోజే రూ.104 కోట్ల వసూళ్లు సాధించిందని అన్నామలై పేర్కొన్నారు. పెద్ద హీరోలు నటించిన సినిమాల విషయంలోనూ సెన్సార్ బోర్డు గట్టి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. కాగా, సినిమాపై వస్తున్న విమర్శలను హీరో యశ్ తిప్పికొట్టారు. దర్శకురాలు గీతూ మోహన్‌దాస్‌ను సమర్థించారు. ట్రైలర్ చూసి సినిమాపై అభిప్రాయానికి రావద్దని కోరారు. సినిమాలో మహిళలకు బలమైన గొంతు ఉందని చెప్పారు. అమ్మాయిలు థియేటర్లకు వెళ్లి సినిమా చూడాలని పిలుపునిచ్చారు. 'టాక్సిక్' గ్యాంగ్‌స్టర్ నేపథ్యంలో తెరకెక్కింది. యశ్ ద్విపాత్రాభినయం చేసిన ఈ చిత్రంలో నయనతార, తారా సుతారియా, కియారా అద్వానీ, హ్యూమా ఖురేషీ, రుక్మిణి వసంత్ కీలక పాత్రల్లో నటించారు

# నేడు కింగ్ 100 టైటిల్ గ్లింప్స్ విడుదలకు సిద్ధం



టాలీవుడ్ కింగ్ అక్కినేని నాగార్జున పుట్టినరోజు సందర్భంగా ఆయన కెరీర్‌లో వందో మైలురాయిగా నిలుస్తున్న ప్రతిష్టాత్మక 'కింగ్ 100' సినిమాకు సంబంధించిన అదిరిపోయే అప్‌డేట్ వచ్చేసింది. యువ దర్శకుడు రా. కార్తీక్ దర్శకత్వంలో అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై ఈ చిత్రం అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతోంది. ఇక ఈ ప్రాజెక్ట్‌కు రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. నాగార్జున పుట్టినరోజు కానుకగా ఆగస్టు 29 ఉదయం 9 గంటలకు 'కింగ్ 100' సినిమాకు సంబంధించిన టైటిల్ గ్లింప్స్ విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఫాస్టెన్ యువర్ సీట్‌బెల్ట్స్ రేపటి నుంచి కింగ్ ఆధిపత్యం మొదలవ్వబోతోంది అంటూ చిత్ర యూనిట్ సోషల్ మీడియాలో పంచుకున్న ఈ అనౌన్స్‌మెంట్ ప్రస్తుతం అక్కినేని …యాలో ట్రెండ్ అవుతోంది.

# శర్వానంద్ 'భోగి'లో ఐదుగురు అక్కాచెల్లెళ్లు..

## రాఖీ రోజున సర్‌ప్రైజ్ ఇచ్చిన డైరెక్టర్!



శర్వానంద్ హీరోగా దర్శకుడు సంపత్ నంది తెరకెక్కిస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'భోగి'పై ఆసక్తి మరింత పెరుగుతోంది. రాఖీ పండుగ సందర్భంగా సినిమాలో శర్వానంద్ పోషిస్తున్న గంగ పాత్రకు ఐదుగురు అక్కాచెల్లెళ్లు ఉన్నారని దర్శకుడు వెల్లడించారు. ఐదుగురు సోదరీమణులతో గంగ ఉన్న పోస్టర్‌ను సోషల్ మీడియాలో షేర్ చేసిన సంపత్ నంది.. వారిని 'భోగి'కి ఆత్మలాంటి పాత్రలుగా అభివర్ణించారు. "ఫైవ్ సిస్టర్స్.. వన్ వరల్డ్.. వన్ హార్ట్‌బీట్" అంటూ రాఖీ శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవలే సినిమాకు మరో కొత్త పాటను రికార్డ్ చేసినట్లు సంపత్ నంది వెల్లడించారు. ఆస్కార్ అవార్డు విజేత చంద్రబోస్ సాహిత్యం, భీమ్స్ సిసిరోలియో సంగీతంతో రూపొందిన ఈ పాటను 'టైమ్‌లెస్ జెమ్'గా దర్శకుడు పేర్కొన్నారు. 'భోగి' కోసం ఇప్పటికే భారీ యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. జులైలో 22 రోజుల పాటు వరుసగా క్లైమాక్స్ షూటింగ్ నిర్వహించారు. భారీ సెట్‌లో చిత్రీకరించిన ఈ సన్నివేశంలో 800 మందికి పైగా జూనియర్ ఆర్టిస్టులు పాల్గొన్నట్లు చిత్రబృందం తెలిపింది. యాక్షన్ కొరియోగ్రఫీని దిలీప్ సుబ్బరాయన్ రూపొందించారు. గంగ పాత్ర కోసం శర్వానంద్ రోజూ రెండున్నర గంటలకు పైగా మేకప్ వేసుకోవడంతో పాటు, షూటింగ్ పూర్తయ్యాక దాదాపు గంట సమయం మేకప్ తొలగించుకోవడానికి పట్టేదని సమాచారం. ఈ సినిమాలో అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయాతి కథానాయికలుగా నటిస్తున్నారు. అనుపమ.. కందుల సులోచన రాణి పాత్రలో, డింపుల్.. మందారం పాత్రలో కనిపించనున్నారు.

# 18న వస్తోన్న అనుమాన పక్షి




డిజె టిల్లు'తో సెన్సేషనల్ డెబ్యూను అందుకున్న దర్శకుడు విమల్ కృష్ణ రెండో సినిమా 'అనుమాన పక్షి'. రాగ్ మయూర్ హీరోగా ఈ సినిమాను రాజీవ్ చిలక, రాజేశ్ జగ్తియాని, హీరాచంద్ దండ్ నిర్మించారు. తొలి చిత్రం తరహాలోనే ఈ సినిమానూ యునిక్ కామెడీ ఎంటర్ టైనర్ గా విమల్ కృష్ణ తెరకెక్కించారు. తమ 'అనుమాన పక్షి' చిత్రం సెప్టెంబర్ 18న థియేటర్లలోకి రానుందని చిత్ర నిర్మాతలు అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా విడుదల తేదీని తెలియజేస్తూ ఓ ఆసక్తికరమైన పోస్టర్‌ను విడుదల చేశారు. సినిమా విభిన్నమైన టోన్‌తో పాటు హీరో విచిత్రమైన ఆలోచనా విధానాన్ని ఈ పోస్టర్ ప్రజెంట్ చేస్తోంది. రాగ్ మయూర్ సంప్రదాయ దుస్తుల్లో చేతిలో రైఫిల్ పట్టుకుని కనిపిస్తున్నారు. ఆయన పక్కనే ఉన్న బ్లాక్‌బోర్డుపై 'డౌట్స్ అండర్ ఇన్వెస్టిగేషన్' అనే టైటిల్‌తో జీవితం, విధి, కర్మ, దేవుడి ఎ÷–లానింగ్స్ కు సంబంధించిన ఆసక్తికరమైన ప్రశ్నలను పొందుపరిచారు. 'ఒన్ బోయ్. బిలియన్ థాట్స్, జీరో చిల్' అనే ట్యాగ్‌లైన్ ఆయన పాత్రలోని ఆలోచనా విధానాన్ని మరింత ఆసక్తికరంగా తెలియజేస్తోంది.

--------

# మిత్రుడు నారాయణరావు పార్థివదేహానికి నివాళి అర్పించిన చిరంజీవి..



రచయిత, నటుడు, తన మిత్రుడు జీవీ నారాయణరావు భౌతికకాయానికి మెగాస్టార్ చిరంజీవి నివాళులర్పించారు. ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి అంజలి ఘటించిన చిరంజీవి... అనంతరం నారాయణరావు కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని తెలిపారు. తన ఆప్తమిత్రుడితో ఉన్న దశాబ్దాల సుదీర్ఘ అనుబంధాన్ని, చివరి జ్ఞాపకాలను ఈ సందర్భంగా గుర్తుచేసుకుంటూ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. 1977 నుంచి తమ ఇద్దరి మధ్య పరిచయం ఉందని, ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణ పొందుతున్న సమయంలో నారాయణరావు తమకు సీనియర్ విద్యార్థిగా ఉండే వారని చిరంజీవి తెలిపారు. అప్పట్లోనే ఆయన తన నటనా అనుభవాలను తమతో పంచుకుంటూ ఎంతో చొరవగా ఉండేవారని చెప్పారు. ఆ తర్వాత ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి ఎవరి సినిమాల్లో వారు బిజీ అయిపోయామని తెలిపారు. తన కొన్ని చిత్రాల్లోనూ నారాయణరావు కీలక పాత్రలు పోషించారని గుర్తుచేశారు. ఆ తర్వాత వ్యక్తిగత, వృత్తిపరమైన బాధ్యతల వల్ల ఇద్దరి మధ్య కొంత గ్యాప్ వచ్చినట్లు పేర్కొన్నారు.

నారాయణరావుతో తనకు జరిగిన చివరి కలయిక గురించి చెబుతూ చిరంజీవి మరింత భావోద్వేగానికి గురయ్యారు. కేవలం పది రోజుల క్రితమే తాము నటించిన 'మంచుపల్లకి' చిత్రాన్ని మళ్లీ చూశానని తెలిపారు. ఆ సినిమా స్ఫూర్తితోనే ఐదుగురు కొత్తవారితో ఒక కొత్త కథను రాసుకున్నానని నారాయణరావు తనతో చెప్పారని వెల్లడించారు.



# అమ్మానాన్నల కష్టం చూశా.. అందుకే సినిమాల్లోకి : అనంతిక

'మ్యాడ్' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమై, '8 వసంతాలు' సినిమాతో యువతకు మరింత చేరువైన నటి అనంతిక సనిల్‌కుమార్. ప్రస్తుతం ఆమె నటించిన 'రోమాంచకం' చిత్రం విడుదలకు సిద్ధమవుతోంది. సెప్టెంబర్ 3న విడుదల కానున్న ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా అనంతిక తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తన కుటుంబ నేపథ్యం, కెరీర్‌లో ఎదుర్కొన్న సవాళ్ల గురించి పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

చిన్నప్పటి నుంచి తనకు కళలంటే ఎంతో ఇష్టమని, ఆరో తరగతి నుంచే నృత్య ప్రదర్శనల్లో పాల్గొనేదాన్నని అనంతిక తెలిపారు. "ఒక ప్రదర్శన ఇవ్వాలంటే ఎంతో ఖర్చయ్యేది. మా కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, అమ్మానాన్నలు నన్ను ఎప్పుడూ నిరుత్సాహపరచలేదు. అప్పులు చేసి మరీ నన్ను ఈవెంట్లకు పంపించేవారు. ఆ కష్టాలను నేను ప్రత్యక్షంగా చూశాను, ఆ బాధేంటో నాకు తెలుసు. వారిని గొప్పగా చూసుకోవాలనే లక్ష్యంతోనే చిత్ర పరిశ్రమలోకి వచ్చాను" అని ఆమె వివరించారు.

కెరీర్ ప్రారంభంలో తన రూపం కారణంగా కొన్ని భారీ ప్రాజెక్టులను వదులుకోవాల్సి వచ్చిందని అనంతిక పేర్కొన్నారు. "ఫొటోలు చూసి చిన్నపిల్లలా కనిపిస్తున్నావంటూ తిరస్కరించేవారు. నా లుక్స్ వల్లే నాని గారి 'ది ప్యారడైజ్' సినిమాలో అవకాశం కోల్పోయాను. అవకాశాలు చేజారినప్పుడు బాధ కలిగినా, ఏది జరిగినా సానుకూలంగా ముందుకు సాగడమే నా నైజం. 'రోమాంచకం' తప్పకుండా విజయం సాధిస్తుందనే నమ్మకం ఉంది. మనకు రాసిపెట్టింది ఖచ్చితంగా దక్కుతుంది" అని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

# రేస్-4 కు అమిర్ గ్రీన్ సిగ్నల్



బాలీవుడ్ స్టార్ హీరో ఆమిర్ ఖాన్ చాలా రోజుల తర్వాత కొత్త ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. ప్రముఖ యాక్షన్ ఫ్రాంచైజీ 'రేస్' నాలుగో భాగంలో ఆయన నటించనున్నట్లు బాలీవుడ్ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. 'రేస్ 4' స్క్రిప్ట్ ఆమిర్ ఖాన్‌కు బాగా నచ్చడంతో ఆయన ఈ ప్రాజెక్ట్‌ను చేయడానికి నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా, ఈ చిత్రానికి దర్శకత్వం వహించే బాధ్యతలను ప్రముఖ దర్శకుడు విజయ్ కృష్ణ ఆచార్యకు అప్పగించినట్లు సమాచారం. గతంలో ఆమిర్ ఖాన్, విజయ్ కృష్ణ ఆచర్య కాంబినేషన్‌లో వచ్చిన 'ధూమ్ 3' సినిమా భారీ విజయం సాధించిన విషయం తెలిసిందే. దీంతో ఈ ప్రాజెక్ట్‌ను విజయ్‌కి ఇవ్వబోతున్నట్లు సమాచారం. కాగా.. త్వరలోనే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.

---------

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com